ఆదివారం గత వారంలో జరిగిన విశేషాలు
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
గుంటూరు fb.com/vaartha
PUBLISHED FROM GUNTUR , VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, TADEPALLIGUDEM,SRIKAKULAM
7-5-2023 ఆదివారం సంపుటి : 29 సంచిక : 96, పేజీలు : 10+4 వెల : 8.00

జోషిమఠ్‌లో విరిగిపడుతున్న కొండచరియలు 5లో

మణిపూర్ ఘర్షణల్లో 54 మంది మృతి

# టెన్త్‌లో బాలికల హవా

● 75.38 శాతంతో ఉత్తీర్ణత ● బాలుర ఉత్తీర్ణతా శాతం 69.27 ● ఫలితాల్లో పార్వతీపురం మన్యం జిల్లా టాప్, నంద్యాల జిల్లా ఆఖరిస్థానం ● 33 పాఠశాలల్లో జీరోశాతం ● జూన్ నుంచి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ ● ప్రభుత్వ పాఠశాలల్లో 3.47% పెరిగిన ఉత్తీర్ణత


టెన్త్ ఫలితాలు మీడియాకు వివరిస్తున్న మంత్రి బొత్స సత్యనారాయణ

**విజయవాడ,మే6,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్ర ప్రదేశ్ పదవ తరగతి పరీక్షా ఫలితాలు వెలువడ్డాయి.ఈ ఏడాది మొత్తం ఉత్తీర్ణతశాతం 72.6గా ఉంది.గత ఏడాదితో పోలిస్తే ఉత్తీర్ణతశాతం గణనీయంగా పెరిగింది,ఈ ఏడాది ఫలితాల్లో బాలిక హవా కొనసాగింది.బాలికల్లో 75.38శాతం ఉంది.బాలురల్లో ఉత్తీరణ 69.27శాతంగా ఉంది.గత ఏడాదితో పొల్చుకుంటే ఈ ఏడాది అయిదుశాతం ఉత్తీర్ణత పెరిగింది.అదే ప్రభుత్వపాఠశాలల్లో గత ఏడాదితో పోలిస్తే 3.47శాతం ఉత్తీర్ణత పెరిగింది. ప్రభుత్వ ఆశ్రమ (రెసిడెన్షియల్) పాఠశాలల్లో 92.25శాతం మంది ఉత్తీర్ణతను సాధించారు.శనివారం విజయవాడ సత్యనారాయణపురంలో విద్యాశాఖా మంత్రి బొత్స సత్యనారాయణ 10వ తరగతి పరీక్షల ఫలితాలను వెల్లడించారు.ఈ ఫలితాలు విడుదల సందర్భంగా మంత్రి బొత్స సత్యనారాయణ మీడియాకు తెలిపిన వివరాలను అనుసరించి పదవ తరగతి పరీక్షలు హాజరయ్యేందుకు 6,64,152 మంది ఫీజులు చెల్లించి,దరఖాస్తు చేసుకున్నారు.అయితే 6,09,081 మంది విద్యార్ధులు మాత్రమే పరీక్షలకు హాజరయ్యారు.వీరిలో 3,09,245 మంది బాలురు,2,95,807 మంది బాలికలు ఉన్నారు. ఈ ఏడాది పరీక్షలను ప్రభుత్వం కట్టుదిట్టంగా నిర్వహించింది. నిమిషం ఆలస్యమైన పరీక్షలకు విద్యార్ధులను అనుమతించలేదు.గత నెల 3వ తేది నుంచి 18వరకు పరీక్షలను రాష్ట్ర వ్యాప్తంగా 3,449 పరీక్షా కేంద్రాలలో నిర్వహించారు.పరీక్షలు ముగిసిన వెంటనే ఏప్రిల్ 19 నుంచి 26వ తేది వరకు స్పాట్ వాల్యూయేషన్ పూర్తి చేసారు.రికార్డు స్థాయిలో 18 రోజుల్లో పదవ తరగతి ఫలితాలను వెల్లడించారు.రాష్ట్రంలోని 933 ఉన్నత పాఠశాలల్లో నూటికి నూరుశాతంమంది విద్యార్ధులు ఉత్తీర్ణత సాధించారు. ≫2

రాష్ట్ర స్థాయి ఫస్ట్ ర్యాంక్ ప్రియంవద 2లో


శనివారం వెస్ట్ మినిస్టర్ అబేలో బ్రిటన్ రాజుగా పట్టాభిషిక్తుడవుతున్న ఛార్లెస్-3

# సింహాసనంపై ఛార్లెస్

## అంగరంగవైభవంగా బ్రిటన్ రాజు పట్టాభిషేకం

### రాజమకుటాన్ని ధరించిన మూడో ఛార్లెస్

### శతాబ్దాలనాటి సింహాసనంపై ఆశీనులైన రాజ దంపతులు

### రాణి కిరీటం ధరించిన ఛార్లెస్ సతీమణి కెమెల్లా


ఛార్లెస్ పట్టాభిషేకానికి వస్తున్న బ్రిటన్ ప్రధాని రిషి సునాక్ దంపతులు

**లండన్, మే 6:** బ్రిటన్ రాజదంపతుల పట్టాభిషేకం అత్యంత ఘనంగా జరిగింది. కింగ్ ఛార్లెస్3 రాజకిరీటాన్ని ధరించి సింహాసనాన్ని అధిష్టించారు. వెస్ట్‌మినిస్టర్ అబేలో జరిగిన ఈ పట్టాభిషేకం వేడుకలు అత్యంతఘనంగాజరిగాయి. బ్రిటన్ సామ్రాజ్యంలో సుమారు 70ఏళ్ల తర్వాత తొలిపట్టాభిషేకం జరిగింది. బ్రిటన్ రాజుగా ఇప్పటికే అధికారికంగా నియమితులయిన మూడో ఛార్లెస్ సాంప్రదాయాలను అనుసరించి కిరీటాన్ని ≫2

# స్కూళ్లలో సెమిస్టర్ విధానం

## విద్యాసంవత్సరం ఆరంభంనాటికి పాఠ్యపుస్తకాలు అందజేత

## సర్కారీ బడుల్లో టెన్త్‌లో చక్కటి ఫలితాలు: సిఎం జగన్



**విజయవాడ,మే6,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో పాఠశాల విద్యాస్థాయిలో సెమిష్టర్ విధానాన్ని ప్రభుత్వం అమలు చేస్తోంది. ఈ విద్యావిధానానికి తగినట్లుగానే ఎన్సీ ఈఆర్టీ నిర్దేశిత సిలబస్‌కు అనుగుణంగా సిఎం జగన్మోహనరెడ్డి ఆదేశాలను అనుసరించి పాఠ్యంశాలతో పుస్తకాలను రూపొందించింది.ఈ పాఠ్యపుస్తకాలను సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి ఆదేశాలకు అనుగుణంగా జాతీయ విద్యా పరిశోధనశిక్షణమండలి(ఎన్సీ ఈఆర్టీ) రూపొందించిన సిలబస్‌కు అనుగుణంగా రూపొందించారు.

ప్రభుత్వం ప్రాథమికొన్నత విద్యాస్థాయి నుంచే విద్యార్థులకు పాఠ్యంశాల వారిగా ఉపాధ్యాయులను నియమించింది.అందుకు వీలుగా పాఠ్యపుస్తకాలను రూపొందించాలన్నది సిఎం జగన్ అధికారులకు ఇస్తున్న ఆదేశం. ఆయన విద్యారంగం పట్ల ప్రత్యేక శ్రద్ధ కన్పిస్తున్న నేపథ్యంలో ఇప్పటికే ప్రభుత్వం పాఠశాలల్లో ప్రాథమిక స్థాయినుంచి ఆంగ్ల మాధ్యమాన్ని అమలులోకి తీసుకుని వచ్చింది.పాఠ్యంశాలు విద్యార్థులకు సులభ గ్రాహ్యంగా ఉండేందుకు వీలుగా పాఠాలు ఆంగ్లలోను, తెలుగులోను ఉంటాయి.

సమాచార శాఖ, విద్యాశాఖ తెలిపిన సమాచారాన్ని అనుసరించి ఇక విద్యావ్యవస్థలో జరుగుతున్న సంస్కరణలకు వీలుగా సెమిష్టర్‌కు ఇబ్బంది లేకుండా పాఠశాలలు తెరిచేనాటికే పాఠ్యపుస్తకాలు అందుబాటులో ఉండాలని సిఎం జగన్ ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం గుర్తింపుతో కొనసాగే ప్రైవేట్ స్కూళ్ళు కుడా ఎన్టీఈఆర్టీ సిలబస్ పుస్తకాలనే అనుసరించాల్సి ఉంటుంది. గత ఏడాది 8వ తరగతిలో ఎన్సీ ఈఆర్టీ పాఠ్య పుస్తకాలను పాఠశాల విద్యాశాఖ ప్రవేశపెట్టింది. గత ఏడాది 8వ తరగతిలో ఎన్టీఈఆర్టీ పాఠ్యపుస్తకాలనుపాఠశాల విద్యాశాఖ ప్రవేశపెట్టింది.స్కూళ్ళు తెరిచేనాటికి కల్లా కొత్త పాఠ్యపుస్తకాలను ఇవ్వాలన్న సిఎం జగన్ ఆదేశాలను అమలు చేసేందుకు విద్యాశాఖ ముద్రణ పనులు వేగవంతం చేసింది.సిఎం జగన్మోహనరెడ్డి పాఠ్యపుస్తకాలకు వినియోగించే పేపరుతో పాటు ముద్రణ విషయంలో దృష్టిపెట్టి వ్యవహరించాలని విద్యాశాఖాధికారులను ఆదేశించారు. పేపరులోను, ముద్రణలో నాణ్యతాలోపం ≫2

## 3 రోజులు వర్షసూచన

**అమరావతి, మే 6, ప్రభాతవార్త :** దక్షిణ అంతర్గత కర్ణాటక, అనుకుని ఉన్న తమిళనాడు మీదుగా ద్రోణి కొనసాగుతోందని ఆంధ్రప్రదేశ్ విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ తెలిపారు. దీని ప్రభావం వల్ల రాష్ట్రంలో మూడు రోజుల పాటు పిడుగులతో కూడిన వర్షాలు కురుస్తాయని ఆయన పేర్కొన్నారు. అల్లూరి సీతారామరాజు, ఏలూరు, పల్నాడు, ప్రకాశం, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు పడే అవకాశం ఉందని, చిత్తూరు. అన్నమయ్య, వైఎస్ఆర్, శ్రీసత్యసాయి, కర్నూలు, నంద్యాల జిల్లాల్లో కూడా వర్షాలు కురుస్తాయని ఆయన వివరించారు. మిగిలిన జిల్లాల్లో తేలికపాటి జల్లులు కురుస్తాయని ఆయన చెప్పారు.



## తడిసిన ధాన్యం తక్షణమే కొనండి

### 72 గంటల డెడ్‌లైన్

### ప్రభుత్వాన్ని హెచ్చరించిన చంద్రబాబు

**నిడదవోలు (తూర్పుగోదావరి జిల్లా ) మే 6, ప్రభాతవార్త:** గత వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలు వలన తీవ్ర స్థాయిలో నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం ఏవిధమైన షరతులు లేకుండా తడిసి,మొలకెత్తిన ధాన్యాన్ని మద్దతు ధరకు పూర్తిస్థాయిలో కొనుగోలు చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని 72 గంటలలో ప్రభుత్వం పూర్తిస్థాయిలో చర్యలు చేపట్టకపోతే భాదిత రైతాంగానికి న్యాయం జరగకపోతే పోరుబాట తప్పదని మాజీ ముఖ్యమంత్రి,తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. తూర్పుగోదావరి జిల్లా నిడదవోలు నియోజకవర్గంలో నిడదవోలు మండలంలో ఆయన సుడిగాలి పర్యటన నిర్వహించి తడిసి,మొలకెత్తిన ధాన్యాన్ని,కల్లాలో నేలవారిన ధాన్యాన్ని,తడిసి ధాన్యం రాశులను పరిశీలించి తీవ్రంగా నష్టపోయిన రైతాంగాన్ని ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా నిడదవోలు మండలం కాటకోటేశ్వరంలో నియోజకవర్గ ఇన్‌చార్జ్,మాజీ ఎమ్మెల్యే బూరుగుపల్లి శేషారావు ఆద్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన భాదిత రైతాంగంతో ముఖా ముఖి మాట్లాడారు.ఈ సందర్భంగా రైతులు పి.నాగేశ్వరావు, పుల్లూరి నాగమణి,పి.శ్రీనివాస్,వేలివెన్నుకు చెందిన రైతు రాంబాబు,బుల్లి కృష్ణమూర్తి బొట్టా సుబ్బారావు తదితర రైతులు మాట్లాడుతూ తాము పండించిన పంటను తమకు అమ్ముకునే హక్కు లేకుండా ఈ ప్రభుత్వం చేస్తుందని ఆరో ≫7

# బాలినేని చుట్టూ కారుమబ్బులు

## అధిష్టానంతో చర్చించినా లభించని మద్దతు

## కోరుకున్న డిఎస్‌పికి ఏకంగా అనంతలో పోస్టింగ్

## జిల్లాల్లోనూ పెరుగుతున్న సమస్యలు

## అంతర్మథనంలో బాలినేని అనుయాయులు



**న్యూస్‌నెట్‌వర్క్ / ప్రభాతవార్త**

పార్టీలో బలం తగ్గుతోందని ఒక వర్గం ప్రచారం చేయడం ప్రారంభించడంతో ప్రకాశం జిల్లా నేత, మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డికి క్రమంగా సమస్యలు చుట్టుముడుతున్నాయి. ఒకప్పుడు పార్టీకి జిల్లాలో పెద్దదిక్కుగా ఉండి దిశానిర్ధేశం చేసిన బాలినేనికి ప్రస్తుతం పార్టీలో తన భవిష్యత్తు ఏమిటో అర్థం కాని పరిస్థితి నెలకొంది. మంత్రి పదవి నుంచి తొలగించినప్పటి నుంచి అసమ్మతితో ఉన్న బాలినేని తీసుకుంటున్న నిర్ణయాలతో క్రమంగా పార్టీకి దూరం అవుతున్నట్లు ప్రస్తుత పరిస్థితులు స్పష్టం చేస్తున్నాయి, చివరకు తాను కోరుకున్న డిఎస్‌పిని ఒంగోలు వేయించుకోలేకపోగా ఏకంగా దూరప్రాంతంలో ఉన్న అనంతపురానికి బదిలీ చేయడం ఆయనకు అధిష్టానం వద్ద ఏమేరకు పట్టు కోల్పోయాన్నఅంశం చర్చనీయంగా మారింది. తనను కొందరు నేతలు తనపై కుట్రలు పన్నుతున్నారని బాలినేని మథన పడుతున్నారు. అయితే ఇలాంటి పరిస్థితులు ఆయన చేజేతులా తెచ్చుకున్నారని ఆయనను వెన్నంటి ఉన్న కేడర్‌లో కొందరు నేతలు బహిరంగంగానే వ్యాఖ్యానిస్తున్నారు. సిఎం జగన్ జిల్లాపర్యటన సంద ≫2

## రోడ్డు ప్రమాదంలో ఆర్మీ జవాన్ దుర్మరణం

**విశాఖపట్నం, మే 6, ప్రభాతవార్త :** అనకాపల్లి జిల్లా చీడికాడ మండలంలోని దిబ్బపాలెం గ్రామానికి చెందిన ఓ ఆర్మీ జవాన్ రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందారు. వివరాల్లోకి వెళ్తే జిల్లాలోని దిబ్బపాలెం గ్రామానికి చెందిన మధుమంతి మహేశ్ అనే వ్యక్తి ఆర్మీ జవాన్‌గా పంజాబ్‌లో విధులు నిర్వహిస్తున్న ఆయన డ్యూటీలో భాగంగా తోటి ఆర్మీ ఉద్యోగులతో కలిసి ఢిల్లీ వెళ్లారు. ఈ క్రమంలో ప్రత్యేక వాహనంలో తిరిగి వస్తుండగా మార్గమధ్యలో ట్రాఫిక్ అధికంగా ఉంది. దీంతో ఆయన వాహనం దిగి ట్రాఫిక్ క్లియర్ చేస్తుండగా అధిక వేగంతో ప్రయాణిస్తున్న ఓ బైక్ మహేశ్‌ను ఢీకొట్టింది. దీంతో తీవ్ర గాయాలపాలైన మహేశ్‌ను తోటి ఆర్మీ ఉద్యోగులు సమీపంలోని ఓ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఆయన మృతి చెందారు. మహేష్ మృతి చెందిన సమాచారాన్ని ఆర్మీ ఉన్నత అధికారులు ఆయన కుటుంబ సభ్యులకు అందించారు. మహేష్‌కు ఇటీవలే వివాహమైంది మాకవరపాలెం మండలానికి చెందిన యువతితో ఈ ఏడాది ఫిబ్రవరి 22వ తేదీన వివాహం జరిగింది. సెలవుల అనంతరం ఇటీవలే మహేశ్ రక్షణ రంగంలో విధి నిర్వహణకు వెళ్లారు. వివాహమై రెండు నెలలు కాకుండానే మహేశ్‌ను బైక్‌రూపంలో మృత్యువుకబళించింది. మహేష్ మృతితో ఆయన భార్య తల్లి కన్నీటిపర్యంతమయ్యారు.





ప్రమాణ స్వీకార అనంతరం అభివాదం చేస్తున్న రాజ దంపతులు



ఛార్లెస్ పట్టాభిషేకానికి హాజరైన ఉపరాష్ట్రపతి ధన్‌ఖడ్

# సింహాసనంపై ఛార్లెస్

≫ ధరించారు. రెండువేలమందికిపైగా అతిథులు రాజకుటుంబీకులు, విదేశీప్రముఖుల సమక్షంలో కింగ్‌ఛార్లెస్3 సింహాసనాన్ని అధిష్టించగా ఆయన సతీమణి కెమిల్లాకు రాణిగా కిరీటం అలంకరించారు. పట్టాభిషేకం కోసం కింగ్‌ఛార్లెస్ దంపతులు సాంప్రదాయంగా వస్తున్న బంగారుపూతతో చేసిన ప్రత్యేక బగ్గీలో కాకుండా ఆధునికరించిన డైమండ్ జూబ్లీ స్టేట్‌కోచ్ బగ్గీలో బకింగమ్‌ప్యాలెస్‌నుంచి వెస్ట్‌మినిస్టర్ అబేకు చేరారు. ఆ తర్వాత కాంటెర్‌బరీ ఆర్చ్‌బిషప్ తొలుత ఛార్లెస్‌ను పరిచయంచేసారు. అన్నివైపులా కనిపించేలా నాలుగు దిక్కులా రాజుప్రదక్షిణచేస్తున్నట్లు తిరుగుతంటే ఈపరిచయం జరిగింది. అనంతరంచట్టాన్ని కాపాడతానని దయతో న్యాయంతోపాలన కొనసాగిస్తానని ఛార్లెస్‌ప్రమాణంచేసారు. తర్వాత చర్చ్ఆఫ్ ఇంగ్లండ్‌కు నమ్మకస్థుడైన క్రిస్టియన్‌గా ఉంటానని ఛార్లెస్ రెండోప్రమాణంచేసారు. ఈ కార్యక్రమం పూర్తయ్యాక సభికులు భగవంతుడు రాజును రక్షించుగాక అంటూ ఆలపించారు. ప్రమాణం ముగియగానే సభలోప్రార్థనలుచేసారు. బ్రిటన్‌ప్రధానిరిషీసునక్ బైబిల్‌లోని కొన్ని పంక్తులను పఠించారు. ఈ సారి పట్టాభిషేకం వేడుకల్లో భిన్న మత విశ్వాసాలకు పెద్దపీట వేస్తున్నట్లు కాంటెబరీ ఆర్చ్‌బిషప్ కార్యాలయంఇప్పటికే ప్రకటించింది. ప్రమాణం, ప్రార్థనల తర్వాత 1300వ సంవత్సరంలో కింగ్ ఎడ్వర్డ్ చేయించిన సింహాసనాన్ని కింగ్‌ఛార్లెస్3 అధిష్టించారు. కింది అరలో స్కాట్లాండ్‌నుంచి తెచ్చినపవిత్ర రాయిని ఉంచారు. అనంతరం కింగ్‌ఛార్లెస్‌ను జెరూసలేంనుంచి తెచ్చిన పవిత్రనూనెతో అభిషేకించారు. చేతులు, ఛాతీ, తలపై నూనెను రాసారు. ఆదంతాతెరచాటుప్రక్రియగాముగించారు. తర్వాత బంగారు తాపడంతోచేసిన మహారాజ గౌన్‌ధరించి సింహాసనంపై కూర్చున్నారు. తర్వాత శిలువతో ఉన్న గోళాకారం బంగారురాజముద్ర రాజదండం ఆర్చ్‌బిషప్ ఆయనకు అందించారు. కుడిచేతినాలుగో వేలుకు ఉంగరం తొడిగిన అనంతరం కిరీటధారణ జరిగింది. తర్వాత సభికులంతా గాడ్‌సేవ్‌కింగ్ అంటూ నినాదాలుచేసారు. రాజఖడ్గాన్ని చేతిలో పట్టుకుని ప్రత్యేకంగాచేయించిన సింహాసనంపై ఛార్లెస్ ఆసీనులయ్యారు. రాజు ఆసీనులయిన వెంటనే ఆర్చ్ బిషప్‌తోపాటు యువరాజు ప్రిన్స్ విలియం మోకాళ్లపై వంగి కూర్చుయని రాజుకాళ్లకు చేతిని ఆనించి ఆయన కుడిచేతిని ముద్దాడారు. అనంతరం రాణి కెమెల్లాపై పవిత్రనూనె చల్లి నిరాడంరంగా కిరీటధారణ చేసారు.

# టెన్త్‌లో బాలికల హవా

≫ 39 స్కూళ్లల్లో సున్నా శాతం ఫలితాలు నమోదయ్యాయి.ఇది కొంత ఆందోళన కలిగించే పరిస్థితి. కారణాలను అన్వేషించాల్సి ఉంది. ఈ ఏడాది ఫలితాల్లో పార్వతీపురం మన్యం జిల్లా 85శాతం ఉత్తీర్ణతతో టాప్‌లో ఉండగా,60.39శాతంతో నంద్యాల జిల్లా లాస్ట్‌లో ఉంది.ఫలితాల్లో 84.53శాతంతో శ్రీకాకుళం,82.68శాతంతో విశాఖ,78.49శాతంతో కడప రెండు,మూడు,నాలుగు స్థానాల్లో నిలిచాయి. పరీక్షల నిర్వహణ నుంచి ఫలితాల ప్రకటన వరకు పకడ్బందీగా వ్యవహరించిన విద్యాశాఖ తీసుకుంది. సీబీఎస్ఈ తరహాలో ఆరు సబ్జెక్టులకే టెన్త్ పరీక్షలను ఎస్ఎస్‌సీ బోర్డు నిర్వహించారు.పరీక్షా కేంద్రాలను నో మొబైల్ జోన్‌లు చేసింది.పరీక్ష ఫలితాలను తెలుసుకోవడానికి ప్రభుత్వం హెచ్‌టిటిపిఎస్/బిఎస్ఇ.ఏపి.జీవోవి.ఇన్/ పేరిట వెబ్‌సైట్‌ను ఏర్పాటు చేసింది.దీని ద్వారా ఫలితాలను తెలుసుకోవడంతో పాటు ప్రైమరీ మార్కుల లిస్టును డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.పదవ తరగతి ప్రస్తుత పరీక్షల్లో ఫెయిల్ అయినవారికి జూన్ 2 నుంచి 10 వరకు అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహిస్తారు. ఈ పరీక్షలకు దరఖాస్తు చేసుకునేందుకు తుది తేదీ మే17గా నిర్ణయించారు. రూ.50 లేట్ ఫీజు చెల్లింపుపై మే నెల 22వ తేదీ వరకు అవకాశం కల్పిస్తారు.ఈ పరీక్షలకు సంబంధించి షెడ్యూల్‌ను త్వరలో విడుదల చేస్తారు.టెన్త్ పరీక్షల్లో తప్పిన వారికి ప్రత్యేకంగా తరగతులను నిర్వహిస్తారు.ఫలితాలకు సంబంధించి రీకౌంటింగ్, రీవెరిఫికేషన్ దరఖాస్తుకు మే 13వ తేదీలోపు గడువుగా నిర్ణయించారు.ఈ ఏడాది ఫలితాల్లో బాలుర కన్నా బాలికలు ఉత్తీర్ణత 6.11 శాతం అధికంగా ఉంది. ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తీర్ణత శాతం పెరగడం,ప్రభుత్వ ఆశ్రమ (రెసిడెన్షియల్) పాఠశాలల్లో 92.25శాతం మంది ఉత్తీర్ణత సాధించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో మెరుగైన విద్యావిధానం అమలవుతుందనడానికి ఇదే నిదర్శనమన్నారు.పాఠశాల విద్యా ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ ప్రకాశ్ మాట్లాడుతూ ఫలితాల్లో విజయం సాధించిన వారి అభినందనలు అన్నారు.పరీక్ష ఉత్తీర్ణులు కాని నిరాశ పడవసరం లేదన్నారు.మరో ప్రయత్నం చేయాలన్నారు.తాను పాఠశాల విద్యార్థిగా ఉన్నప్పుడు చదివిన ఒక పద్యాన్ని ప్రవీణ్ ప్రకాశ్ చదివి వినిపిస్తూ ప్రయత్నం చేసేవారికి అపజయం ఉండదన్నారు. ఓటమిని సవాల్‌గా స్వీకరిస్తే విజయం మనదే వరిస్తుందన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను కించ పర్చవద్దన్నారు. పాఠశాల విద్యాశాఖ విద్యార్థులు ఉన్నత విద్యలో రాణించడానికి వీలుగా స్కూల్ స్థాయి నుంచే నాణ్యమైన విద్యను అందిస్తుందన్నారు.

# బాలినేని చుట్టూ కారుమబ్బులు

≫ ర్భంగా పోలీసులు అడ్డుకోవడంతో అలిగి తిరిగి వెళ్లిపోతున్న బాలినేనిని స్వయంగా జగన్ జోక్యం చేసి వేదికపైకి రప్పించారు. నెల్లూరు, చిత్తూరు. కడప జిల్లాల రీజనల్ కోఆర్డినేటర్‌గా మార్చడం ఇష్టం లేని బాలినేని కనీసం సిఎం జగన్‌తో ఎలాంటి సంప్రదింపులు చేయకుండా ఆ పదవికి రాజీనామా చేయడంకూడా సరికాదని ఆయన వర్గీయులు విచారం వ్యక్తం చేస్తున్నారు. దీనిపై కూడా జగన్ వెంటనే స్పందించి బాలినేని తాడేపల్లికి పిలిపించుకుని చర్చలు జరిపారు. ఆ సమయంలో కూడా బాలినేని ఏమాత్రం తగ్గకుండా జిల్లాలోని నేతలు వైవీ సుబ్బారెడ్డి, మంత్రి ఆదిమూలపు సురేష్‌లతో పాటు పలువురిపై ఆరోపణలు చేసినట్లు సమాచారం. టిటిడి ఛైర్మన్ సుబ్బారెడ్డి వరుసకు జగన్‌కు బాబాయ్ అవుతారు. ముందు నుంచీ సుబ్బారెడ్డికి జగన్ సముచిత స్థానంతో గౌరవిస్తూ ఉంటారు. దీనితో బాలినేని చేసిన ఆరోపణల్లో వాస్తవం లేదని అధిష్టానం భావించిందన్న ప్రచారం జరుగుతోంది. కనీసం తాను రాజీనామా చేసిన రీజనల్ కోఆర్డినేటర్ పదవిని తిరిగి నిర్వహిస్తే కొంతవరకు సానుకూలత ఏర్పడి ఉండేది. జగన్‌తో భేటి అయిన రెండు రోజుల వ్యవధిలోనే బాలినేని కోరుకున్న డిఎస్‌పిని అనంతపురం జిల్లాకు బదిలీ చేయడం ద్వారా బాలినేని మాట అధిష్టానం వద్ద చెల్లుబాటు కాలేదన్న సంకేతాన్ని పార్టీ అధిష్టానం ఇచ్చినట్లు అయ్యింది. మంత్రి పదవి కోల్పోయిన వెంటనే బాలినేనికి మద్దతుగా ప్రకాశం జిల్లాలో పలు ప్రాంతాల్లో నిరసన ప్రదర్శనలు జరిగాయి. ముఖ్యంగా ముఖ్యమంత్రికి అత్యంత సన్నిహితంగా మెలుగుతున్న సజ్జల వ్యతిరేక నినాదాలు చేయడం, ఆయన దిష్టిబొమ్మ దగ్ధంచేయడం జగన్‌కు ఏమాత్రం నచ్చలేదని తెలుస్తోంది. ఇదే సమయంలో జిల్లాలో పార్టీలో చిచ్చురేపే కార్యక్రమాలు కొన్ని బాలినేని చేశారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రధానంగా డాక్టర్ మాదాసి వెంకయ్యను ఇంఛార్జి బాధ్యతల నుంచి బాలినేని తప్పించారని ప్రచారం జరిగింది. దీనితో మాదాసి వర్గీయులు బాలినేనిపై గుర్రుగా ఉన్నారు. బాలినేని వర్గానికి చెందిన అశోక్‌బాబుకు ఇంఛార్జిగా నియమించడం మరింత సమస్యగా మారింది. ముఖ్యంగా బాలినేని బావ, తిరుమల తిరుపతి దేవస్థానం ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డిల మధ్య దూరం పెరిగింది. ఒంగోలు ఎంపి టికెట్‌ను వైవి ఆశిస్తున్న సమయంలో తెలుగుదేశం పార్టీలో ఉన్న మాగుంట శ్రీనివాస రెడ్డిని తెరపైకితీసుకువచ్చి ఆయనకు టికెట్ ఇప్పించుకున్నారు. ఈ ఘటన వైవివర్గంలో తీవ్రస్థాయిలో నిరసనకు దారితీసింది. మార్కాపురం ఎమ్మెల్యే నాగార్జునరెడ్డితోకూడా బాలినేనికి విభేదాలు పొడ చూపాయి. ఉమ్మడి తెలుగు రాష్ట్రంలో ఆర్టీసీ ఛైర్మన్‌గా పనిచేసిన కరీంనగర్ జిల్లా పెద్దపల్లికి చెందిన గోనె ప్రకాశరావు రెండు రోజులక్రితం బాలినేని వ్యవహారంపై విరుచుకుపడ్డారు. ప్రకాశం జిల్లాలో పలుప్రాంతాల్లో బాలినేనికి కొందరు నేతలు వ్యతిరేకంగామారారు. ప్రధానంగా ఆయనను తప్పనిసరిగా మంత్రిమండలినుంచితప్పిస్తారని సుమారు సంవత్సరం క్రితంనుంచే ప్రచారం ప్రారంభమైంది. దీనితో చాలా మంది నేతలు ఆయనకు దూరంగా ఉండటం ప్రారంభించారు. అనుకున్నట్లే ఆయనను జగన్ మంత్రి మండలి నుంచి తొలగించారు. దీనికి తెరవెనుక వైవి సుబ్బారెడ్డి చక్రంతిప్పారని బాలినేని పలుమార్లు సన్నిహితుల వద్ద వాపోయారు. చివరకు పార్టీలో తన పరిస్థితిపై కళ్లనీళ్లు పెట్టుకునే పరిస్థితి నెలకొంది. కాగా ఆయన పార్టీ మారేందుకు నిర్ణయించుకుని సమస్యలు సృష్టిస్తున్నారని ఒక వర్గం జోరుగా ప్రచారం చేస్తోంది. అయితే సిఎంతో జరిగిన సమావేశంలో తనకు పదవులు లేకపోయినా పార్టీని వీడనని చెప్పినట్లు సమాచారం. ఏది ఏమైనా బాలినేనికి పార్టీలో వ్యతిరేకతలు ప్రారంభం కావడంతో పాటు అధిష్టానంలో కూడా పట్టుకోల్పోయారని ప్రచారం జరుగుతోంది. ఈ తరుణంలో ఆయన భవిష్యత్తు ప్రణాళిక ఏమిటన్న అంశం చర్చనీయంగా మారింది.

# రాష్ట్ర స్థాయి ఫస్ట్ ర్యాంక్ ప్రియంవద



**హిందూపురం టౌన్, మే 6 ప్రభాతవార్త :** పదవ తరగతి ఫలితాలు శనివారం విడుదల య్యాయి. ఈ ఫలితాల్లో సత్యసాయి జిల్లా హిందూపురం పట్టణానికి చెందిన నారాయణ ఒలంపియాడ్ పాఠశాల విద్యార్థిని ప్రియంవద 597/600 మార్కులతో రాష్ట్రస్థాయి మొదటి ర్యాంకు సాధించింది. విద్యార్థిని తల్లి దండ్రులు సంగమేష్, రాగిని దంపతులు పట్టణంలోని ప్రైవేటు పాఠశాలలలో పనిచేస్తున్నారు. కుమార్తె రాష్ట్రస్థాయి మొదటి ర్యాంకు సాధించడంతో తల్లిదండ్రులు మిఠాయిలు పంచి సంబరాలు చేసుకున్నారు. ఇదే పాఠశాలకు చెందిన అద్విక్ అనే విద్యార్థి 596/600 మార్కులు సాధించగా నిషాత్ 591/600 మార్కులు వచ్చాయి. ఇదే పాఠశాలలో 27 మంది విద్యార్థులు 550 పైన మార్కులు సాధించగా 62 మంది విద్యార్థులు 500పైగా మార్కులతో ఉత్తీర్ణులైనట్లు పాఠశాల యాజమాన్యం తెలిపింది.




# టెన్త్ ఫలితాల్లో 'శ్రీచైతన్య' విద్యార్థుల హవా

**అమరావతి, మే6, ప్రభాతవార్త:** రాష్ట్రవ్యాప్తంగా శనివారం విడుదలైన ఎస్ఎస్‌సి పరీక్షా ఫలితాల్లో శ్రీచైతన్య విద్యార్థులు విజయ ఢంకామ్రోగించారు.. విజయవాడ జోన్‌లో పి.తేజశ్వంత్ అత్యధిక మార్కులు 596 సాధించి ప్రథమస్థానంలో నిలిచారు. ఎల్‌విఎన్ శరణ్య 595 మార్కులు సాధించి ద్వితీయ స్థానంలో నిలవగా, 594 మార్కులతో కె.శ్రీరాఘవ,. సిహెచ్. శ్రీసహస్ర, వి.రిషిత, బి.రోహిత్ దత్త, కె.హర్షిత్ తృతీయస్థాం కైవసం చేసుకున్నారు.. రాష్ట్ర వ్యాప్తంగా శ్రీచైతన్య ప్రథమ స్థానంలో నిలవడం గమనార్హం.. అయితే 595 మార్కులుపైన ఇద్దరు విద్యార్థులు,. 590 పైన 58 మంది, 580పైన 327 మంది విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించారు. కృష్ణాజిల్లాలో590 మార్కులు పైన సాధించిన విద్యార్థుల్లో 75శాతం శ్రీచైతన్య విద్యార్థులే.. ఈసందర్భంగా శ్రీచైతన్య ఎగ్జిక్యూటివ్ జనరల్ మేనేజర్ మద్దినేని మురళీకృష్ణ మాట్లాడుతూ దీనికి కారణం సి-బ్యాచ్, ఎంపిఎల్, ఐపిఎల్, సిఐఐపిఎల్, ఎస్-బ్యాచ్ వివిధ రకాలుగా విద్యార్థులను తీర్చిదిద్దే పటిష్టమైన విద్యా విధానం, స్టాండర్డ్ మెటీరియల్, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయ బృందంతోపాటు, విద్యార్థుల కృషి, తల్లిదండ్రుల ప్రోత్సాహంతో ఈ విజయం సాధించగలిగామని తెలియజేస్తూ విద్యార్థులను, తల్లిదండ్రులను అభినందించారు.

# స్కూళ్లలో సెమిస్టర్ విధానం

≫ ఉండకూడదని స్పష్టం చేసారు.పాఠ్యపుస్తకాలకు వాడే అట్ట, లోపలి పుటలు,వాటిపై పాఠ్యాంశాలకను గుణంగా ముద్రించే చిత్రాలు ఇతరంశాల్లో శ్రద్ధ పెట్టాలని సీఎం జగన్ అధికారులను ఆదేశించారు. మే చివరి నాటికి పాఠ్యపుస్తకాలు ఎట్టి పరిస్థితుల్లో ముద్రించాలని సీఎం జగన్ ఆదేశించారు.అంతే కాకుండా అధికారులు చెప్పినట్లు 1వ తరగతి నుంచి పదో తరగతి వరకు 404 టైటిళ్లలో 5.05 కోట్ల పుస్తకాలను సిద్ధం చేయాలని ఆదేశించారు.అన్ని తరగతుల పుస్తకాలను రెండు సెమిష్టర్లుగా ద్విభాషా(బైలింగ్యువల్) విధానంలో ముద్రించి ఇస్తారు.ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు జూన్‌లో స్కూళ్ళు తెరిచిన వెంటనే సెమిష్టర్ 1 పుస్తకాలను జగనన్న విద్యాకానుక కిట్లతో కలిపి ఇస్తారు. 2023-24 విద్యాసంవత్సరంలో 6,7,9వ తరగతుల విద్యార్థులకు కుడా ఎన్సీఈఆర్టీ కరిక్యులమ్‌తో కూడిన పాఠ్యపుస్తకాలను ఏపీ పాఠశాల విద్యాశాఖ ప్రవేశపెడుతుంది.

ఈ ఏడాది 6,7 తరగతుల్లో ఇంగ్లీషు,గణితం, సైన్స్ సబ్జెక్టులకు ఎన్సీఈఆర్టీ పాఠ్యపుస్తకాలను అందిస్తారు. తెలుగు, సాంఘిక శాస్త్రం, హిందీ పాఠ్యంశాలకు రాష్ట్ర విద్యాశిక్షణా మండలి సిలబస్‌తో కూడిన పాఠ్యపుస్తకాలను అందజేస్తారు. ఆయా సబ్జెక్టులకు సంబంధించిన పాఠాల్లో అత్యున్నత సామర్ధ్యాలను సమకూర్చడంతో పాటు ఇతర రాష్ట్రాల విద్యార్థులతో పోటీపడేలా పాఠ్యంశాల్లో ఎన్సీఈఆర్టీ సిలబస్ ఉంటుంది,స్థానిక సంస్కృతి, సంప్రదాయాలు, ఇతర చారిత్రక అంశాలపై విద్యార్థులకు అవగాహన పెంచేందుకు వీలుగా రాష్ట్ర విద్యాశిక్షణా మండలి(ఎస్సీఈఆర్టీ) రూపొందించిన సోషల్ పాఠ్యపుస్తకాలను అందించాలన్న సిఎం జగన్ ఆదేశాలకనుగుణంగా ఆ టెక్ట్స్ బుక్‌లు రూపొందాయి.

గత ఏడాది 8వ తరగతిలో ఇంగ్లీషు, లెక్కలు, సైన్సు, సాంఘికశాస్త్రం, హిందీ పాఠ్య పుస్తకాలు అందుబాటులోకి తీసుకుని వస్తారు. మేథ్స్, సైన్స్ ఇంగ్లీష్, హిందీతో పాటు ఎన్సీఈఆర్టీ సిలబస్‌తో పంపిణీ చేస్తారు.9వ తరగతి తెలుగు పాఠ్యంశంలో రాష్ట్ర విద్యా శిక్షణా మండలితో కూడిన పాఠ్యపుస్తకాలను అందించనున్నారు.10వ తరగతి విద్యార్థులకు 2023-24 విద్యాసంవత్సరానికి గతంలో మాదిరిగానే రాష్ట్ర విద్యాశిక్షణా మండలి పాఠ్యపుస్తకాలనే అందిస్తారు.పాఠ్యంశాల వారిగా విద్యను బోధించేందుకు టీచర్లుకు ఐఐటీ మద్రాస్ ఆధ్వర్యంలో సర్టిఫికెట్ కోర్సుల ఏర్పాటుకు సీఎం జగన్ అనుమతిని ఇచ్చారు. మ్యాథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీల్లో బోధనా పద్దతుల్లో నైపుణ్యాలను పెంచేలా కోర్సు ఉంటుంది వచ్చే రెండేళ్లపాటు ఈ సర్టిఫికేట్ కోర్సు కొనసాగుతుంది.1998 డీఎస్సీ అభ్యర్థులకు వేసవి శిక్షణ తరగతులు నిర్వహిస్తారు. పిల్లల సంఖ్యకు తగినట్లు సమీక్ష చేసుకుని వారి అవసరాలకు అనుగుణంగాపాఠ్యంశాల వారిగా టీచర్లను నియమించాలని సిఎం జగన్ ఆదేశించారు. ప్రభుత్వ స్కూళ్లలో పిల్లలకు పాఠాలు చెప్పడానికి ఎక్కడా కుడా ఉపాధ్యాయులు లేరన్న మాట రాకూడదన్నారు. ఇంటరాక్టివ్ ఫ్లాట్ ఫ్యానెల్స్ (ఐఎఫ్‌పీ) ఏర్పాట్లుపైన సీఎం జగన్ సమీక్షలో ప్రస్తావించారు.స్కూల్ పిల్లలకు టోఫెల్ సర్టిఫికెట్ పరీక్షలపై సిఎం జగన్ అధికారులకు కీలకాదేశాలు జారీ చేసారు.3 నుంచి 5 గ్రేడ్లు ప్రైమరీ విద్యార్థులకు టోపెల్ పరీక్షలు,ఉత్తీర్ణులైన వారికి టోపెల్ ప్రైమరీ సర్టిఫికేట్ ఇస్తామన్నారు,6 నుంచి 10 గ్రేడ్లు వారికి జూనియర్ టెఫెల్ పరీక్షలు ఉంటాయన్నారు.వీరికి జూనియర్ స్టాండర్డ్ టోఫెల్ పరీక్షలు ఏర్పాటు చేస్తామన్నారు.మొత్తం మూడు దశల్లో వీరికి టోపెల్ పరీక్ష, ప్రైమరీ స్థాయిలో లిజనింగ్, రీడింగ్ నైపుణ్యాల పరీక్ష జరుగుతుందన్నారు.ప్రైమరీ స్థాయిలో లిజనింగ్, రీడింగ్ నైపుణ్యాల పరీక్ష జరిగిందన్నారు. జూనియర్ స్టాండర్డ్ స్థాయిలో లిజనింగ్,రీడింగ్, స్పీకింగ్ నైపుణ్యాల పరీక్ష ఉంటుందన్నారు.ఈ పరీక్షల కోసం విద్యార్థులను,టీచర్లును సన్నద్ధం చేసేలా ఇ- కంటెంట్ రూపొందించాలని సీఎం జగన్ ఆదేశించారు. విద్యార్ధులకు ట్యాబులు పంపిణీ, వారు వినియోగిస్తున్న తీరుపై సీఎం జగన్ అధికారులు వివరించారు. ట్యాబులు ఎక్కడ మరమ్మత్తు వచ్చినా వెంటనే దానికి రిపేరు చేసేవిధంగా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. విద్యార్థులకు అందించిన ట్యాబులకు సంబంధించి ఎలాంటి సమస్య వచ్చినా, వెంటనే ఫిర్యాదు చేయడానికి వీలుగా ఒక ఫిర్యాదు నంబరును స్కూల్లో ఉంచాలన్నారు. ఏ సమస్య వచ్చినా, రెండు మూడు రోజుల్లో పరిష్కరించి తిరిగి విద్యార్ధులకు అప్పగిస్తున్నామని అధికారులు సీఎం జగన్‌కు తెలిపారు.సీఎం జగన్ ఆదేశాలను అనుసరించి టెన్త్ పరీక్షలను సమర్ధవంతంగా నిర్వహిస్తున్నామని అధికారులు వెల్లడించారు.

గత అనుభవాలను దృష్టి లో ఉంచుకుని పకడ్బందిగా పరీక్షలు నిర్వహించా మన్నారు. ఎక్కడా ప్రశ్నాపత్రాల లీకేజీలకు ఆస్కారం లేకుండా పరీక్షలు జరిగాయన్నారు.నో మొబైల్ జోన్స్‌గా పరీక్షా కేంద్రాలను మార్చామ న్నారు. ఎవ్వరికి కుడా మొబైల్ అనుమతి లేకుండా చర్యలు తీసుకున్నామని సిఎం జగన్ వ్యాఖ్యానించారు. పదవ తరగతి ఫలితాల్లో 72శాతానికి పైగా ఉత్తీర్ణత రావడం,ప్రభుత్వ పాఠశాలలు, గురుకుల పాఠశాలల్లో మంచి ఫలితాలు రావడం విద్యారంగంలో ప్రభుత్వం తెచ్చిన సంస్కరణలే

## వారం - వర్జ్యం

**7-5-2023 ఆదివారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం ఉత్తరాయనం

వైశాఖ మాసం, కృష్ణ పక్షం, కార్తె భరణి

విదియ రా.08-50; అనూరాధ రా.09-07

వర్జ్యం రా.2-31 ల 04-03

రా.కా.సా.4-30 - 6-00 వ

యమగండం మ.12-00 ల 1-30 వ

దుర్ముహూర్తం సా.4-24 ల 5-12

## వార్తాఫలం

**మేషం:** ప్రయాణం లాభిస్తుంది. అన్ని వ్యవహారాల్లో విజయం సాధిస్తారు.

**వృషభం:** ఉద్యోగులకు పనివత్తిడి ఉంటుంది. శుభ వార్తలు వింటారు.

**మిథునం:** శుభ కార్యాలకు అనుకూలం. చిన్ననాటి మిత్రులను కలుసుకుంటారు.

**కర్కాటకం:** గృహ/భూమి కొనుగోలు. ధార్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు.

**సింహం:** శక్తి సామర్థ్యాలకు గుర్తింపు లభిస్తుంది. ఉద్యోగులకు స్థానచలనం.

**కన్య:** వృథా ఖర్చులుంటాయి. ఆరోగ్య సమస్యలను నిర్లక్ష్యం చేయకండి.

**తుల:** విద్యార్థులకు విజయం. ఉద్యోగులకు పదోన్నతి లభిస్తుంది.

**వృశ్చికం:** సామాన్యంగా ఉంటుంది. రుణాలు తీర్చడంలో ఇబ్బందులు.

**ధనుస్సు:** వ్యాపారులకు పోటీ అధికం. వృత్తి ఉద్యోగాల్లో వున్నవారికి ధన లాభం.

**మకరం:** విశేష వస్తువులు కొనుగోలు. ఆరోగ్యం బాగుంటుంది.

**కుంభం:** ఉద్యోగ ప్రయత్నం ఫలిస్తుంది. దూర ప్రాంత ప్రయాణ సూచన.

**మీనం:** ఉద్యోగులకు బాగుంటుంది. వృథా ఖర్చులను నియంత్రిస్తారు.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

### SINGAM KUIL WHITE SATURDAY
DrawDate on:06/05/23

DAY - SINGAM SERIES Dr No:185
1st Prize Rs.100000/- 763443
2nd Prize Rs.7000/- 27795
3rd Prize Rs.3500/-
03329 08338 09850 31739 47451
48259 57844 77704 89914 91079
4th Prize Rs.200/-
0953 3145 3495 3498 4355 5612 5815
7952 9164 9521
5th Prize Rs.100/-
0338 1160 1651 4216 4656 6207 7162
7200 8312 9761
6th Prize Rs.50/-
0207 1794 2989 4341 5886 7467 9158
0217 1933 3112 4409 6273 7652 9310
0308 1991 3158 4489 6465 7727 9486
0480 2015 3551 4550 6540 7728 9493
0497 2035 3585 4632 6695 7838 9651
0705 2095 3713 4680 6716 7857 9672
0727 2167 3731 4804 6742 7867 9847
0741 2441 3785 5010 6960 8163 9875
0769 2459 3802 5117 7013 8430 9924
0907 2543 3805 5302 7062 8438 9936
1069 2588 3827 5421 7156 8486
1085 2615 4021 5513 7179 8491
1371 2682 4222 5672 7255 8495
1695 2755 4233 5840 7273 8697
1733 2801 4262 5842 7284 8755

DAY - KUIL SERIES Dr No:185
1st Prize Rs.100000/- 314389
2nd Prize Rs.7000/- 76609
3rd Prize Rs.3500/-
04702 09411 16551 53565 54443
56769 58177 75727 83323 87580
4th Prize Rs.200/-
0857 1199 2268 4256 4561 6433 7350
7527 7596 9890
5th Prize Rs.100/-
0033 0387 0621 1169 1605 5090 5794
7049 8366 8491
6th Prize Rs.50/-
0181 1333 2788 4519 5960 7577 9031
0260 1479 2983 4688 5962 7635 9098
0304 1595 3036 4845 6105 7684 9121
0384 1890 3112 4916 6269 7694 9182
0403 2012 3152 5060 6456 7765 9403
0497 2021 3214 5113 6627 7987 9416
0521 2056 3266 5139 6767 8058 9438
0708 2253 3354 5145 6841 8128 9826
0722 2283 3509 5420 6899 8259 9923
0846 2400 3618 5472 6962 8456 9989
0910 2544 3827 5655 6989 8501
1011 2600 4033 5888 7127 8643
1032 2650 4180 5897 7245 8650
1062 2670 4227 5903 7400 8709
1104 2721 4470 5911 7459 8768

### ROSA DEAR DIAMOND SATURDAY
DrawDate on:06/05/23

DAY - ROSA SERIES Dr No:185
1st Prize Rs.100000/- 998936
2nd Prize Rs.7000/- 41847
3rd Prize Rs.3500/-
00886 05203 12963 13244 15746
32706 54559 76347 76385 94864
4th Prize Rs.200/-
1240 1842 2563 3093 6706 6914 7285
8545 8591 9261
5th Prize Rs.100/-
0262 0880 0905 1468 2436 5555 5759
6389 6690 9916
6th Prize Rs.50/-
0052 1358 2881 4672 6539 8064 9132
0087 1376 3209 4761 6649 8156 9138
0234 1408 3224 4789 6929 8166 9183
0391 1489 3233 4897 6985 8263 9191
0409 1731 3265 5058 7165 8411 9224
0482 1867 3301 5115 7303 8460 9316
0609 1935 3385 5162 7382 8649 9347
0828 2041 3470 5164 7415 8653 9482
0837 2185 3657 5236 7554 8677 9696
0929 2233 4031 5324 7604 8705 9933
0952 2434 4088 5822 7718 8718
0990 2486 4188 5847 7815 8886
1007 2732 4222 6160 7854 8910
1265 2735 4223 6249 7921 8933
1318 2774 4636 6470 7978 9058

DAY - DEAR SERIES Dr No:185
1st Prize Rs.100000/- 845265
2nd Prize Rs.7000/- 63387
3rd Prize Rs.3500/-
23396 34410 52799 52875 60371
61115 74732 76772 81126 98957
4th Prize Rs.200/-
0209 0520 2492 4273 4523 6266 6597
6777 7732 8610
5th Prize Rs.100/-
0705 0912 3894 4675 5175 5812 5864
6837 8201 8757
6th Prize Rs.50/-
0047 1886 3394 5062 6455 7779 9013
0056 1892 3693 5082 6493 7874 9197
0173 2019 3722 5347 6588 7934 9299
0192 2144 3782 5745 6757 7974 9307
0280 2327 3865 5751 6849 8177 9441
0339 2463 3891 5856 6934 8186 9591
0486 2810 4078 5882 6942 8263 9626
0595 2969 4297 5901 7076 8320 9733
0981 2995 4496 5929 7142 8372 9805
1011 3154 4616 5941 7269 8581 9959
1351 3171 4638 5946 7526 8632
1372 3176 4654 6079 7570 8668
1508 3258 4779 6161 7618 8669
1621 3306 4789 6239 7634 8839
1783 3364 4805 6289 7778 8849

### THANGAM VAIRAM SKILL SATURDAY
DrawDate on:06/05/23

DAY - THANGAM SERIES Dr No:185
1st Prize Rs.100000/- 249847
2nd Prize Rs.7000/- 21251
3rd Prize Rs.3500/-
04748 06704 07435 14698 19145
24688 26835 38797 52188 75632
4th Prize Rs.200/-
1220 2181 2578 3233 3580 3748 4414
6788 8342 9527
5th Prize Rs.100/-
3202 3434 4197 4272 5488 7714 7910
8550 8562 8921
6th Prize Rs.50/-
0038 1662 2588 4489 6430 7421 8833
0323 1738 2848 4618 6472 7423 8861
0440 1821 2916 4654 6517 7426 8960
0457 1855 2962 4685 6532 7828 8987
0473 1881 2990 4690 6644 7853 9009
0480 1934 3078 4773 6908 7858 9314
0623 1958 3175 4884 6953 7938 9557
0837 2044 3578 4984 6965 7996 9568
0984 2183 3620 5068 7132 8079 9581
0998 2256 3641 5124 7158 8233 9593
1183 2297 3796 5316 7182 8332
1227 2377 3797 5510 7216 8370
1336 2420 3970 5521 7282 8647
1363 2489 3984 5594 7371 8664
1409 2562 4468 6148 7413 8726

DAY - VAIRAM SERIES Dr No:44
1st Prize Rs.50000/- 627998
2nd Prize Rs.7000/- 10536
3rd Prize Rs.3500/-
25980 39922 45845 49457 50131
52216 69539 75222 86655 96394
4th Prize Rs.200/-
0558 1353 1506 2003 5954 5993 6152
6165 7909 8226
5th Prize Rs.100/-
1566 1850 3620 3748 4370 4479 5487
8773 9752 9885
6th Prize Rs.50/-
0035 1251 3501 4478 6593 7920 9298
0088 1296 3589 4575 6620 8124 9373
0120 1316 3593 5139 6798 8158 9413
0138 1516 3594 5245 6843 8231 9504
0394 1562 3600 5440 6914 8314 9538
0523 2146 3650 5504 7065 8386 9643
0650 2283 3685 5532 7212 8468 9770
0656 2611 3778 5850 7239 8639 9826
0738 2789 3901 5920 7439 8645 9918
0790 2928 3918 6016 7531 8701 9936
0887 3146 4181 6203 7553 8821
0908 3262 4373 6245 7589 8861
1003 3361 4377 6449 7668 9031
1028 3392 4417 6460 7690 9103
1173 3446 4429 6511 7740 9283

### NALLANERAM MANI SKILL SATURDAY
DrawDate on:06/05/23

DAY - NALLANERAM SERIES Dr No:185
1st Prize Rs.50000/- 428941
2nd Prize Rs.7000/- 05853
3rd Prize Rs.3500/-
06201 24724 31546 33298 36321
46181 72151 79438 82386 83566
4th Prize Rs.200/-
0294 0621 0699 4737 5003 7085 7152
7692 8308 9523
5th Prize Rs.100/-
0332 0528 0978 1216 1580 1726 4300
6111 9691 9955
6th Prize Rs.50/-
0053 2054 3659 5002 5808 6989 8957
0241 2071 3701 5032 5874 7031 9075
0277 2147 3810 5034 6046 7095 9163
0316 2178 3849 5046 6151 7105 9232
0322 2297 3860 5146 6195 7233 9440
0539 2322 3871 5157 6335 7389 9512
0594 2338 3873 5278 6571 7608 9591
0630 2361 4015 5339 6583 7788 9878
0962 2510 4628 5365 6618 7913 9915
1139 2725 4647 5390 6743 8095 9988
1339 3003 4788 5397 6783 8100
1401 3040 4850 5509 6833 8199
1481 3082 4909 5629 6863 8603
1780 3287 4932 5688 6951 8607
1820 3657 4969 5691 6973 8748

DAY - MANI SERIES Dr No:44
1st Prize Rs.50000/- 746226
2nd Prize Rs.7000/- 89727
3rd Prize Rs.3500/-
18776 29616 38943 39758 40355
45786 47726 69428 96804 97251
4th Prize Rs.200/-
1960 2330 3052 3096 4640 4952 6647
8116 9938 9975
5th Prize Rs.100/-
1876 2044 3405 3842 7466 7990 8048
8134 9343 9533
6th Prize Rs.50/-
0374 1537 3250 4655 5656 7609 8782
0385 1734 3284 4680 6049 7641 8840
0461 1777 3349 4690 6084 7678 8907
0710 1845 3660 4755 6095 7698 8915
0737 1977 3701 4793 6250 7776 9012
0818 1982 3826 4810 6392 7807 9217
0834 2085 3887 4841 6684 7941 9286
0848 2114 3999 4957 6895 8021 9327
0911 2130 4007 4991 6940 8140 9632
1028 2172 4128 5147 6956 8223 9852
1330 2462 4181 5215 7111 8331
1353 2534 4185 5459 7307 8568
1396 2610 4186 5488 7347 8587
1510 2815 4280 5518 7477 8643
1529 2834 4490 5539 7481 8690

### KUMARAN VISHNU WAVE SATURDAY
DrawDate on:06/05/23

DAY - KUMARAN SERIES Dr No:185
1st Prize Rs.50000/- 137781
2nd Prize Rs.7000/- 29665
3rd Prize Rs.3500/-
03924 18279 25390 33093 39013
44262 60408 76205 78462 96614
4th Prize Rs.200/-
1148 1360 1734 2074 4839 6394 6589
6724 6877 9921
5th Prize Rs.100/-
0749 1036 2435 3397 3662 4832 7889
8514 9625 9750
6th Prize Rs.50/-
0132 2339 3810 5162 6352 7824 9230
0231 2369 3904 5167 6353 7849 9261
0407 2376 3995 5171 6538 8329 9419
0551 2416 4040 5215 6723 8377 9456
0569 2431 4182 5273 6967 8430 9585
0700 2495 4365 5449 7095 8441 9647
0936 2592 4406 5470 7100 8461 9685
0986 2700 4709 5486 7184 8630 9720
1027 2746 4729 5552 7473 8704 9807
1052 3008 4739 5777 7481 8734 9967
1065 3055 4871 5845 7647 8786
1220 3059 4897 5859 7731 8998
1531 3161 4940 5897 7737 9019
1810 3352 5036 5902 7768 9188
1813 3747 5096 6267 7769 9218

DAY - VISHNU SERIES Dr No:185
1st Prize Rs.50000/- 335439
2nd Prize Rs.7000/- 53868
3rd Prize Rs.3500/-
06171 14805 33029 38023 38984
56288 58221 60524 77562 83128
4th Prize Rs.200/-
0064 0291 2879 3257 3646 8363 8772
9327 9372 9516
5th Prize Rs.100/-
0175 0689 1131 1297 2058 6043 7284
7383 8302 8330
6th Prize Rs.50/-
0173 2460 3754 5274 6768 7625 8846
0196 2507 3841 5370 6866 7643 8852
0238 2522 3918 5424 6902 7720 9020
0474 2555 4214 5527 6927 7755 9034
0736 2621 4289 5563 6938 7807 9070
0777 2820 4398 5623 6942 7852 9164
1078 3056 4438 5653 7079 7884 9314
1412 3079 4583 5733 7139 8088 9358
1506 3450 4807 5854 7156 8350 9899
1545 3494 4854 5946 7333 8401 9963
2207 3499 5023 6188 7431 8568
2274 3507 5035 6223 7464 8649
2348 3540 5103 6377 7600 8703
2432 3555 5161 6476 7619 8724
2435 3653 5184 6618 7620 8825

### SWARNALAXMI LION GOLD SATURDAY
DrawDate on:06/05/23

SWARNALAXMI SERIES Dr No:185
1st Prize Rs.50000/- 761112
2nd Prize Rs.7000/- 37948
3rd Prize Rs.3500/-
15743 26111 26858 37330 48620
59437 61338 72720 83311 83900
4th Prize Rs.200/-
0902 2186 2554 2737 3243 3534 5056
8246 8804 9174
5th Prize Rs.100/-
0779 1218 1661 1805 3695 4708 4812
5293 6378 9119
6th Prize Rs.50/-
0097 2001 3226 4059 5729 7187 8633
0291 2045 3324 4089 5828 7297 8680
0337 2067 3369 4120 5942 7300 8953
0388 2198 3375 4314 6279 7549 9016
0407 2229 3389 4887 6285 7697 9279
0435 2358 3610 4889 6413 7828 9341
0581 2368 3611 4969 6472 7863 9531
0586 2414 3622 5159 6500 7916 9533
0769 2605 3664 5346 6604 7999 9714
0858 2660 3709 5347 6691 8283 9725
0883 2689 3721 5433 6751 8322
0915 2865 3775 5443 6950 8451
1034 2969 3782 5508 7029 8481
1121 3076 3875 5546 7037 8486
1203 3200 4051 5721 7160 8539

DAY - LION SERIES Dr No:44
1st Prize Rs.50000/- 647330
2nd Prize Rs.7000/- 69171
3rd Prize Rs.3500/-
14321 25185 36491 47968 58252
69497 69997 71749 82160 93415
4th Prize Rs.200/-
0218 0297 1503 1742 2754 5033 6965
7816 8582 8842
5th Prize Rs.100/-
0913 1216 1263 2890 5625 6592 8608
8886 9452 9611
6th Prize Rs.50/-
0086 1604 3386 4871 6290 7929 9031
0143 1812 3435 5026 6438 7941 9204
0264 1818 3507 5235 6528 7950 9302
0276 1920 3509 5316 6855 8066 9359
0333 1947 3946 5428 6858 8083 9408
0434 2124 3958 5431 6876 8191 9520
0464 2384 3985 5586 6939 8251 9548
0707 2706 3992 5665 7134 8301 9570
0837 2842 4019 5725 7336 8333 9791
0893 2897 4278 5746 7371 8394 9903
0902 2940 4287 5785 7479 8417
0914 2998 4508 5887 7547 8449
1004 3016 4777 5967 7783 8590
1287 3139 4802 6033 7859 8711
1433 3155 4863 6097 7885 8982

# కార్పొరేట్‌కు దీటుగా ప్రభుత్వ పాఠశాలల ఫలితాలు

## పదిలో సత్తా చాటిన సర్కారీ బడులు

## బాలికలదే హవా!

**శ్రీకాళహస్తి,మే 6 ప్రభాతవార్త: (శ్రీకాళహస్తి నియోజకవర్గంలో శనివారం విడుదలైన పది ఫలితాల్లో బాలికలు తమ సత్తా చాటారు.అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థుల్లో బాలికలు ముందంజలో ఉన్నారు. ఇక ప్రభుత్వ పాఠశాలలు కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా సమాధానం చెప్పారు. మార్కులు సాధించి ప్రభుత్వ పాఠశాలల క్రమశిక్షణను చాటారు.శ్రీకాళహస్తిలోని రాజీవ్‌నగర్ వద్ద నిర్వహిస్తున్న స్కూల్ ఆఫ్ ఎక్సలెన్సి నూరు శాతం ఫలితాలు సాధించి తమ ఉనికిని చాటారు.)**

శ్రీకాళహస్తిపుణ్యక్షేత్రంగానే కాకుండా విద్యావనంగా కూడా విరాలజిల్లుతోంది. ఈ నేపథ్యంలో శనివారం పదవతరగతి పరీక్షా ఫలితాలు వెలిసాయి. శనివారం సాయంత్రానికి అందిన సమాచారం మేరకు ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన విద్యార్థుల్లో బాలికలు సత్ఫలితాలను ఎక్కువ మార్కులు సాధించి ప్రభుత్వ విద్యావిధానానికి మంచిపేరు తెచ్చారు. గత ఏడాది ఫలితాల్లో మొదటి మార్కులు 582లు కాగా ఈ సారి 592 మార్కులు అత్యధికంగా సాధించి చదువులపై తమ పట్టును నిరూపించుకున్నారు. శ్రీకాళహస్తికిసమీపంలోని ప్రభుత్వ ఎక్కలెన్సి ఆఫ్ స్కూల్ నుంచి 33 మంది పదవతరగతి పబ్లిక్ పరీక్షలకు హాజరు కాగా అందరూ పాసై నూరు శాతం ఫలితాలు సాధించి పాఠశాల పేరు ప్రతిష్టలు ఇనుమడింపజేసారు. ఏ కార్పొరేట్‌పాఠశాల విద్యార్థులు కూడా నూరు శాతం ఫలితాలు సాధించలేక పోయారు. ఇక




శ్రీకాళహస్తి మండలం వాంపల్లి జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులు 19మంది హాజరు కాగా 18మంది పాస్‌అయి 95శాతం ఫలితాలు సాధించారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని 22 ప్రభుత్వ పాఠశాలనుంచి4026 మంది హాజరు కాగా 3062 మంది విద్యార్థులు పాస్ అయ్యారు. అలాగే ప్రభుత్వ పాఠశాలల నుంచి హాజరై అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థుల వివరాలు పరిశీలిస్తే శ్రీకాళహస్తి మండలం తొండమనాడు పాఠశాలనుంచి హాజరైన కౌశిక్ అనే విద్యార్థి589 మార్కులు స్కోర్ చేసి తమ సత్తా చాటారు. శ్రీకాళహస్తిలోని బాలికల ఉన్నత పాఠశాల నుంచి హాజరైన పావని 584 మార్కులు, జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలకు చెందిన కె.కావ్య 577మార్కులు, కాసాగార్టెన్‌లోని బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థి జె అనుపమ 573 మారుకలు సాధించగా శ్రీకాళహస్తి మున్సిపల్ పరిధిలోని బాబూఅగ్రహారం మున్సిపల్ ఉన్నత పాఠశాల నుంచి హాజరైన కె.ఖుషిద్ 562 మార్కులు సాధించారు. ఇక మున్సిపల్ సరస్వతి బాయి పాఠశాలకు చెందిన కే.దేవలి 548, తెలుగుగంగ కాలనీలోని గురుకుల పాఠశాలకు చెందిన చెంచుముని 546 రాజీవ్‌నగర్‌లోని స్కూల్‌కు చెందిన స్వప్న 542 మార్కులు సాధించి తమ సత్తా చాటుకున్నారు. శ్రీకాళహస్తిలోని కార్పొరేట్ పాఠశాలల్లో ఈ సారి అనుకున్నంత సత్ఫలితాలను సాధించలేకపోయారని చెప్పవచ్చు. ఈ నేపథ్యంలో బాగా పేరు ప్రతిష్టలున్న పాఠశాలలు కూడా ఫలితాల్లో వెనుకబడ్డాయని చెప్పవచ్చు. శ్రీకాళహస్తిలోని శ్రీ చైతన్యకు చెందిన దీక్షత్, 590 గుణశ్రీ 589 మార్కులు సాధించారు. కాగా విద్యాజ్యోతి పాఠశాలకు చెందిన విద్యార్థి 589 మార్కులు సాధించారు. అలాగే ఎంజిఎం పాఠశాలకు చెందిన విద్యార్థి 582 మార్కులు సాధించారు. రత్నంకుచెందిన సత్యశ్రీవాత్సవ్ 580 కే.యశ్వంతి578 మార్కులు సాధించారు. భాష్యం పాఠశాలకు చెందిన విద్యార్థి కూడా 580 మార్కులు సాధించినట్లు సమాచారం అందింది.




## అన్నమాచార్య జయంతి ఉత్సవాల్లో ఆకట్టుకున్న అన్నమయ్యసంకీర్తనలు

తిరుమల,మే 6ప్రభాతవార్తప్రతినిధి: తొలి తెలుగువాగ్గేయకారుడు తాళ్ళపాక అన్నమాచార్య 615వ జయంతి ఉత్సవాల్లో భాగంగా శనివారం అన్నమాచార్య కళా మందిరంలో సప్తగిరి సంకీర్తనల గోష్టిగానం విశేషంగా ఆకట్టుకుంది. అన్నమాచార్యప్రాజెక్టు కళాకారులు,స్థానిక కళాకారులు కలసి ఆలపించారు. అన్నమాచార్యప్రాజెక్టు సంచాలకుడు డాక్టర్ విభీషణ శర్మ, అధికారులు, కళాకారులు పాల్గొని సామూహికంగా "బ్రహ్మ కడిగిన పాదము..శరణంటూ,హరి అవతార మితడు అన్నమయ్య... శరణుశరణు"కీర్తనలను కళాకారులు ఆలపించారు. సాయంత్రం తిరుపతికి చెందిన రఘునాథ్, సర్వేశ్వరి బృందం సంగీత సభ,హరికథ గానం అలరించాయి.



## అంతా శుభాలు కలగాలి - శ్రీవారి సేవలో సెంట్రల్ లా కమిషనర్ జస్టిస్ అవస్తి

**తిరుమల,మే 6ప్రభాతవార్తప్రతినిధి:** దేశప్రజలకు అన్నీ శుభాలు కలగాలని దేవదేవుడు తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామిని ప్రార్థించినట్లు సెంట్రల్ లా కమిషనర్ జస్టీస్ రితురాజ్‌అవాస్తి తెలిపారు. తిరుమలలో భక్తులకు టిటిడి కల్పించిన సౌకర్యాలు బావున్నాయన్నారు. శనివారం ఉదయం తిరుమలకు చేరుకున్న జస్టీస్ అవాస్తి ఉదయం కుటుంబసభ్యులతో కలసి విఐపి బ్రేక్ దర్శన సమయంలో ఆలయంలోనికి చేరుకుని వెంకన్నను దర్శించుకున్నారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.



## మారిన వాతావరణం తిరుమలలో జోరువాన

**తిరుమల,మే 6ప్రభాతవార్తప్రతినిధి:** రెండు రోజులుగా కురుస్తున్న బలమైన వర్షాలు శనివారం ఉదయం నుంచి తిరుమలలో జోరువాన కురిసింది. ఉదయం నుంచి ఆకాశం మేఘావృతమై చల్లటిగాలులు వీయడంతో బాటు ఉరుములుమెరుపులతో సుమారు గంటసమయం పైగా బలమైన వర్షం కురిసింది. మారిన వాతావరణానికి కొండపై చల్లటిగాలులు వీస్తున్నాయి. వైకుంఠమ్ క్యూలైన్లలో స్వామివారి దర్శనానికి వెళ్ళే భక్తులు, ఆలయం వెలుపలకు వచ్చే భక్తులు ఇబ్బందులు పడుతున్నారు. స్థానికులు వర్షంతో వ్యాపారాలు మూసేశారు. కురిసిన వర్షానికి ఆలయం ముందు, పరిసరాల్లో ,లడ్డూకౌంటర్ల వద్ద వర్షపునీరు నిలిచింది, ఘాట్‌లో పొగమంచుతో వాహనాల రాకపోకలు నిదానంగా సాగాలని టిటిడి ప్రసార సాధనాల ద్వారా విజ్ఞప్తి చేస్తోంది.

## రైతు పండించిన ప్రతి ధాన్యపు గింజ కొనుగోలు చేస్తాం : ప్రిన్సిపల్ సెక్రటరీ

**ప్రభాతవార్త-ఏలూరు:** రైతులు పండించిన ప్రతి ధాన్యపు గింజను కొనుగోలు చేస్తామని, ఈ విషయంలో రైతులు ఎటువంటి ఆందోళనకు గురికావాల్సిన అవసరం లేదని రాష్ట్ర జలవనరులు శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి మరియు ఏలూరు జిల్లా ధాన్యం కొనుగోలు పర్యవేక్షణకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా నియమించిన ప్రత్యేక అధికారి శశిభూషణ్ కుమార్ స్పష్టం చేశారు. శనివారం ఏలూరు జిల్లాలోని దెందులూరు గ్రామంలో ధాన్యం కొనుగోళ్ళను పరిశీలించి రైతుల సమస్యలను ఆయన అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా శశిభూషణ్ మాట్లాడుతూ అకాల వర్షాల కారణంగా రైతులు పడుతున్న ఇబ్బందులను సిఎం తెలుసు కున్నారన్నారు. రైతుల సంక్షేమమే ప్రధానమని, రైతులు పండించిన మొత్తం ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోలు చేయాలని సిఎం వైఎస్.జగన్మోహనరెడ్డి అధికారులను ఆదేశించారని చెప్పారు. ఈ మేరకు ధాన్యం కొనుగోలు ప్రక్రియను పరిశీలించి రైతుల సమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కరించేందుకు క్షేత్రస్థాయిలో పర్యటిస్తున్నావ న్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు ఎటువంటి ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకుంటున్నా మన్నారు. తడిసి, రంగు మారిన ధాన్యాన్ని కూడా రైతుల నుండి కొనుగోలు చేస్తామని, ఈ విషయంలో రైతులు ఎటువంటి అధైర్యానికి లోనుకావద్దని హితవు పలికారు. గోనె సంచులకు ఎటువంటి కొరత లేదన్నారు. ధాన్యం అమ్మకాలలో రైతులకు ఎదురయ్యే ప్రతి సమస్యను పరిష్కరిస్తామని శశిభూషణ్ రైతులకు చెప్పారు. జిల్లా జాయింట్ కలెక్టర్ బి.లావణ్య వేణి మాట్లాడుతూ జిల్లాలో ధాన్యం సేకరణకు 50 లక్షల గోనె సంచులు అవసరం కాగా, ఇంత వరకు 42 లక్షల గోనె సంచులను రైతులకు అందుబాటులో వుంచామన్నారు. శనివారం ఒక్కరోజే 60 వేల గోనె సంచులను రైతఉలకు అందించామని ఏ రైతుకైనా చిరిగిన గోనె సంచులు వస్తే వాటిని వెంటనే అక్కడికక్కడే మంచి గోనె సంచులతో మారుస్తున్నామన్నారు. ఈ సందర్భంగా ఆ ప్రాంత రైతులు తమ రైతు భరోసా కేంద్రం పరిధిలో ధాన్యం సేకరణ లక్ష్యం పూర్తయ్యిందని, ఇంకా ధాన్య కొనుగోలు చేయమని చెబుతున్నారని, ధాన్యం రవాణా సమస్యను కూడా కార్యదర్శి శశిభూషణ్ దృష్టికి తీసుకువెళ్ళారు.

దీనిపై స్పందించిన ఆయన అక్కడికక్కడే ధాన్యం సేకరణ లక్ష్యాన్ని సవరణ చేయాలని అధికారులను ఆదేశించడంతో వెంటనే అధికారులు ఆన్‌లైన్‌లో ధాన్యం సేకరణ లక్ష్యాన్ని సవరించి ఆ ధాన్యం కొనుగోలు ప్రక్రియను ప్రారంభించారు. జిల్లాలోని ఏ రైతు భరోసా కేంద్రం పరిధిలోనైనా ధాన్యం సేకరణ లక్ష్యం పూర్తయినప్పటికీ లక్ష్యాన్ని సవరించి రైతుల వద్ద నుండి ధాన్యం సేకరిస్తామన్నారు. అదే విధంగా జిల్లాలో ధాన్యం రవాణాలో ఎదురయ్యే సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికా రులను ఆయన ఆదేశించారు. శశిభూషణ్ కుమార్ వెంట వ్యవసాయ శాఖ జెడి వై.రామకృష్ణ, ఆర్‌డిఓ కె.పెంచల్ కిషోర్, పౌర సరఫరాల శాఖ జిల్లాధికారి రాజు, తహశీల్దార్ నాంచారయ్య పాల్గొన్నారు.

## పిడుగుపాటుతో రైతు కోటయ్య మృతి

**జగ్గయ్యపేట, మే 6, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలంలోని కౌతావారి అగ్రహారం గ్రామంలో శనివారం సాయంత్రం ఉరుములు, మెరుపులతో హోరెత్తిన వాతావరణంలో పిడుగుపాటు ఒక కుటుంబ పెద్ద ఉసురు తీసింది. పొలం పనిలోవున్న చింతలచెర్వు కోటయ్య (55)పై పిడుగు పడటంతో అక్కడికక్కడే మృతి చెందాడు. అగ్రహారం గ్రామంలోని రామాలయ ధర్మకర్తగావున్న కోటయ్యకు బార్య నలుగురు సంతానం ఉన్నారు. జరిగిన హఠాపరిణామానికి కోటయ్య కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపించారు. గ్రామప్రజలు సైతం కోటయ్య మృతి పట్ల సజల నయనాలతో విషాదంలో మునిగిపోయారు. తహసీల్దార్ నాగరాజు సంఘటన స్థలానికి వెళ్ళి కోటయ్య మృత దేహాన్ని పరిశీలించి, కుటుంబ సభ్యులకు సంతాపం తెలిపారు. ఈమేరకు ప్రభుత్వానికి సమాచారం అందజేస్తామన్నారు.

# ఇద్దరు వైఎస్సార్సీ ఎమ్మెల్యేల మధ్య కోల్డ్‌వార్

## రెండు మండలాల్లో పట్టు కోసం పాకులాట - -పెద్దారెడ్డి వర్సెస్ సాంబా - కొనసాగుతున్న అధిపత్యపోరు

**అనంతపురం, మే 6 ప్రభాతవార్త బ్యూరో**

అనంతపురం జిల్లా శింగనమల నియోజకవర్గం యల్లనూరు, పుట్లూరు మండలాలపై ఇద్దరు వైసిపి ఎమ్మెల్యేల మధ్య కోల్డ్‌వార్ నడుస్తోంది. ఆ రెండు మండలాల్లో పట్టు కోసం ఎమ్మెల్యేలు కేతిరెడ్డి పెద్దారెడ్డి, జొన్నలగడ్డ పద్మావతి గట్టిగా ప్రయత్నిస్తున్నారు. నివురు గప్పిన నిప్పులా వున్న వారి వర్గ పోరు ఇప్పుడిప్పుడే కింది స్థాయిలో బయటపడుతుంది. గతంలో ఫ్యాక్షన్ ప్రభావిత ప్రాంతాలుగా గుర్తింపు పొంది ప్రస్తుతం ప్రశాంతంగా వున్న యల్లనూరు, పుట్లూరు మండలాల్లో మళ్లీ ఇప్పుడు వర్గపోరు ముదిరితే ఏమి జరుగుతుందో అన్నది ఆ ప్రాంతంలో భయంకరమైన వాతావార ణం నెలకొంటున్నాయి. మొన్న యల్లనూరు మండలం దంతలపల్లి గ్రామంలో రెండు వర్గాల మధ్య ఘర్షణ నెలకొనగా పోలీసులు ఒక వర్గానికి అనుకూలంగా వ్యవహరించాంటూ ఎమ్మెల్యే పెద్దారెడ్డి తీవ్రస్థాయిలో మండిపడిన విషయం తెలిసిందే. ఈ సంఘటన చర్చనీయాంశమైంది. ఈ సంఘటన మరిచిపోకముందే పుట్లూరు మండలం చాలవేములలో గడపగడపకు ప్రభుత్వం కార్యక్రమానికి వెళ్లిన ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతిని ఎమ్మెల్యే పెద్దారెడ్డి వర్గీయులు స్థానిక సమస్యలపై నిలదీయడం చర్చనీయాంశంగా మారింది. వివరాలు ఇలా వున్నాయి. అనంతపురం జిల్లా అంటే ముందుగా గుర్తుకొచ్చేది ఒకప్పటి ఫ్యాక్షన్. అందునా అనంతపురంలో కరుడు గట్టిన ఫ్యాక్షన్. దశాబ్దాలుగా యల్లనూరు, పుట్లూరు రెండు మండలాలు ఫ్యాక్షన్ కోరల్లో చిక్కుకున్నాయి. అయితే ఇప్పుడిప్పుడే ఇక్కడి ప్రజల్లో మార్పు వస్తోంది. ఓ విధంగా చెప్పాలంటే ఒక దశాబ్దకాలంగా ఫ్యాక్షన్ ఫ్రీ మండలాలుగా మారిపోయాయి. కానీ మానిన గాయాన్ని అధికార వైసిపి నేతలు మళ్లీ రేపుతున్నారని బలంగా ఆరోపణలు వస్తున్నాయి. తాడిపత్రి ఎమ్మెల్యే పెద్దారెడ్డి రెండవ నేత ఆలూరు సాంబశివారెడ్డి ఆయన మద్దతిస్తున్న భోగాతి నారాయణరెడ్డి కోల్డ్‌వార్ కొనసాగుతోంది. అసలు శింగనమల నియోజకవర్గంలో వున్న యల్లనూరు, పుట్లూరు మండలాలకు తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డికి సంబంధం ఏంటంటే కేతిరెడ్డి స్వగ్రామం యల్లనూరు మండలం తిమ్మంపల్లి కావడమే. కొన్ని దశాబ్దాలుగా వీరి రాజకీయాలు, ఆధిపత్య ఫ్యాక్షన్ అన్నీ ఈ ప్రాంతం నుండే నడిపారు. కేతిరెడ్డి పెద్దారెడ్డి ఆయన అన్న అయిన దివంగత కేతిరెడ్డి సూర్యప్రతాప్‌రెడ్డి (మాజీ ఎమ్మెల్యే) ఒకప్పుడు ధర్మవరం నియోజకవర్గానికి శాసనసభ్యునిగా వున్నారు. అప్పట్లో ధర్మవరం నియోజకవర్గంలో వున్న యల్లనూరు, పుట్లూరు ఇప్పుడు శింగనమల నియోజకవర్గంలో వున్నాయి. కేతిరెడ్డి సోదరులు ఏ నియోజకవర్గంలో వున్నా వారి ఆయుపట్టంతా ఈ రెండు మండలాల్లోనే వుంది. ఈ రెండు మండలాలకు ఓ విధంగా చెప్పాలంటే అధికారం వున్నా లేకున్నా వారే నాయకులు. అయితే ఇప్పుడు సమస్య అంతా



ఎక్కడ వచ్చిందంటే యల్లనూరు, పుట్లూరులో ఎమ్మెల్యే పెద్దారెడ్డి వర్గానికి సమస్యలు రావడమే కారణం. ఇంతకీ ఎదురు వస్తున్ననది ఎవరంటే శింగనమల ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి భర్త అయిన రాష్ట్ర విద్య సలహాదారుడు ఆలూరి సాంబశివారెడ్డి, వాస్తవంగా ఇక్కడ శింగనమల నియోజకవర్గం ఎమ్మెల్యే పద్మావతి అయినా రాజకీయాలు చేసేది మాత్రం సాంబశివారెడ్డి. యల్లనూరు, పుట్లూరు మండలాల్లో ఎవరిపైన ఆధారపడకుండా తనకంటూ ఒక వర్గం వుండాలన్నదే సాంబా ఆలోచన. ఈ క్రమంలో ఎమ్మెల్యే పెద్దారెడ్డికి ఆగర్భ శత్రువు అయిన భోగాతి నారాయణరెడ్డిని వైసిపి నేత ఆలూరు సాంబశివారెడ్డి చొరవతో వైసిపిలోకి తీసుకుని రావడమే అసలు యుద్ధానికి కారణమైంది. అసలు ఈ భోగతి నారాయణరెడ్డి ఎవరు..ఆయనకు ఎమ్మెల్యే పెద్దారెడ్డికి శత్రుత్వం ఏమిటన్నది పరిశీలిస్తే ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి సోదరులకు, తాడిపత్రిలో జె.సి సోదరులకు మూడు నాలుగు దశాబ్దాలుగా ఆధిపత్యపోరు నడుస్తోంది. ఈ ఆధిపత్యపోరులో ఎంతో మంది ప్రాణాలు కోల్పోయారు. ఎమ్మెల్యే

# వైఎస్సార్సీ ప్రజా వ్యతిరేక విధానాలపై ఛార్జిషీట్ వేస్తాం : బిజెపి ప్లానింగ్ కమిటీ హెచ్చరిక




ఏలూరులోని బిజెపి కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బిజెపి రాష్ట్ర ఛార్జిషీట్ ప్లానింగ్ కమిటీ కో-కన్వీనర్ గారపాటి సీతారామాంజనేయ చౌదరి

**ప్రభాతవార్త-ఏలూరు:** రాష్ట్రప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలు, అక్రమాలను వెలిసితీసి ప్రతి నియోజకవర్గంలో బిజెపి ఛార్జ్‌షీట్ వేయనుందని బిజెపి రాష్ట్ర ఛార్జిషీట్ ప్లానింగ్ కమిటీ కో-కన్వీనర్ గారపాటి సీతారామాంజనేయ చౌదరి అన్నారు. శనివారం ఏలూరులోని జిల్లా బిజెపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గారపాటి మాట్లాడుతూ ఈ నెల 7వ తేదీ నుండి 10వ తేదీ వరకు గ్రామ, మండల స్థాయిలో వైసిపి ప్రభుత్వ హయాంలో జరుగుతున్న అక్రమాలు, అవినీతి, దోపిఈ విధానాలపై ఆధారాలను సేకరిస్తామని చెప్పారు. 11వ తేదీన సేకరించిన ఆధారాలపై సమీక్షించి 12వతేదీన ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలోని పోలీస్ స్టేషన్‌లో ఆధారాలతో కూడిన ఫిర్యాదు చేసి ఛార్జిషిట్ చేస్తామని చెప్పారు. రాష్ట్రంలో అభివృద్ధి శూన్యమని, సహజ వనరులు కూడా దోపిడీకి గురవుతున్నాయని విమర్శించారు. సంక్షేమ పథకాల మాటున పెద్ద ఎత్తున అవినీతి జరుగుతుందని, రాష్ట్రంలో మౌలిక వసతుల కల్పన కనుమరుగైందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల పక్షాన పోరాడేందుకు ఛార్జిషీట్ ద్వారా బిజెపి ప్రజల పక్షాన నిలిచి ప్రజా వ్యతిరే విధానాలపై పోరాటం చేయనుందని గారపాటి స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కోటప్రోలు కృష్ణ, జిల్లా ఉపాధ్యక్షులు నెరుసు నెలరాజు, ఏలూరు బిజెపి అసెంబ్లీ కన్వీనర్ గాధి రాంబాబు, దెందులూరు అసెంబీల కన్వీనర్ గుమ్మడి చైతన్య, నూజివీడు అసంబ్లీ కన్వీనర్ మాగంటి వాసు, ఏలూరు మండలాధ్యక్షుడు బాడిత నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## శనీశ్వరునికి విశేషాభిషేకాలు మిరుమిట్లుగొలిపే అలంకరణలు

## శివనామస్మరణతో పునీతం

**శ్రీకాళహస్తి, మే 6 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయం శనివారం భక్తులతో కిట కిట లాడింది. ఉదయం నుంచి ఆలయంలో ఎటు చూసినా భక్తుల శివనామస్మరణతో పునీతమైంది. అంతేకాక ముక్కోటి దేవతలకు నిలయంగా ఉన్న శ్రీకాళహస్తీశ్వరాలయంలో స్వామి అమ్మవార్ల దర్శనానికి భక్తులు నిరీక్షించారు. ఇక్కడకు వచ్చిన భక్తులకు దర్శనాలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఆలయ ఇఓ వికె సాగర్‌బాబు, మరో వైపు దర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు పర్యవేక్షించారు. సమయ పాలనను పాటిస్తూదర్శనాలు కల్పించారు.సుమారు 25వేల మంది భక్తులు దర్శనం చేసుకున్నట్లు అంచనా.

**అభయవెంకటేశ్వరునికి విశేషాలంకారం:**

కాగా స్వామి దర్శనం తరువాత అభయవెంకటేశ్వరునికి నిర్వాహకులు ఆభరణాలతో విశేష అలంకారాలు జరిపారు. పక్కనే శనీశ్వరుని ఆలయం వద్ద భక్తులు విశేష సంఖ్యలో పాల్గొన్నారు. వేదపండితులు,అర్చకులు స్వామి సన్నిధిలో వేద మంత్రాలను పఠిస్తూ షోడషాభిషేకాలు జరిపారు. ఇక రాహుకేతుదోష నివారణ పూజలు కూడా రికార్డు స్థాయిలో జరిగాయి. ముఖ్యంగా రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకుంటున్న వారి సంఖ్య గణనీయంగా పెరిగింది. శనివారం ఓ వైపు సామాన్యభక్తుల తాకిడి మరోవైపు అతిథులతో కళ కళ లాడింది. శ్రీకాళహస్తీశ్వరాలయంలో వేసవి సెలవుల ప్రభావతం కనబడుతుంది. శనివారం ఆలయానికి భక్తుల తాకిడి పెరిగింది. దేవస్థానం అందించిన సమాచారం మేరకు సుమారు 25వేల మంది శనివారం స్వామి అమ్మవార్లను దర్శనం చేసుకున్నారని ఆలయాధికారులు చెబుతున్నారు. రికార్డు స్థాయిలో రాహుకేతుదోష నివారణ పూజలు జరిగినట్లు వివరించారు.

**శివానందైక నిలయం జనంతో కిట కిట:**

దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శివానందైక నిలయం శనివారం భక్తులతో కిట కిట లాడింది. దక్షిణ కైలాసంలో వెలసిన వాయుటింగేశ్వరుడు భక్తులు తమ ఇష్టదైవం ముక్కంటీశునికి దర్శించుకొని శుభాలు పొందాలని పరుగులు తీశారు. ఓ వైపు సామాన్యభక్తుల తాకిడి మరో వైపు అతిథుల తాకిడితో ఆలయం కిట కిట లాడింది.అడుగు తీసి అడుగు వేయలేని స్థితి చోటు చేసుకుంది. అయితే వచ్చిన భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా ఆలయ ఇఓ వికె సాగర్‌బాబు ఆదేశాలతో వారి సిబ్బంది పరుగులు తీసారు.మరో వైపు ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు క్యూలైన్లను పర్యవేక్షించారు. తిరుమలేశుని దర్శనానికి వచ్చిన భక్తులకు దర్శనం ఆలస్యం అవుతుండటంతో సమీపంలోని ఆలయాల దర్శనానికి రద్దీ ఏర్పడింది. ఒక్కసారిగా జనం తండోపతండాలుగా కదలి తరంగాల్లా కదలి వచ్చారు. రెండు రోజులుగా శ్రీకాళహస్తీశ్వరాలయంలో భక్తుల రద్దీ అధికమైంది. ఏ లాడ్జిలో చూసినా ఏ హోటల్‌లో పరిశీలించినా, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లలో చూసినా జనమే జనం. ఈ నేపథ్యంలో తమిళనాడు, కర్నాటకల సరిహద్దుల్లో ఉన్న 'దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి చెందిన శ్రీకాళహస్తీశ్వరాలయంలో శనివారం భక్త జనంతో కిటకిట లాడింది'. కలియుగ దైవమైన వెంకటేశ్వరస్వామిని దర్శించుకునే భక్తులు సమీపంలోని శాంతి సౌఖ్యాల్ని అందించే ముక్కంటీశుని దర్శనానికి తరలి వస్తున్నారు. తిరుమలేశుని సన్నిధికి వచ్చిన భక్తులకు దర్శనం ఆలస్యం కావటంతో సమీపంలోని ముక్కంటీశుని దర్శనానికి విచ్చేస్తున్నారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని ఎలాంటి ఇబ్బంది లేకుండా సిబ్బంది ఆలయ ఎఇఓ లోకేష్‌రెడ్డి , టెంపుల్ ఇన్స్పెక్టర్లు హరియాదవ్, సుదర్శనం, వెంకటముని వారి సహచరులు ఏర్పాట్లు పర్యవేక్షించారు.



శ్రీకాళహస్తీశ్వరాలయంలో శనీశ్వరునికి విశేషాలంకారాలు

**శనీశ్వరునికి షోడషాభిషేకాలు**

శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన శనీశ్వరునికి విశేషంగాషోఢషాభిషేకాలు నిర్వహించారు. దక్షిణభారత దేశంలో ఎక్కడా లేని విధంగా వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసినదివ్యక్షేత్రంలో శనీశ్వరుడు విగ్రహ రూపంలో వెలసి భక్తుల కొంగుబంగారంగా వరాలిస్తున్నారు. ఈ నేపథ్యంలో శనీశ్వరునికి షోఢషాభిషేకాలు అందించారు. ఈ ఆలయం వద్ద భక్తుల తాకిడి అధికంగా కనబడింది. అయితే దళారుల అట కట్టించుటకు అధికారులుసిసి కెమెరాలను పరిగణలోకి తతీసుకున్నారు.

# మత్తు పదార్థాలపై ఉక్కుపాదం మోపండి : ఎస్పీ మేరి ప్రశాంతి

**ప్రభాతవార్త-ఏలూరు:** ప్రజల ప్రాణాలతో చెలగాటమాడే మత్తు పదార్థాలపై ఉక్కుపాదం మోపాలని ఏలూరు జిల్లా ఎస్పీ డి.మేరి ప్రశాంతి ఎస్ఇబి అధికారులను ఆదేశించారు. ఇందుకోసం జిల్లాలో అక్రమ గంజాయి రవాణా, నాటుసారా తయారీలపై నిరంతర దాడులు కొనసాగించి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. శనివారం ఏలూరులోని జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఏలూరు జిల్లాలోని ఏలూరు, చింతలపూడి, జంగారెడ్డి గూడెం, పోలవరం, కైకలూరు, నూజివీడు స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో అధికారులతో నేర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ ప్రశాంతి మాట్లాడుతూ సారా తయారీ, రవాణాలో అత్యధికంగా కేసులు నమోదైన వారిపై పిడి యాక్టు కేసులు నమోదు చేయాలని సూచించారు. జిల్లా మీదుగా రవాణా జరిగే గంజాయిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసేందుకు నిరంతర వాహన తనిఖీలు చేయడంతో పాటు చెక్‌పోస్ట్‌ల వద్ద పటిష్ట భద్రత ఏర్పాటు చేయాలని ఆదేశించారు. విధి నిర్వహణలో అధికారులు అలసత్వంగా వ్యవహరిస్తే అటువంటి వారిపై శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. నాటుసారా నిర్మూలనకు ఏజెన్సీ ప్రాంతాల్లో పరివర్తన కార్యక్రమాలు నిర్వహించి తద్వారా నాటుసారా వినియోగం వల్ల కలిగే నష్టాలను ఆయా ప్రాంతాల వాసులకు వివరించి వారిలో చైతన్యం తీసుకు రావాలని సూచించారు. అదే విధంగా గంజాయి వినియోగం వల్ల కలిగే అనార్థాలను కళాశాలల్లో, పాఠశాలల్లో విద్యార్థులకు అవగాహన కల్పించాలని అప్పుడే సాధ్యమైనంత మేర మత్తు పదార్థాల వినియోగాన్ని నిరోధించడానికి వీలు కలుగుతుందని చెప్పారు. జిల్లాలో క్రికెట్ బెట్టింగ్ మాఫియా కార్యకలాపాలు జరగకుండా అధికారులు ముందస్తు సమాచారాన్ని సేకరించి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఏలూరు జిల్లా ఎస్ఇబి ఏఎస్పీ ఎన్.సూర్య చంద్రరావు, సూపరింటెండెంట్ అరుణ కుమారి, అసిస్టెంట్ సూపరింటెండెంట్ అమర బాబు, ఎస్ఇబి సిఐ ప్రసాద్ కుమార్, జిల్లా టాస్క్‌ఫోర్స్ సిఐ కె.ధనరాజు, ఏలూరు ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస రెడ్డి, జిల్లాలోని ఎస్ఇబి సిఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.




ఎస్పీ కార్యాలయంలో జరిగిన సమీక్షలో మాట్లాడుతున్న ఎస్పీ మేరి ప్రశాంతి



## కన్నుల పండువగా శ్రీయోగానంద లక్ష్మీనృసింహుని తెప్పోత్సవం - చూర్ణోత్సవం

**జగ్గయ్యపేట, మే 6, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలంలోని వేదాద్రి శ్రీభూనీళా సమేత శ్రీయోగానంద లక్ష్మీనరసింహస్వామి వారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వామివారి కళ్యాణం, తెప్పోత్సవం-చూర్ణోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. శుక్రవారం రాత్రి తెప్పోత్సవం, శనివారం చూర్ణోత్సవాలను శాస్త్రోక్తంగా ఆలయ అర్చకులు కార్యనిర్వహణాధికారి నాగరాజు ఆధ్వర్యంలో కన్నుల పండువగా నిర్వహించారు. కళ్యాణవేడుకలో ప్రభుత్వవిప్, జగ్గయ్యపేట ఎంఎల్‌ఏ సామినేని ఉదయభాను-విమలాభాను దంపతులు భక్తిప్రపత్తులతో పాల్గొని ముత్యాల తలంబ్రాలు, పట్టువస్త్రాలను స్వామివారికి దేవేర్లకు సమర్పించారు. పండు వెన్నెల, పవిత్ర కృష్ణవేణి మృదు తరంగ నాదాలు, వేదగిరి కొండగాలి, మామిడి తోరణాలు, స్వామివారి సన్నిధిలో తనువు తన్మయత్వంతో భక్తిభావం తొణికిసలాడుతుండగా, పులకరించే మనస్సుతో భక్తి పారవశ్యం హృదయాంతరాలను తాకుతుండగా దివ్యత్వ ప్రభావంతో నిర్వహించిన తెప్పోత్సవం-చూర్ణోత్సవం తిలకించి భక్తులు ఆనంద పారవశ్యులయ్యారు. మంగళ వాయిద్యాలు, వేదమ ంత్రాలు, పరిమళాలు వెదజల్లే పుష్పమాలికల అలంకారణలో స్వామివారి అత్యద్భుతంగా దర్శమిస్తూ భక్తులకు కన్నుల పండుగచేశారు. జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్‌ఆర్‌సిపి యువనేత సామినేని వెంకటకృష్ణప్రసాద్, ఆలయ వంశపారంపర్య ధర మకర్త కెసిపి కంపెనీల అధినేత్రి డాక్టర్ ఇందిరా దత్తు ప్రతినిధులు కూడా స్వామివారి బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్నారు. ఉభయ తెలుగు రాష్ట్రాల నలుమూలల నుండి పెద్ద సంఖ్యలో విచ్చేసిన భక్తులతో ఆలయం కిటకిటలాడింది. పంచనారసింహ క్షేత్రంగా (జ్వాలా, సాలగ్రామ, వీర, యోగానంద, లక్ష్మీనరసింహమూర్తులను) పూజిస్తూ భక్తులను విశేషంగా ఆకర్షిస్తూ ఈక్షేత్రం ప్రఖ్యాతి చెందింది. కాగా స్వామి వారి బ్రహ్మోత్సవాలు, కళ్యాణ వేడుకలకు నందిగామ ఏసిపి జనార్ధన్ నాయుడు, జగ్గయ్యపేట సిఐ జానకిరామ్, చిల్లకల్లు ఎస్ఐ దుర్గాప్రసాదు ప్రత్యేక బందోబస్తు నిర్వహించారు.

వాస్తవంగా ఎక్కడైనా ప్రభుత్వాలు వివిధ ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయడానికి పకడ్బందీ చర్యలు తీసుకుంటాయి. పోటీ పరీక్షల ద్వారా నిరుద్యోగుల్లో అత్యంత ప్రతిభ ఉన్నవారిని ఎంపిక చేసుకుంటారు. అందులో భాగంగా ఒక పోటీ పరీక్ష ముగిసిన తరువాత కొన్ని నెలల సమయం ఇచ్చి మరొక పోటీ పరీక్షను నిర్వహిస్తారు. అటువంటి గత ఏడాదిలో రాష్ట్ర ప్రభుత్వం ఏకంగా టీఎస్‌పీఎస్‌సీ ద్వారానే కాకుండా వివిధ ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో కొనసాగుతున్న రిక్రూట్‌మెంట్‌బోర్డుల ద్వారా కూడా ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్లను జారీ చేయించింది. వాటి ద్వారా వెలువడిన నోటిఫికేషన్లలో పోలీస్ శాఖలో సుమారు 16వేలకు పైగా పోలీస్ కానిస్టేబుల్, ఎస్‌ఐ పోస్టులున్నాయి. మెడికల్ రిక్రూట్‌మెంట్ బోర్డు ద్వారా సుమారు 8వేల వరకు స్టాఫ్‌నర్స్, అసిస్టెంట్ ప్రొఫెసర్, ప్రొఫెసర్, ల్యాబ్ టెక్నిషియన్స్ తదితర పోస్టులకు నోటిఫికేషన్లను జారీ చేసి పరీక్షలను నిర్వహించారు. 2023 డిసెంబర్‌లో రాష్ట్రంలో సాధారణ ఎన్నికలు ఉన్న నేపథ్యంలోనే రాష్ట్ర సర్కార్ రాజకీయ లబ్ధి పొందడం కోసమే ఇంత హడావుడిగా ఒకే ఏడాది వేలాది ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్లను జారీ చేసిందని ప్రతిపక్ష రాజకీయ పార్టీలు విమర్శిస్తున్నాయి. ప్రభుత్వం రాజకీయ లబ్ధి కోసం ఒకేసారి ఎక్కువ నోటిఫికేషన్ల జారీ చేయడం వల్లనే ప్రశ్నపత్రాల లీకేజీకి ఆస్కారం ఏర్పడిందని రాజకీయ పార్టీల నేతలు విమర్శిస్తున్నారు. ఒక నోటిఫికేషన్‌కు మరొక నోటిఫికేషన్‌కు కనీసం 45 రోజుల సమయం ఇవ్వాల్సి ఉంటుందని నిరుద్యోగులు సైతం చెబుతున్నారు. టీఎస్‌పీఎస్‌సీ ఇచ్చే నోటిఫికేషన్లు కాకుండా ఇతర రిక్రూట్‌మెంట్ బోర్డుల ద్వారా ఇచ్చిన నోటిఫికేషన్ల మూలంగా కొందరు నిరుద్యోగులు అర్హత ఉన్నప్పటికీ అన్ని పోటీ పరీక్షలకు హాజరయ్యే పరిస్థితి లేకుండా పోయిందని నిరుద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# పరీక్ష పేపర్ల లీకేజితో నిరుద్యోగుల్లో నిరాసక్తత

**నాగమణీంద్ర పల్లాపు**

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన ఏడున్నర సంవత్సరాల తరువాత ఒకేసారి వేల సంఖ్యలో ఉద్యోగాలకు నోటిఫికేషన్ వెలువడటంతో గత ఏడాది డిసెంబర్ నెలలో రాష్ట్రంలోని నిరుద్యోగుల కళ్లల్లో ఆనందం కనిపించింది. అయితే ఆ ఆనందం ఎంతో కాలం నిరుద్యోగుల కళ్లల్లో నిలబడలేదు. టీఎస్‌పీఎస్‌సీ నిర్వహించిన పోటీ పరీక్షల ప్రశ్నపత్రాలు లీకైనట్టు ఫిబ్రవరి నెలాఖరులో బయటపడింది. దీంతో అప్పటికే వివిధ పోటీ పరీక్షలను రాసిన నిరుద్యోగులు హతాశులయ్యారు. ప్రస్తుత తరుణంలో ఏమి చేయాలో పాలుపోక నిరుద్యోగులు నిరాశతో ఏమీ చేయాలో అర్థంకాని పరిస్థితిలోకి నెట్టివేయబడ్డారు. గత ఏడాది అక్టోబర్‌లో జరిగిన గ్రూప్-1 ప్రిలిమ్స్‌తోపాటు ఈ ఏడాది జనవరి, ఫిబ్రవరిలో జరిగిన పరీక్షల ప్రశ్నాపత్రాలు కూడా ముందే లీకయ్యాయి. ప్రభుత్వ శాఖల్లో ఉద్యోగాల కోసం పోటీ పరీక్షల్లో విజయం సాధించాలని వివిధ ప్రైవేటు ఉద్యోగాలు చేస్తున్న వారు.. అలాగే చిన్న చిన్న స్థాయిల్లోని ప్రభుత్వ ఉద్యోగాలు చేస్తున్న ప్రభుత్వ ఉద్యోగులు సైతం తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(టీఎస్‌పీఎస్‌సీ) జారీ చేసిన గ్రూప్-1, గ్రూప్-2 ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకున్నారు. ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకోవడమే కాదు.. కొందరైతే ఏకంగా సెలవు తీసుకొని గ్రూప్-1 కోచింగ్‌కు సైతం వెళ్లారు. గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్షను బాగా రాశారు. మెయిన్స్‌కు అర్హత సాధించిన వారు వేరే ఎటువంటి వ్యాపకాలు పెట్టుకోకుండా.. సమయం వృధా చేయకుండా జూన్‌లో నిర్వహించబోయే మెయిన్స్ పరీక్షకు ఎంతో కష్టపడి సిద్ధం అవుతున్న తరుణంలో పిడుగులాంటి వార్త నిరుద్యోగులను కలచి వేసింది. అదే టీఎస్‌పీఎస్‌సీ నిర్వహించిన అన్ని పోటీ పరీక్షల ప్రశ్నపత్రాలు లీకయ్యాయి. టీఎస్‌పీఎస్‌సీ పేపర్ లీకేజీలతో రాష్ట్ర వ్యాప్తంగా గ్రూప్-1 మెయిన్స్ అభ్యర్థులతోపాటు ఇతర పోటీ పరీక్షలకు సిద్ధం అవుతున్న వారు కూడా తీవ్ర ఆందోళన చెందారు. పేపర్ లీకేజీలో కేవలం గ్రూప్-1 ప్రశ్నపత్రం ఒక్కటే కాదు.. ఇంకా మరికొన్ని ప్రశ్నపత్రాలు కూడా లీకైనట్టు విచారణలో తేలింది. దీంతో ఇప్పటి వరకు గ్రూప్-1 తరువాత జారీ చేసి.. ఫిబ్రవరి 26న నిర్వహించిన డీఏవో పరీక్షతో సహా అన్ని ప్రశ్నపత్రాలు లీకైనట్టు ప్రభుత్వం నియమించిన స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్ (సిట్) విచారణలో తేలింది. ప్రశ్నపత్రాల లీకేజీ వ్యవహారంలో హైకోర్టు జడ్జితో సమానమైన హోదా కలిగిన టీఎస్‌పీఎస్‌సీ ఛైర్మన్‌ను.. కమిషన్ కార్యదర్శిగా ఉన్న సీనియర్ ఐఏఎస్ అధికారిని సైతం సిట్ అధికారులు విచారణ పేరుతో గంటల కొద్ది ప్రశ్నించిన పరిస్థితి ఏర్పడింది. దేశంలోని పబ్లిక్ సర్వీస్



కమిషన్‌లలో టీఎస్‌పీఎస్‌సీ నంబర్1 స్థానంలో ఉందని అవార్డులను తెచ్చుకున్న కమిషన్ ఇప్పుడు పరీక్షల నిర్వహణలో ప్రశ్నపత్రాలను కూడా జాగ్రత్తగా భద్రపరచలేని స్థితిలో ఉండి ప్రశ్నపత్రాల లీకేజీలో బదనామై విమర్శల పాలయింది. బదనాం కావడమే కాదు.. పోటీ పరీక్షలను టీఎస్‌పీఎస్‌సీ పకడ్బందీగా నిర్వహించలేదు అనే పరిస్థితిని తెచ్చుకుంది. ప్రశ్నపత్రాల లీకేజీ వ్యవహారంలో టీఎస్‌పీఎస్‌సీని.. విద్యార్థి సంఘాలు, యువజన సంఘాలు.. ఇక రాజకీయ పార్టీలు విమర్శించడమే కాకుండా మొత్తం కమిషన్‌నే రద్దు చేసి.. కొత్తగా ఛైర్మన్‌ను, సభ్యులను నియమించాలని డిమాండ్ చేశాయి. డిమాండ్ చేయడమే కాదు.. రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేపట్టారు. వీరికి నిరుద్యోగులు కూడా మద్దతు పలుకుతున్నారు. తాము ఎంతో కష్టపడి పోటీ పరీక్షలకు సిద్ధం అవుతూ..పోటీ పరీక్షలను రాస్తుంటే కొందరు స్వార్థ పూరితంగా వ్యవహరించి ప్రశ్నాపత్రాలను దొంగిలించి లబ్ధి పొందాలనుకోవడం దుర్మార్గమంటున్నారు. తాము ఇంత కష్టపడి చదివిన ఫలితం ఏముంటుందని నిరుద్యోగులు ప్రశ్నిస్తున్నారు. దేశంలోనే నంబర్ 1 పబ్లిక్ సర్వీస్ కమిషన్‌గా చెప్పుకునే తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌లో ఇంటి దొంగలే పోటీ పరీక్షలకు సంబంధించిన పేపర్లను కాజేసి వాటి ద్వారా ఆదాయ మార్గాలను వెతుక్కోవడం చరిత్రలో మాయని మచ్చగా మారింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూడా ఇలా కమిషన్ కార్యాలయంలో పనిచేసే ఉద్యోగుల మూలంగా పేపర్ లీకేజీలు జరిగిన సంఘటనలు లేవని గతంలో పోటీ పరీక్షలకు హాజరైన వారు చెబుతున్నారు. టీఎస్‌పీఎస్‌సీ కార్యాలయంలో పనిచేసే ఉద్యోగులు రాష్ట్రానికి అత్యున్నతమైన గ్రూప్-1 ప్రిలిమ్స్ ప్రశ్నాపత్రం నుంచి ఇతర ప్రభుత్వ శాఖల్లో ఉద్యోగాల భర్తీ కోసం నిర్వహించిన దాదాపు అన్ని పోటీ పరీక్షల ప్రశ్నాపత్రాలను దొంగిలించి ఆర్థిక లబ్ధి పొందడమే కాకుండా.. స్వామి కార్యం.. స్వకార్యం అన్నట్టు గ్రూప్-1 ప్రిలిమ్స్‌లో ఎక్కువ మార్కులు సాధించి మెయిన్స్‌కు అర్హత సాధించారు. టీఎస్‌పీఎస్‌సీ పేపర్ లీకేజీ స్కామ్ తవ్వుతున్న కొద్దీ కొత్త విషయాలు బయటికొస్తున్నాయి. ఇప్పటి వరకు టీఎస్‌పీఎస్‌సీ పేపర్ లీకేజీ స్కామ్‌లో 17 మందిని అరెస్టు చేశారు. చరిత్రలో ఎన్నడూలేని విధంగా కమిషన్ కార్యదర్శి అయిన ఐఏఎస్ అధికారిని సైతం స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్(సిట్)కు చెందిన అధికారులు ప్రశ్నించారు. చివరాఖరుకు రాష్ట్ర హైకోర్టు జడ్జితో సమానమైన హోదాలో ఉన్న కమిషన్ ఛైర్మన్ వాంగ్మూలం సైతం సిట్ అధికారులు విచారణలో భాగంగా తీసుకోవల్సిన పరిస్థితి ఏర్పడింది అంటే లీకేజీ వ్యవహారం ఎంత వరకు దారితీసిందో అర్థం చేసుకోవచ్చు.తెలంగాణ రాష్ట్రంలో గత ఏడాది 2022లో పదుల సంఖ్యలోఉద్యోగ నోటిఫికేషన్లు వెలువడగా.. వేలాది పోస్టుల భర్తీకి ప్రక్రియ ప్రారంభమైంది. ఉద్యోగాల భర్తీనోటిఫికేషన్లలో భాగంగా గ్రూప్- 1తోపాటు.. గ్రూప్-2, 3, 4 నోటిఫికేషన్లను కూడా జారీ చేశారు. గత ఏడాదిలో రాష్ట్రంలో 80,039 ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి కె చంద్రశేఖర్ రావు అసెంబ్లీ సాక్షిగా ప్రకటించారు. అనంతరం ఆయా ఉద్యోగాల అనుమతికి రాష్ట్ర ఆర్థిక శాఖ సుమారు 60వేలకుపైగా ఉద్యోగాల భర్తీకి అనుమతి ఇచ్చింది. టీఎస్‌పీఎస్‌సీ గత ఏడాది ఏప్రిల్ 26న 503 గ్రూప్-1 పోస్టులకు నోటిఫికేషన్ నంబర్ 4ను జారీ చేసింది.అప్పటి నుంచి వరుసగా వివిధ ప్రభుత్వ శాఖల్లో ఖాళీల భర్తీ కోసం ఉద్యోగాల నోటిఫికేషన్‌ను జారీ చేస్తూనే ఉన్నారు.చివరిగా డిసెంబర్ 28న 1365గ్రూప్-3 పోస్టులకు జారీ చేసిన నోటిఫికేషన్ నంబర్ 29 వరకు చూసుకుంటే.. ఒకే ఏడాదిగ్రూప్-1, 2,3,4 తోపాటు వివిధప్రభుత్వశాఖల్లోని పోస్టుల భర్తీ కోసం 26 నోటిఫికేషన్లను 17,457 పోస్టుల కోసం జారీచేసింది.ఇందులోగ్రూప్-1కి సంబంధించిన ప్రిలిమ్స్ పరీక్షతోపాటు మరో 7పరీక్షలను పూర్తిచేసింది.గతఏడాదిలో టీఎస్‌పీఎస్‌సీ జారీ చేసి ఇప్పటివరకు నిర్వహించిన దాదాపు అన్ని పోటీపరీక్షలకు సంబంధించిన ప్రశ్నపత్రాలను కమిషన్ కార్యదర్శి పీఏగా వ్యవహరించిన ప్రవీణ్ దొంగిలించినట్టు సిట్ విచారణలో వెల్లడైంది.అప్పటినుంచి రాష్ట్రంలో పోటీ పరీక్షలకు ప్రిపేర్ అవుతున్న నిరుద్యోగులు తీవ్రఆందోళనలో ఉన్నారు. తాము తిరిగిపోటీపరీక్షలకు సిద్ధంకావాలా?వద్దా? అనే సందిగ్ధంలో కొందరునిరుద్యోగులు ఎటూ తేల్చుకోలేకపోతున్నారు. ●

---

# కొత్త ఎత్తుగడ!

**ఎ.వి.వి ప్రసాద్**

మహారాష్ట్ర

శరద్‌పవార్ హఠాత్తుగా చేసినరాజీనామా ప్రకటన, అంతోనే ఉపసంహరణ వారం రోజులుగా ఎన్సీపి లోనేగాక దేశ రాజకీయవర్గాలలో సైతం సంచలనం సృష్టిస్తూనే ఉంది. 'మరాఠా బెబ్బులి'గా పేరుపొందిన పవార్ దాదాపు ఆరు దశాబ్దాలుగా దేశ రాజకీయాలను సైతం ప్రభావితం చేస్తూనే ఉన్నారు. పాతికేళ్ల క్రితం వరకు కాంగ్రెస్‌లో తిరుగులేని నేతగా చలామణి అయిన పవార్ కొన్ని విచిత్రమైన పరిస్థితుల్లో పార్టీ నుండి సస్పెండ వడం,తర్వాత నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (ఎన్సీపి) పేరిట సొంత పార్టీ పెట్టుకుని తిరిగి అదే ప్రభావాన్ని దేశ రాజకీయ యవనికపై చూపడం ఆయన ప్రత్యే కత. అయితే తరాలు మారుతున్నాయి. తన పార్టీలోనే కుమార్తె సుప్రియా సూలె, అన్న కుమా రుడు అజిత్‌పవార్ ప్రధానంగా ఎదిగారు. జయంత్ పాటిల్ వంటి నేతలు, పవార్‌కు దగ్గరివారు మరి కొందరు ఉన్నా సుప్రియ, అజిత్‌పవార్ మధ్యనే 'కొత్త నాయకత్వ' పోటీ ప్రధానంగా కనిపిస్తోంది. పవార్ ప్రకటన వెంటనే పార్టీలో తీవ్ర నిరసన వ్యక్త మైంది. పార్టీ అధ్యక్షుడిగా పవారే కొనసాగాలనీ, లేకుంటే ఆత్మ హత్యలకు పాల్పడతామనీ పార్టీలోని వీరవిధేయుల నుంచి అభిప్రాయాలు వినిపించాయి. ఆ పరిస్థితిని కొంత అదుపుచేయడం కోసం రెండు, మూడు రోజుల్లో తన తుది నిర్ణయం ప్రకటిస్తా నంటూ పవార్ ఓదార్పు మాటలు పలికినా, నాయ కత్వ మార్పునకే పవార్ ఈ నిర్ణయం తీసుకున్నారని అప్పుడే స్పష్టంగా అర్థమైంది. ఈ నేపథ్యంలో గమనించవలసిన అంశాలు కొన్ని ఉన్నాయి. పవార్ కాంగ్రెస్ నుంచి బయటకు వచ్చి సొంత పార్టీ పెట్టు కున్నా, కాంగ్రెస్ సీనియర్ నేతలందరు పవార్‌ను తమ వర్గీయుడుగానే భావిస్తూంటారు. అలాగే పవార్ కూడా కాంగ్రెస్ మీద ఈగవాలకుండా తన మాతృ సంస్థపై అభిమానం ప్రకటిస్తూంటారు. అయితే తరువాత పరిణామాలనుకోవచ్చు, లేదా రాజకీయ అవసరాలనుకోవచ్చు. బిజెపితో కూడా ఆయన సఖ్యతగానే ఉంటున్నారు. మిగిలిన ప్రతిపక్ష నేతలు బిజెపిని దుమ్మెత్తిపోస్తున్నపుడు కూడా ఆయన కిమ్మనరు. ముఖ్యంగా ప్రధాని మోడీని విమర్శించే సాహసం చేయరు. మోడీని ఎవరైనా విమర్శిస్తూంటే పవార్ వారికి దూరంగా ఉంటారు. బిజెపిని ఆయన పొగడక పోవచ్చు. కానీ దూషించరు. అది చాలు. ఆ పార్టీతో ఆయన ఎటువంటి సంబంధాలు కొనసాగిస్తున్నారో చెప్పడానికి. అజిత్ పవార్ ఇటీవల బిజెపితో చేతులు కలపడానికి ప్రయత్నిస్తున్నట్లుగా వార్తలు వినిపిస్తున్నాయి. దాని వెనుక పవార్ ఆశీస్సులు లేవని



శరద్‌పవార్

కూడా చెప్పలేం. మహారాష్ట్రలోని శివసేన,బిజెపి ప్రభుత్వం పడి పోతే, ప్రభుత్వాన్ని 'ఆదుకొనడానికి' ఎన్సీపి మద్దతిచ్చే ఆలోచనలున్నాయి. షిండే పదవిలో కొనసాగే సూచనలు ఎంతమాత్రం కనిపించడం లేదు గనుక, మహారాష్ట్రలో కొత్తసంకీర్ణం అని వార్యమనే అనిపిస్తుంది. ఈ కొత్త సంకీర్ణంలో అజిత్ కీలక పాత్ర పోషించవచ్చు. సిఎం కావాలనే కోరిక ఆయనలో ఇప్పటికే బలంగా ఉంది. ఒకవేళ కాలేకపోతే, డిప్యూటీ సిఎం పదవి ఆయననే వరిస్తుంది. ఏదిఏమైనా అధికారం జేబులోకి వస్తుంది. ఆయనకు అదిచాలు. పవార్‌కు కొత్తగా అధికార కాంక్ష ఏదీ లేకపోయినా, సుప్రియ, అజిత్‌లకు 'బంగారు భవిష్యత్తు' అందించాలనే కాంక్ష మాత్రం బలంగానే ఉంది. ఒకప్పుడు కాంగ్రెస్‌లో ప్రధాని పదవికి చాలా సార్లు పోటీపడిన పవార్, తర్వాత సొంత పార్టీతో కూడా ఆ కోరిక తీర్చుకోలేకపోయారు. ఇప్పుడాయనకు 82 యేళ్లు. వార్ధక్య ప్రభావం స్పష్టంగా కనిపిస్తోంది కూడా.ఈ పరిస్థితిలో ఇంకా తాను పదవులకోసం పోటీపడడం కంటె తన కుమార్తెనో, అన్న కుమారుడినో ముందుకు తీసుకు వెళ్లడం అవసరం గనుక ఆయన ఆదారిలో కదులుతున్నట్లుగానే, అందుకు అవసరమైన పావులు కదుపుతున్నట్లుగానే అనిపిస్తుంది. ముఖ్యంగా సుప్రియకు పార్టీ అధ్యక్ష బాధ్యతలప్పగించి అజిత్‌ను తొలుత రాష్ట్ర అధికారంలోకి ప్రవేశపెడితే తరువాత నిచ్చెనమెట్లు వారు తేలికగా ఎక్కవచ్చనే అభిప్రాయం ఆయనలో కనిపిస్తోంది. పార్టీలో తన పట్టును సుస్థిరం చేసుకొనడానికి ఆయన ఈ రాజీనామా డ్రామా ఆడుతున్నారనే అభిప్రాయం వాస్తవం కాదనేచెప్పాలి. ఎందుకంటే పార్టీలో ఆయన స్థానం ఎప్పటికి సుస్థిరమే. పవార్ మాట జవదాటని వారు ఇతర పార్టీలలోనే ఉన్నప్పుడు, సొంత పార్టీలో ఉండరని చెప్పలేం కదా! అజిత్ విధానాలు పవార్‌కు వ్యతిరేకంగా పైకి కనిపించినా, వారిద్దరిదీ ఒకే బాట అని పలు సందర్భాలలో స్పష్టమైంది. పార్టీ పటిష్టంగా ఉంటేనే కదా! ఎవరైనా ఎన్ని ఆటలైనా ఆడేది. బారామతి ఎంపిగా ఉన్న సుప్రియకు పగ్గాలు అప్పగిస్తే పార్టీకి కొత్త జవసత్వాలు లభించగలవనే అభిప్రాయం చాలా మంది నాయకుల నుండి ఇప్పటికే వ్యక్తమైంది గనుక అందుకు అజిత్ కూడా వ్యతిరేకత ఏదీ చెప్పలేదు గనుక దానికే మార్గం సుగమం కావచ్చు. అజిత్ లక్ష్యం పాలనాధికారం గనుక అవసరమైతే అందుకు బిజెపితో చేయి కలపడానికి సిద్ధంగా ఉన్నారు గనుక కర్ణాటక ఎన్నికల తర్వాత ఆయన ఆశ కూడా నెరవేర వచ్చు. ఒకవేళ పార్టీ అధ్యక్షుడిగా పవార్ కొనసాగినా,అజిత్ భవిష్యత్ప్రణాళికలో మార్పు రాకపోవచ్చు. ఎన్సీపి-బిజెపి ప్రభుత్వం ఏర్పడితే ఆయన పాత్ర కీలకం అవుతుంది. 2024 అక్టోబర్‌లో జరిగే మహా రాష్ట్ర ఎన్నికలు, దానికి ముందే జరిగే లోక్‌సభ ఎన్నికల్లో మెజారిటీ స్థానాలు దక్కించుకోవాలనే లక్ష్యం దిశగా కదలడానికి పవార్ కదుపుతున్న పావులుగా ఈ మొత్తం ఉదంతాన్ని చెప్పవచ్చు. ఏది ఏమైనా ఎన్సిపికి ఇదొక టర్నింగ్ పాయింట్.పావులు జాగ్ర త్తగా కదిపితే అధికారం అందుబాటులోకి వస్తుంది. పావులు కదపడంలో పవార్‌ను మించిన దిట్ట దేశ రాజకీయాలలో మరొకరు ఎవరున్నారు? ●


---

# బంకర్లనుంచే అధ్యక్షుడు పుతిన్ పాలన!

**గన్ని మోహన్**

రష్యా

రష్యా అధ్యక్షభవనం క్రెమ్లిన్‌పై డ్రోన్ల దాడి అన్న అంశం ఇపుడు ప్రపంచదేశాల్లో ఉత్కంఠను రేకెత్తిస్తోంది. పైగా ఆదేశ భద్రతా మండలి డిప్యూటి ఛైర్మన్ స్వయంగా రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్‌పుతిన్‌ను హత్య చేసేందుకు ఉక్రెయిన్ అమెరికా శక్తుల సాయంతో కుట్రలుచేస్తోందని, ఇది ఖచ్చితంగా ఉక్రెయిన్‌దాడి అనే భావిస్తున్నట్లు ప్రకటించారు. ఈ ప్రకటనల యుద్ధం అటుంచితే క్రెమ్లిన్‌పైకి అర్ధరాత్రి దాటిన తర్వాత మానవరహిత డ్రోన్లు రెండు తిరుగాడిన మాట నిజమే. అయితే వీటిని రష్యా సైనిక దళాలు కూల్చివేసాయి. అంతటితో ఆగకుండా రష్యా అధ్యక్ష భవనం కావడంతోనే ఇపుడు ఈదాడులు అంతర్జాతీయంగా చర్చకుతెరలేపాయి.డ్రోన్లు తిరిగిన సమయంలో అధ్యక్షుడు పుతిన్ తన అధికారిక నివాసంలో లేరని కూడా దిమిత్రి పెస్కోవ్ వెల్లడించారు. భవనానికి ఎలాంటినష్టం జరగలేదని, వెల్లడించిన మంత్రి రెండోప్రపంచ యుద్ధం విజయోత్సవ వేడుకలు జరిగిన కాసేపటికి ముందు ఈనెల 9వ తేదీ జరిగాయని ఆయన ప్రకటించేంతవరకూ ఈ డ్రోన్ల కదలికలు బాహ్యప్రపంచానికి తెలియలేదు. మే తొమ్మిదవ తేదీని రష్యా విక్టరీపెరేడ్‌గా నిర్వహిస్తుందన్న సంగతి అందరికీ తెలిసిందే. ఈ దాడుల అనంతరం అధ్యక్షుడు పుతిన్‌ను బంకర్‌లోకి తరలించారు. రక్షణాత్మకచర్యలు కట్టుదిట్టంగాచేపట్టారు. ఇప్పటికీ పుతిన్ బంకర్‌నుంచే కార్యకలాపాలను సాగిస్తున్నారు. రష్యా రక్షణరంగ స్థావరాల్లో అత్యంత రహస్యంగా ఈస్థావరం ఉంటుంది.అలాంటి బంకర్‌కు పుతిన్‌ను తరలించారంటే ఇపుడు రష్యా ఇంటెలిజెన్స్ హెచ్చరికలతోనే ఈ చర్యలుచేపట్టారని తెలుస్తోంది. ఇపుడు అధ్యక్షుడు పుతిన్ తన అధ్యక్ష నివాసం వదిలి ఇక బంకర్లనుంచే పాలన సాగించేపరిస్థితులు ఏర్పడ్డాయి. ఈ దాడుల సంగతి అటుంచితే ఇపుడు రష్యా ఏకంగా ఉక్రెయిన్ అధ్యక్షుడినే టార్గెట్‌చేసింది. ఉక్రెయిన్‌అధ్యక్షుడు వొలొదిమిర్ జెలెన్‌స్కీనిఅంతం చేయడం, ఆదేశంలో ఉక్రెయిన్ అనుకూల బలగాలను మొత్తం నాశనం చేయడం ఒక్కటే తమకు ఏకైక లక్ష్యం అని ప్రకటించారు. అంతటితో ఆగకుండా జెలెన్‌స్కీ లొంగిపోతామన్నా అంగీకరించే ప్రసక్తేలేదని, బేషరతుగా లొంగిపోయేందుకు ఒప్పందాలపై సంతకాలు చేసినా రష్యా ఎంతమాత్రం అంగీకరించదని, ఈ దాడులకు కుట్ర అమెరికా చేస్తుంటే ఉక్రెయిన్ అమలుచేస్తోందని రష్యా డిప్యూటి సంచలన వ్యాఖ్యలు చేసారు. ఇవన్నీ అమెరికా పథకాలేనని రష్యాకు ముందునుంచే తెలుసన్నది అమెరికా కూడా గుర్తిస్తే మంచిదని లేదంటే భవిష్యత్తులో బాధిత దేశంగా ఉక్రెయిన్ మిగిలిపోతుందని అన్నారు.అంతటితో ఆగలేదు ఉక్రెయిన్‌ను ఉగ్రవాద ఇస్లామిక్ రాజ్యంతోపోల్చారు. రష్యా మౌలికవనరుల విధ్వంసం, క్రెమ్లిన్‌పై దాడి, రాజకీయ నేతలపై హత్యాయత్నాలు,రైళ్లలోవిధ్వంసం, క్రిమియా వంతెన పేల్చివేత, గ్యాస్‌పైపులైన్లపై క్షిపణి



డ్రోన్ల దాడి

దాడులు వంటివి ఉక్రెయిన్ ఉగ్రవాద చర్యలకు అద్దం పడుతున్నాయని ప్రకటించారు.అయితేరష్యా ఉక్రెయిన పౌరులపైనే దాడులకు తెగబడుతున్నదన్న అంశాన్ని ఆయన విస్మరించారు. అంతర్జాతీయ న్యాయస్థానం జారీచేసిన సమన్లకు సంజాయిషీ ఇచ్చుకునే స్థితిలో ఉన్న పుతిన్‌పై ఉక్రెయిన్ నిజంగానే హత్యకు కుట్రలు చేసిందా? వచ్చిన డ్రోన్లు ఉక్రెయిన్‌కు చెందినవేనా? అన్న ప్రశ్నలు ఇపుడు ఉదయిస్తున్నాయి. క్రెమ్లిన్‌పై డ్రోన్ల సంచారానికి తమకు ఎలాంటి సంబంధం లేదని ఉక్రెయిన్‌ప్రకటించినా రష్యాఎంతమాత్రంవిశ్వసించడం లేదు. ఈదాడి ఖచ్చితంగా ఉక్రెయిన్‌పనేనని అందుకు ఆదేశ అధ్యక్షుడు మూల్యం చెల్లించుకోవాల్సిందేనని రష్యా చెపుతోంది. రష్యాపదేపదే చేస్తున్న వ్యాఖ్యలు, ఆదేశ సైనిక బలగాల్లో స్థైర్యం దెబ్బతిన్నదా అన్న సందేహాలు కూడా వెల్లువెత్తుతున్నాయి.ఓపక్క పుతిన్ ఆరోగ్యం కూడా క్షీణిస్తున్నదన్న వార్తలు మరోపక్క ఆదేశానికి చెందిన వాగ్నార్‌సైన్యంచీఫ్ బలగాలను వెనక్కి పంపించేస్తామన్న హెచ్చరికలు వంటివన్నింటినీ పక్కదారి పట్టించేందుకే రష్యా ఈకొత్త వ్యూహం అనుసరించిందా అన్నసందేహాలు కూడా వ్యక్తం అవుతున్నాయి. నాటోదేశాలు ఉక్రెయిన్‌కు సైనిక, ఆర్థిక సాయం అందిస్తున్న వైనం రష్యాకు సుతరాము ఇష్టం లేదు. పైగా ఉక్రెయిన్‌ను ఎప్పటికైనా స్వాధీనంచేసుకోక తప్పదన్న భావననే వ్యక్తంచేస్తోంది. ఇప్పటికీ యుద్ధం అన్న పదాన్ని వినియోగించకుండా సైనిక చర్య అని చెపుతూ ఉక్రెయిన్‌లో సగభాగాన్ని స్వాధీనంచేసుకున్న రష్యా ఉక్రెయిన్‌ను తనదారికి తెచ్చుకునేందుకే మొగ్గు చూపిస్తోంది. చర్చలప్రస్తావన అనేది ఎక్కడా లేదన్నది తెలిసిందే.ఈ తరుణంలో ఇపుడు పుతిన్‌హత్యకు కుట్ర అన్న రష్యా అంతర్జాతీయంగా తన ఉనికిని కాపాడుకుంటుందా అన్నసందేహాలను రేకెత్తిస్తోంది. 14నెలలుగా రష్యా కొనసాగిస్తున్న దండయాత్ర ఇప్పటికీ ఓ కొలిక్కిరాలేదు.సరికదా ఉక్రెయిన్‌లోని కీలకప్రాంతాలను స్వాధీనంచేసకుని రష్యాప్రాదేశిక ప్రాంతాలుగా ప్రకటించుకుంటూనే ఉంది. ఈదశలో ఉక్రెయిన్ నేరుగా రష్యా అధ్యక్షుడిని హతమార్చే శక్తియుక్తులు కలిగి ఉందాలన్నది తీవ్రంగా పరిశీలించాల్సినఅంశం. రష్యా తన యుద్ధతంత్రంలో భాగంగానే ఇలా ఆరోపణలు చేస్తున్నదా అన్న ప్రశ్నలకు ఇపుడు రష్యాజవాబుదారి కావాల్సి ఉంది. లేనిపక్షంలో ప్రపంచ సమాజంముందు దోషిగా నిలబడే పరిస్థితులను ఎదుర్కొనక తప్పదని నిస్సందేహంగా చెప్పవచ్చు. ప్రపంచదేశాలన్నీ ఉక్రెయిన్‌పై దండయాత్రనుముక్త కంఠంతో ఖండిస్తున్నా, అమెరికా, బ్రిటన్, ఇతర యూరోపియన్ దేశాలు వెల్లువలా ఆంక్షలు ప్రకటించినా పుతిన్ తన దృఢ వైఖరిని మాత్రమే మార్చుకోలేదు. ఆధునిక నియంత అని ప్రపంచదేశాలుఅభివర్ణించినా వెనక్కుతగ్గని పుతిన్‌కు ఇపుడు ప్రాణహాని ఉన్నదా అన్న ఆరోపణలకు పుతిన్ అధికారిక ప్రకటన ఒక్కటే ఇపుడు జవాబు దారి అవుతుందనడంలో సందేహంలేదు. ●

---

# మన్యం విప్లవ మహావీరుడు అల్లూరి

**ఎన్.సీతారామయ్య**

భారత స్వాతంత్ర్య పోరాటంలో చిరస్మరణీయుడు అల్లూరి సీతారామరాజు. ఆయన అసలు పేరు శ్రీరామరాజు. వారి తండ్రి వెంకటపతి రాజు, తల్లి సూర్యనారాయణమ్మ.వారి స్వస్థలం పశ్చిగోదావరి జిల్లా మోగల్లు. 4.7.1897వ తేదీన విశాఖపట్నం జిల్లా పద్మనాభం మండలంలో పాండ్రంగిలో జన్మించారు. బ్రిటిష్ నిరంకుశ పాలనలో గిరిజనులు అనుభవిస్తున్న దయనీయ పరిస్థితిని తొలగించి, గిరిజనుల జీవితాలలో వికాస అభ్యుదయాలు కలిగించడానికి రామరాజు మన్యం విప్లవం సాగించారు. సీతారామరాజుకు మొదట ఆశ్రయం కల్పించింది కృష్ణదేవపేటలోని చిటికెల భాస్కరుడు. అక్కడే ఆయన శ్రీరామ విజయనగరం అనే తనతొలి స్థావరాన్ని ఏర్పరుచుకొన్నారు.బ్రిటిష్ ప్రభుత్వం రామరాజును అక్కడి నుండి తరలించి పైడిపుట్టలో యాభై ఎకరాల భూమిని ఎడ్లను ఇచ్చింది. అక్కడ వ్యవసాయం చేస్తూనే తిరుగుబాటు చేయడానికి సరైన సమయం కోసం, బలమైన సందర్భం కోసం రామరాజు ఎదురు చూశాడు.ఆయన హృదయంలో అగ్నిజ్వాలలు, ఆయన మనస్సులో బడగాగ్నులు, రగులుతోన్న మన్యం విప్లవానికి ఎదురుచూసింది. చివరికి 20.08.1922న పైడిపుట్టలోని భూమిని, ఎడ్లను వదిలిపెట్టి రామరాజు విప్లవం వైపు సాగిపోయాడు. మే నెల 7వ తేదీ భారత స్వాతంత్ర్య పోరాట చరిత్రలో చిరస్మరణీయమైన రోజు. ఒక గొప్ప దేశభక్తుడు దేశ స్వాతంత్ర్యం కోసం జీవితాన్ని ధారపోసిన రోజు. దుర్మార్గ బ్రిటిష్ పాలనను ఎదిరించి పోరాడిన ఒక వీరయువకుడ్ని బ్రిటిష్ పాశవిక శక్తిపొట్టన పెట్టుకున్న రోజు. అమాయకులైన గిరిజనుల కోసం, వారి కనీస హక్కుల కోసం, వారు స్వేచ్ఛ కోసం పోరాడి, బ్రిటిష్ తుపాకులకు ఎదురొడ్డి నిలచిన అల్లూరి సీతారామరాజును కాల్చి చంపిన రోజుది. సరిగ్గా 99 ఏళ్ల కిందట రాజేంద్రపాలెం (కొయ్యూరు) వద్ద చింతచెట్టుకు కట్టివేసి ఆ వీర యువకుడ్ని కాల్చివేశాడు మేజర్ గుడాల్. కేవలం 27ఏళ్ల వయసులోనే దేశం కోసం దేశ స్వేచ్ఛ స్వాతంత్ర్యాల కోసం జీవితాన్ని గర్వంగా అర్పించిన మహావీరుడే అల్లూరి సీతారామరాజు. ఆ వీరుడ్ని మహాత్యాగాన్ని బలిదానాన్ని స్మరించడం మనందరి కర్తవ్యం మనందరి బాధ్యత. అల్లూరి సీతారామరాజు నాయకత్వంలో నడిచిన మన్యంవిప్లవం చాలా గొప్పది. ఈ విప్లవం భారత స్వాతంత్ర్యపోరాటంలో మన్యం విప్లవ పాత్ర చాలా ప్రత్యేకమైనది. ఇది సాయుధ పోరాటమే అయినా గిరిజన వీరుల సౌజన్యం ఈ పోరాటంలో అడుగడుగునా కనిపించింది. ఈ పోరాటం కేవలం దుర్మార్గ విదేశ శక్తుల పైనే సాగింది. ఏ పరిస్థితిలో కూడా సోదర భారతీయులపైన తుపాకీ ఎక్కుపెట్టని పోరాటం మన్యం పోరాటం. శ్రీఅల్లూరి సీతారామరాజు నాయకత్వంలో నడిచిన మన్యం విప్లవం దాదాపుగా రెండున్న సంవత్సరాల పాటు సాగిన పోరాటం ఇది. భారత స్వాతంత్ర్యపోరాటంలో సుదీర్ఘకాలం సాగిన సాయుధ పోరాటం మన్యంవిప్లవం అనడంలో ఎటువంటి సందేహం లేదు. 1922 జనవరి నుండి 1924 ఆగస్టు దాకా సాగిన పోరాటం ఇది. దీనికే మరొక పేరు మంప పితూరీ. ఈ పోరాటం లండన్‌లోని బ్రిటిష్ ప్రభుత్వాన్ని కూడా గజగజలాడించింది. దాదాపుగా ఐదు వందలమంది గిరిజనవీరులు ఈ మన్యంపోరాటంలో పాల్గొన్నారు. వీరందరిని గొప్ప యోధులుగా తీర్చిదిద్దడంలో సీతారామరాజు చూపిన శ్రద్ధ చాలాగొప్పది. మన్యం విప్లవం 22.8.1922 చింతపల్లి పోలీస్ స్టేషన్‌పై దాడి చేయడంతో ఆరంభమైంది. పోలీస్ స్టేషన్ ఆక్రమించి తుపాకులు, తూటాలు తీసుకున్నాడు రామరాజు. 23.8.1922న కృష్ణదేవపేట పోలీస్ స్టేషన్, ఆ మరుసటి రోజు రాజవొమ్మంగి పోలీస్ స్టేషన్లను ఆక్రమించి, తుపాకులు, మందుగుండు సామాగ్రి స్వాధీనం చేసుకున్నాడు రామరాజు. మన్యంపోరాటంలో మరొక గొప్ప సంఘటన. కర్కశులైన బ్రిటిష్ మిలటరీ అధికారులు స్కాట్ కవర్డ్, హైటర్‌లను అంతం చేయడం బ్రిటిష్ సామ్రాజ్యంలోని అనేక దేశాలలో స్వాతంత్ర్య ఉద్యమాలను అణచివేయడంలో పేరొందిన స్కాట్ వర్డ్ హైటర్‌లు మన్యంవిప్లవం అణచడానికి విశాఖజిల్లా వచ్చినప్పుడు 24.9.1922న రామరాజు నాయకత్వంలో మన్యంవీరులు వారిని అంతంచేశారు.ఇది బ్రిటిష్ ప్రభుత్వానికి పెద్దదెబ్బ. 15.10.1922న అడ్డతీగల పోలీస్ స్టేషన్ 19.10.1922న చోడవరం పోలీస్ స్టేషన్లను ముందుగానే ముట్టడిస్తానని మిరపకాయ టపా పంపి వశపరుచుకున్నాడు రామరాజు. అయినా బ్రిటిష్ ప్రభుత్వం రామరాజును ఏమీ చేయలేకపోయింది. 6.11.1922న పెద్దగడ్డపాలెంలో బ్రిటిష్ అధికారి జాన్‌తో జరిగిన పోరాటంలో నలుగురు విప్లవ వీరులు మరణించారు. 7.11.1922న స్వీనీ, కీనీ అనే బ్రిటిష్ మిలటరీ అధికారులతో విప్లవ వీరులకు సాగిన పోరాటంలో ఎనిమిది మంది విప్లవ వీరులు మరణించారు. ఈ లోగా ప్రధాన విప్లవ వీరుడైన గాం మల్లుదొర నడింపాలెంలో బ్రిటిష్ అధికారులకు దొరికిపోయాడు. ఇది విప్లవానికి పెద్ద దెబ్బ. విప్లవాన్ని అణచడానికి బ్రిటిష్ ప్రభుత్వం ఎంతో దుర్మార్గం చేసింది. గ్రామాల్ని తగలబెట్టింది. గిరిజన పురుషుల్ని, బిడ్డల్ని చిత్రహింసలకు గురిచేసింది. గిరిజన స్త్రీలనుఎన్నో రకాలుగా అవమానించింది. ఒక్కమాటలో చెప్పాలంటే ప్రజాజీవితాన్ని నరకం చేసింది.తనకోసం మన్యంప్రజలు పడుతున్న వేదన చూసిన రామరాజుఎంతో బాధపడ్డాడు. బ్రిటిష్ అధికారులు చేతుల్లో మన్యం ప్రజలు అనుభవిస్తున్న చిత్రహింసలకు రాజు హృదయం కరిగిపోయింది.చివరకు తనంతట తానుగానే బ్రిటిష్ ప్రభుత్వానికి లొంగిపోవాలని నిశ్చయించుకొని,మంప గ్రామంలో మహాపర్వతం మీద వేదనాభరిత హృదయంతో రాత్రి తెల్లవార్లు గడిపాడు. తెల్లవారు జామునే పర్వతాలు దిగివచ్చి మడుగులో స్నానం చేయబో తున్న రామరాజు గురించిన సమాచారాన్ని పోలీసు అధికారులకు చేరవేశాడు ఒక ద్రోహి. అంతే నిరాయుధుడైన సీతారామ రాజును పట్టి బంధించారు ఇన్‌స్పెక్టర్ ఆళ్వారు నాయుడు, జమేదార్ కుంజమేనన్. పరిస్థితి చేజారిపోయింది. నరాలు చిట్లిపోయేంత ఉత్కంఠ, గుండె బద్ధలైపోయేంత ఒత్తిడి. నిరాయుధుడైన సీతారామరాజు చేతులు విరిచి, చింతచెట్టుకు కట్టి కిరాతకంగా కాల్చివేశాడు మేజర్ గుడాల్. 1924వ సంవత్సర మే 7వ తేదీ భారతదేశ చరిత్రలో అత్యంత విషాదకరమైన రోజు. జాతికోసం, నేల కోసం, స్వేచ్ఛాస్వాతంత్ర్యాల కోసం ఒక మహావీరుడు తన జీవితాన్ని బలిదానం చేసిన గొప్ప క్షణం అది. రామరాజు మతృదేహాన్ని నులకమంచానికి కట్టి, కృష్ణదేవపేట చేర్చి, ఫొటో తీసి, పంచనామా వేసి, తెల్లవారుతుండగానే దహనం చేసింది బ్రిటిష్ ప్రభుత్వం. తాండవ నది ఒడ్డున అల్లూరి సీతారామరాజు భౌతిక దేహం అగ్నికి ఆహుతైపోయింది. జన్మభూమి స్వేచ్ఛ కోసం ప్రాణాలు అర్పించిన అల్లూరి సీతారామరాజు జయగీతంకొండల్లో, కోనల్లో, అరణ్యాల్లో గిరిజన జీవితాల్లో జనజ్ఞాపకాలలో నేటికీ ప్రతిధ్వనిస్తూనే ఉంది. మన్యం విప్లవ మహావీరుడు శ్రీ అల్లూరి సీతారామరాజుతోపాటు మన్యం విప్లవంలో పాల్గొని బ్రిటిష్ సామ్రాజ్య వాదాన్ని ఎదిరించి పోరాడి జీవితాలను దేశం కోసం అర్పించిన గిరిజన వీరులెందరో, జైల్లో చిత్రహింసలు అనుభవించిన దేశభక్తులు మరెందరో,వారందరి జీవిత చరిత్రలు ఎక్కడ ఎవరూ రాయలేదు సరికదా వారి వివరాలు దొరకడం కూడా దాదాపుగా అసాధ్యంగా మారిపోయింది. ఆ మహనీయుల్లో కొందరు పేర్లు మాత్రమే నేడు మనకు లభిస్తున్నాయి. పెదవలస గ్రామవాసి కంకిపాటి ఎందు పడాల్, లక్కవరపు కోటకు చెందిన కంకిపాటి కొత్త పడాల్, పెదవలస నివాసి కంకిపాటి శరభన్న పడాల్, పోతుని మల్లయ్య,సింగన్నపల్లి నివాసి సంకోజిముక్కడు, గనగర్ల పలెంకు చెందిన గొప్ప విల్లుకాడు గోకిరి ఎర్రేసు, చింతలపూడి వాసి బొంకుల మాదిగాడు, కొయ్యూరులో ఉన్న ముట్టాడు బుడ్డయ్యదొర, గనగర్లపలెంకు చెందిన సుంకర కొండయ్య, శరభన్నపాలెం నుండి బోనంగి పోతరాజు, గూడెం చింతపల్లిలో జన్మించిన మొట్టడం వీరయ్యదొర, గూడెం కొత్తవీధి జర్తా గంటయ్య, పూజారిపాకల నివాసి పూజారి బంగారయ్య వంటి వీరులెందరో ఈ పోరాటంలో పాల్గొని ప్రాణాలు అర్పించారు. మరికొందరు జైళ్లలో చిత్రహింసలకు గురయ్యారు. ●



**1924వ సంవత్సర మే 7వ తేదీ భారతదేశ చరిత్రలో అత్యంత విషాదకరమైన రోజు.జాతికోసం, నేల కోసం, స్వేచ్ఛాస్వాతంత్ర్యాల కోసం ఒక మహావీరుడు తన జీవితాన్ని బలిదానం చేసిన గొప్ప క్షణం అది. రామరాజు మతృదేహాన్ని నులకమంచానికి కట్టి, కృష్ణదేవపేట చేర్చి,ఫొటోతీసి,పంచనామా వేసి, తెల్లవారుతుండగానే దహనంచేసింది బ్రిటిష్ ప్రభుత్వం.తాండవ నది ఒడ్డున అల్లూరి సీతారామరాజు భౌతిక దేహం అగ్నికి ఆహుతైపోయింది. జన్మభూమి స్వేచ్ఛ కోసం ప్రాణాలు అర్పించిన అల్లూరి సీతారామరాజు జయగీతంకొండల్లో, కోనల్లో,అరణ్యాల్లో గిరిజన జీవితాల్లో జనజ్ఞాపకాలలో నేటికీ ప్రతి ధ్వనిస్తూనే ఉంది. మన్యం విప్లవ మహావీరుడు శ్రీఅల్లూరి సీతారామ రాజుతోపాటు మన్యంవిప్లవంలో పాల్గొని బ్రిటిష్ సామ్రాజ్యవాదాన్ని ఎదిరించి పోరాడి జీవితాలను దేశం కోసం అర్పించిన గిరిజన వీరులు ఎందరో, జైల్లో చిత్రహింసలు అనుభవించిన దేశభక్తులు మరెందరో, వారందరి జీవిత చరిత్రలు ఎక్కడఎవరూ రాయలేదు సరికదా వారి వివరాలు దొరకడంకూడా దాదాపుగా అసాధ్యంగా మారిపోయింది.**

# అటవీ ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు

### డీఎఫ్‌వో రామచంద్రారావు

మాచర్ల, మే 6 ప్రభాతవార్త: అడవి నుంచి బయటకు వచ్చిన పులుల జాడను కనుగొనేందుకు అటవీ ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు డీఎఫ్‌వో రామచంద్రారావు తెలిపారు. శనివారం పట్టణంలోని అటవీశాఖ కార్యాలయంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. మాచర్ల, వినుకొండ, శిరిగిరిపాడు వన్య ప్రాణుల సంక్షరణ అధికారులతో సమీక్షా సమావేశం



నిర్వహించామన్నారు. పులుల సంరక్షణ, అటవీ ప్రాంతాల్లోని ప్రజల రక్షణకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. పులులు అటవీ సమీప గ్రామాల పరిధిలో సంచరిస్తున్న ఆనవాళ్లు కనిపించడం లేదని, ప్రజలు భయపడాల్సిన అవసరం లేదని చెప్పారు. పులులు అభరాణ్యంలోకి వెళ్లాయా లేదా అనే వివరాలు తెలుసుకునేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ సమావేశంలో మహబూబ్, సయ్యద్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# ఏఎన్‌యు డిగ్రీ ఫలితాలు విడుదల

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,మే6, ప్రభాతవార్త:**
వర్సిటీ పరిధిలో ఫిబ్రవరిలో జరిగిన డిగ్రీ కోర్సుల మొదటి సెమిస్టర్ పరీక్షల ఫలితాలను వీసి ఆచార్య పి.రాజశేఖర్ శనివారం విడుదల చేశారు. పరీక్షలకు 16905మంది హాజరుకాగా వారిలో 9510మంది ఉత్తీర్ణత సాధించారు. ఫలితాలను యూనివర్సిటీ వెబ్‌సైట్ నుంచి పొందవచ్చు. ఫలితాలకు సంబందించి రీవాల్యూయేషన్‌కు దరకాస్తు చేసుకునే వారు ఈనెల 20వ తేదీలోగా ఒక్కో పేపర్‌కు రూ.1130చెల్లించాలని ఏసిఈ రెడ్డి ప్రకాశరావు తెలిపారు. ఈ సందర్భంలో రెక్టార్ వరప్రసాదమూర్తి, రిజిస్ట్రార్ కరుణ, డిగ్రీ పరీక్షల కోఆర్డినేటర్ సంధ్యాకోలే, ఓఎస్‌డి కె.సునీత, సిఈ నర్సారెడ్డి, సిటిఏ, ఏసిటిఏలు పాల్గొన్నారు.

**వసతిగృహాల్లో రీడింగ్‌రూమ్‌లు ప్రారంభం:** వర్సిటీలోని బాల బాలికల వసతిగృహాల్లో ఏర్పాటుచేసిన రీడింగ్‌రూమ్‌లను శనివారం వీసి రాజశేఖర్ ప్రారంభించారు. వసతిగృహాల్లో విద్యార్థులు విద్యార్థులకు చదవుకునేందుకు ఈ రీడిగ్ రూమ్‌లను ప్రత్యేకంగా తీర్చిదిద్దారు.

# టెన్త్ ఫలితాల్లో సత్తాచాటిన 'ప్రజ్ఞ విద్యార్థులు



**గుంటూరు విద్య, మే 6, ప్రభాతవార్త :** 2022-23విద్యా సంవత్సరం 10వ తరగతి ఫలితాల్లో ప్రజ్ఞా పాఠశాల విద్యార్థులు 96శాతం పైగా ఫలితాలతో సత్తా చాటి పాఠశాల కీర్తి పతాకను ఎగురవేశారని పాఠశాల కరస్పాండెంట్ నాయుడు చక్రనాగ్ ప్రిన్సిపాల్ నాయుడు కోటేశ్వరరావు పేర్కొన్నారు.స్థానిక నగరంపాలెం ప్రజ్ఞ పాఠశాల్లో జరిగిన విద్యార్థుల అభినందన సభలో కరస్పాండెంట్ చక్రనాగ్ మాట్లాడుతూ సిహెచ్ నాగవంశీ 581మార్కులతో టాపర్‌గా నిలిచాడని, సయ్యద్ యాస్మిన్, షేక్ అంజన్, వి.రకియా, ఏ.హేమంత్, గోపి, శ్రావణి, షేక్ జాస్మిన్, ఏ.బద్రీలు 500కు పైగా మార్కులు సాదించారని వివరించారు.

# జైన్ హైస్కూల్ విజయకేతనం



**గుంటూరు విద్య, మే 6, ప్రభాతవార్త :** జైన్ హైస్కూల్ విద్యార్థులు ఎప్పటిలాగే 10వ తరగతి పరీక్షా ఫలితాల్లో విజయకేతనం ఎగరవేశారని జైన్ హైస్కూల్ డైరెక్టర్ ఎండి మున్ను తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శనివారం రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన 10వ తరగతి ఫలితాల్లో తమ స్కూల్ నుండి పరీక్షా రాసిన వారిలో ఎం చైతన్యలక్ష్మి 579మార్కులు, ఎం కీర్తి 577, ఎం.స్వరూపారాణి 525, వి.మహాలక్ష్మి 562, ఎస్‌కె అతావుల్లా 557, ధనుంజయరెడ్డి 556మార్కులు సాధించి స్కూల్ ప్రతిష్టను మరింత ఇనుమడింప చేశారని పేర్కొన్నారు.ఒక ప్రణాళికా బద్ధమైన విద్యాబోధన ద్వారా ప్రతిరోజు విద్యార్థులు విద్యాబోధన అందించడం ద్వారానే ఇలాంటి ఫలితాలు య సాధించడం జరిగిందని తెలిపారు.తమ పాఠశాల్లో చదివిన విద్యార్థులందరూ మంచి ఉత్తీర్ణత సాధించడం ఎంతో ఆనందదాయకమని ఇంతటి అద్భుత ఫలితాలు సాధించేందుకు విద్యార్థుల విద్యాభివృద్ధికి నిరంతరం కృషిచేసిన ఉపాధ్యాయులకు స్కూల్ సిబ్బందికి మున్ను ప్రత్యేకాభినందనలు తెలిపారు.ఈ అభినందన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పి.కనకదుర్గ, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్యశిబిరాలతో అత్యాధునిక వైద్యసేవలు

**గుంటూరు విద్య, మే 6, ప్రభాతవార్త :** ఉచిత వైద్యశిబిరాలు ద్వారా గ్రామీణ ప్రజానీకానికి అత్యాధునిక వైద్యసేవలను అందిస్తున్నట్లు, అన్ని వర్గాల ప్రజలకు అత్యాధునిక వైద్య సేవలు అందిస్తూ అందరి మన్ననలను పొందుతున్న మ్యాట్రిక్స్ హాస్పటల్స్ అధినేత జనరల్ అండ్ లాప్రోస్కోపిక్ సర్జన్ మానపాటి శ్రీకాంత్ పేర్కొన్నారు.శ్రీకాంత్ జన్మదిన వేడుకలు గుంటూరు కొత్తపేటలోని హాస్పటల్ ప్రాంగణంలో హాస్పటల్ సిబ్బంది ఘనంగా నిర్వహించారు.డాక్టర్ శ్రీకాంత్ మాట్లాడుతూఈనెల 10వ తేదిన ఈమని గ్రామంలో ఉచిత వైద్య శిబిరం ఏరా ్పటు చేస్తున్నట్లు తెలిపారు.అదేవిధంగా 11,12,13తేదీల్లో తిక్కిరెడ్డిపాలెం లో మూడు రోజులపాటు ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

# మహ్మద్ రఫీకి డాక్టరేట్



**గుంటూరు, మే 6, ప్రభాతవార్త :** హ్యూమన్ రిసోర్స్ మేనేజ్‌మెంట్ విభాగంలో పరిశోధన చేసినందుకు షేక్ మహ్మద్ రఫీకి ఉన్నతమైన డిగ్రీ పిహెచ్‌డిని ప్రధానం చేసినట్లుగా రీసెర్చ్ సెల్ కో-ఆర్డినేటర్ డాక్టర్ పి.కిరణ్మయి తెలిపారు.మహ్మద్ రఫీ ఇషూ ్యస్ అండ్ చాలెంజర్స్ ఆఫ్ మై గ్రేంట్ లేబర్ ది కంపారిటివ్ అనాలసిస్ ఆన్ ప్రీ ఎండ్ పోస్ట్ కోవిడ్ సినారియ ఇన్‌ది స్టేట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ అనే అంశంపై డాక్టర్ నాగరాజు భట్టు పర్యవేక్షణలో పరిశోధన చేశారు.ఆ పరిశోధన జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రశంసలను అందుకున్నది.

# హోటల్ పరిశ్రమ మరింతగా అభివృద్ధి చెందాల్సిన అవసరం ఉంది: లేళ్ల

**గుంటూరు విద్య, మే 6, ప్రభాతవార్త :** గుంటూరు మరియు వివిధ ప్రాంతాల నుండి గుంటూరు వచ్చే అతిథుల కోసం సిటిలో మరింతగా హోటల్ పరిశ్రమ అభివృద్ధి చెందాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి అన్నారు.కోణార్క్ నూతన యాజమాన్యంతో హోటల్ గ్రాండ్ నాగార్జున పునర్ ప్రారంబోత్సవ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా



ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి హాజరై ప్రసంగించారు.కార్యక్రమంలో టిడిపి సీనియర్ నేత మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ, మాజీమంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్, మాజీ ఎమ్మెల్సీ రాయపాటి శ్రీనివాస్, తులసీ ధర్మచరణ్, చంద్రగిరి ఏసురత్నం, మాజీ హోంమంత్రి పత్తిపాడు ఎమ్మెల్యే మేకతోటి సుచరిత, గుంటూరు నగర మేయర్ కావటి మనోహర్ నాయుడు, జనసేన జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు, నగర అధ్యక్షులు నేరెళ్ళ సురేష్ తదితరులు ముఖ్యఅతిథులుగా పాల్గొని వివిధ విభాగాలను ప్రారంభించారు. .చైర్మన్ ఎలవర్తి నాగరాజు తదితరులున్నారు.

# గుంటూరు వార్త



# రైతుల వద్దకు వస్తేనే వారి బాధలు తెలుస్తాయి

### - తాడేపల్లిలో కూర్చుంటే ఎలా: ప్రత్తిపాటి

**చిలకలూరిపేట, మే6, ప్రభాతవార్త:** రైతుల వద్దకు వచ్చి ఇటీవల కురిసిన వర్షాలకు దెబ్బతిన్న పంటను పరిశీలించి వారినడిగితే వారి బాధలు తెలుస్తాయని, తాడేపల్లి ప్యాలెస్‌లో కూర్చుంటే రైతుల బాధలు ముఖ్యమంత్రికి ఏం అర్ధమవుతాయని మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు



కొవ్వూరు నియోజకవర్గంలో తడిచిన ధాన్యాన్ని చంద్రబాబుతో కలసి పరిశీలిస్తున్న ప్రత్తిపాటి

ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. కొవ్వూరు నియోజకవర్గం చాగల్లు మండలంలో శనివారం అకాల వర్షాలకు దెబ్బతిన్న వరి ధాన్యాన్ని టిడిపి అధినేత చంద్రబాబు పరిశీలించారు. ఆయనతోపాటు ఇన్‌చార్జి అయిన ప్రత్తిపాటి కూడా ఆ కార్యక్రమంలో పాల్గొని రైతుల వివరాలను చంద్రబాబుకు తెలియచేశారు. గతంలో టిడిపి హయంలో చంద్రబాబు వ్యవసాయానికి కావలసిన పనిముట్లు అందచేసేవారని, అదేవిధంగా రైతులు పండించిన పంటలకు గిట్టుబాటుధర అందించేవారని, ఏదైనా అకాల వర్షాలు పడినప్పుడు పండించిన పంటను నష్టపోతే ప్రభుత్వమే కొనుగోలు చేసేదని ఈ సందర్భంగా వివరించారు. కాగా నేటి ముఖ్యమంత్రి కాని, మంత్రులకాని, శాసనసభ్యులు కాని ఇటీవల కురుస్తున్న అకాల వర్షాలకు దెబ్బతిన్న పంటలను కానీ, తడిచిన ధాన్యాన్నికాని, వర్షాలకు రంగుమారిన మిర్చినికానీ పరిశీలించిన పాపాన పోలేదు. రైతులు గురించి, వారి బాగోగుల గురించి పట్టించుకోని ఈ ప్రభుత్వాన్ని రానున్న కాలంలో గద్దె దింపటానికి అన్ని వర్గాల ప్రజలు సంసిద్ధమయ్యారని అయన వివరించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి అకాల వర్షాలకు నష్టపోయిన పంటకు నష్టపరిహారాన్ని అందివ్వాలని ప్రత్తిపాటి డిమాండ్‌చేశారు.

# పౌర సమాజం మెచ్చేలా ఎదగాలి

### - ఆర్కిటెక్చర్ కళాశాల గ్రాడ్యుయేషన్ డేలో వీసి రాజశేఖర్

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,మే6, ప్రభాతవార్త:**
డిగ్రీ పట్టాలు అందుకున్న విద్యార్థులు ఉన్నత లక్ష్యాలవైపు పయనించి సమాజం మెచ్చేలా ఎదగాలని వీసి ప్రొఫెసర్ పి.రాజశేఖర్ అన్నారు. వర్సిటీలోని ఆర్కిటెక్చర్ కళాశాల గ్రాడ్యుయేషన్ డే వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. వేడుకలకు ముఖ్యఅతిధిగా పాల్గొన్న వీసి రాజశేఖర్ మాట్లాడుతూ విద్యార్థి




దశ నుంచి సమాజంలోకి వెళుతున్న క్రమంలో చాలా మంది ఉన్నత విద్యవైపు వెళ్తారని అందుకు అవసరమైన లక్ష్యాలను ఎంచుకోవాలన్నారు. ముఖ్యంగా సమాజాన్ని అధ్యయనం చేయాలన్నారు. అందులో ఉన్న సమానత్వంకు కృషిచేయాలన్నారు. అలాగే అణగారిన వర్గాలవారు ఒక్కో ప్రాంతంలో ఒక్కో విధంగా ఉంటారని ఆయా ప్రాంతాలలో ఉన్న వారి సామాజిక, ఆర్థిక స్థితిగతులను అవగాహన చేసుకోవాలని అందుకు అవసరమైన మార్పుకు నాంధి పలకాలన్నారు. ఆర్కిటెక్చర్ అనేది నిత్య జీవన విధానంలో సమాజం యొక్క పనితీరులో ఒక భాగంగా ఉంటుందన్నారు. ప్రాథమిక పనితీరుపై పూర్తి పట్టుసాధించాలని సూచించారు. మేథస్సును వృధాగా చేసుకోవద్దని సామూహిక ఆలోచనపై దృష్టిసారించాలన్నారు. మేథోపరమైన సవాళ్ళను అధిగమించాలన్నారు. నితా ్యన్వేషణతో ప్రపంచం నలుమూలల పరిశోధన చేయాలన్నారు. విలువలతో కూడిన సృజనాత్మకత వైపు యువత పయనించాలని వీసి పేర్కొన్నారు. ఈ వేడుకల్లో రెక్టార్ ఆచార్య వరప్రసాదమూర్తి, రిజిస్ట్రార్ ఆచార్య బి.కరుణ, కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు. వేడుకలకు అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఈ.శ్రీనివాసరెడ్డి కళాశాల ప్రగతిని వివరించారు. రానున్న రోజుల్లో ఆర్కిటెక్చర్ కళాశాల ఉత్తమ కళాశాలగా ఎదుగుతుందన్నారు. అనంతరం విద్యార్థులకు డిగ్రీ పట్టాలను అందజేశారు.

# టెన్త్ పరీక్షల్లో మిశ్రమ ఫలితాలు

**కర్లపాలెం,.మే06,ప్రభాతవార్త :**
మండల పరిదిలో ప్రభుత ్వ పాఠశాల్లో చదువుతున్న విద్యార్థులలో కేవలం 50 శాతం మాత్రమే ఉత్తీర్ణత సాధించటం పట్ల తల్లిదండ్రులు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు.శనివారం విడుదలైన పదవ తరిగతి ఫలితాల్లో కర్లపాలెం మండలం నుంచి మొత్తం 409 మంది విద్యార్థులు పరిక్షలు రాయగా 241 మంది ఉత్తీర్ణత సాధించారు. వీరిలో 128 మంది బాలికలు,113 మంది బాలురు ఉన్నారు. యాజలి ఉన్నత పాఠశాల్లో 74 మంది కి గానూ 51 మంది ఉత్తీర్ణ సాధించారు.ఇక్కడ కె.అక్షయ 561 మార్కులు సాదించారు.కర్లపాలెం హైస్కూల్‌లో 26 మందికి గానూ 13 మంది ఉత్తీర్ణత సాధించారు. ఇక్కడ షేక్ అజీమ్ 468 మార్కులు సాధించారు.చింతాయపాలెం హైస్కూల్‌లో 64 మంది గానూ 36 మంది ఉత్తీర్ణత సాధించారు.ఇక్కడ జి.బాలాజి,574 మార్కులు సాధించారు. గణపవరం హైస్కూల్‌లో 42 మందికి గానూ 22 మంది ఉతీర్ణత సాదించారు. ఇక్కడ కె.దివ్య 499 మార్కులు సాదించారు.

ప్యారలీ హైస్కూల్‌లో 81 మందికి గానూ 35 మంది ఉతీర్ణత సాధించారు.ఎం.తెరీస్సా 555 మార్కులు సాదించారు. ఎవిరాజు పాలెం హైస్కూల్‌లో 31 మంది పరిక్షలు రాయగా 15 మంది ఉతీర్ణత సాధించారు. ఇక్కడ ఎ.శ్రావణ వైష్ణవి513 మార్కులు సాధించారు. పెద్దగొపల్లపాలెం హైస్కూల్‌లో 17 మంది పరిక్షలు వ్రాయగా కేవలం 4 గురు మాత్రమే ఉతీర్ణత సాదించారు.ఇక్కడ పి.జెస్సీ 470 మార్కులు సాదించారు.ప్రవేటు పాఠశాల్లో కర్లపాలెం ఉన్నత పాఠశాల్లో 35 మంది పరిక్షలు వ్రాయగా 31 మంది ఉతీర్ణత సాధించారు.ఇక్కడ డి.స్వాతీ 585 మార్కులు సాధించారు.శ్రీ భార్గవీ ఉన్నత పాఠశాల్లో 26 మంది పరిక్షలకు హాజరు కాగా 21 మంది ఉత్తీర్ణ సాధించారు.ఇక్కడ ఎం.పూజిత 533 మార్కులు సాధించారు.హైవెండ్ హైస్కూల్‌లో 13 మంది ఉతీర్ణత సాధించగా 13 మంది ఉత్తీర్ణత సాధించారు. కె.మహాలక్ష్మి 565 మార్కులు సాధించారు. మొత్తం మీద ప్రభుత్వ పాఠశాలల కంటే ప్రవేటు పాఠశాలలోనే విద్యార్థులు అధికశాతం ఉత్తీర్ణత సాదించారు.

# ఆచార్య ఎన్జీరంగా సాహిత్య పురస్కారాలకు దరఖాస్తుల ఆహ్వానం

### -ఆచార్య ఎన్జీరంగా ఫౌండేషన్ అధ్యక్షులు డాక్టర్ జక్కంపూడి సీతారామారావు

**గుంటూరు కల్చరల్, మే 6, ప్రభాతవార్త :**
గతంలో లాగానే ఆచార్య ఎన్.జి.రంగా ఫౌండేషన్ సాహిత్య పురస్కారాల సందర్భంగా కవులు రచయితల నుండి కవితా సంపుటాలను ఆహ్వానిస్తున్నట్లుగా ఆచార్య ఎన్జీరంగా ఫౌండేషన్ అధ్యక్షులు డాక్టర్ జక్కంపూడి సీతారామారావు పేర్కొన్నారు.ఎంపికైన సంపుటాల్లో మొదటి స్థానంలో నిలిచిన దానికి రూ.10వేలు, రెండవ స్థానంలో నిలిచిన దానికి రూ.5000లు బహుమతిగా నవంబర్‌లో ఆచార్య ఎన్‌జి రంగా జన్మదిన వేడుకల సందర్భంగా అందజేయబడతాయని చెప్పారు.2020-22సంవత్సరాలు మధ్య ప్రచురించబడిన తమ కవితా సంపుటాలను జూన్ 15వ తేదీ లోపు నాలుగు ప్రతుల చొప్పున డాక్టర్ నాగభైరవ ఆదినారాయణ 202, శ్రీ వెంకటసాయి రెసిడెన్సీ, 2వలైను, రామయ్యనగర్, ఒంగోలు కు చేరేలా పంపాలని మరిన్ని వివరాలకు 98497 99711, 9849497739 లకు సంప్రదించాలని డాక్టర్ సీతారామారావు ఒక ప్రకటనలో తెలిపారు.

# 'శ్రీచైతన్య' విద్యార్థుల విజయభేరి

**అమరావతి, మే6, ప్రభాతవార్త:** రాష్ట్రవ్యాప్తంగా శనివారం విడుదలైన ఎస్ఎస్‌సి పరీక్షా ఫలితాల్లో శ్రీచైతన్య విద్యార్థులు విజయ ఢంకామ్రోగించారు.. విజయవాడ జోన్‌లో పి.తేజశ ్వంత్ అత్యధిక మార్కులు 596 సాధించి ప్రథమస్థానంలో నిలిచారు. ఎల్‌విఎన్ శరణ్య 595 మార్కులు సాధించి



ద్వితీయ స్థానంలో నిలవగా, 594 మార్కులతో కె.శ్రీరాఘవ,. సిహెచ్. శ్రీసహస్ర, వి.రిషిత, బి.రోహిత్ దత్త, కె.హర్షిత్ తృతీయస్థాం కైవసం చేసుకున్నారు.. రాష్ట్ర వ్యాప్తంగా శ్రీచైతన్య ప్రథమ స్థానంలో నిలవడం గమనార్హం.. అయితే 595 మార్కులుపైన ఇద్దరు విద్యార్థులు,. 590 పైన 58 మంది, 580పైన 327 మంది విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించారు. కృష్ణాజిల్లాలో590 మార్కులు పైన సాధించిన విద్యార్థుల్లో 75శాతం శ్రీచైతన్య విద్యార్థులే.. ఈసందర్భంగా శ్రీచైతన్య ఎగ్జిక్యూటివ్ జనరల్ మేనేజర్ మద్దినేని మురళీకృష్ణ మాట్లాడుతూ దీనికి కారణం సి-బ్యాచ్, ఎంపిఎల్, ఐపిఎల్, సిఐపిఎల్, ఎస్-బ్యాచ్ వివిధ రకాలుగా విద్యార్థులను తీర్చిదిద్దే పటిష్టమైన విద్యావిధానం, స్టాండర్డ్ మెటీరియల్, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయ బృందంతోపాటు , విద్యార్థుల కృషి, తల్లిదండ్రుల ప్రోత్సాహంతో ఈ విజయం సాధించగలిగామని తెలియజేస్తూ విద్యార్థులను, తల్లిదండ్రులను అభినందించారు.

# పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో భాష్యం విజయకేతనం

**గుంటూరు విద్య, మే 6, ప్రభాతవార్త :** 10వ తరగతి పరీక్షా ఫలితాల్లో భాష్యం విద్యార్థిని విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారని భాష్యం విద్యాసంస్థల ఛైర్మన్ భాష్యం రామకృష్ణ తెలిపారు.శనివారం చంద్రమౌళీనగర్‌లోని భాష్యం మెయిన్ క్యాంపస్‌లో ఆయన విద్యార్థులను అభినందించారు.ఈ సందర్భంగా జరిగిన విలేకర్ల సమావేశంలో రామకృష్ణ మాట్లాడుతూ భాష్యం విద్యార్థులు ఎం.సాకేత్ రామ్ కమల్ 596, ఎస్.సాయి మణికంఠ కార్తికేయ 595, కె.యశ్వంత్



594, వి.మహేష్‌చంద్ర 593, ఆర్.తరుణసాయి 593, ఎస్.సాయి సందీప్ 593, సిహెచ్ సాత్విక 593 వంటి అత్యుత్తమ మార్కులతో పాటు 8మంది 592, ముగ్గురు 591, పదిమంది 590మార్కులు సాధించి ఉత్తమ ప్రతిభ కనబరిచారని తెలిపారు.590కి పైగా 28మంది, 580కి పైగా 12మంది, 570కి పైగా 780, 550కి పైగా 1863 మరియు 500పైగా 4106 మంది విద్యార్థులు సాధించారన్నారు.పరీక్షకు హాజరైన విద్యార్థుల్లో 44.7శాతం మంది 599కి పైగా మార్కులు సాధించడం భాష్యం విద్యాసంస్థలకు గర్వకారణమన్నారు.అంతేకాక ప్రతి సబ్జెక్టులో 100కి 100 గరిష్ట మార్కులు కైవశం చేసుకున్నారన్నారు.కరోనా విపత్కర పరిస్థితుల అనంతరం జరిగిన పూర్తి విద్యాసంవత్సరంలో ఇంతటి ఘన విజయానికి తోడ్పడిన విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు ఛైర్మన్ రామకృష్ణ భాష్యం విద్యాసంస్థల డైరెక్టర్ హనుమంతరావులు అభినందనలు తెలిపారు.

# కళాత్మక ప్రద్రర్శన

**గుంటూరు విద్య, మే 6, ప్రభాతవార్త :** మలబార్ గుంటూరు షోరూంలో అద్భుతమైన బ్రాండెడ్ ఆభరణాల ప్రదర ్శన మే 6నుంచి 14వరకు నిర్వహిస్తునా ్నమని స్టోర్ హెడ్ నదీర్ మార్కెటింగ్ మేనేజర్ గోపి కిరణ్ లు తెలిపారు.ఈ ప్రదర్శనలో వ జ్రాభరణాలు, జాతిరత్నాలను ప్రదర్శన ఉంటుందన్నారు.ఈ ఆభరణాలు అద్భుతమైన కళా నైపుణ్యంతో అంతులేని హుందాతనంలో కూడినవి...నగిషీ చెక్కిన ప్రతి ఆభరణ తయారుచేసిన వారి అనుభవం ఇంకా కళాత్మకానికి నిదర్శనంగా నిలుస్తుందని ఈ అద్భుతమైన బ్రాండెడ్ ఆభరణాల ప్రదర్శనని సోషల్ మీడియాలో పాపులర్‌గా ఉన్న జోష ్ణ, కీర్తి, భాను, షర్మి, శ్రీలత, శ్రీ కన్యల చేతులు మీదుగా ప్రారంభించారు.

# అలరించిన భక్తిగాన లహరి

**గుంటూరు కల్చరల్, మే 6, ప్రభాతవార్త :** స్థానిక బృందావన్ గారె ్డన్స్‌లోని శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయ ప్రాంగణం శ్రీ పద్మావతి కళ్యాణ మండపం వేదికగా స్వరరాగ సుధా నిరా ్వహకులు కె.వి.సాయిబాబా శర్మ, కృష్ణకుమారి బృందంచే భక్తిగా లహరి జరిగింది.శ్రీవేంకటేశ్వరస్వామి, శివుడు మరియు అనేక సంకీర్తనలను ఆలాపించి భక్తులను అలరించారు.ఈ సందర్భంగా సాయిబాబా మాట్లాడుతూ 20సంవత్సరాలుగా నిర్విరామంగా భక్తిగాన లహరి నిర్వహిస్తున్నామని, ప్రతిరోజు 20మందికి అల్పాహారాన్ని అందిస్తున్నామని, కరోన సమయంలో అనేకమందిని ఆడుకున్నామన్నారు.వీరికి కీబోర్డుపై రామకృష్ణ, డోలక్‌పై షణ్ముఖ శర్మ వాయిద్య సహకారాన్ని అందించారు.తొలుత కార్యక్రమాలను ఆలయ పాలకమండలి అధ్యక్షులు సిహెచ్ మస్తానయ్య, సహా కార ్యదర్శి పూటుకూరి నాగేశ్వరరావు సంస్థ వారు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.

# తొలి తెలుగు వాగ్గేయకారుడు తాళ్ళపాక అన్నమాచార్యుడు

గుంటూరు కల్చరల్, మే 6, ప్రభాతవార్త : పద కవితా పితామహుడు ప్రసిద్ధికెక్కిన తాళ్ళపాక అన్నమాచార్యుడు తొలి తెలుగు వాగ్గేయకారుడని ఆయన తన జీవితాన్ని శ్రీ వెంకటేశ్వరస్వామి కైంకర్యానికి అంకితం చేసిన ధన్యజీవి అని అవగాహన మనమూ పాడుదాం రండి బృంద సభ్యులు జేజేలు పలికారు.అవగాహన సంస్థ కార్యాలయంలో అన్నమయ్య కీర్తనల ఆలాపన కార్యక్రమం




జరిగింది.కార్యక్రమంలో ప్రముఖ సంగీత విద్వాంసులు, గాయకులు పి.మొగిలి మాట్లాడుతూ అన్నమయ్య పద్యాలు అనంతభక్తిభావ పరిమళాలను ఆయన తాను రచించిన పదాల్లో అన్ని రకాల భావనలను రంగరించి రచించాడన్నారు.32వేల సంకీర్తనలను రచించి తరతరాల వారికి తరగని పదసంపద అందించిన గొప్ప వాగ్గేయ కారుడు అన్నమయ్య అన్నారు.గాయకులు డిటి సాయిబాబు మాట్లాడుతూ ప్రజల నాల్కలపై నాట్యమాడే విధంగా ప్రజలు పాడుకుని పరవశించే విధంగా నిరక్షరాస్యుల్ని గాయకుల్ని చేసే విధంగా జానపద కళారీతుల్ని ప్రతిబింబించేలా కీర్తనలు రాసి ప్రజాకవి అయ్యాడన్నారు."జో అచ్యుతానంద జోజో ముకుంద లాలీ" అనే జోలపాటతో ప్రారంభమైన అన్నమయ్య కీర్తనల ఆలాపన "బ్రహ్మమొక్కటే" అనే గీతంతో ముగిసింది.కార్యక్రమంలో గాయనీ గాయకులు రాజశేఖర్, సాయిబాబు, లావణ్య, భాగ్యలక్ష్మి, నరసింహారావు, నారాయణయ్యలు పాల్గొన్నారు.

NATIONAL SEEDS CORPORATION LIMITED
(A Government of India Undertaking)
"An ISO 9001:2015 & ISO 14001:2015 Company"
REGIONAL OFFICE, 17-11,Tukaram Gate, Lalaguda,
Secunderabad-500017.(TG) PH: 040 -27731152
Mail ID- rm.secunderabad@indiaseeds.com

TENDER NOTICE

The tenders are invited through GeM Portal for Annual Contract for providing Security Guards/ Peon at Area Offices under Regional Office, Secunderabad from Reputed Man Power Services. The Bid may be downloaded from NSC website www.indiaseeds.com. The last date for submission of Bids is **29.05.2023 at 2.00 P.M. and will be opened on same day at 2.30 P.M.** The detailed terms and conditions can be seen from tender schedule/ website. Any changes will be placed only on NSC web-site.

No. 6(2)/HR/NSC–HYD/2023-24
DATED 04.05.2023

(A BRITTO)
REGIONAL MANAGER

## వీరాంజనేయస్వామి ఆలయంలో వెండి షఠారు అందజేత

**పొన్నూరు,మే 6,ప్రభాతవార్త:** పట్టణంలో వేంచేసియున్న శ్రీ సహస్రలింగేశ్వరస్వామి దేవాలయ ప్రాంగణంలోని శ్రీ వీరాంజనేయస్వామివారిని తెలంగాణా హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పెరుగు శ్రీసుధ, శ్రీకాంత్‌బాబు కుటుంబ సభ్యులు శనివారం దర్శించుకొన్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. జస్టిస్ శ్రీసుధ కుమారుడు డాక్టర్ జ్యోతిర్విష్ణు భరద్వాజ స్వామివారికి బంగారు కోటెడ్‌తో తయారు చేసిన వెండి శఠారును బహూకరించారు. గతంలో స్వామివారిని దర్శించుకొన్న సందర్భంలో స్వామివారు భరద్వాజ కోరికను తీర్చడంతో స్వామివారికి శఠారును బహూకరించారు. తొలుత జస్టిస్ శ్రీసుధ కుటుంబ సభ్యులు శఠారును మేళతాళాలతో దేవాలయంలో ప్రదక్షిణ నిర్వహించిన అనంతరం ప్రత్యేక పూజలు చేసి స్వామివారికి బహూకరించారు. సుమారు అరకిలో వెండితో తయారు చేయించిన ఈ షఠారు విలువ సుమారు రూ.40వేలు ఉండవచ్చని దేవాలయం అధికారులు చెప్పారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి షరీఫ్, కోర్టు సూపరింటెండెంట్ హరీష్, తహశీల్దార్ ఎస్.శ్రీకాంత్ కేదార్‌నాథ్, మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ గుండెబోయిన రామకృష్ణ, అర్బన్, రూరల్ సిఐలు మాతంగి బాబి, ప్రభాకరరావు, దేవాలయం సిబ్బంది తదితరులున్నారు.



## 13నుంచి హనుమజ్జయంతి వేడుకలు

**పొన్నూరు,మే 6,ప్రభాతవార్త:** మండల పరిధిలోని నండూరు గ్రామంలో వేంచేసియున్న శ్రీ సువర్చలా సమేత ప్రపత్తాంజనేయస్వామి వారి 80వ జయంతి కళ్యాణ వార్షిక బ్రహ్మోత్సవాలు ఈ నెల 13వ తేదీ నుంచి 15వ తేదీ వరకు జరుగుతాయని హనుమత్ పీఠం వ్యవస్థాపకులు వల్లూరు శ్రీనివాసశర్మ తెలిపారు. 13వ తేదీన విఘ్నేశ్వరపూజ, పుణ్యాహవచనము, అంకురారోపణ, ధ్వజారోహణ కార్యక్రమాలతో ఉత్సవాలు ప్రారంభమవుతాయన్నారు. 11గంటల నుంచి స్వామివారికి సింధూరం,అప్పములతో అర్చనలు జరుగుతాయన్నారు. 14వ తేదీన నిత్య విధితోపాటు లక్ష తమలపాకులతో అర్చనలు జరుగుతాయన్నారు. 15వ తేదీ హనుమాన్ చాలీసా పారాయణ 108సార్లు జపించడం జరుగుతుందన్నారు. ఉదయం 11గంటలకు శ్రీ సువర్చలా సమేత హనుమత్ కళ్యాణం జరుగుతుందన్నారు. 16న గ్రామ వసంతోత్సవం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమాల్లో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారి అనుగ్రహానికి పాత్రులు కావాలని కోరారు.

## ప్రేక్షకులకు కనువిందు చేస్తున్న నాటిక పోటీలు

**పొన్నూరు,మే 6,ప్రభాతవార్త:** పొన్నూరు కళాపరిషత్ ఆధ్వర్యంలో నిడుబ్రోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలోని డాక్టర్ నన్నపనేని జా ్రనేంద్రనాథ్ కళా వేదికపై నిర్వహిస్తున్న ఉభయ తెలుగు రాష్ట్రాల ఆహ్వాన నాటిక పోటీలు ప్రేక్షకులకు కనువిందు చేస్తున్నాయి. శనివారం రాత్రి రసఝరి పొన్నూరు-నిడుబ్రోలు వారి గుర్తు తెలియని శవం నాటిక ప్రేక్షకులను అలరింపచేసింది. పెరుగుతున్న నాగరికత, నగరీకరణ, ప్రపంచీకరణ నేపథ్యంలో ప్రపంచం ఒక కుగ్రామమైందని సంతోషపడుతున్నాం కానీ దాని మూలంగా పల్లెల అస్తిత్వం ప్రశ్నార్థకమైందన్న వాస్తవ పరిస్థితులను కళ్ళకు కట్టినట్లు నటులు చూయించారు. అనేక వృత్తుల వారు పెల్లల్లో బ్రతుకు తెరువు లేక పట్టణాలవైపు వెళ్తున్నారు. బ్రతుకు తెరువు కోసం పల్లె నుంచి పట్టణం వచ్చిన దరిద్రనారాయణుడు రామశాస్త్రి జీవితంలో జరిగిన వివిధ సంఘటనలను నాటకంలో విశదీకరించారు.



**అభినయ ఆర్ట్స్ వారి అతీతం నాటిక....**

అభినయ ఆర్ట్ ్స గుంటూరు వారి అతీతం నాటిక ప్రేక్షకులకు కనువిందు చేసింది. ప్రపంచీకరణ...గ్లోబలైజేషన్ మూలంగా వచ్చిన వివిధ పరిస్థితులను కళ్ళకు కట్టినట్లు తెలిపారు ఇందులోని నటకులు. గ్లోబలైజేషన్ ఫలితంగా ఏ వర్గమూ సుఖంగా లేదని, తాత్కాలిక ఆనందం, జీవితాన్ని ఎంజాయ్ చేస్తున్నామన్న భ్రమలు..జీవితం గడుస్తున్న కొద్దీ అంతా సజావుగానే ఉంటుంది. మానవ సంబంధాలు అన్నీ మామూలుగానే కనబడతాయి. ఓ సామాన్య మధ్యతరగతి కుటుంబలో మానవ సంబంధాలన్నీ ఆర్థిక సంబంధాలేనని రుజువు చేసే విధంగా సాగిందీ నాటిక. గ్లోబలైజేషన్ వల్ల ఆత్మీయ అనుబంధాలు, మమతాను రాగాలు ఏ విధంగా దూరం అయ్యాయో వివరించారు. ఒక తరం చేసిన తప్పును మరో తరం సరిదిద్దగలిగితే రాబోయే తరాలకు భవిష్యత్తు ఉంటుందని తెలియజెప్పిందీ నాటిక. భారతీయ కుటుంబ వ్యవస్థను కాపాడుకోవాల్సిన అవసరాన్ని తెలియజేప్పారు.ప్రేక్షలకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా కళాపరిషత్ నిర్వాహకులు ఆంజనేయులునాయుడు, ఆకుల సాంబశివరావు, సిఎస్ఆర్కే శర్మ, షేక్ సుబాని, సిహెచ్‌వి రామకృష్ణారావు, డిఎస్సార్ కోటేశ్వరరావు తదితరులు ఏర్పాట్లు చేశారు.

## ఎస్ఎస్‌సి ఫలితాల్లో వివేకా విజయభేరి

**పొన్నూరు,మే 6,ప్రభాతవార్త:** పదోతరగతి పరీక్షా ఫలితాలలో వివేక ఫాస్టర్ స్కూల్ విద్యార్థులు రాష్ట్రస్థాయిలో ఉత్తమ ఫలితాలు సాధించినట్లు వివేక స్కూల్ డైరెక్టర్ ఉప్పల సుకుమార్‌బాబు తెలిపారు. ఈ సందర్భంగా ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను, వారి తల్లిదండ్రులను అభినందించారు. కొసనా సరస్వతి-588మార్కులు సాధించగా, కాజా శశిప్రియ, కుర్రాజ్ఞానశ్రీ-585మార్కులు, మొహమ్మద్ ఆఫియా-584మార్కులు సాధించినట్లు చెప్పారు. 580మార్కులకు పైగా ఎనిమిది మంది విద్యార్థులు సాధించినట్లు చెప్పారు. అతి సామాన్యస్థాయి విద్యార్థుల్లో కూడా ఉత్తమ మార్కులు సాధించామన్నారు. 550పైగా 35మంది విద్యార్థులు సాధించినట్లు తెలిపారు. తమ స్కూల్ ఉత్తీర్ణతా శాతం 97గా ఉందన్నారు. తెలుగు, మ్యాథ్స్, సైన్స్, సోషల్‌లో వందకు వంద మార్కులు సాధించినట్లు చెప్పారు. ఈ ఘన విజయానికి కారణమైన ఉపాధ్యాయులను, విద్యార్థుల తల్లిదండ్రులను అభినందించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు లక్ష్మణ్, విజయ్‌కుమార్, సుబ్బారావు, లక్ష్మణస్వామి, శ్యామ్, బాజి, సూరిబాబు, అజ్మతుల్లా, హమీదా, ఇర్షాద్, సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.



## నిబంధనలు ఉత్పత్తులను కొనుగోలు చేయాలి

### - మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ డిమాండ్

**పొన్నూరు,మే 6,ప్రభాతవార్త:** ఇటీవల కురిసిన, కురుస్తున్న వర్షాలకు రైతులు పూర్తిగా నష్టపోయారని, ప్రభుత్వం నిబంధనలను పక్కన పెట్టి రైతులు పండించిన ఉత్పత్తులను కొనుగోలు చేయాలని మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ డిమాండ్ చేశారు. చేబ్రోలు మండల పరిధిలోని వేంజడ్ల, శలపాడు, సుద్దపల్లి తదితర గ్రామాల్లో అకాల వర్షాలకు పంట నష్టపోయిన ప్రాంతాల్లో పర్యటించి రైతులను వివరాలు అడిగి తెలుసుకొన్నారు. మిర్చి, జొన్న, మొక్కజొన్న పైర్లు పూర్తిగా నీటి పాలయ్యాయన్నారు. రైతుల వద్ద ఉన్న ఉత్పత్తులను తక్షణమే ప్రభుత్వం కొనుగోలు చేయాలని, రైతులకు నష్టపరిహారం అందజేయాలన్నారు. అధికారులు పొలాల్లో పర్యటించి రైతుల వివరాలను నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం కల్లబొల్లి మాటలతో కాలయాపన చేయకుండా ఆచరణలో చూపెట్టాలన్నారు. రైతులను ఆదుకోలేని ప్రభుత్వం వైకాపా ప్రభుత్వమన్నారు. ప్రభుత్వాధికారుల కానీ, మంత్రులు, ఎమ్మెల్యేలు కానీ పంట నష్టపోయిన ప్రాంతాలను సందర్శించకపోవడం, రైతులకు భరోసా కల్పించకపోవడం సిగ్గుచేటన్నారు. తడిసిన జొన్న,మొక్కజొన్న, మిర్చిని గిట్టుబాటు ధరకు ప్రభుత్వమే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు మైలా వెంకటరామరాజు, నియోజకవర్గ అధికారప్రతినిది .కొసరాజు బసంత్‌బాబు, గైరబోయిన బసవ శివశంకరరావు, షేక్ రియాజ్ అలీ, వేజండ్ల సుధాకర్, షేక్ సిలార్, నాయకులు, రైతులు పాల్గొన్నారు.



## కళలను ప్రోత్సహించండి

**పొన్నూరు,మే 6,ప్రభాతవార్త:**

అడుగంటి కళలను ప్రోత్సహించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని లయన్స్‌క్లబ్ పిఎంజెఎఫ్ సభ్యుడు సూరా రామారావు సూచించారు. కళాపరిషత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నాటిక పోటీల సందర్భంగా నాన్న నేనొచ్చేస్తా నాటికకు పారితోషికాన్ని సూరా రామారావు చేతుల మీదుగా అందజేశారు. ఈ నాటికకు సంబంధించిన నగదు రూ.15వేలు రామారావు చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ కళాపరిషత్ చేస్తున్న సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పరిషత్ అధ్యక్షుడు సూరినేని ఆంజనేయులునాడు, కార్యనిర్వాహక అధ్యక్షుడు ఆకుల సాంబశివరావు, వాకర్ ్సక్లబ్ అధ్యక్షుడు సిఎస్ఆర్కే శర్మ తదితరులున్నారు.

# బాపట్ల జిల్లా వార్త



● వేమూరు ● రేపల్లె ● బాపట్ల ● పర్చూరు ● అద్దంకి ● చీరాల

## స్వర్ణాభరణ శోభితంగా భగలాముఖీ అమ్మవారు

**పిట్టలవానిపాలెం .మే6,ప్రభాతవార్త :**

మండల కేంద్రంలో కోలువై ఉన్న ముగ్గురమ్మల మూలపుటమ్మ శ్రీ భగలాముఖి అమ్మవారి తీరనాళ్ల సందర్భంగా నాలుగోవరోజు శనివారం అమ్మవారికి దేవాలయంఒ తవ్వకాలలో బయటపడ ిన పురాతణ బంగారు అభరణాల ను బ్యాంకు నుంచి బాపట్ల శాసన సభ్యులు రఘుపతి చేతుల మీదుగా శోభాయాత్రగా దేవాలయం వద్దకు తీసుకువచ్చి దేవాలయ వద్దకు తీసుకువచ్చి దేవాదాయ శాఖ,రెవిన్యూశాఖ ,పోలీస్‌శాఖ ,పంచాయితీరాజ్‌శాఖ,మద్యవ్యక్తుల సమక్షంలో అభరణాల పెట్టి బ్యాంకు నుంచి స్వీకరించి పోలీస్ రక్షణలో అమ్మవారికి అలంకరించటం జరిగిందని ఆలయ కార్యనిర్వాహన కార్యనిర్వహణా అధికారి జి.నరసింహారావు తెలిపారు.ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ నుంచి ప్రత్యేక అధికారిగా టి.శ్రీనివాస్,కార్యనిర ్వహణాధికారి సహస్రలింగేశ్వరస్వామి దేవస్థానం,పొన్నూరు.పిట్టలవానిపాలెం మండల తహశీల్దార్‌లు తమ పోలీస్ శాఖనుంచి రూరల్ సిఐ వేణుగోపాల్‌రెడ్డి,చందోలు ఎస్ఐ రాజశేఖర్,విఆర్‌వో ఆరుణ,పంచాయితి కార్యదర్శి శేషగిరిరావు,మద ్యవర్తులుగా అలపాటి వెంకటరమణారావు ,గోవిందరెడ్డి,నాగేశ్వరరెడ ్డి,బసివిరెడ్డి,పోతురాజు పట్టాభిరామారావు,ఇతర సభ్యులు భక్తులు,వేలాధిగా పాల్గొని సువర్ణశోభితమైన భగళాముఖి అమ్మవారిని దర్శించి అమ్మవారి అశ్సీస్సులు పొందారు. సాయింత్రం 5 గంటల తరువాత మరళా అభరణాలను బా ్యంకులో అ ందజేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ నగలన్నింటిని సంవత్సరానికి ఒక్కసారి మాత్రమే అమ్మవారికి అలంకరిస్తారు.ఈ కార్యక్రమానికి ఎటువంటిఇబ్బ ందులు తలెత్తకుండా అలయ కార్యనిర్వాహనాధికారి ఘంటశాల నరసింహామూర్తి దేవాలయ చైర్మన్ మోదుగుల ప్రభాకర్‌రెడ్డి,ఇతర కమిటి సభ్యులు పర్యవేక్షించారు.



## ప్రజల పక్షాణ నిలబడే పార్టీ కాంగ్రెస్‌పార్టీ

**బాపట్ల.మే6,ప్రభాతవార్త :** ప్రజల పక్షాణ నిలబడే పార్టీ ఒక్క కాంగ్రెస్‌పార్టీనే నని జిల్లా కాంగ్రెస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు గంటా అంజిబాబు అన్నారు. స్ధానిక పటేల్ నగర్‌లోని స్వగృహంలో శనివారం ఏరా ్వటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటివల కురిసిన అకాల వర్షాలకు పంట చేతికిరాకుండా నష్టపోయినరైతులకు రాష్ట్ర ప్రభుత్వం ఇంత వరకు న్యాయం చేయలేదన్నారు. జిల్లాలో కురిని అకాల వర్షాలకు మొక్కజోన్న,పెసర,మినుము,పంటలు అధికశాతంలో నష్టపోయాయన్నారు.వైఎస్ కా ంగ్రెస్‌పార్టీ ప్రభుత్వం రైతులకు ఇంత వరకు భరోసా కల్పించక పోవడ భాదాకరం అన్నారు. రైతులకు న్యాయం చేయకపోయినా కనీసం అ పార్టీ నాయకులు రైతులను పరామర్శించకుండా నిమ్మకు నిరేత్తినట్లువ ్యవహరిస్తున్నారన్నారు .పంట నష్ట పోయిన రైతులను ప్రభుత్వం వెంటనే అధుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి ఎస్పీలపై న ప్రేమలేదన్నారు.వైసిపి అధికారంలోకి వచ్చిన నాటి నుంచి బాపట్ల దగ్గుమల్లివారిపాలెం వద్ద నిర్మించిన క్రిస్టియన్ భవన్‌ను ఇప్పటి వరకు పూర్తి చేయకుండా ఉండటం ఎంత వరకు సమంజసంఅ న్నారు.ఎస్సీ సమాజిక వర్గ ప్రజలు వేడుకలు జరుపుకొవడం ఈ ప్రభుత్వానికి ఇష్టం లేదన్నారు. త్వరలో జిల్లాలో కన్వీనర్‌లను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో పట్టణాద్యక్షులు దోనెపూడి దేవరాజ్,మైనార్టీ నాయకులు పఠాన్‌రాజేష్,ఎస్ఆర్‌వి కుమార్,రేణుక,నక్కల రాంబాబు,రవి,రోశయ్య,తదితరులు పాల్గొన్నారు.



## వర్షాలకు నష్టపోయిన పంటలను పరిశీలించిన ఆర్‌డివో

**బాపట్ల.మే6,ప్రభాతవార్త :**

పంట నష్ట జాబితాను పడబ్బందిగా తయారు చేయాలని ఆర్‌డివో రవీందర్ అధికారులకు సూచించారు. మండ ల పరిదిలోని కొండుబోట్ల్ల వారిపాలెం ఇటివల కురిసి వర్షాలకు నష్టపోయిన పంటలను శనివారం ఆర ్డివో వ్యవసాయాధికారులతో కలిసి పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కొతకోయకుండా ఉన్న మొక్కజోన్న బాగానే ఉందన్నారు. .రైతులు ఎవ్వరూ అద్దైర్య పడవద్దన్నారు. పంట నష్టపోయిన జాబితాను త్వరిత గతిన తయారు చేయాలన్నారు. పంట అధికంగా నష్టపోతే నష్టపరిహార జాబితాలో పేరు నమోదు చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ సంధ్యారాణి,మండల వ్యవసాయాధికారి కె.శారద,విఆర్‌వో,రైతులు,తదితరులు పాల్గొన్నారు.



## పది ఫలితాల్లో అక్షర విద్యార్థుల అత్యుత్తమ ప్రతిభ

**బాపట్ల.మే6,ప్రభాతవార్త :** పది ఫలితాల్లో అక్షర విద్యాభవన్ విద్యార్థులు అత్యంత ప్రతిభ కనపర్చి అధిక మార్కులు సాధించారని పాఠశాల డైరెక్టర్ కర్నాటి శ్రీనివాసరావు తెలిపారు.ఈ సందర్భంగా శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎఎస్సీ 2023 ఫలితాల్లో అక్షర పాఠశాలకు చెందిన విద్యార్థిని మౌర్య శా ్యమల 578 మార్కులు సాదించటం జరిగిందన్నారు. అదే విధంగా మణికుమార్ 556,రంజిత్ కుమార్ 553 ,బాగ్యలక్ష్మి ్మ 550,నాగమణికంఠ 549,చైతన్య భారతి 542,లక్ష్మి్మవాణి536,వివేక్ 532,,తేజశ్రీ 529,ప్రీతీ 522,శ్రీను 522,ఎ.జ్యోతిశ్రీ 516,పూజిత 509,మార్కులు సాధించటం జరిగిందన్నారు.తమ పాఠశాలకు చెందిన 21 మంది విద్యార్థులు 450 కు పైగా మార్కులు సాదించటం జరిగిందన్నారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్దినీ,విద్యార్దులు పై తరగతుల్లో రాణించి గోప్ప విజయాలు సాదించాలని ఆయన ఆక్షాంక్షించారు.

## పది ఫలితాల్లో లిటిల్ ఫ్లవర్ విద్యార్థుల ప్రతిభ

**బాపట్లరూరల్,మే6,ప్రభాతవార్త :** 2023 పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో లిటిల్ ఫ్లవర్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను కపర్చారని పాఠశాల డైరెక్టర్ ఎన్.సుబ్బారావు తెలిపారు. ఈ సందర్భంగా శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పది ఫలితాల్లో లిటిల్ ఫ్లవర్ పాఠశాల కు చెందిన షేక్ అబ్దుల్‌రహమాన్ 575 మార్కులు సాధించారన్నారు. అదే విధంగా వి.బాలకృష్ణ 570 మార్కులు సాధించారన్నారు. పరిక్షకు హాజరైన 45 మంది విద్యార్థుల్లో 44 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారన్నారు. 500లకు పైగా 15 మంది విద్యార్థులు మార్కులు సాధించటం జరిగిందన్నారు.పాఠశాల్లో జరిగిన అభినందన సభలో పాఠశాల డైరెక్టర్ అంబటి.గిరధర్.అబ్దుల్ కరీం,సుబ్బారావు,సాయిరాం,పాఠశాల ఉపాధ్యాయులు,ఉత్తమ ఫలితాలు సాధించన విద్యార్థులక ప్రత్యేక అభినందనలు తెలిపారు.





## ప్రణాళికా బద్ధంగా చదివితే విజయమే

### -ఎన్ఎన్‌టి డైరెక్టర్ కొలిపర్తి శివనాగేశ్వరరావు

**పొన్నూరు,మే 6,ప్రభాతవార్త:** ప్రణాళికా బద్దంగా చదివితే విద్యార్థులు విజయాలను సొంతం చేసుకోవచ్చని ఎన్ఎన్‌టి హైస్కూల్ డైరెక్టర్ కొలిపర్తి శివనాగేశ్వరరావు అన్నారు. శనివారం ప్రభుత్వం ప్రకటించిన పదోతరగతి పరీక్షా ఫలితాలలో ఎన్ఎన్‌టి విద్యార్థులు పట్టణ, మండల పరిధిలో ఫస్ట్, సెకండ్ ర్యాంకులు సాధించి విజయాలను నమోదు చేసుకొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల అభినందన సభలో డైరెక్టర్ నాగేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థులు పుస్తకాలపై శ్రద్ధపెట్టి చదవడంతోపాటు తోటి విద్యార్థులతో వివిధ అంశాలను చర్చించుకొన్నట్లయితే మంచి ఫలితాలు సాధించవచ్చన్నారు. విద్యార్థులు చదువును బట్టీ పట్టకుండా ఆలోచన, అవగాహనతో చదవాలన్నారు. విద్యార్థుల విజయంలో ఉపాధ్యాయుల కృషి ఎనలేనిదన్నారు. టి.జాహ్నవి త్రిష-592మార్కులు సాధించి పట్టణ ఫస్ట్ ర్యాంకులో నిలిచిందన్నారు. బి.జ్యోతిక మహాలక్ష్మి-589 పట్టణ సెకండ్ ర్యాంక్ సాధించిందని చెప్పారు. పరీక్షకు హాజరైన 51మందిలో 570పైన ఆరుగురు, 540 మార్కులపైన 15మంది విద్యార్థులు, 500లుపైన 23మంది మార్కులు సాధించినట్లు చెప్పారు. అద్భుత ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్‌చార్జి వెలనాటి రామదాసు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## దెబ్బతిన్న పంటలను పరిశీలించిన మాజీ మంత్రి నక్కా ఆనందబాబు

**కొల్లూరు,మే 6, ప్రభాత వార్త :** వేమూరు నియోజకవర్గంలోని కొల్లూరు మండలంలో క్రాప, కొల్లూరు, జువ్వలపాలెం, కిష్కిందపాలెం గ్రామాలు, భట్టిప్రోలు మండలంలో వెల్లటూరు, పెదలంక, పెసర్లంక, చింతమోటు గ్రామాలలో గత కొన్ని రోజుల నుండి కురుస్తున్న వర్షాలతో నష్టపోయిన పంట పొలాలను మాజీ మంత్రి నక్కా ఆనందబాబు పరిశీలించి నష్టపోయిన రైతులను శనివారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కజొన్న, జొన్న, పసుపు, మిరప పంటలు పూర్తి స్థాయిలో దెబ్బతిన్నాయని అన్నారు. రైతులతో మాట్లాడి పంట నష్టాన్ని అడిగి తెలుసుకున్నారు. రైతులు పంట నష్టం గురించి మాజీ మంత్రి నక్కా ఆనందబాబు వద్ద తమ ఆవేదన వ్యక్తం చేశారు. తాము నానా యాతనా లు పడి పంటలు పండిస్తే అకాల వర్షాల వల్ల తీవ్రంగా నష్టపోయామని, కనీసం అధికారులు తమ వంట కన్నెత్తి చూడలేదన్నారు. ఈ సందర్భంగా నక్కా ఆనందబాబు మాట్లాడుతూ అకాల వర్షాల వల్ల రైతాంగం తీవ్రంగా నష్టపోయిందని, ఈ ప్రభుత్వం వచ్చాక రైతులను పరామర్శించే వ్యక్తులు లేకుండా పోయారని, అధికారులు, ప్రజాప్రతినిదులు రైతుల వంక చూసిన పాపాన పోలేదన్నారు. చంద్రబాబునాయుడు పంట నష్టంపై స్పందిస్తే గాని ప్రభుత్వంలో చలనం రాలేదని అన్నారు. గత నాలుగు ఏళ్ళ నుంచి పంట చేతికి వచ్చే సమయానికి వర్షం వల్ల రైతాంగం తీవ్రగా నష్టపోతున్నారు. రైతుల పంట నష్టం విషయంలో ప్రభుత్వం తపించుకోవటానికి కుంటిసాకులు చెబుతూ ఎన్ని దారులు ఉన్నాయో అన్ని వెతుకుతున్నారు అంటున్నారు. ప్రతి ప్రాంతాల్లో అన్ని రకాల పంటలు పూర్తి స్థాయిలో దెబ్బతిన్నాయని, ఎకరానికి 40వేలు వేల పెట్టుబడి ఖర్చు అయ్యింది అని పంటలు తడిచి వాసన వస్తుంది, రోగాలు కూడా వచ్చే పరిస్థితి ఉందన్నారు. పంటలు కొయ్యనివి వాటికి కూడా 50శాతం నష్టం వాటిల్లిందన్నారు. రైతులను ప్రభుత్వం ఆదుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు. లంక ప్రాంతంలో పంటలు ఇంకా నీళ్ళలో తేలుతుంది అన్నారు. మొక్కజొన్న మొదట రూ.1962లు ధర ఉంటే ఇప్పుడు రూ.1600కూడా కొనే దిక్కు లేదన్నారు. రైతుల కోసం ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు చేస్తామన్నారు. ఎక్కడ ఉందో ఆ నిధి ప్రభుత్వం చెప్పాలి అన్నారు. మొక్కజొన్న 50వేల ఎకరాలు, జొన్న 15,20వేల ఎకరాలు, జొన్న ఉన్నది అని అన్నారు. పసుపు, కంద, తదితర పంటలు వేశారు. వర్షానికి తడిచిన, మొక్క వచ్చిన, రంగు మారిన ఆఖరి గింజ వరకు ప్రభుత్వమే కొనుగోలు చేయాలని అన్నారు. రైతుల దగ్గర పంటలు కొనకుండా కుంటి సాకులు చెబితే రైతులతో కలసి రోడ్డు ఎక్కి కలెక్టర్ కార్యాలయాలు ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, రైతులు, కౌలు రైతులు ప్రజలు ఉన్నారు.



## శ్రీసాయి వాసవి విద్యార్థుల అత్యుత్తమ ఫలితాలు

**కొల్లూరు,మే 6, ప్రభాత వార్త :** కొల్లూరులోని శ్రీసాయి వాసవి విద్యానికేతన్ హైస్కూల్ విద్యార్దులు పదవ తరగతి పరీక్షలలో అత్యుత్తమ ఫలితాలు సాధించారు. చొప్పర పల్లవి, గాజుల ప్రణీతలో 556మార్కులతో మొదటి స్థానాన్ని సాధించారు. కార్తీక్, శివతేజ 564మార్కులతో, రెండవ స్థానాన్ని, బిట్రగుంట కీర్తిశ్రీ 561మార్కులతో తృతీయ స్థానాన్ని సాధించారు. శ్రీసాయి వాసవి సంస్థల డైరెక్టర్ ఉప్ప శ్రీనివాసరావు విద్యార్థినీ విద్యార్దులను అభినందించారు.

## నృత్య కళాకారుడు గుండిమెడ ఫణీంద్రకు ఎన్టీఆర్ పురస్కారం

**తెనాలి,మే 6, ప్రభాత వార్త :** శకపురుషుని శత జయంతి మహోత్సవాల్లో బాగంగా శనివారం సాయంత్రం స్థానిక పెన్షనర్స్ అసోసియేషన్ హాలులో ప్రజల పక్షాన నిలిచిన ఎన్టీఆర్ సినిమాలు అనే అంశంపై సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. సూరపనేని అనురాధ, ఫజిల్‌ఖాన్ వక్తలు పాల్గొని ప్రసంగించారు. డాక్టర్ అయినాల మల్లేశ్వరరావు సంధాన కర్తగా వ్యవహరించిన సమీక్షా సమావేశంలో ప్రముఖ నృత్య కళాకారుడు గుండిమెడ ఫణీంద్రకు ఎన్టీఆర్ పురస్కారాన్ని అందజేశారు. కార్యక్రమంలో దేవరపల్లి భవాని, ఎన్టీఆర్ జగన్, ముప్పానేని రాఘవరావు, ధర్మరావు, వెనిగళ్ళ శివప్రసాద్, ఆలపాటి వెంకట్రామయ్య, రహంతుల్లా బేగ్, పఠాన్ జిలానిఖాన్, కృష్ణకుమారి, మేరీబిందు, ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.




## గుండెపోటుతో పంచాయితీ కార్యదర్శి మృతి

**కొల్లూరు,మే 6, ప్రభాత వార్త :**

కొల్లూరుకు చెందిన పంచాయితీ కార్యదర్శి ఏ.మారుతి ప్రసాద్ (47)గుండెపోటుతో ఇంటి వద్దనే మృతి చెందాడు. మృతుడు ప్రసాద్ తెనాలి నియోజకవర్గంలోని జగ్గడిగుంటపాలెంలో పంచాయితీ సెక్రటరీగా పని చేస్తున్నారు. ఇతనికి భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. తెనాలి ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ మృతుని కుటుంబాన్ని పరామర్శించి సానుభూతి తెలిపారు. ఆయా పంచాయితీకార్యదర్శులు ఆయన కుటుంబానికి సానుభూతి తెలిపారు.

## పది ఫలితాల్లో మాంటిస్సోరి విద్యార్థుల ప్రతిభ

**తెనాలి,మే 6, ప్రభాత వార్త :** శనివారం విడుదలైన పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో స్థానిక మాంటిస్సోరి స్కూల్ విద్యార్థినీ, విద్యార్దులు 99శాతం ఉత్తీర్ణత సాధించి తమ ప్రతిభను చాటుకున్నారు. ఈ సందర్భంగా స్కూల్ ప్రిన్సిపల్ జెమ్స్ మోర్లీ విజేతలైన విద్యార్దులను ప్రత్యేకంగా అభినందించారు. ప్రతి ముగ్గరు విద్యార్థుల్లో ఒక విద్యార్థికి 550మార్కులు, ప్రతి ముగ్గరిలో ఇద్దరికి 500పైబడిన మార్కులు సాధించి 99శాతం ఉత్తీర్ణత సాధించడం పట్ల హర్షం వెలిబుచ్చారు. స్కూల్ ప్రథమ స్థానంలో 578మార్కులతో ఎం.త్రివిధ, ద్వితీయ స్థానంలో 577మార్కులతో జ్యోతిర్మయి, 572మార్కులతో ఎల్.సాయిసుప్రియ, ఆర్.హర్షిణి, ఎ.ప్రజ్ఞహాసినిలు తమ ప్రతిభను చాటుకున్నట్లు స్కూల్ ప్రిన్సిపల్ జేమ్స్ మోర్లీ తెలిపారు.




## సచివాలయ వ్యవస్థతో ప్రజా సమస్యలు పరిష్కారం

### కత్తెర సురేష్‌కుమార్ వెల్లడి

తెనాలి,మే 6, ప్రభాత వార్త : సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజల సమస్యలు పరిష్కారం అవుతున్నాయని తాడికొండ నియోజకవర్గ సమన్వయ కర్త కత్తెర సురేష్‌కుమార్ వెల్లడించారు. నియోజకవర్గంలోని ఫిరంగిపురం మండలం సర్వసభ్య సమావేశం శనివారం మండల కార్యాలయంలో నిర్వహించారు. సమావేశానికి ఎంపిపి షేక్ షహేలానర్గీస్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిధిగా పాల్గొన్న సురేష్‌కుమార్ మాట్లాడుతూ సచివాలయ వ్యవస్థ ఏర్పడిన తరువాత ప్రజల సమస్యలు త్వరితగతిన పరిష్కారమవుతున్నాయన్నారు. గతంలో చిన్న సర్టిఫికెట్ కావాలంటే ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వచ్చేదని, మధ్య వర్తలు లేకుండా నేరుగా అధికారుల ద్వారా సేవలు పొందే అవకాశం ఈ ప్రభుత్వం కల్పించిందన్నారు. గత ప్రభుత్వం ఓటు బ్యాంకుగా చూసింది కానీ, ప్రజలకు చేసింది ఏమీ లేదన్నారు. నాడు నేడు ద్వారా పాఠశాలల అభివృద్ధి, నాణ్యమైన విద్య అందిస్తున్నామన్నారు. ఫ్యామిలీ డాక్టర్ పథకం క్రింద 62రకాల మందులను అందిస్తూ నేరుగా ఇంటికి వైద్యులు వచ్చి చికిత్సలు చేస్తున్నారని తెలిపారు. ప్రజోపకరమైన పథకాలు ప్రవేశపెట్టిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డికే చెల్లుతుందన్నారు. ప్రభుత్వం చేస్తున్న పథకాలకు ప్రజలకు వివరించాల్సిన బాధ్యత అధికారులపై కూడా ఉందన్నారు. ఈ సందర్భంగా పలు సమస్యలను ప్రజాప్రతినిధులు సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. కొన్ని ప్రాంతాల్లో కుక్కలు, కోతల బెడద ఉందని, ఈ సమస్యను పరిష్కరించాలని కోరారు. అదే విధంగా ఎర్రగుంట్లపాడు చెరువులో సెప్టిటక్‌ట్యాంక్ నీళ్ళు కలుస్తున్నాయని సమస్య పరిష్కారించాలని విన్నవించారు. వాటిని వెంటనే పరిష్కరించాలనిసురేరష్‌కుమార్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో అనురాధ, వైస్ ఎంపిపి చంద్రం, జడ్‌పిటిసి కత్తెరేణమ్మ, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.

## నేడు తెనాలిలో కొణిజేటి రోశయ్య కాంస్య విగ్రహావిష్కరణ

**తెనాలి,మే 6, ప్రభాత వార్త :** ఆర్యవైశ్యుల పెద్దాయన 70సంవత్సరాల సుదీర్ఘ రాజకీయ చరిత్ర కలిగిన అపర చాణుక్యుడు మాజీ ముఖ్యమంత్రి, తమిళనాడు రాష్ట్ర మాజీ గవర్నర్ స్వర్గీయ కొణిజేటి రోశయ్య కాంస్య విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఈనెల 7వ తేది ఉదయం 7గంటలకు శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి దేవస్థాన ప్రాంగణంలో ఆర్యవైశ్య ప్రముఖుల సమక్షంలో ఆవిష్కరించనున్నారు. ఇప్పటి వరకు సత్యనారాయణ టాకీసు రోడ్డుగా, జిలేబి కొట్ల బజారుగా పిలుచుకునే మార్గానికి కొణిజేటి రోశయ్య మార్గంగా మున్సిపల్ కౌన్సిల్‌లో తీర్మానం జరిగిన క్రమంలో శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి ఆలయానికి ఆగ్నేయ మూలం బోసురోడ్డు, జిలేబి కొట్ల బజారు కూడలిలో నిలువెత్తు కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయనున్నారు. ఆలయ సత్రం కమిటీ చైర్మన్ నూకల వెంకట వేణుగోపాలరావు ఆధ్వర్యంలో నిర్వహించే స్వర్గీయ కొణిజేటి రోశయ్య కాంస్య విగ్రహ ఆవిష్కరణ ప్రత్యేక పూజలతో నిర్వహించనున్నారు. స్థానిక ప్రముఖులు, ప్రజాప్రతినిధులు సమక్షంలో నిర్వహించే ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘీయులందరూ పాల్గొనవలసినదిగా నిర్వాహకులు కోరారు.

# హత్య కేసులో నిందితుల అరెస్ట్

**నరసరావుపేట, మే 6 ప్రభాతవార్త :** మండలంలోని అల్లూరివారిపాలెం గ్రామంలో నాలుగు రోజుల క్రితం జరిగిన జేమ్స్ అనే యువకుని హత్యాకేసులో నిందితులను గ్రామీణ పోలీస్‌లు అరెస్ట్ చేసారు. వివరాలను డిఎస్‌పి సిహెచ్ విజయభాస్కర్ తన కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో సిఐ భక్తవత్స లరెడ్డి, ఎస్ఐలు హాజరత్తయ్యలతో కలిసి తెలిపారు. కంచపోగు ప్రభుదాసు భార్యతో మృతుడు గుంటూరు జేమ్స్‌కి వివాహేతర సంబంధం ఉంది. దీనిపై జేమ్స్‌ను గతంలోనే రెండుసార్లు ప్రభుదాసు కుటుంబసభ్యులు దాడి చేసారు. దీనిపై ప్రభుదాసు తన భార్యను పుట్టింటికి పంపిచాడు. అయిన జేమ్స్ అక్కడకు వెళ్లి వచ్చిన్నట్లు గ్రామంలో చెప్పి పదే పదే అవమాన పరుస్తున్నట్లు నిందితులు తెలిపారు. ఈ నేపధ్యంలోఈ నెల 2న జేమ్స్‌ను నవభారతి స్కూల్ వద్ద నిందితులు కిడ్నాప్ చేసారు. తీవ్రంగా గాయాలు కావడంతో జేమ్స్ చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈ కేసులో పోలీస్‌లు కంచపోగు ప్రభుదాసు, సాగర్, రాపూరి ఏసుదాసు, మరియబాబు, మహేష్, రాపూరి మధులను అరెస్ట్ చేసి కోర్టుకు పంపారు.



# రాష్ట్రంలో సంక్షేమం పేరుతో సంక్షోభం : టిడిపి

**నరసరావుపేట టౌన్, మే 6 ప్రభాతవార్త :** రా ష్ట్రంలో సంక్షేమం పేరుతో జరుగుతున్నది అంతా సంక్షోభమని టిడిపి నాయకులు అన్నారు. శనివారం స్దానిక పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో నాయకులు కడియం కోటి సుబ్బారావు, కుమ్మేత కోటిరెడ్డి, మాబు, నాగూర్, అత్తులూరి సుబ్బారావు తదితరులు పాల్గొని మాట్లాడారు. నరసరావుపేట అభివృద్ధి మొత్తం టిడిపి మాత్రమే చేసిందని తెలిపారు. కేంద్రం ఇచ్చే నిధులకు వైకాపా స్టిక్కర్లు వేసుకుంటున్నారని తెలిపారు. అధికారికంగా చంద్రబాబు నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థిగా డాక్టర్ చదలవాడ అరవిందబాబు పేరును ప్రకటించారని గుర్తు చేసారు. గతంలో టిడిపి చేసిన అభివృద్ధి కార్యక్రమాలు మాత్రమే నియోజకవర్గంలో కనిపిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. కార్పొరేషన్‌లు ఏర్పాటు చేసారు తప్ప వారికి ఎటువంటి నిధులు ఇవ్వలేదని తెలిపారు. రాష్ట్రంలో అధికారపార్టీ అవినీతి, అక్రమాలు పెరిగి పోయాయని విమర్శించారు. రాబోయే ఎన్నికలలో టిడిపి ఘన విజయం సాధిస్తుందని, వైకాపాను ఓడించేందుకు ప్రజలు సిద్దంగా ఉన్నారని టిడిపి నాయకులు విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు.

# ఎస్ఎస్అండ్ఎన్ విద్యార్థులకు ఉద్యోగాలు

**నరసరావుపేట, మే 6 ప్రభాతవార్త :** ప్రముఖ ఎంఎన్‌సి సంస్థ టెక్ మహేంద్ర డిగ్రీ ఫైనల్ ఇయర్ విద్యార్థులకు శనివారం ప్రాంగణ ఎంపికలునిర్వహించారు. మొత్తం 42మంది విద్యార్థులను ఉద్యోగాలకు ఎంపిక చేసిన్నట్లు సంస్ధ ప్రతినిధి ఆర్ విశాలక్ష్మి తెలిపారు. ఉద్యోగాలకు ఎంపికైనవిద్యార్థులకు వార్షిక వేతనం రూ.2.75 లక్షలు ఉంటుందని వారు పేర్కొన్నారు. ఉద్యోగాలు సాధించిన విద్యార్ధులను కళాశాల అధ్యక్ష, కార్యదర్శులు కపలవాయి విజయకుమార్, నాగసరపు సుబ్బరాయగుప్తాలతో పాటు ప్రిన్సిపాల్ సోము మల్లయ్య, అధ్యాపకులు సురేష్‌లు అభినందించారు.

# ప్లానుల అనుమతి, సాంకేతిక శిక్షణలో పుడా అధికారులు

**నరసరావుపేట, మే 6 ప్రభాతవార్త :** ప్లానుల అనుమతులు, సాంకేతిక శిక్షణ కార్యక్రమాన్ని ఏపి లైసెన్సుడ్ ఇంజనీర్స్ సంక్షేమ సంఘం నిర్వహించింది. కార్యక్రమానికి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కొమ్మసాని కమలాకరరెడ్డి అధ్యక్షత వహించారు. ప్రస్తుతం ఇంజనీర్స్ ఎదుర్కొంటున్న సమస్యలపై సభలో చర్చించారు. కార్యక్రమంలో పుడా వైస్ ఛైర్మన్ గజ్జల శ్రీనివాసరెడ్డి, ప్లానింగ్ ఆఫీసర్ బొంతు గురువారెడ్డి పాల్గొని మాట్లాడారు. ఇంజనీర్స్ డిపిఎమ్ఎస్ వెబ్‌సైటు ద్వారా అనుమతులు పొందేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలిపారు. అదే విధంగా ఇంజనీర్స్ ఎదుర్కొంటున్న వివిధ సమస్యలపై వారు స్పందించి పరిష్కార మార్గలు వివరించారు. తమ వంతు సహకారం అందిస్తామని పుడా అధికారులు హామిఇచ్చారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు మారెళ్ల రామాంజనేయులు, వెంకట నారాయణ, ఎ శ్రీనివాసరావు, బి శ్రీనివాస్‌సింగ్, జి అనిల్ తదితరులు పాల్గొన్నారు.




# అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు ఎస్పీ అభినందన

**నరసరావుపేట, మే 6 ప్రభాతవార్త :** ఎస్ఎస్‌సి-2023 పరీక్షలలో పట్టణంలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్ధులను జిల్లా ఎస్పీవై రవిశంకర్‌రెడ్డి శనివారం అభినందించారు. పట్టణంలోని సిబిఐటి స్కూల్ విద్యార్ధి గంగుల నాగచైతన్య 600మార్కులకు 590 మార్కులు సాధించటం పట్ల ఆయన అభినందనాలు తెలిపారు. పాఠశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ పి యోగిరెడ్డి, డైరెక్టర్ రామచంద్రారెడ్డి, తల్లిజి రామంజమ్మ కార్యక్రమంలో పాల్గొన్నారు. నాగచైతన్యకు రూ.5వేల చెక్‌ను ఎస్‌పి రవిశంకర్‌రెడ్డి అందించారు. ఎం చంద్రశేఖర్‌రెడ్డి 587, జె హర్షిత 585, వై సాయి గణేష్‌రెడ్డి 582, కె శాంతి 580 అదే విధంగా 39మందికి పైగా 500 మార్కులు సాధించారని పి యోగిరెడ్డితెలిపారు.




# నరసరావుపేట నూతన డిఎస్పీగా కెవి మహేష్

**నరసరావుపేట, మే 6 ప్రభాతవార్త :** నరసరావుపేట పోలీస్ డివిజన్‌కు నూతన డిఎస్పీగా కెవి మహేష్ బదలీపై రానున్నారు. ప్రస్తుతం స్దానికంగా విధులు నిర్వహిస్తున్న సిహెచ్ విజయభాస్కర్ సాధారణ బదిలీలో భాగంగా ఇక్కడ నుండి రిలివ్ కానున్నారు. కాగా ఆయనస్దానంలో కెవి మహేష్ బాధ్యతలు స్వీకరించనున్నారు. ప్రస్తుతం ఆయన కర్నూల్ డిఎస్పీగా విధులలో ఉన్నారు. నూతన పల్నాడు జిల్లాతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా పోలీస్ శాఖలో డిఎస్‌పిల బదిలీలు జరిగాయి. మరో రెండు మూడు రోజులలో స్దానిక డిఎస్‌పి విజయభాస్కర్ రిలివ్ అవుతారు. తనకు విధుల నిర్వహణలో సహకారం అందించిన అధికారులు, సిబ్బందికి, ప్రజలకు, వివిధ రాజకీయ పార్టీల నాయకులకు ఆయన కృతఘ్నతలు తెలిపారు.



# వేదాంతం నరసింహాచార్యులకు నివాళి

**నరసరావుపేట, మే 6 ప్రభాతవార్త :** పట్టణ ప్రముఖులు వేదాంతం నరసింహచార్యులు కన్నుమూసారు. సమాచారం తెలుసుకుని ఎమ్మెల్యేడాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఆయన మృతదేహం సందర్శించి నివాళి అర్పించారు. పూలమాలలు వేసి వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసారు. నరసింహచార్యులకు సీనియర్ పాత్రికేయులు వేదాన్తం అంజనీకుమార్‌తో పాటు వేదాంతం హరినాథ్ కుమారులు. వారు ఇరువురు ఉపాధ్యాయులుగా కొనసాగుతున్నారు. ఎంతో మందికి ఆయన తక్కువ ఖర్చుతో వైద్యసేవలందించేవారిని గుర్తు చేసుకున్నారు. అదే విధంగా మాజీ మంత్రి కాసు వెంకట కృష్ణారెడ్డి, ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డిలు, టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ చదలవాడ అరవిందబాబు, డాక్టర్ కోడెల శివరామ్ పలు పార్టీల నాయకులు, పాత్రికేయులు నరసింహచార్యులకు నివాళి తెలిపారు.



# 10వతరగతి పరీక్షలలో సాయివికాస్ విద్యార్ధుల ప్రతిభ

**చిలకలూరిపేట, మే6, ప్రభాతవార్త:** పట్టణానికి చెందిన సాయివికాస్ విద్యాసంస్దలలో 10వ తరగతి చదివిన శివమైత్రేయి 585 మార్కులు సాధించి పాఠశాలల ప్రదమంగా నిలిచారు. యూ యశ్వంత్ 584 మార్కులతో ద్వితియస్దానం, ఆర్‌స్వాతి, జి మోహన అనుపమ, వి రాజనందినీలు 580 మార్కులు సాధించి పాఠశాలలో 3వ స్దానంలో నిలిచారు. 580కి పైన మార్కులు సాధించిన విద్యార్దులు 5గురు ఉన్నారు. 12మంది విద్యార్దులు 570కి పైగా మార్కులు సాధించారు. 30మంది విద్యార్దులు 560కిపైన మార్కులు సాధించారు. 51మంది విధ్యార్దులు 550కిపైన మార్కులు సాధించారు. కాగా వీరందరిని పాఠశాల డైరక్టర్లు దండా పవన్‌కుమార్, ఎన్‌వి స్వామిలు అభినందించారు.

# గొరిజవోలు ఆలయంలో షేక్ జాన్‌సైదా ప్రత్యేక పూజలు

**నాదెండ్ల, మే6, ప్రభాతవార్త:** మండలంలోని గొరిజవోలు గ్రామంలో శనివారం బొడ్డురాయి పునప్రతిష్ట, విఘ్నేశ్వర అలయం పునప్రతిష్ట కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమాలలో జ్ఞానేశ్వర ఫౌండేషన్ చైర్మన్ షేక్ జాన్‌సైదా ముఖ్య అతిధిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. జాన్‌సైదాతో పాటు నాదెండ్ల మండల మాజీ ఎంపిపి కంజుల వీరారెడ్డి, కంజుల మదన్‌రెడ్డి, గొంటు శ్రీనివాసరెడ్డి, భాషా, చిట్టిబాబు, జమ్మలమడక ఆదిబాబు, మానుకొండ శేషిరెడ్డి, లాలూ, సుభాని, గొరిజవోలు గ్రామ పెద్దలు పాల్గొని పూజలు నిర్వహించారు.

# పల్నాడు జిల్లా వార్త



పెదకూరపాడు, గురజాల , మాచర్ల , చిలకలూరిపేట , నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి,

# అఖిలపక్షాలన్నీ ఐక్యంగా మెలిగి మోదీని గద్దె దించాలి

**: ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు**

**చిలకలూరిపేట, మే6, ప్రభాతవార్త:** అఖిలపక్షాలన్నీ ఐక్యంగా మెలిగి కేంద్రంలో ఉన్న మోదీ ప్రభుత్వాన్ని గద్దె దించాలని శాసనమండలి సభ్యుడు కెఎస్ లక్ష్మణరావు పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ మహిళాసమాఖ్య ఆధ్వర్యంలో సిపిఐ కార్యాలయంలో అఖిలపక్షపార్టీలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో శనివారం రౌండ్‌టేబుల్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న కెఎస్ లక్ష్మణరావు తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ కేంద్ర ప్రభుత్వం సామాన్యులపై భారాలు మోపి నడ్డి విరగకొడుతుందన్నారు. కేంద్రంలో మోడి అధికారంలోకి వచ్చిన తరువాత పేదప్రజల జీవితాలు ఛిద్రమయ్యాయని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన సంస్కరణలు నోట్ల రద్దు, జిఎస్‌టితో పేదల జీవితాలు ప్రమాదంలో పడ్డాయని, చిరు వ్యాపారులు, చేతి వృత్తులవారు తీవ్రంగా నష్టపోయారన్నారు. ఈ సమావేశానికిమహిళా సమాఖ్య ఏరియా కార్యదర్శి చెరుకుపల్లి నిర్మల అధ్యక్షత వహించారు. సమావేశంలో కాంగ్రేస్‌పార్టీ ఇన్‌చార్జి యం రాధాకృష్ణ, సిపిఐ ఏరియా కార్యదర్శి నాగబైరు సుబ్బాయమ్మ, టిడిపి రాష్ట్ర మహిళా కార్యదర్శి షేక్ జరీనా సుల్తానా, సిపిఎం పట్టణ కార్యదర్శి పేరుబోయిన వెంకటేశ్వర్లు, లోక్‌సత్తా నాయకుడు మాదాసు భానుప్రసాద్, వివిధ పార్టీల నాయకులు షేక్ గౌస్ అడపా మోహన్, షేక్ సభాని, పేలూరి రామారావు, దాసరి వరహాలు, సీఆర్ సృజన్, చౌటుపల్లి నాగేశ్వరరావు, మునాఫ్, వినియోగదారుల సంఘం పల్నాడుజిల్లా ఇన్‌చార్జి మురికిపూడి ప్రసాద్, వంజా ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు ఉచిత శిక్షణా శిబిరం

**చిలకలూరిపేట, మే6, ప్రభాతవార్త:** పట్టణంలోని సిఐటియు కార్యాలయంలో యూటియఫ్, ఎస్‌ఎఫ్ఐ, జెవివి, డివైఎస్ ఆధ్వర్యంలో జరుగుతున్న పాలిటెక్నిక్, ఎపిఆర్‌జెసి ఎంట్రన్స్ పరీక్షలకు ఉచిత శిక్షణ ఇస్తున్నారు. ఈ శిక్షణా శిబిరంలో శనివారం శాసనమండలి సభ్యుడు కెఎస్ లక్ష్మణరావు పాల్గొని విద్యార్దులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా సంచలనం సృష్టిస్తున్న నిక్ గురించి వివరించారు. అతనికి కాళ్లచేతుల లేకపోయినా, పలువరు నిరుత్సాహపరచినా, ఎక్కడా నిరుత్సాహపడకుండా ప్రంచంలోనే గొప్పపేరు తెచ్చుకున్నారని ఈ సందర్భంగా వివరించారు. ప్రస్తుత పల్నాడు జిల్లా కలెక్టర్ ఎల్ శివశంకర్ విజయనగరం జిల్లాలో ఓ మారుమూల గ్రామంలో జన్మించి విద్యాభ్యాసంలో ఒక ఆశయాన్ని నిర్దేశించుకొని ఐఎఎస్ పరీక్షలను 8సార్లు రాసి చివరకు సాదించి పల్నాడు జిల్లా మొదటి కలెక్టర్‌గా వచ్చారన్నారు. అదే విధంగా పదవ తరగతి విద్యార్దులు తమ భవిష్యత్తును ఏట్లా నిర్ణయించుకోవాలో వివరించారు. ఈ సమావేశంలో రాష్ట్ర కౌలు రైతు సంఘం అధ్యక్షుడు వై రాధాకృష్ణ, యూటిఎఫ్ జిల్లా గౌరవ అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి, సిఐటియు కార్యదర్శి పేరుబోయిన వెంకటేశ్వర్లు, జెవివి జిల్లా అద్యక్షుడు దార్ల బుజ్జిబాబు తదితరులు పాల్గొన్నారు.

# రంగుమారిన మిర్చిని పరిశీలించిన టిడిపి రైతు నాయకులు

**నాదెండ్ల, మే6, ప్రభాతవార్త:** రైతులను ఆదుకోవడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందని టిడిపి రైతు సంఘ నాయకులు ఆరోపించారు. శనివారం మండలంలోని అమీన్‌సాహెబ్‌పాలెం, చిలకలూరిపేట మండలంలోని కావూరు గ్రామపొలాలలో మిర్చి, మొక్కజొన్న పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడి నష్టపోయిన పంటవివరాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొద్దిరోజులుగా కురుస్తున్న అకాల వర్షాలతో రైతాంగం తాము వేసిన పంట తీవ్రంగా నష్టపోయిందన్నారు. పంట నష్టపరిహారం చెల్లించాల్సిన ప్రభుత్వం ఇప్పటివరకు రైతులను పలకరించిన పాపాన పోలేదన్నారు. ప్రక్క రాష్ట్ర ముఖ్యమంత్రి, వారి మంత్రులు రైతులకు నష్టపరిహారం చెల్లిస్తున్నారని, ఇక్కడ ముఖ్యమంత్రి కనీసం నష్టపరిహారం అంచనాలుకూడా తయారుచేయకపోగా, గత రెండు సంవత్సరాల కాలంగా పంటనష్టపోయిన రైతులకు ఏలాంటి నష్టపరిహారం అందించలేదని విమర్శించారు. రూ20వేలు అమ్మాల్సిన క్వింటా మిర్చి నేడు రూ8వేలకు అమ్ముకోవలసి వస్తుందన్నారు. రూ2200కి అమ్మవలసిన మొక్కజొన్న రూ1500కే అమ్ముకోవలసి వస్తుందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం వెంటనే అందించాలని రాష్ట్ర తెలుగురైతు కార్యదర్శి గుర్రం నాగపూర్ణచంద్రరావు, నియోజకవర్గ తెలుగురైతు అధ్యక్ష, కార్యదర్శులు అంబటి సోంబాబు, కోడె హనుమంతురావు, సర్పంచి తాతయ్య, రైతులు గుర్రం శ్రీనివాసరావు, మద్దాలి వెంకటశివప్రసాద్, రామారావు, మురుకుట్ల మోహన్‌రావు పాల్గొన్నారు.



# 10 ఫలితాల్లో మోడరన్ ప్రభంజనం

**చిలకలూరిపేట, మే6, ప్రభాతవార్త:** మోడరన్ స్టెల్లార్‌కి చెందిన విద్యార్దిని ఎన్ షణ్ముఖి అమ్మాజి నేడు ప్రకటించిన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో 600 మార్కులకు గాను 589 మార్కులు సాధించి టౌన్ ఫస్ట్‌గా నిలిచింది. కాగా షణ్ముఖి అమ్మాజీని మోడరన్ విద్యాసంస్దల చైర్మన్ చే బ్రోలు మహేష్, డైరక్టర్లు చేబ్రోలు మస్తాన్‌రావు, చేబ్రోలు శ్రీరాములు, మోడరన్ స్టెలార్ ప్రిన్సిపల్ ఫణికుమార్, మోడరన్ ఇతర విద్యాసంస్దల ప్రిన్సిపల్స్ సాధిక్, అజయ్, తదితరులు ఆ విద్యార్దినిని అభినందించారు.



# 10వతరగతి పరీక్షలలో చైతన్య లిటిల్స్ విద్యార్థుల ప్రతిభ

**చిలకలూరిపేట, మే6, ప్రభాతవార్త:** పట్టణంలోని చైతన్య లిటిల్స్ పాఠశాలకు చెందిన విద్యార్దులు శనివారం ప్రకటించిన 10వతరగతి పరీక్షలలో అత్యధిక ప్రతిభను కనపరిచారు. 79మంది పరీక్షలకు హాజరుకాగా మొత్తం విద్యార్దులు ఉత్తీర్ణత సాధించి నూరుశాతం ఫలితాలు సాధించారు. వీరిలో విడదల కళ్యాణి 588 మార్కులతో పట్టణంలో ద్వితియస్దానంలో నిలిచింది. అదేవిధంగా షేక్ షాజిదా 587 మార్కులు సాధించి తృతియస్దానంలో నిలిచింది. అంతేకాకుండా 21మంది విద్యార్దులు 550కి పైగా మార్కులు సాధించారు. 45మంది విద్యార్దులు 500కి పైగా మార్కులు సాధించారు. కాగా వీరందరిని శనివారం పాఠశాల డైరక్టర్ ఈవి గిరీష్‌బాబు, ప్రిన్సిపల్ డివి లక్ష్మీలు అభినందించారు.





# నాదెండ్ల ప్రభుత్వ పాఠశాలలో ఎస్ఎస్‌సి విద్యార్థుల ప్రతిభ

**నాదెండ్ల, మే6, ప్రభాతవార్త:** మండలంలోని సాతులూరు గ్రామంలో ఉన్న ఈతరం హైస్కూల్‌లో చదువుతున్న కట్టా నాగప్రవీణ్ 10వతరగతి పరీక్షలలో 600కుగాను 578 మార్కులు సాధించి మండలంలో ప్రథమంగా నిలిచారు. కాగా ఆ విద్యార్దిని విధ్యాసంస్దల డైరక్టర్లు బండారుపల్లి సత్యనారాయణ, పాటిబండ్ల శివరామకృష్ణ ప్రసాద్‌లు అభినందించారు. అదేవిధంగా గణపవరం హైస్కూల్‌కు చెందిన ప్రత్తిపాటి నాగ యశ్వంత్ 578 మార్కులు సాధించి మండలంలో ప్రధమ స్దానంలో నిలిచారు. కాగా యశ్వంత్‌ను పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు.

# 10వతరగతిలో వేద స్కూలు విద్యార్థులు విజయకేతనం

**చిలకలూరిపేట, మే6, ప్రభాతవార్త:** 10వ తరగతి పరీక్ష ఫలితాలలో పట్టణంలోని వేదపాఠశాలకు చెందిన విద్యార్దులు విజయకేతనం ఎగురవేశారు. ఈ సందర్భంగా అత్యధిక మార్కులు సాధించిన విధ్యార్దులందరిని పాఠశాల డైరక్టర్ ఎస్ పెర్సిస్వరూప అభినందించారు. పాఠశాలకు చెందిన జి జితేంద్ర 574 మార్కులు సాధించి పాఠశాలలో ప్రధమంగా నిలిచారు. 18మంది విద్యార్దులు 500కు పైగా మార్కులు సాదించారు. ఈ విద్యార్దులందరిని పాఠశాల అకడమిక్ డైరక్టర్ డాక్టర్ సత్యదీప్తి, ప్రిన్సిపల్ డి వాణీ, వైస్ ప్రిన్సిపల్ షేక్ గౌస్ అభినందించారు.

# జగన్ సంక్షేమ పాలనకు జననీరాజనం

**ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు**

**వినుకొండ, మే6, ప్రభాతవార్త:** గడప-గడపకు మన ప్రభుత్వం, మా నమ్మకం నువ్వే జగన్ వంటి కార్యక్రమాల ద్వారా రాష్ట్రంలో ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్‌రెడ్డికి జనం నీరాజనం పడుతున్నారని వస్తున్న ప్రజాదరణ చూసి తెదేపా భజన బృందం ఓర్వలేన పోతుందని, వినుకొండ మాజీ ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులుకు సీఎంను, వైకాపా పాలనను విమర్శించే స్థాయి లేదని ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అన్నారు. శనివారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసి విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే బొల్లా మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం సక్సెస్ కావడం శుభపరిణామం అన్నారు. నియోజకవర్గ పరిధిలో 94వేల కుటుంబాలను కలవడం జరిగిందని, 90 శాతం కార్యక్రమం విజయవంతం చేసినట్లు పేర్కొన్నారు. పెద్ద ఎత్తున ప్రజలు వైకాపాకు మద్దతుగా ఉన్నారని 2024లో విజయం తమదే అన్నారు. అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకుంటుందని తెలిపారు. పదేళ్ళు ఎమ్మెల్యేగా కొనసాగిన జీ.వీ వినుకొండ ప్రజలకు తాగునీరు కూడా ఇవ్వలేక పోయారని విమర్శించారు. సీఎం సహాయ, సహకారాలతో వినుకొండలో వందల కోట్లతో అభివృద్ధి పనులు జరుగుతున్నా కళ్లుండి చూడలేని స్థితిలో ఉన్నారని వ్యాఖ్యానించారు. సమావేశంలో యార్డు ఛైర్మన్ బత్తుల వెంకటేశ్వర్లుయాదవ్, మాజీ యార్డు ఛైర్మన్ బాలిరెడ్డి, కౌన్సిలర్ షకీలా దస్తగిరి ఉన్నారు.



# ఘనంగా కళ్యాణ వెంకటేశ్వరస్వామి దేవస్థానం వార్షికోత్సవం

**ఈపూరు, మే6, ప్రభాతవార్త:** మండలంలోని బొమ్మరాజుపల్లి గ్రామంలోని కళ్యాణ వెంకటేశ్వరస్వామి దేవస్థానం 9వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. స్థానిక ఎమెల్యే బొల్లా బ్రహ్మనాయుడు పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తవ్వాలని వేడుకున్నారు. స్వామివారి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని కోరుకున్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ స్థాయి వైకాపా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# పువ్వాడలో ఆయుష్ వైద్య శిబిరం

**నూజెండ్ల, మే6, ప్రభాతవార్త:** మండలంలోని పువ్వాడ గ్రామంలో ఆయుష్ వైద్య శిబిరం ప్రభుత్వ వైద్యాధికారి ఆర్. శ్రీనివాస్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ఉపాధి కూలీలకు వేసవిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. ఎక్కువగా మజ్జిగ, నీరు, కొబ్బరినీరు తీసుకోవాలని చెప్పారు. ఆకుకూరలు, బలమైన పౌష్టికాహారం తినాలని పేర్కొన్నారు. ఎండ నుంచి రక్షణగా తలకు టోపీ, రూమాలు వంటి వాటిని వాడాలన్నారు. అనంతరం వైద్యపరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సుగుణమ్మ, వెంకటాచారి యోగా టీచర్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# పదో తరగతి ఫలితాల్లో గీతమ్స్ విద్యార్థుల ప్రభంజనం

**వినుకొండ, మే6, ప్రభాతవార్త:** పదో తరగతి పరీక్షా ఫలిలాల్లో పట్టణంలోని గీతమ్స్ స్కూల్ విద్యార్థులు మార్కుల సునామీ సృష్టించారు. టి. మారుతి మల్లిక 600 మార్కులకు గాను 594 మార్కులు సాధించి టౌన్ టాపర్‌గా నిలిచింది. అదే విధంగా డి. స్వాతి 589, ఎన్ రమ్య 589, టి. మైథిలి 584, డి. నవ్య 583, ఏ. తిరుమల 583, జె జానకి 582, బి. రమాతేజశ్విని 582, వి. పుష్యమిత్ర 580, ఎన్. శివకోటేశ్వరి 582 మారుకలు సాధించి విజయఢంకా మోగించారు. ఈ సందర్భంగా స్కూల్ యాజమాన్యం విద్యార్థులకు అభినందన సభ నిర్వహించి ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమానికి మాజీ మార్కెట్‌యార్డు ఛైర్మన్ గంధం బాలిరెడ్డి హాజరై విద్యార్థులను, స్కూల్‌యాజమాన్యాన్ని ప్రశంసించారు. కరస్పాండెంట్ ఎం. కోటిరెడ్డి, డైరెక్టర్లు సిహెచ్ నారాయణ, కె. రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఆపిల్ పాఠశాల విద్యార్థుల విజయభేరి

**మేడికొండూరు, మే 6, ప్రభాతవార్త :** మండల పరిధిలోని పేరేచర్లలో ఉన్న ఆపిల్ పాఠశాల విద్యార్థుల విజయభేరి మోగించారు. రాష్ట్రవ్యాప్తంగా శనివారం విడుదలైన 10పరీక్షా ఫలితాల్లో మండలంలోనే ప్రథమ స్థానంలో 582 జోష్ణవి, 578శ్రీలత, 578 సంధ్య సాధించి పాఠశాలకు కీరి ప్రతిష్టలు తెచ్చారు. పాఠశాలకు మంచి పేరు తేవడంలో కీలకపాత్ర పోషించిన విద్యార్థిని విద్యార్థులకు తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు ప్రధానోపాధ్యాయులు అజయ్‌కుమార్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# 10వ తరగతి పరీక్షా ఫలితాలలో వికాస్ ప్రభంజనం

**పిడుగురాళ్ళ, మే 6, ప్రభాతవార్త:** పదవ తరగతి పరీక్షా ఫిలితాలలు శనివరాం విడుదల అవ్వడంతో పట్టణానిక చెందిన వికాస్ పాఠశాల విద్యార్దులు ప్రభంజనం సృష్టించారు. ఎల్ హిందు 600మార్కులకు గాను 583 మార్కులు సాధించి పిడుగురాళ్ళ టౌన్ ద్వితీయస్దానం సాధించింది. వికాస్ పాఠశాల విద్యార్దులు 500మార్కులకు పైగా మార్కులు సాధించిన వారు 5గురు, 450మార్కులకు పైగా సాధించిన వారు 8మంది వున్నారని ఈ సంద్భంగా విద్యర్దులను పాఠశాల డైరక్టర్ మూల్పూరి వెంకట్రామయ్య, ప్రిన్సిపాల్స్ యం, నాగేంద్రబాబు, నరేంద్రబాబు మరియు అధ్యాపక బృందం శుభాకాంక్షలు తెలిపారు.

# రంగా మనమధ్య లేకున్నా ఆయన నాయకత్వం రాష్ట్రవ్యాప్తంగా ఉండటం గర్వించదగ్గ విషయం

**గురజాల ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి**

**పిడుగురాళ్ళ, మే 6, ప్రభాతవార్త:**

స్వర్గీయ వంగవీటి మోహనరంగా భౌతికంగా లేకపోయినా ఆయన నాయకత్వం రాష్ట్ర వ్యాప్తంగా ఉంటడం గర్వించదగ్గ విషయమని గురజాల శాసనసభ్యులు కాసు మహేష్‌రెడ్డి అన్నారు .శనివారం పిడుగు రాళ్ళ పట్టణంలో ఆంద్రా బ్యాంకు ఎదురుగా స్వర్గీయ వంగవీటి మొహనరంగా విగ్రహ ఏర్పాటుకు భూమి పూజా కార్యక్రమానిక ముఖ్య అతిధులుగా కాసు మహేష్‌రెడ్డి పాల్గొని భూమి పూజ చేసారు. అనంతరం మిడియాతో మాట్లాడుతూ శాసనసభ్యునిగా వంగవీటి మొహనరంగా హక్కుల సాధన కోసం సత్యాగ్రహం చేస్తుంటే ఆరోజు వున్న టిడిపి ప్రభుత్వంలో విజయవాడ నడిరోడ్డులో విచక్షణా రహితంగా రంగాను హత్యచేసారన్నారు. ఆయన చనిపోయి ఉంచవచ్చు కానీ ఆయన చెప్పిన మార్గదర్శకాలను నాయకులు, యువకులు ఇప్పటికి పాటిస్తున్నారన్నారు. అదే రంగా బతికి ఉన్నట్లయితే ఎంతో మందిని తన నాయకత్వంలో నాయకులుగా తీర్చిదిద్దేవాడని తెలిపారు. పిడుగురాళ్ళ పట్టణంలో డాక్టర్ అబ్దుల కలాం, మహాత్మాగాంధీ, అంబేద్కర్, జ్యోతిరావుపూలే, బాబు జగజ్జీవన్‌రావు, డాక్టర్ వైయస్ రాజశేఖర్‌రెడ్డి, రంగా విగ్రహాలను ఒక పండుగ వాతావరణంలో ఉత్సాహంగా పిడుగురాళ్ళ పట్టణంలో నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యాక్రమంలో వైయస్సార్ సిపినేతలు కాపు నేతలు నూతి నారాయణ కొటారి నరసింహారావు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# గౌతమ బుద్ధ జయంతి వేడుకలు

**నరసరావుపేట టౌన్, మే 6 ప్రభాతవార్త :**

స్దానిక వాసవి డిగ్రీ కళాశాలలో శ్రీనాధ సాహితీపరిషత్ వారి ఆద్వర్యంలో గౌతమబుద్ద జయంతి వేడుకలునిర్వహించారు. డైరెక్టర్ కోట సాంబశివరావు సభకు అధ్యక్షత వహించారు. సభలో డా.చేరెడ్డి మస్తాన్‌రెడ్డి, జ్యోతి చంద్రమౌలి, ఎం భానుప్రసాదరావు, డా.పివి కోటయ్య, పివిఎఆర్ ప్రసాద్, కవి వెంకటరెడ్డి, వేమన మహేష్, షేక్ బాజి, యఙ్ఞవల్కశర్మ , రవిలతోపాటు నిర్వహకులు స్వర్ణ చిన్న రామిరెడ్డిలు పాల్గొని మాట్లాడారు. బుద్దని జీవిత విశేషలు, ఆయన బోధనలు, రచనలు వివరించారు. రాజ్యాంగంలో ఉన్న వారి ఆదర్శలను తెలిపారు.

# త్వరలోనే ప్రతి ఇంటికి నీటి కుళాయి

## - ఎమ్మెల్యే కాసు

**మాచవరం, మే 6 ప్రభాతవార్త:** త్వరలోనే ప్రతి ఇంటికి నీటి కుళాయి ఏర్పాటు చేసి కృష్ణానది నీటిని అందిస్తామని గురజాల ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రమైన మాచవరంలో నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్రం అభివృద్ధి పథంలో పయనించాలని ఒక్క జగన్‌మోహన్‌రెడ్డితోనే సాధ్యమన్నారు. గ్రామాల్లో అభివృద్ధికి వైసీపీ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు. ఇందులో భాగంగానే మండలంలోని చెన్నాయపాలెంలో కోటి రూపాయలతో రైతు భరోసా కేంద్రం, సచివాలయం, డాక్టర్ వైఎస్ఆర్ విలేజ్ క్లినిక్‌లు ఏర్పాటు చేశామని గుర్తు చేశారు. తమది మాటల ప్రభుత్వం కాదు.. చేతల ప్రభుత్వమని అన్నారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి ప్రతి క్షణం పాటుపడుతూనే ఉన్నామన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రతి పేదవాని మొములో చిరునవ్వు చూసేందుకు అహర్నిశలు శ్రమిస్తూనే ఉన్నారన్నారు. అందులో భాగంగానే నవరత్నాలను ప్రవేశపెట్టి పేదలందరినీ ఆదుకున్నారని చెప్పారు. అలాగే మెడికల్ కళాశాలను తీసుకొచ్చామని, నర్సింగ్ కళాశాల ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం నుంచి అనుమతులు కూడా పొందామని ఎమ్మెల్యే కాసు తెలిపారు. రాష్ట్రాభివృద్ధిని చూసి ఓర్వలేక ప్రతిపక్షపార్టీ నేతలు తమపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారన్నారు. అభివృద్ధి చేశాం కాబట్టే ప్రజలు ఆదరిస్తున్నారని అన్నారు. గడపగడపలో భాగంగా ఏ గ్రామానికి వెళ్లినా ప్రజలు ఎంతో ఆప్యాయంగా పలుకరిస్తున్నారని చెప్పారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయన్నారు. ఇంతటి అభివృద్ధి, సంక్షేమ పథకాలు కొనసాగాలంటే జగన్‌మోహన్‌రెడ్డిని మరలా ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ముందుగా చెన్నాయపాలెం గ్రామంలో రైతు భరోసా కేంద్రాన్ని ఎమ్మెల్యే కాసు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నేతలు పాల్గొన్నారు.



# మోర్జంపాడు జడ్పీహెచ్‌ఎస్ విద్యార్థిని నవ్యశ్రీ మండలం ఫస్ట్

**మాచవరం, మే 6 ప్రభాతవార్త:** పదో తరగతి పరీక్షా ఫలితాల్లో మండలంలోని మోర్జంపాడు జిల్లా పరిషత్ స్కూల్ విద్యార్థిని నవ్యశ్రీ 588 మార్కులతో మండల ప్రథమంగా నిలిచింది. అలాగే మాచవరం జడ్పీహెచ్‌ఎస్ విద్యార్థిని జాస్మిన్ 586 మార్కులతో ద్వితీయం, జీకే పబ్లిక్ స్కూల్ విద్యార్థి రాజేష్ 561 మార్కులతో తృతీయం, వేమవరం జడ్పీహెచ్‌ఎస్ విద్యార్థిని కామిశెట్టి వెంకట తిరుపతమ్మ 548 మార్కులతో నాలుగోస్థానంలో నిలిచినట్లు ఎంఈవో ఎస్‌వీఆర్ ప్రసాద్ తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు అభినందించారు.



# అటవీ భూముల పరిధిలోని దేవాలయాలను అభివృద్ధి చేయాలి

**మాచర్ల, మే 6 ప్రభాతవార్త:** అటవీ భూముల పరిధిలోని దేవాలయాలను అభివృద్ధి చేయాలని బీజేపీ నేతలు కోరారు. శనివారం పట్టణంలోని అటవీశాఖ కార్యాలయంలో డీఎఫ్‌వో రామచంద్రారావుకు వినతిపత్రం అందించారు. అటవీ భూముల్లో ఉన్న దేవాలయాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం నిధుల కేటాయించిన క్రమంలో వెల్దుర్తి మండలంలోని బావి శివాలయాన్ని అభివృద్ధి చేయాలని కోరారు. వినతిపత్రం అందించిన వారిలో బీజేపీ నేతలు గుమ్మడి నాసరయ్య యాదవ్, క్రాంతికుమార్, సాయిశర్మ తదితరులు పాల్గొన్నారు.



# పదో తరగతి పరీక్షా ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలల సత్తా

**మాచర్ల, మే 6 ప్రభాతవార్త:** పదో తరగతి పరీక్షా ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలలు సత్తా చాటాయి. మండలంలోని తాళ్లపల్లి జడ్పీహెచ్‌ఎస్ విద్యార్థిని పార్వతి 583 మార్కులతో మండల ప్రథమంగా నిలిచింది. పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల విద్యార్థినులు సమీరా, ప్రవల్లికలు 577 మార్కులతో నిలిచారు. ప్రభుత్వ పాఠశాలల్లో 54 శాతం ఉత్తీర్ణత నమోదైనట్లు ఎంఈవో నాగయ్య తెలిపారు. కాగా ప్రైవేటు పాఠశాలల్లో 83.9 శాతం ఉత్తీర్ణత నమోదైందన్నారు.



# కంభంపాడులో రైతు ఆత్మహత్య

**మాచర్ల, మే 6 ప్రభాతవార్త:** మాచర్ల మండలం కంభంపాడులో శనివారం ఓ రైతు ఆత్మహత్య చేసుకున్నాడు. గ్రామానికి చెందిన కాకర్ల వెంకటేశ్వర్లు (55) పొలానికి వెళ్లి పురుగుమందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. తండ్రి పొలం నుంచి ఎంతకీ రాకపోవడంతో వెంకటేశ్వర్లు కుమారుడు పొలానికి వెళ్లి చూడగా మృతిచెంది ఉన్నాడు. మూడేళ్లుగా వ్యవసాయంలో వస్తున్న నష్టాలతో రూ. 20 లక్షల దాకా అప్పుల పాలైనట్లు మృతుని బంధవులు తెలుపుతున్నారు. వెంకటేశ్వర్లు తనకున్న 6 ఎకరాల్లో వ్యవసాయం చేశాడు. మృతునికి భార్య, ఇరువురు సంతానం ఉన్నారు.

# జాతీయ లోక్ అదాలత్‌పై సమీక్షా సమావేశం



**గురజాల, మే 6 ప్రభాతవార్త:** ఈనెల 13వ తేదీన నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్‌పై శనివారం పట్టణంలోని కోర్టు హాలులో మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, పదో అదనపు జిల్లా కోర్టు న్యాయమూర్తి వెంకటేశ్వర్లు అధ్యక్షతన సమీక్షా సమావేశం నిర్వహించారు. ల్యాండు, చెక్‌బౌన్, మోటారు వాహన ప్రమాదం తదితర కేసులు రాజీమార్గం ద్వారా పరిష్కరించుకోవచ్చన్నారు. ఈ సమావేశంలో సీనియర్ సివిల్ జడ్జి కోర్టు న్యాయమూర్తి శేషాద్రి, షర్మిల, జానీబాషా, ప్రభుదాసు, జ్ఞాన సుందరి, వేణు, కోటేశ్వరరావు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# 298 మందికి కళ్లజోళ్ల పంపిణీ

**దుర్గి, మే 6, ప్రభాతవార్త :** దుర్గి శ్రీసత్యసాయి కళ్యాణ మండపంలో శనివారం 298 మందికి కళ్ళజోళ్ళ పంపిణీ జరిగింది. ఇటీవల జిల్లా అంధత్వ నివారణ సంస్థ, పెద్ద కాకాని శంకర్ కంటి వైద్యశాల ఆధ్వర్యంలో పలుచూరి సత్యనారాయణ-జానకమ్మల సహకారంతో ఉచిత కంటి వైద్యశిబిరం జరిగింది. ఈ శిబిరంలో అవసరమున్న రోగులకు విడతల వారీగా శస్త్రచికిత్సలు చేశారు. శస్త్రచికిత్సలు



జరిగిన రోగులకు కంటి పరీక్షలు నిర్వహించి కంటి అద్దాలను అందచేశారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి పల్నాడు జిల్లా ఆర్గనైజేషన్ అధ్యాత్మిక కన్వీనర్ కొల్లిపర సుబ్బారావు, బాలవికాస్ కన్వీనర్ శేషిరెడ్డి, పలుచూరి సుబ్బారావు, శంకర్ కంటి వైద్యశాల వైద్యులు డాక్టర్ మమత, డాక్టర్ దీక్ష, సైదులు, బచ్చు కృష్ణమూర్తి, సర్వేశ్వరరావు, చీదెళ్ళ రత్తయ్య, పలుచూరి నగేష్, కపలవాయి గోవర్ధన్‌రావు, కాసుల కిశోర్, అన్నపూర్ణ, పద్మావతి, నిఖిత్, జస్వంత్ తదితరులు పాల్గొన్నారు.

# పంటనష్టపోయిన రైతులందరికీ నష్టపరిహారం

## తహసీల్దార్ శ్రీనివాస్ యాదవ్



**కారంపూడి, మే 6 ప్రభాతవార్త:** మండల పరిధిలో ఇటీవల కురిసిన వర్షాలకు పంట నష్టపోయిన రైతులందరికీ న్యాయం చేస్తున్నట్లు తహసీల్దార్ శ్రీనివాస్ యాదవ్ శనివారం తెలిపారు. పంటనష్టాన్ని వీఆర్వోలు, వ్యవసాయ సిబ్బంది గ్రామాల్లో పర్యటించి పంట నష్టాన్ని అంచనా వేయాలని ఆదేశించారు. ప్రభుత్వం ఇప్పటికే అకాల వర్షాలకు పంట నష్టపోయిన రైతులను ఆదుకుంటామని ప్రకటించిందని తెలిపారు. వ్యవసాయ, రెవెన్యూ శాఖల సమన్వయంతో పంటలను పూర్తి స్థాయిలో పరిశీలించాలన్నారు. పంట నష్టపోయిన ప్రతి రైతుకు నష్టపరిహారం అందించేందుకు వ్యవసాయ యంత్రాంగం చర్యలు తీసుకుంటోందన్నారు. పొలంలో నీటి మునిగిన పంటను, పంట కోశాక నీటిలో తడిచిన పంటను పరిశీలించి నివేదిక అందించాలన్నారు. వర్షానికి తడిసిన ధాన్యాన్ని రైతు భరోసా కేంద్రాల ద్వారా కొనుగోలు చేసి రైతులకు గిట్టుబాటు ధర కల్పించనున్నట్లు చెప్పారు. గ్రామాల్లో రైతులు ఏవైనా సమస్యలుంటే రెవెన్యూ, వ్యవసాయ శాఖాధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు.

# సింగరుట్ల లక్ష్మీ నరసింహస్వామి హుండీ ఆదాయం రూ. 21,294

**కారంపూడి, మే 6 ప్రభాతవార్త:** మండలంలోని పేటసన్నిగండ్ల గ్రామ శివారులో స్వయంభుగా వెలసిన సింగరుట్ల లక్ష్మీ నరసింహస్వామి కల్యాణం సందర్భంగా స్వామి వారి హుండీ ఆదాయం రూ. 21,294 వచ్చినట్లు కార్యనిర్వహణాధికారి సైదమ్మబాయి శనివారం తెలిపారు. గతంలో ఎన్నడూ హుండీని ఏర్పాటు చేయలేదని, ఈ యేదాది అదికారుల ఆదేశాల మేరకు హుండీ ఏర్పాటు చేశామన్నారు. కల్యాణం రోజున వర్షం కూడా కురిసిందని, అయినప్పటికీ భక్తులు తరలివచ్చారని చెప్పారు. హుండీని లెక్కించిన వారిలో దేవస్థాన వ్యవస్థాపక అధ్యక్షుడు గుండాల శ్రీనివాసరావు, ఈవో కృష్ణంరాజు, దేవాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# మండలంలో 65.48 శాతం ఉత్తీర్ణత

**దుర్గి, మే 6, ప్రభాతవార్త :**



పదవ తరగతి పరీక్షల్లో దుర్గి మండలంలో 65.48 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు యంఈఒ అల్లిసురేష్ తెలిపారు. మొత్తం 423 మంది విద్యార్థులు పది పరీక్షలకు హాజరు కాగా 277 మంది ఉత్తీర్ణులైనట్లు తెలిపారు. అడిగొప్పల జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో 65 మంది పరీక్షలకు హాజరు కాగా 40 మంది ఉత్తీర్ణత పొందారు. ఓబులేశునిపల్లె కోటా సైదయ్య జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల నుంచి 61 మంది విద్యార్థులు రాయిగా 40 మంది ఉత్తీర్ణత పొందారు. దుర్గి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల నుంచి 125 మంది పరీక్షలు రాయగా 77 మంది, ముటుకూరు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల నుంచి 53 మంది పరీక్షలకు హాజరు కాగా 23 మంది ఉత్తీర్ణత పొందారు. దుర్గి మోడల్‌స్కూల్ నుంచి 94 మంది పరీక్షలకు హాజరు కాగా 72 మంది, కస్తూరిభా పాఠశాల నుంచి 30 మంది పరీక్షలు రాయగా 17 మంది ఉత్తీర్ణత పొందారు. సాయితేజ పాఠశాల నుంచి 20 మంది పరీక్షలకు హాజరు కాగా 18 మంది ఉత్తీర్ణత పొందారు. ఓబులేశునిపల్లె కోటా సైదయ్య జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన జనప్రియ 573 మార్కులు సాధించి మండలంలో ప్రథమముగా నిలిచింది.

# 8 నుంచి గ్రంథాలయ వేసవి విజ్ఞాన శిబిరాలు

**దుర్గి, మే 6, ప్రభాతవార్త :** గ్రంథాలయ వేసవి విజ్ఞాన శిబిరాలు ఈ నెల 8వ తేదీ నుంచి జూన్ 16 వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు దుర్గి గ్రంథాలయ ఇన్‌చార్జి అధికారిణి మాచర్ల మెర్సి తెలిపారు. ఈ శిబిరంలో విద్యార్థిని విధ్యార్థులకు యోగా, డ్రాయింగ్, స్పోకెన్ ఇంగ్లీషు తదితర అంశాలపై ఉచితంగా శిక్షణ ఇవ్వటం జరుగుతుందన్నారు. శిక్షణ ఇవ్వటానికి ఆసక్తి కలిగిన ఉపాధ్యాయులు, విశ్రాంత ఉద్యోగులు, స్వచ్ఛంధ సంస్థల ప్రతినిధులు ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు. వివరాలకు 9963191531 ఫోన్ నెంబర్‌లో సంప్రదించాలన్నారు.

# మండలంలో పదోతరగతి ఫలితాల్లో 75 శాతం ఉత్తీర్ణత





**కొల్లిపర, మే 6 ప్రభాతవార్త:** మండలంలో పదోతరగతి ఫలితాల్లో 75 శాతం ఉత్తీర్ణత అయినట్లు ఎంఇఓ లక్ష్మీనారాయణ తెలిపారు. శనివారం మండల కేంద్రం కొల్లిపర విద్యాభవనంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 433 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 323 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. మండల పరిధిలోని అత్తోట హైస్కూల్‌కు చెందిన అద్దంకి గోవర్ధననాయుడు 582 మార్కులు, తూములూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన తమ్మా నిహారికకు 580 మార్కులు, కొల్లిపర హైస్కూలుకు చెందిన నీలా రాజిత 574 మార్కులు సాధించి మండలంలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచినట్లు చెప్పారు.

# వేసవి సెలవులు పూర్తి అయ్యే నాటికి నాడు నేడు పనులు పూర్తి కావాలి

**తెనాలి, మే 6, ప్రభాత వార్త :** వేసవి సెలవులు పూర్తి అయ్యే నాటికి పాఠశాలల్లో నాడు నేడు అభివృద్ధి పనులు సమగ్రంగా పూర్తి చేయాలని సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్టు కో ఆర్డినేటర్ జి.విజయలక్ష్మీ ఆదేశించారు. మండలంలోని నాడు నేడు పాఠశాలల అభివృద్ధి పనులపై స్థానిక తాలుకా హైస్కూల్ ప్రాంగణంలో శనివారం ప్రాధానోపాధ్యాయులకు, సిఆర్‌పిలకు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు సమీక్షా సమావేశం నిర్వహించారు. మండల విద్యాశాఖాధికారి డాక్టర్ ఎం.లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశంలో విజయలక్ష్మీ మాట్లాడుతూ వేసవి సెలవు పూర్తి అయ్యే నాటికి నాడు నేడు పనులు సమగ్రంగా పూర్తి అయ్యేలాగా చూడాలన్నారు. ముఖ్యంగా 10కాంపోనెట్స్ సెలక్ట్ కాబడిన పాఠశాలల్లో పనులు త్వరిత గతిన పూర్తి చేయాలని ప్రధానోపాధ్యాయులకు సూచించారు. ముఖ్యంగా ప్రధానోపాధ్యాయులు ఇంజనీరింగ్ శాఖ అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. వర్కు పూర్తి అయిన వెంటనే బిల్లు పెట్టాలని, అలసత్వం వహించకూడదని ఆదేశించారు. ఎంఇఓ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ప్రతిరోజు ఏఏ వర్కులు పాఠశాలల్లో జరుగుతున్నది ముందుగా యాక్షన్ ప్లాన్ వ్రాసి ఇవ్వాలన్నారు. వేసవి సెలవులు అనంతరం తరగతులు ప్రారంభం నాటికి నాడు నేడు పనులు పెండింగ్ ఉండకూదన్నారు. ప్రధానోపాధ్యాయులు, ఇంజనీరింగ్ అధికారులు, సచివాలయం ఇమినిటి సెక్రటరీలు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎంఐఎస్ కో ఆర్డినేటర్ జాలాది రవి, డి.ఇ.రవీంద్ర, సిటీ ఇంజనీరింగ్ నరేంద్ర, ప్రధానోపాధ్యాయులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్స్, ఎఓ శ్రీనివాసరావు, సమగ్ర శిక్ష సెక్టోరియల్ ఆఫీసర్ పిల్లి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



# విధులు నిర్వహిస్తూ గుండెపోటుతో ఉద్యోగి మృతి


**తెనాలి, మే 6, ప్రభాత వార్త :**

మండలంలోని జగ్గడిగుంటపాలెం గ్రామ పంచాయితీ సెక్రటరీగా విధులు నిర్వహిస్తున్న మారుతీ ప్రసాద్ శనివారం గుండెపోటుతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న వెంటనే స్థానిక ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ బాపట్ల జిల్లా కొల్లూరు గ్రామంలోని మారుతీ ప్రసాద్ స్వగృహానికి వెళ్ళి ఆయన భౌతికాయాన్ని సందర్శించి కుటుంబ సభ్యులకు తమ ప్రగాడ సానుభూతిని తెలియజేశారు.

# పది పరీక్షా ఫలితాల్లో గుంటూరు జిల్లా 6వ స్థానం హర్షణీయం

## జడ్‌పి ఛైర్‌పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా

**తెనాలి, మే 6, ప్రభాత వార్త :**



పది పరీక్షా ఫలితాల్లో గుంటూరు, పల్నాడు, బాపట్ల జిల్లాల్లో 10వ తరగతి పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థినీ, విద్యార్థులకు ఉమ్మడి గుంటూరు జిల్లా జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా అభినందనలు తెలిపారు. శనివారం ఆమె మీడియాతో మాట్లాడుతూ 10 ఫలితాల్లో గుంటూరు జిల్లా 6వ స్థానం, పల్నాడు జిల్లా 18వ స్థానం, బాపట్ల జిల్లా 10వ స్థానంలో నిలిచేలా కృషి చేసిన ఉపాధ్యాయ సిబ్బందికి, విద్యాశాఖాధికారులకు ధన్యవాదాలు తెలిపారు. గత సంవత్సరం కంటే మెరుగైన ఫలితాలు సాధించాలన్న దృఢ సంకల్పంతో 10వ తరగతి విద్యార్థుల కోసం జగనన్న విద్యాజ్యోతి స్టడీమెటీరియల్ అందజేయడం జరిగిందని తద్వారా మెరుగైన ఫలితాలను సాధించడానికి ఉపకరించిందన్నారు. గుంటూరు జిల్లా 6వ స్థానంలో నిలవడం అభినందనీయమన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి విద్యా రంగం పట్ల ప్రత్యేక దృష్టిలో విద్యార్థుల కోసం వేల కోట్లు ఖర్చు చేసి అమ్మఒడి, నాడు నేడు, వసతి దీవెన, మధ్యాహ్నా భోజనం వంటి సదుపాయాలు కల్పించి వారి భవిష్యత్‌కు సరైన బాటలు వేస్తున్నారని ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

# ఘనంగా శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరస్వామి వారి కళ్యాణం



**యడ్లపాడు, మే 6, ప్రభాతవార్త :** మండల పరిధిలోని ఉన్నవ గ్రామంలోని శ్రీ నాగేంద్ర స్వామి వారి పుట్ట వద్ద వేంచేసియున్న శ్రీ వల్లీ దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. కళ్యాణ మహోత్సవాలలో వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య దంపతులు కళ్యాణాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ నాగేంద్రస్వామి వారి పుట్ట వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో భక్తులు భారీగాపాల్గొని స్వామివారి కళ్యాణ మహోత్సవాలను తిలకించి అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాలను గ్రామ పెద్దలు మరియు నిర్వాహకులు బింజు బులెయ్య, శివనాగేంద్రమ్మ, బింజు నాగేశ్వరరావు, మల్లేశ్వరి, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# పదవతరగతి పరీక్షలలో 55శాతం మండలంలో ఉత్తీర్ణత

**యడ్లపాడు, మే 6, ప్రభాతవార్త :** పదవ తరగతి పరీక్షలలో యడ్లపాడు మండలంలో 55 శాతం ఉత్తీర్ణత శాతం రావటం జరిగిందని ఇన్‌చార్జ్ ఎమ్ఇవో అంజనేయులు తెలిపారు. మండల పరిధిలోని పది జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, ఎయిడెడ్ లూథరన్ పాఠశాల, ఒక ఎపిఎస్‌డబ్లూఆర్ఎస్ గురుకుల పాఠశాలలో మొత్తం కలిపి 460మంది విద్యార్దులు కాగా ఇందులో 253మంది ఉత్తీర్ణత సాదించటం జరిగిందన్నారు. ఇందులో షేక్ రషీద్ సందెపూడి జెడ్పీహెచ్ 567-600, పఠాన్ అమానుల్లాఖాన్ జెడ్పీహెచ్ సొలస 544-600, జె అగస్టీన్ కెల్విన్ జెడ్పీహెచ్ లింగారావుపాలెం 543-600. పాఠశాలల వారీగా ఈ విధంగా ఉన్నాయి. జెడ్పీ హెచ్ సొలస 58మందికి గాను 45మంది ఉత్తీర్ణత సాదించగా 77.59శాతం రావటం జరిగింది. జెడ్పీ హెచ్ లింగారావుపాలెం 63గాను 36 ఉత్తీర్ణత, 57.14శాతం, జెడ్పీహెచ్ వంకాయలపాడు 26గాను 15పాస్, 57.69శాతం, జెడ్పీహెచ్ ఉన్నవ 103గాను 63మంది పాస్, 61.17శాతం, ఎహెచ్ ఎస్ యడ్లపాడు 29గాను 4 శాతం 13.79, జెడ్పీహెచ్ యడ్లపాడు 26గాను 10మంది 38.46శాతం, జెడ్పీహెచ్ తిమ్మాపురం 24గాను 5పాస్, 20.83శాతం, జెడ్పీహెచ్ జగ్గాపురం 21గాను 12 మంది పాస్ 57.14శాతం, జెడ్పీహెచ్ కారుచోల 19గాను 10పాస్ 52.63శాతం, జెడ్పీహెచ్ సందెపూడి 19గాను 15పాస్ 78.95శాతం, ఎపిఎస్‌డబ్లూఆర్ స్కూల్ 72గాను 38పాస్ 52.78శాతం రావటం జరిగింది. జెడ్పీహెచ్ పాఠశాలలో మొదటి స్థానంలో సందెపూడి పాఠశాల నిల్వగా, రెండవ స్థానంలో జెడ్పీహెచ్ సొలస, మూడవ స్థానంలో జెడ్పీహెచ్ ఉన్నవ పాఠశాల ఉన్నది. యాభై శాతం కన్నా తక్కువగా జెడ్పీహెచ్ యడ్లపాడు, లూథరన్ ఉన్నత పాఠశాల యడ్లపాడు, జెడ్పీహెచ్ తిమ్మాపురం పాఠశాలలు ఉన్నాయి.







# రాజధానిలో సిఎం చిత్రపటానికి క్షీరాభిషేకం

## బైక్‌ర్యాలీలో పోలీసులకు, వైసీపీ నేతలకు మధ్య వాగ్వివాదం

**తుళ్లూరు, మే6, ప్రభాతవార్త:** రాజధాని ప్రాంతంలో ఇళ్ల స్థలాల పంపిణీకి హైకోర్టు అనుమతించడంతో అమరావతి రాజధానిలో వైఎస్సార్ సీపీ నేతలు, ఇళ్ల స్థలాల లబ్ధిదారులు శనివారం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. తొలుత తుళ్లూరు నుంచి భారీ బైక్ ర్యాలీ నిర్వహిస్తూ తుళ్లూరులో ఉన్న వైఎస్సార్ విగ్రహనికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అదే ప్రాంతంలో అమరావతి రైతుల దీక్షా శిబిరం ఉండడంతో ఉద్రిక్తత చోటు చేసుకుంది. బైక్ ర్యాలీ చేస్తుండగా పోలీసులు పదేపదే ఇదే ప్రాంతంలో తిరగడానికి వీల్లేదంటూ బైక్‌లను ఆపేశారు. దీంతో తాడికొండ నియోజకవర్గ వైఎస్సార్ సీపీ నేత శృంగారపాటి సందీప్‌కు పోలీసులకు మధ్య కొంత సేపు వాగ్వివాదం జరిగింది. బైక్ ర్యాలీని అడ్డుకుంటే రహదారిపైనే భైఠాయిస్తామని హెచ్చరించడంతో పోలీసులు బైక్‌లను అనుమతించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ సీపీ నేత శృంగారపాటి సందీప్ మాట్లాడుతూ అమరావతి రైతుల ముసుగులో ఉన్న టీడీపీ నేతలు ఇళ్ల పట్టాల పంపిణీకి కోర్టుల్లో ఎన్ని అడ్డంకులు సృష్టించినా అంతిమంగా పేదలవైపే న్యాయస్థానం నిలిచిందన్నారు. చంద్రబాబు ఎన్ని రకాలుగా ఇబ్బందులు పెట్టినా పేదలకు మాత్రం ఎట్టి పరిస్థితుల్లో మంచి చేయాలన్న సీఎం జగన్ సంకల్పం గెలిచిందన్నారు. ప్రజా రాజధానిలో పేదలకు చోటు ఎందుకు ఉండకూడదో టీడీపీ నేతలు చెప్పాలన్నారు. విలువైన భూములు పేదలకు ఇస్తే టీడీపీ నేతలు ఓర్వలేకపోతున్నారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నేతలు తుమ్మూరు రమణారెడ్డి, బుర్రా వెంకటశివారెడ్డి, ఆలోకం సురేష్, సలివేంద్ర సురేష్, నేలపాటి నాగేంద్రం, ఆరేపల్లి జోజి, జొన్నకూటి సురేష్ తదితరులు పాల్గొన్నారు.



# రెండునెలల పెండింగ్ జీతాలు చెల్లించాలని వినతి

**మంగళగిరి, మే 6, ప్రభాతవార్త :** సీఆర్‌డిఏ నుంచి ఎంటిఎంసీ కి బదలాయించబడ్డ 105మంది మున్సిపల్ కార్మికుల రెండు నెలల పెండింగ్ జీతాలు చెల్లించాలని కోరుతూ శనివారం మంగళగిరి కార్పొరేషన్ కమీషనర్ యు.శారదాదేవికి సిఐటియు నేతలు కార్యాలయంలో కలసి వినతిపత్రం అందజేశారు. కార్మికులకు జీతాలు చెల్లించేవిధంగా చర్యలు తీసుకుంటామని కమీషనర్ శారదదేవి నేతలకు హామీ ఇచ్చారు. కమీషనర్‌ను కలసిన వారిలో ఎంటిఎంసీ సిఐటియు కన్వీనర్ ఎస్.చెంగయ్య, సిఐటియు రాజధాని డివిజన్ అధ్యక్షులు ఎం.రవి, మున్సిపల్ కార్మికులు ఉన్నారు.

# చిర్రావూరు రైతులపై దాడిచేసిన తాగుబోతులు

**తాడేపల్లి, మే 6, ప్రభాతవార్త :** మండల పరిధిలోని చిర్రావూరు గ్రామ పరిధిలో కృష్ణ కరకట్ట పై కారుకు ఎద్దుబండి అడ్డు వచ్చిందనే సాకుతో గుర్తు తెలియని వ్యక్తులు రైతు శ్రీనివాసరావు పైన అతని కొడుకు పై అకారణంగా దాడిచేసి తీవ్రంగా కొట్టిన ఘటన ఆలస్యంగా వెలుగులోనికి వచ్చింది. ఏపి 16 సిఎ 8388 నెంబర్ గల కారులో మద్యం మత్తులో ఉన్నవారు దాడి చేసి నన్ను, నా కొడుకును తీవ్రంగా కొట్టి నా వద్ద నున్న రూ.4వేలు లాక్కున్నట్లు రైతు శ్రీనివాసరావు మీడియా ముందు వాపోయాడు. ఈ మేరకు రైతు శ్రీనివాసరావు కారు నెంబర్‌ను తెలుపుతూ తాడేపల్లి పోలీస్టేషన్‌లో పిర్యాదు చేశారు.

# జగనన్నకాలనీలలో ప్రభుత్వం మౌలిక సదుపాయాలు

## -తహశీల్ధార్ నాంచారయ్య

**కొల్లిపర, మే 6 ప్రభాతవార్త:** జగనన్నకాలనీలలో ప్రభుత్వం మౌళిక సదుపాయాలు కల్పిస్తుందని తహశీల్ధార్ నాంచారయ్య అన్నారు. శనివారం మండల పరిధిలోని చివలూరు, శిరిపురం జగనన్నకాలనీల్లో గృహ నిర్మాణాలపై లబ్ధిదారులకు అవగాహన సదస్సు నిర్వహించారు. గృహ నిర్మాణాలపై సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా నాంచారయ్య మాట్లాడుతూ పేదల సొంతింటి కల నెరవేర్చటమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఎంపిడిఓ శ్రీనివాసులు మాట్లాడుతూ గృహాలు నిర్మించుకున్న వెంటనే వారి ఖాతాల్లో ప్రభుత్వం నగదు జమ చేస్తుందన్నారు. పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. హౌసింగ్ ఏఈ సుబ్బారావు మాట్లాడుతూ జగనన్నకాలనీల్లో స్థలాలు పొందిన ప్రతి ఒక్కరూ గృహ నిర్మాణాలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు బొంతు వేణుగోపాలరెడ్డి, పచ్చవ సులోచనారాణి, హౌసింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# హామీ పథకాన్ని పేదలు సద్వినియోగంచేసుకోవాలి

**కొల్లిపర, మే 6 ప్రభాతవార్త:** ఉపాధి హామీ పథకాన్ని పేద ప్రజలు సద్వినియోగించు కోవాలని ఎంపిడిఓ శ్రీనివాసులు అన్నారు. శనివారం మండల పరిధిలోని చివలూరు, తూములూరు, కొల్లిపర తదితర గ్రామాల్లో నిర్వహిస్తున్న ఉపాధిహామీ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ ఉపాధిపనుల్లో కొలతలను బట్టి కూలీలకు వేతనం ఇవ్వబడుతుందన్నారు. ఉపాదిహామీ పనులకు వచ్చే కూలీలు సమయపాలన పాటించాలన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా పేద ప్రజల ఆర్ధిక పరిస్థితి మెరుగుపడే అవకాశం ఉంటుందన్నారు. ఉపాధి హామీ పనుల్లో పాల్గొనే కూలీలకు ప్రభుత్వం అనేక సౌకర్యాలు కల్పిస్తుందన్నారు. కార్యక్రమంలో ఏపిఓ ఉప్పాల నాగరాజు, టెక్నికల్ అసిస్టెంట్ రవి, ఫీల్డ్ అసిస్టెంట్లు సురేష్, ధర్మారావు, సునీల్, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## ఒక్కరోజులో కరోనా కేసులు 2950, మృతులు 14

### దేశంలో మొత్తం బాధితులు 4,49,67,250

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మే6:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24గంటల్లో దేశవ్యాప్తంగా 2958 కేసులు నమోదయ్యాయి. మృతి 14మంది. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,67,250కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,05,550మంది కోలుకోగా 30,041మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటివరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31,659 చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.75శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాలరేటు 1.18శాతంగాఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,67,166కి చేరగా,80,16,443మంది వరకు కోలుకున్నారు. 1,48,534మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,99,435కి చేరింది.అందులో 68,20,304మంది కోలుకున్నారు. 71,864 మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,86,958కి చేరింది.అందులో 40,45,771మంది కోలుకున్నారు.40,351మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య 36,09,654కి చేరింది.అందులో 35,69,931మంది కోలుకున్నారు. 38,074మంది మరణించారు.

## ఆర్మీలో వచ్చిన అవకాశాన్ని చేజార్చుకున్నా

### శివసైనికుడిగా రాజకీయాల్లో సక్సెస్ అయ్యా

### మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే



**ముంబయి, మే 6:** తాను అనుకోని పరిస్థితుల్లో నిర్ణయం మార్చుకోకపోతే..భారత సైన్యంలో చేరి ఉండేవాడినని మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్‌షిండే(60) తన గతాన్ని గుర్తు చేసుకున్నారు. ఓ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన తన జీవితంలో జరిగిన ఆసక్తికర విషయాలను వెల్లడించారు. షిండే మాట్లాడుతూ నేను ఇండియన్ ఆర్మీకి ఎంపికయ్యా. లక్నోలో శిక్షణ కోసం బయల్దేరా. అయితే, హర్యానాలోని రోహ్‌తక్‌లో స్నేహితుడి వివాహంఉందన్న విషయం మార్గమధ్యంలో గుర్తొచ్చింది. దాంతో, రూట్ మార్చుకొని ఢిల్లీ నుంచి రోహ్‌తక్ చేరుకున్నా. 3,4 రోజుల తర్వాత లక్నో వెళ్లా. అయితే, ప్రస్తుతానికి అవకాశం చేజారిందని, శిక్షణ కోసం కొత్త వారంట్‌తో తిరిగి రావాలని అక్కడి అధికారులు సూచించారు. దాంతో, ముంబయికి తిరిగి వెళ్లా. ఆ సమయంలో అక్కడ అల్లర్లు జరుగుతున్నాయి. తదనం తరం ఆ విషయాన్ని అలాగే వదిలేసి రాజకీయాల్లో సక్సెస్ అయ్యా అన్నారు. తాను ఆర్మీలో చేరలేకపోయినా..శివసైనికుడినయ్యానని షిండే తన జ్ఞాపకాలను పంచుకున్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడి తాను పెళ్లికి హాజరు కావడం వల్ల రోహ్‌తక్‌లో ఓ అతిథి తనను అభినందించారని షిండే తెలిపారు. ఇప్పటికీ ఇచ్చిన మాట నిలబెట్టుకుంటా..నా జీవన విధానంలో అది కనిపిస్తుంది అని షిండే అన్నారు. సామాజిక సేవ, రాజకీయాలవల్ల తన కుటుంబానికి ఎక్కువ సమయం కేటాయించలేకపోతున్నానని షిండే తెలిపారు. తన భార్యే కుటుంబ వ్యవహారాలు చూసుకునేవారని, కుమారుడు శ్రీకాంత్ షిండే వైద్యుడిగా, రాజకీయవేత్తగా ఎదగ దం వెనుక ఆమె ప్రోత్సాహం ఉన్నదని షిండే పేర్కొన్నారు. ప్రస్తుతం శ్రీకాంత్ షిండే కల్యాణ్ నియోజకవర్గం నుంచి ఎంపీగా ఉన్నారు. గతేడాది మహారాష్ట్రలో జరిగిన రాజకీయ పరిణామాల్లో షిండే కీలక పాత్ర వహించి ముఖ్యమంత్రి పదవిని చేపట్టారు.ఉద్ధవ్‌ఠాకరే నేతృత్వంలోని శివసేన నుంచి ఎమ్మెల్యేలను చీల్చి, బిజెపితో కూటమి కట్టి సిఎం పదవిని చేజిక్కించుకున్న విషయం తెలిసిందే.

## మణిపూర్ ఘర్షణల్లో 54కు చేరిన మృతులు

### భద్రతాదళాల పహారాలో తెరుచుకున్న మార్కెట్లు





**ఇంఫాల్, మే 6:** ఘర్షణలతో అట్టుడికిన మణిపూర్‌లో పరిస్థితి సాధారణస్థితికి చేరుకుంటోంది. భద్రతా దళాల పహారా మధ్య శనివారం ఉదయం మార్కెట్లు, దుకాణాలు తెరిచినప్పటికీ పరిస్థితి ఉద్రిక్తంగానే ఉంది. బుధవారం నుంచి జరిగిన ఘర్షణల్లో మృతుల సంఖ్య 54కు చేరుకుంది. అయితే, వాస్తవ సంఖ్య అధికంగానే ఉంటుందని పరిశీలకులు చెబుతున్నారు. ఈ 54 మృతదేహాలను చురాచాంద్‌పూర్, ఇంఫాల్ ఈస్ట్ జిల్లా, ఇంఫాల్ వెస్ట్ జిల్లాల్లోని మార్చురీల్లో భద్రపరిచారు. జాతుల మధ్య జరిగిన ఈ ఘర్షణల్లో మృతుల సంక్య ఇంకా ఎక్కువగా ఉండొచ్చని భావిస్తున్నారు. శుక్రవారం రాత్రి జరిగిన రెండు వేర్వేరు ఎన్‌కౌంటర్ ఘటనల్లో కొండ ప్రాంతానికి చెందిన ఐదుగురు మిలిటెంట్లు మృతి చెందారు. ఈ ఘటనల్లో ఇండియన్ రిజర్వ్ బెటాలియన్‌కు చెందిన ఇద్దరు జవాన్లు గాయపడ్డారని అధికారులు తెలిపారు. హింసకు కేంద్రంగా మారిన చురాచాంద్‌పూర్, మోరే, కాక్‌చింగ్, కాంగ్‌పోక్పీ జిల్లాల్ని పూర్తిగా ఆర్మీ నియంత్రణలో ఉంచారు. మణిపూర్‌లో ఇప్పటివరకు దాదాపు 10 వేలమంది భద్రతా బలగాలను మోహరించారు. 13 వేలమంది బాధితుల్ని శిబిరాలకు తరలించారు. మణిపూర్‌లో పరీక్షా కేంద్రాలు కేటాయించిన అభ్యర్థులకు నీట్ యుజి 2023 పరీక్ష వాయిదా పడింది. ఉద్రిక్తత నేపథ్యంలో నిర్వాహకులు ఈ నిర్ణయం తీసుకున్నారు. ఆదివారం జరగాల్సిన ఈ పరీక్షకు మరో తేదీని తర్వాత ప్రకటిస్తారు.

## విమానంలో మహిళకు తేలుకాటు

### ఆలస్యంగా బహిర్గతమైన ఘటన



**న్యూఢిల్లీ, మే 6:** ఎయిరిం డియా విమానంలో ఓ ప్రయాణికురాలిని తేలు కుట్టిన ఘటన కాస్త ఆలస్యంగా బహిర్గతమైంది. ఏప్రిల్ 23న నాగ్‌పూర్ నుంచి ముం బయి వెళుతున్న ఎయిరిండియా విమానంలో ఈ ఘటన చోటుచేసుకుంది. ముం బయికి వెళ్తున్న ఎఐ 630 విమానంలో తనను తేలుకుట్టిందని ఓ మహిళా ప్రయాణికురాలు విమాన సిబ్బందికి ఫిర్యాదు చేశారు. దాంతో, ముంబయిలో విమానం ల్యాండ్ అయిన తర్వాత ఆమెను వైద్యుడి వద్దకు తీసుకెళ్లి చికిత్స అందించారు. ఆమె డిశ్చార్జ్ అయ్యారని, ఆమె ఆరోగ్యం ప్రస్తుతం నిలకడగా ఉన్నదని ఎయిరిం డియా శనివారం ఓ ప్రకటనలో తెలిపింది. మహిళ ఫిర్యాదుతో అప్రమత్తమైన సిబ్బంది ప్రయాణికులంతా దిగిపోయాక విమానంలో ఫ్యూమిగేషన్(క్లీనింగ్) ప్రక్రి య చేపట్టారు. దాంతో, విమానంలో ఉన్న తేలును గుర్తించారు. భవిష్యత్‌లో ఇలాంటి ఘటనలు జరగ కుండా తనిఖీలు చేపట్టి, క్రిమికీటకాలు లేకుండా చూడా లని కేటరింగ్ డిపార్ట్‌మెం ట్‌కు ఎయిరిండియా నిర్వాహకులు సూచించారు.గతేడాది డిసెంబర్‌లో కూడా ఇలాగే కాలికట్ నుంచి దుబాయ్ వెళుతున్న ఎయిరిండియా విమానం కార్గోలో పాముకు గుర్తించారు.

## ధృవ్ హెలికాప్టర్‌ను మరోసారి నిలిపివేసిన ఆర్మీ



**న్యూఢిల్లీ, మే 6:** భారత సైన్యానికి చెందిన తేలికపాటి హెలికాప్టర్ ధ్రువ్ రెండు రోజుల క్రితం జమ్ముకాశ్మీర్‌లో కుప్పకూలింది. ఈఘటనలో ఓ టెక్నీషియన్ దుర్మరణం చెందాడు. ఈ ఘటనపై దర్యాప్తు చేపట్టిన ఆర్మీ ధ్రువ్ హెలికాప్టర్ల వినియోగాన్ని మరోసారి నిలిపివేసింది. ఈ మేరకు మిలిటరీ వర్గాలు వెల్లడించాయి. ఇక ఈ చాపర్ల వినియోగాన్ని నిలిపివేయడం రెండునెలల్లో ఇది రెండోసారి. ఈ యేడాది మార్చి 8వ తేదీన నౌకాదళానికి చెందిన ఎఎల్‌హెచ్ ధ్రువ్ ముంబై తీరంలో ప్రమాదానికి గురైంది. అందులోని ముగ్గురు సిబ్బందిని నేవీ పెట్రోలింగ్ ఎయిర్‌క్రాఫ్ట్‌సాయంతో రక్షించారు. ఈఘటన తర్వాత ధ్రువ్ హెలికాప్టర్ల వినియోగాన్ని త్రివిధదళాల్లో నిలిపివేశారు. గతసోమవారం నుండే సైన్యం వీటి సేవలను పునరుద్ధరించగా, గురువారం ఓ ధ్రువ్ హెలికాప్టర్ కూలిపోవడం గమనా ర్హం. సాంకేతిక లోపం తలెత్తడంతో జమ్ముకాశ్మీర్‌లోని కిస్త్‌వాడ్ జిల్లా అటవీ ప్రాంతంలో అత్యవసరంగాదించేందుకు ప్రయత్నిస్తుండగా ఈ చాపర్‌కూలింది. ఈ ప్రమాదంలో తెలంగాణవాసి పబ్బల్ల అనిల్ మృతి చెందాడు. ఇద్దరు పైలట్లు గాయపడ్డారు.

# 8 దశాబ్దాల స్థిరాస్థికేసుకు బాంబే హైకోర్టు ముగింపు

## 93 యేళ్ల యజమానికి రెండు ప్లాట్లు అప్పగించాలని ఆదేశం



**ముంబయి,మే 6:** సుమారు ఎనిమిది దశాబ్దాలునడిచిన కోర్టు వివాదానికి బాంబే హైకోర్టు తెరదించింది.దక్షిణ ముంబయిలో రెండు ఫ్లాట్లను ఇంటి యజమానికి అందచేయాలని ఆదేశించింది. ఎనిమిది దశాబ్దాలుగా నడిచిన ఈ వివాదంలో పిటిషనర్‌కు ఇపుడు 93 ఏళ్లు. రూబీ మ్యాన్షన్‌లో మొదటి అంతస్తులోని ఫ్లాట్లు 500 చదరపు అడుగులు, 600 చదరపు అడుగుల ఫ్లాట్లను ఆమహిళకు కేటాయించారు. డిఫెన్స్ ఆఫ్ ఇండియా చట్టంపరిధిలో ఆనాడు బ్రిటిష్‌పాలకులు ఈ ప్రైవేటు ఆస్తులన్నింటినీ తమ స్వాధీనం చేసుకునేందుకు వీలు కల్పించింది. 1942 మార్చి 28వ తేదీ ఆనాడు బ్రిటిషర్లు ప్రైవేటు ఆస్తులకోసం ఈచట్టాన్ని తెచ్చారు. జస్టిస్ ఆర్‌డిధనూకా, ఎంఎం సతాయేలతోకూడిన బెంచ్ ఈనెల 4వ తేదీ స్పష్టమైన ఉత్తర్వులు జారీచేసి పిటిషనర్‌కు రెండు ఫ్లాట్లను అందచేయాలని ఆదేశించింది. 1946 జులైలో ఆస్తులస్వాధీనంపై స్పష్టమైన ఉత్తర్వులు రద్దుచేస్తూ జారీ అయినా ఈ ఫ్లాట్లను యజమాని ఆలిస్ డిసౌజాకు అందచేయలేదని ఆమె కోర్టులో కేసు దాఖలు చేసింది. ఈ స్థిరాస్తులను ప్రస్తుతం ఒక మాజీ ప్రభుత్వ ఉద్యోగి వారసులు ఆక్రమించుకున్నారు. డిసౌజా తన పిటిషన్‌లో మహారాష్ట్రప్రభుత్వం, ముంబయి కలెక్టర్లు 1946 జులైనాటి డిరిక్విజిషన్ ఉత్తర్వులను అమలుచేసి ఈ ఫ్లాట్లను తనకు అప్పగించేవిధంగా ఉత్తర్వులు జారీచేయాలనికోరారు. 93 ఏళ్ల ఈ మహిళ అభ్యర్థనను ప్రస్తుత ఆక్రమితదారులు వ్యతిరేకిస్తూ వాదనలు వినిపించారు. తామే చట్టపరమైన వారసులమని చెప్పుకొచ్చారు. 1940 ప్రాం తంలో ఈ ఆవరణలోకి చేరిన డిఎస్ లాడ్‌కు తామే వారసులమని ఆనాటినుంచి రిక్విజిషన్ ఉత్తర్వులను అనుసరించి తామే వారసులమని చెప్పారు. ఆరోజుల్లో లాడ్ ఒక ప్రభుత్వ అధికారిగా సివిల్‌సర్వీసెస్ విభాగంలోపనిచేసారు. రిక్విజిషన్ ఉత్తర్వులు తర్వాత ఉపసంహరించారని, ఇప్పటికీ తన ఫ్లాట్లను తనకు అప్పగించలేదని, తానుమాత్రమే పూర్తి హక్కులున్న యజమానిని అని ఆమె వాదించారు. కోర్టు తన విచారణలో డిసౌజాకు ఎప్పుడూ స్వయంగా ఈ ఫ్లాట్లను అందచేయలేదని, రిక్విజిషన్ ఉత్తర్వులు రద్దుకాలేదని అందువల్లనే సాధ్యంకాలేదని గుర్తించింది. ఇపుడు పిటిషనర్‌కు సంపూర్ణ హక్కులు ఉన్నందున యజమాని డిసౌజాకు ఈ ఫ్లాట్లను ఖాళీచేయించి అప్పగించాలని ఎనిమిది వారాల్లోపు ఈప్రక్రియ పూర్తిచేయాలని హైకోర్టు బెంచ్ ఆదేశించింది.

# జోషీమఠ్‌లో విరిగిపడుతున్న కొండచరియలు




### చార్‌ధామ్ యాత్రీకులకు తీరని ఇబ్బందులు

**డెహ్రాడూన్, మే 6:** చార్‌ధామ్‌యాత్రకు మంచు ఆటంకాలతో పాటు కొండచరియలు కూలివడుతుండటం యాత్రీకులను ఇబ్బందులు పెడుతోంది. జోషిమఠ్ మలారి నీతి హైవేలో గడచిన రెండురోజులుగా కొండచరియలు విరిగిపడుతున్నాయి. చమోలి ప్రాంతానికి సమీపంలోను, చైనా సరిహద్దుకు దగ్గరలోను ఉన్న ఈప్రాంతంలో భారీ ఎత్తున మంచుచరియలు విరిగిప డుతుండటంతో చార్‌ధామ్ యాత్రకు ఎక్కువ ఆటంకాలు ఏర్పడ్డాయి. కొండ చరియలునిరంతరం విరిగిపడుతూనే కనిపించాయి. బదరినాద్‌కువెళ్లే హేలాంగ్ రోడ్డుపై పెద్ద ఎత్తున రాతిబండలు దొర్లుకుంటూ వచ్చిపడటంతో యాత్రీకుల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. హైవేను విస్తరించే పనుల్లో ఉన్న అధికారులు రాళ్లను బద్దలుకొడుతున్నారు. ఈక్రమంలోనే ఒక పెద్ద బండరాయి దొర్లుకుంటూ వచ్చిపడింది. దీనితో హైవేపైనే రాకపోకలు స్తంభించిపోయాయి. ఆర్మీ వాహనాలు, స్థానికుల రాకపోకలకుసైతం ఇబ్బందులు కలిగాయి. బోర్డర్ రోడ్స్ ఆర్గనైజేషన్ ప్రస్తుతం ఈ శకలాలను తొలగిస్తోందని జిల్లా కలెక్టర్ హిమాంశు ఖురానా వెల్లడించారు. ఉదయం ఏడు గంటలనుంచి రోడ్డును స్తంభింపచేసారని, రాళ్లు, శిథిలాలతో రోడ్లు మొత్తం నిండిపోయాయని అన్నారు. జోషిమఠ్‌కు 13 కిలోమీటర్ల దూరంలోనే ఈ ప్రాంతం ఉంది. భారీ పరిమాణంలో కొండరాళ్లు దొర్లుకు రావడంకూడా యాత్రీకులకు ఇబ్బందులు తలెత్తుతున్నాయన్నారు. ముందురోజు ట్రాఫిక్ పునరుద్ధరించినా కొండచరియలు ఇప్పటికీ విరిగిపడుతూనే ఉన్నాయి. అలాగే మంచు విపరీతంగా కురుస్తుండటంతో యాత్రీకుల వాహనాలకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతున్నట్లు అధికారులే అంగీకరించారు. యాత్రీకులకోసం అధికార యంత్రాంగం ఆహారపంపిణీ ఏర్పాట్లు చేసింది.

# ఖర్గేతోపాటు ఆయన కుటుంబాన్ని హతమార్చేందుకు బిజెపి కుట్ర: కాంగ్రెస్ సంచలన ఆరోపణ

### బిజెపి నేత మాట్లాడినట్లుగా చెబుతున్న ఆడియో క్లిప్ ప్రదర్శన



**బెంగళూర్, మే 6:** కర్ణాటకలో ఎన్నికల ప్రచారం చివరిదశకు చేరుకున్నవేళ ప్రధాన పార్టీల మధ్య ఆరోపణలు, ప్రత్యారోపణలు తీవ్రస్థాయికి చేరుకున్నాయి. తమ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్‌ఖర్గేతోపాటు ఆయన కుటుంబసభ్యులను హత్యగావించేందుకు బిజెపి కుట్ర పన్నిందని కాంగ్రెస్ ఆరోపించింది. శనివారం బెంగళూర్‌లో మీడియా సమావేశం నిర్వహించిన ఎఐసిసి కర్నాటక ఇంచార్జ్ రణ్‌దీప్‌సింగ్ సూర్జేవాలా ఈ ఆరోపణలు చేశారు. ఇందుకు సంబంధించిన సాక్ష్యాధారాలు తన దగ్గర ఉన్నాయని సూర్జేవాలా తెలిపారు. ఖర్గే కుటుంబాన్ని చంపేయాలన్న ఆడియో క్లిప్‌ను ఆయన ప్రదర్శించారు.

కలబురగి జిల్లాలోని చిత్తాపూర్ నుంచి పోటీ చేస్తున్న బిజెపి నేత మణికంఠ రాథోడ్ ఆ పార్టీ నేతలతో సాగించిన సంభాషణలు ఈ కుట్రకు నిదర్శనమని సూర్జేవాలా అన్నారు. ఖర్గేతోపాటు ఆయన భార్య, పిల్లల్ని ఫినిష్ చేయాలంటూ మాట్లాడిన ఆడియో రికార్డయిందని సూర్జేవాలా తెలిపారు. సూర్జేవాలా విడుదల చేసిన ఆడియోక్లిప్‌లో..రాథోడ్ స్థానిక బిజెపి నేత ఒకరితో మాట్లాడ్తూ ఖర్గే కుటుంబం మొత్తాన్ని హత్యగావించాలన్న వ్యాఖ్యలున్నాయి. అయితే, ఆ మాటలు నిజంగానే రాథోడ్‌వేనా అన్నది తేలాలి. రాథోడ్‌కు నేర చరిత్ర ఉందని, ఆయనపై 40కిపైగా క్రిమినల్ కేసులు నమోదయ్యాయని సూర్జేవాలా పేర్కొన్నారు. ప్రధాని మోడీతోపాటు ముఖ్యమంత్రి బసవరాజ్ బొమ్మైకి రాథోడ్ అత్యంత సన్నిహితుడని సూర్జేవాలా తెలిపారు. కావాలనే ఖర్గే కుమారుడు ప్రియాంక్ ఖర్గే పోటీ చేస్తున్న నియోజకవర్గం నుంచి ఓ నేరస్థుడిని బిజెపి నిలబెట్టిందని కాంగ్రెస్ విమర్శిస్తోంది. దళిత కుటుంబంలో జన్మించిన ఖర్గే కాంగ్రెస్‌కు అధ్యక్షుడు కావడాన్ని బిజెపి నేతలు జీర్ణించుకోలేకపోతున్నారని సూర్జేవాలా అన్నారు. నిరాశ, నిస్పృహలో ఉన్న బిజెపి ప్రమాదకరమైన ఆలోచనలు చేస్తోందని సూర్జేవాలా ఆరోపించారు.

### దర్యాప్తు జరిపిస్తాం : సిఎం బొమ్మై

### అది నకిలీది : బిజెపి అభ్యర్థి మణికంఠ రాథోడ్



కాంగ్రెస్ ఆరోపణలపై బసవరాజ్ బొమ్మై స్పందించారు.ఖర్గే కుటుంబాన్ని హత్యగావించాలన్న ఆడియోపై దర్యాప్తు జరిపిస్తామని బొమ్మై అన్నారు. ఆ ఆడియో అసలైనదో, కాదో తేలుస్తామని బొమ్మై అన్నారు. తనపై వచ్చిన ఆరోపణలపై రాథోడ్ కూడా స్పం దించారు. అది నకిలీ ఆడియో అని ఆయన అన్నారు. ఓటమిభయంతోనే కాంగ్రెస్ తనపై దుష్ప్రచారం సాగిస్తోందని రాథోడ్ విమర్శించారు.ఖర్గే కుటుంబాన్ని హతమార్చే ఉద్దేశం తనకు లేదన్నారు. ఈ ఎన్నికల్లో తాను గెలిచి తీరుతానని రాథోడ్ ధీమా వ్యక్తం చేశారు.

# బ్రిటన్ రాజదంపతులకు దుస్తులు డిజైన్‌చేసిన బెంగాల్ యువతి



**కోల్‌కత్తా, మే 6:** పశ్చిమబెంగాల్‌లోని హుగ్లీ జిల్లాకు చెందిన ఒక గ్రామీణ యువతి బ్రిటిష్‌రాణి కేమిలాకు నూతన డ్రెస్‌ను డిజైన్‌చేసి పంపించింది. అలాగే కింగ్‌ఛార్లెస్ త్రీకి సైతం అద్భుతమైన సూట్‌ను రాయల్‌కుటుంబానికి డిజైన్‌చేసింది. ఇందుకోసం ఆమెను రాజదంపతులు తమ పట్టాభిషేక మహోత్సవానికి రావాల్సిందిగా ఆహ్వానించారు. 29 ఏళ్ల ప్రనియాంక మాల్లిక్ ఫ్యాషన్‌డిజైనర్‌గా కొనసాగుతోంది. కింగ్‌ఛార్లెస్, రాణి కేమిల్లాకు కేవలం పట్టాభిషేక సమయంలో ధరించేందుకు వీలుగా కొత్త దుస్తులను డిజైన్‌చేసి పంపించింది. రాజదంపతులు తాను పంపించిన దుస్తుల డిజైన్లకు ఎంతో ముచ్చటపడ్డారని, తనను ప్రశంసిస్తూ లేఖలు పంపించారని ఆమె సంతోషంతో చెప్పింది. ఒకటి ఇమెయిల్ మరోటి లేఖ బకింగ్‌హామ్ పేలస్‌నుంచి వచ్చిందంటే సామాన్య విషయం కాదని ఆమె వెల్లడించింది. సింగూర్ రైల్వేస్టేషన్‌కు 12 కిలోమీటర్లదూరంలోని బదినాన్‌గ్రామం మాలిక్ స్వస్థలం. పట్టాభిషేక వేడుకలకు హాజరయ్యేందుకు తనకు ఆహ్వానం అందినప్పటికీ ఆరోగ్యకారణాల రీత్యా తాను వెళ్లలేకపోతున్నట్లు ఆమె తెలిపింది. తన వైద్యులు తనను బయటి పర్యటనలకువెళ్లవద్దన సూచించారన్నారు. అయితే కోల్‌కత్తాలో బ్రిటిష్ డిప్యూటీ హైకమిషన్ ఏర్పాటు చేసే వేడుకలకు తాను హాజరవుతున్నట్లు వెల్లడించింది. మాల్లిక్ 2019లో ఇటలీలో జరిగిన ఫ్యాషన్ మారథాన్ డిజైనింగ్‌పోటీల్లో విజేతగా నిలిచింది. మిలన్‌లో 2020లో నిర్వహించిన పోటీల్లో స్టైలిస్ట్ ఆఫ్‌ది ఇయర్‌గా ఎంపికయింది. భారత్‌లోగత ఏడాది రియల్‌సూపర్‌వుమన్ అవార్డును సాధించింది. బ్రిటన్ ప్రభుత్వ వెబ్‌సైట్‌లో కూడా ఆమె దుస్తుల డిజైన్లుప్రదర్శిస్తారని మాల్లిక్ తెలిపింది.

# కారులో వెంబడించి దొంగలను పట్టుకున్న బిజెపి ఎంపి

**పాట్నా, మే6:** ఔరంగాబాద్ బిజెపి ఎంపి సుశీల్‌కుమార్ సింగ్ కారులో వెంబడించి దొంగలను పట్టుకున్నారు. ఈ ఘటన బరున్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. సుశీల్‌కుమార్ సింగ్ కారులో వెళుతున్న సమయంలో ఓ మహిళ మెడలోని బంగారు గొలుసును లాక్కొని పారిపోతున్నారు. ఇది గమనించిన ఎంపి దొంగలను వెంబడించాడు. మధుపుర్ అనే గ్రామం దగ్గరకు రాగానే దొంగలు ప్రయాణిస్తున్న బైక్ బురదలో కూరుకుపోయి కిందపడ్డారు. వెనుక నుండి వెంబడిస్తున్న ఎంపి కారును గమనించిన దొంగలు పొలాల వైపు పరుగెత్తారు. వెంటనే దొంగలను వెంబడించాలని తన సెక్యూరిటీ సిబ్బందికి ఎంపి సూచించారు.దాంతో వారు దొంగలను వెంబడించి పట్టుకున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్నారు. నిందితులు టీంకు కుమార్, ఆనంద్‌కుమార్, ఠాకూర్‌లను పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. నిందితుల్లో ఒకరి నుండి తుపాకీతో పాటు లైవ్ కాట్రిడ్జ్‌లు, మొబైల్‌ఫోన్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. దొంగలను వెంబడించి పట్టుకున్న ఎంపిని పలువురు అభినందించారు. ఒక దశలో ఎంపి ప్రయాణిస్తున్న కారు దొంగల వద్దకు రాగానే ఓ వ్యక్తి తన దగ్గర ఉన్న గన్‌ను తీసి ఎంపిని చంపేస్తానని బెదిరించాడు. అయినా ఎంపి వారిని పట్టుకోవాలని సెక్యూరిటీకి చెప్పారు. నిందితుల వద్ద నుండి గొలుసు స్వాధీనం చేసుకుని మహిళకు అందచేయడంతో ఆమె ఎంపికి ధన్యవాదాలు తెలిపారు.

# ప్రపంచదేశాల్లో 69 కోట్లకు చేరువగా వైరస్ కేసులు

## 69 లక్షలకు చేరుతున్న కరోనా మరణాలు

**జెనీవా, మే 6:** ప్రపంచదేశాల్లోకరోనా కేసులు పెరుగుతున్నాయి. రోజురోజుకూ చిన్నదేశాలు, ద్వీపకల్పదేశాల్లో ఆందోళన పెరుగుతోంది. కరోనా మూల వేరియంట్ ఒమిక్రాన్ ఉపవేరియంట్లు మరింతగా రావడం, ఇన్‌ఫ్లుయేంజాకేసులు పెరుగుతుండటంతోప్రపంచదేశాల్లో వైరస్ ఆందోళన మరింతపెరిగింది. ప్రపంచవ్యాప్తంగా శనివారం నాటికి మొత్తం 68.77 కోట్లమందికికరోనాసోకి వారిలో 68.71 లక్షలమందిచనిపోయారు. మరో 39,214 మందిపరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 66.02 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.06 కోట్లమంది వరకూ ఇప్పటికీ వైరస్‌తోపోరాటంచేస్తున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.90 కోట్లమందికికరోనాసోకి వారిలో 20.54 లక్షలమందిచనిపోయారు. మరో 6365 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.48 కోట్లకుపైగా నమోదుకాగా మరో 21.11 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.63 కోట్లకుపైగా కరోనా కేసులునమోదుకాగా మరో 16.30 లక్షలమంది చనిపోయారు. మరో 6397 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 12.21 కోట్లకుపైగా నమోదుకాగా మరో 25.82 లక్షలమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే ఉన్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.67 కోట్లకుపైగా కరోనా కేసులునమోదుకాగా వారిలో 15.45 లక్షలమందిచనిపోయారు. మరో 15,685 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 20.06 లక్షలకుపైగానమోదయ్యాయి. ఇవికాకుండామరో 1.45 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాటంచేస్తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.86 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 13.54 లక్షలమంది చనిపోయారు. మరో 10,130 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.64 కోట్లకుపైగా నమోదుకాగా మరో 7,95,301 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.28 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 2,58,735 మందిచనిపోయారు. రికవరీలు 1.21 కోట్లకుపైగా నమోదయ్యాయి. వీరుకాకుండామరో 4,76,876మంది ఇప్పటికీ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతూ వైరస్‌తో సతమతమవుతున్నారు. ఇక 19ద్వీపకల్పదేశాల్లో 1.42 కోట్లకుపైగా కరోనాబాధితులుంటే వారిలో 27,416మంది చని పోయారు. రికవరీలు 1.40కోట్లకుపైగా నమోదుకాగా మరో 1,36,303 మంది ఇప్పటికీ ఆందోళన కరపరిస్థితుల్లోనే ఉన్నట్లు ఆదేశాలు హెల్త్‌బులిటెన్లు ప్రకటించాయి.







## రాజరికాన్ని వ్యతిరేకిస్తూ లండన్‌లో నిరసనలు

**లండన్, మే 6:** లండన్‌లోని వెస్ట్‌మినిస్టర్ అబేలో అంగరంగ వైభవంగా కింగ్ ఛార్లెస్3, కేమిల్లాల పట్టాభిషేకమహోత్సవం వేడుకలు జరుగుతుంటే మరోపక్క లండన్ వీధుల్లో రాజరికాన్ని, రాజరిక కుటుంబాన్ని వ్యతిరేకిస్తూ పెద్ద ఎత్తున నిరసన ప్రదర్శనలు నిర్వహించారు. రాజరికవ్యతిరేక గ్రూప్ రిపబ్లిక్ ఇందుకు సంబంధించి బకింగ్‌హామ్ పేలస్‌నుంచి వెస్ట్‌మినిస్టర్ అబేకు వచ్చే మార్గంలోనే నిరసనలు తెలిపేందుకు ముందుకువచ్చింది. ఇందుకు సంబంధించి ఆరుగురునిర్వాహకులను అరెస్టుచేసి వందలాది ప్లకార్డులను స్వాధీనంచేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. అయితే తమను ఎందుకు అరెస్టుచేసిందికూడా పోలీసులు చెప్పలేదని ఒక రిపబ్లిక్‌కార్యకర్త లండన్‌లోని ట్రఫాల్గర్‌స్క్వేర్‌వద్ద తెలిపాడు. రిపబ్లిక్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ గ్రాహమ్ స్మిత్ కూడా అరెస్టుచేసిన ఆరుగురిలో ఒకరు. ఆయన మాకు రాజు కాదని చెపుతున్న ప్లాకార్డులు ధరించి ఉన్నందుకే వీరిని అరెస్టులు చేసినట్లు వెల్లడించారు. కొందరు కార్యకర్తలు గ్రాహమ్ స్మిత్‌ను విడుదలచేయాలంటూ నినాదాలుచేస్తే మరికొందరు గాడ్‌సేవ్‌కింగ్ అంటూ బ్రిటన్ జాతీయ పతాకాలను ఎగురవేసారు. పట్టాభిషేక వేడుకల సందర్భంగా బ్రిటన్‌ప్రభుత్వం పోలీసులకు కొత్త అధికారాలను దఖలుపరిచింది. శాంతిభద్రతలకు విఘాతం కలుగకుండా ఎవరినైనా ముందస్తుగా అరెస్టులుచేసే అధికారాలు దఖలుపడ్డాయి. గతవారంలోనే శిలాజ ఇందనాలకు నిరసనగా నిరసనలు వెల్లువెత్తడంతో కఠిన చట్టాలను నిబంధనలను అమలుకు తెచ్చారు. ఎలాంటిముందస్తు అనుమతులు లేకుండా నిరసనలకు దిగిన వారికి కఠిన కారాగారశిక్షకూడా ఉంటుందని హక్కుల కార్యకర్తలు చెపుతున్నారు. శాంతియుత పరిస్థితికి విఘాతం కలిగించారని కేవలం ఏడుగురిని మాత్రమే అరెస్టు చేసామని, వేడుకలు పూర్తి అయిన తర్వాత వారిని నిబంధనలను అనుసరించి విడుదల చేస్తామని ప్రకటించారు.




### రెజ్లింగ్ సమాఖ్యచీఫ్‌పై విచారణ జాప్యం

## బ్రిజ్ భూషణ్ అరెస్టుపై పోలీసుల తాత్సారం

**న్యూఢిల్లీ,మే 6:** మహిళా రెజ్లర్లను లైంగిక వేధింపులకు గురిచేస్తున్నారన్న ఆరోపణలు ఎదుర్కొంటున్న రెజ్లింగ్‌సమాఖ్యచీఫ్ బ్రిజ్‌భూషణ్‌శరణ్‌సింగ్‌ను ఢిల్లీపోలీసులు ఇప్పటికీ విచారణ ప్రారంభించలేదు. రెండు ఎఫ్‌ఐఆర్‌లు ఆయనపై నమోదుచేసినా వాటిపై దర్యాప్తును మాత్రం ఇప్పటికీ ప్రారంభించలేదు. పోక్సోచట్టంతోపాటు లైంగిక నేరాల కేసులు కూడా నమోదుచేసారు. 14రోజులక్రితం ఎఫ్‌ఐఆర్‌లు నమోదుచేసినా ఇప్పటికా సింగ్‌కు పోలీసులు సమన్లు జారీచేయలేకపోతున్నారు. ఏడుగురు రెజ్లర్లనుంచి వాంగ్మూలాలను సేకరించామని, ఇకపై సింగ్‌కు సమన్లు జారీచేయాల్సి ఉందని పోలీస్ అధికారులు చెపుతున్నారు. ఐపిసి 354 సెక్షన్‌కింద ఒక మహిళను లైంగిక చర్యలకు రావాలిన ఒత్తిడిచేసిన నేరం కింద నమోదయచేసారు. 354 ఎ కింద లైంగిక వేధింపులు, 354డి పదేపదే వెంటపడటం వంటి అభియోగాలునమోదుచేసారు. అలాగే పోక్సో చట్టం సెక్షన్‌పదికిందకూడా కేసులునమోదయ్యాయి. రెజ్లింగ్ సమాఖ్యచీఫ్‌పై నాన్‌బెయిలబుల్‌కేసులునమోదయినందున ముందు ఆయన్ను అరెస్టుచేసి దర్యాప్తుచేయాలన్న డిమాండ్‌కూడా వస్తోంది ఆరోపణలు రుజువైతే చీఫ్‌కు ఏడేళ్లపాటు కారాగారశిక్ష పడుతుందని న్యాయనిపుణులుచెపుతున్నారు. అరెస్టుచేయడం అనేది పూర్తిగా పోలీసుల నిర్ణయంపై ఆధారపడి ఉంటుందని, తీవ్రస్థాయి నేరాల్లో సహజంగానే ముందు అరెస్టుచేస్తారని, పోక్సోచట్టంకింద కేసులన్నింటినీ నాన్‌బెయిలబుల్‌కేసులుగా పరిగణిస్తారని, దర్యాప్తు అవసరమైన పక్షంలో అరెస్టు లేదా అదుపులోకి తీసుకుని విచారణచేయడం సహజంగా జరగాలని సుప్రీంకోర్టు న్యాయవాది వినీత్‌జిందాల్ తెలిపారు. అరెస్టులో జాప్యం జరుగుతున్నదంటే దర్యాప్తు పూర్తికాకపోవడమేనని చెపుతున్నారు. ముందు నలుగురు బాలికల స్టేట్‌మెంట్లను మేజిస్ట్రేట్ సమక్షంలో నమోదుచేయాలి. ఇప్పటికీ అది జరగలేదని రెజ్లర్లు ఆరోపిస్తున్నారు.

## ఉక్రెయిన్ అధ్యక్ష భవనంపై డ్రోన్ సంచారం, కూల్చేసిన సైన్యం



**కీవ్, మే 6:** రష్యా ప్రెసిడెంట్ వ్లాదిమిర్ పుతిన్ నివాసంపై ఇటీవల డ్రోన్ దాడి కలకలం సృష్టించిన విషయం తెలిసిందే. ఈ దాడి ఉక్రెయిన్ చేసిందేనని రష్యా అధికారులు ఆరోపించగా తమకు సంబంధం లేదని ఉక్రెయిన్ ప్రెసిడెంట్ జెలెన్‌స్కీ వివరించారు.తాజాగా ఉక్రెయిన్ రాజధాని కీవ్‌లో ఓ డ్రోన్ కలకలం రేపింది. ప్రెసిడెంట్ జెలెన్‌స్కీ కార్యాలయంపైన డ్రోన్ ఎగరడంతో సైన్యం అప్రమత్తమైంది. ఎయిర్‌ఫోర్స్ సిబ్బంది ఆ డ్రోన్‌ను కూల్చేశారు. జెలెన్‌స్కీ ఆఫీసుకు దగ్గర్లో ఉండగా గాలిలోనే డ్రోన్‌ను పేల్చేశారు. తమ శత్రువులే ఈ డ్రోన్‌ను ప్రయోగించారని ఉక్రెయిన్ ప్రెసిడెన్షియల్ చీఫ్ ఆఫ్ స్టాఫ్ అండ్రేయ్ యెర్మాక్ ఆరోపించారు. డ్రోన్‌ను గాలిలో ఉండగానే కూల్చేశామని ప్రకటించారు. ఆతర్వాత కూల్చేసిన ఆ డ్రోన్ తమదేనని యెర్మాక్ వివరించారు. సైన్యానికి చెందిన ఆ డ్రోన్ రోటీన్ చెకప్‌లో భాగంగా గాల్లోకిఎగిరిందని చెప్పారు. అయితే కాసేపటికి అదుపుతప్పడంతో ముం దు జాగ్రత్త చర్యగా దానిని కూల్చేసినట్లు పేర్కొన్నారు. కీవ్‌లో జరిగిన ఈ ఘటనకు సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్‌మీడియాలో వైరల్‌గా మారింది. గాల్లో ఎగురుతున్న డ్రోన్‌ను గుర్తించిన సైన్యం అది అధ్యక్షుడి ఆఫీసుకు దగ్గరల్లోకి వస్తుండగా మిసైల్ తో కూల్చేసింది.డ్రోన్‌ను తాకిన మిసైల్‌గాలిలోనే పేలిపోవడం కనిపించింది.

## గోవా ఎయిర్‌పోర్టులో పట్టుబడిన డ్రగ్స్

**పనామా, మే 6:** గోవా అంతర్జాతీయ విమానాశ్రయంలో భారీగా డ్రగ్స్ పట్టుబడ్డాయి. రూ.17 కోట్ల విలువ చేసే 1.1 కేజీల కొకైన్, 5970 నైట్రాజెపం టాబ్లెట్స్‌ను నార్కోటిక్స్ అధికారులు సీజ్ చేశారు. ఢిల్లీ నుండి గోవా చేరుకున్న ఇద్దరు నైజీరియన్స్‌తో పాటు మరో ముగ్గురిని అరెస్ట్ చేశారు. డ్రగ్స్ రిసీవ్ చేసుకోవడానికి ఇద్దరు నైజీరియన్స్ ఢిల్లీ నుంచి గోవాకు వస్తున్నట్లు నార్కో టిక్స్ అధికారులకు సమాచారం అందడంతో గోవా ఎయిర్‌పోర్టులో మాటు వేశారు. డ్రగ్స్‌ను నైజీరియన్స్‌కు అందచేస్తుండగా రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. నిందితులపై ఎన్‌డిపిఎస్ యాక్ట్ కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఎయిర్‌పోర్టులో డ్రగ్స్ పట్టుబడడంతో అధికారులు అలర్ట్ అయ్యారు. ప్రయాణికులను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. అనుమానితులను అదుపులోకి తీసుకుని ప్రశ్నిస్తున్నారు. ఢిల్లీ అంతర్జాతీయ విమానాశ్రయంలో కస్టమ్స్ అధికారులు భారీగా బంగారం పట్టుకున్నారు. రూ.1.25 కోట్ల విలువ చేసే 2.4 కేజీల బంగారం సీజ్ చేశారు. ఈ కేసులో ఇద్దరు దుబాయ్ ప్రయాణికులను అరెస్ట్ చేశారు. బంగారాన్ని పేస్టుగా మార్చి లగేజ్ బ్యాగ్‌లో దాచి తరలించేందుకు ప్రయత్నాలు చేశారు. ఎయిర్‌పోర్టులో తనిఖీలు జరుగుతుండగా కస్టమ్స్ అధికారులకు నిందితులు అడ్డంగా దొరికిపోయారు. అలాగే ఢిల్లీ ఎయిర్‌పోర్టులో ఫేక్ పాస్‌పోర్టుతో కెనడా వెళ్లేందుకు ఫేక్ పాస్‌పోర్టుతో ప్రయాణికులు సిఐఎస్‌ఎఫ్ భద్రతా దళాల తనిఖీలో పట్టుబట్టారు. ముగ్గురిని అదుపులోకి తీసుకున్న ఇమ్మిగ్రేషన్ అధికారులకు అప్ప గించారు. ఫేక్ పాస్‌పోర్టుల వ్యవహారంపై అధికారులు దర్యాప్తు చేపడుతున్నారు. ప్రయాణికుల లగేజీని కస్టమ్స్ అధికారులు

# రాజీవ్‌నగర్ అక్రమాలపై సమగ్ర విచారణ జరపాలి

## - బిజెపి రాష్ట్ర మీడియా ప్రతినిధి కోలా ఆనంద్

**శ్రీకాళహస్తి, మే 6 ప్రభాతవార్త** కంద్రప్రభుత్వం రాష్ట్రంలో జరుగుతున్న అవినీతి, అవకతవకలు, ఆక్రమణలు, అరాచకాలపై ఆయా ప్రాంతాల్లోని పోలీస్‌స్టేషన్‌లో ఛార్జిషీటు దాఖలు చేయమని బిజెపి కార్యకర్తలకు నాయకులుకు ఆదేశించింది. ఈనేపధ్యంలో శనివారం రాష్ట్ర బిజెపి మీడియా ప్రతినిధి, శ్రీకాళహస్తి నియోజకవర్గ ఇన్‌ఛార్జి కోలా.ఆనంద్ సారథ్యంలో రాజీవ్‌నగర్‌లో చోటుచేసుకున్న పట్టాల వివాదాలపై స్పందించారు. ఈ అక్రమాలు అరాచకాలపై



పోలీసులకు పట్టుబడిన అల్లూరయ్య కొందరి పేర్లు బహిర్గతం చేశారని వారిని వెంటనే అరెస్టుచేసి వాస్తవాలను కాపాడాలని ఆయన డిమాండ్ చేశారు. పక్కాగా ఆదారాలు దొరికినా పోలీసులు ఎందుకు మీనమేషాలు లెక్కిస్తున్నారని తెలిపారు. ఏళ్ళ తరబడి ఈప్రాంతంలో విఆర్ఓ బాలమురళీకృష్ణ చక్రం తిప్పుతూ అధికారపార్టీకి వాటాలు అందిస్తున్నారని అందుకే అతన్ని ఏళ్ళ తరబడి ఇక్కడే ఉంచారని ధ్వజమెత్తారు. నిరుపేదలకోసం ప్రభుత్వం అందించిన ప్లాట్లను కొందరు అధికారపార్టీ ముసుగులో విచ్చలవిడిగా విక్రయిస్తున్నారని వీటిపై సమగ్ర విచారణ జరపాల్సిన అధికారులు మీనమేషాలు లెక్కించుకోవడం దారుణమన్నారు. ప్రభుత్వం పేదలకు ఇంటి స్థలాలు ఇస్తే అవి అధికార పార్టీ నాయకుని అనుచరులకు వరంగా మారిందని ధ్వజమెత్తారు. రాజీవ్‌నగర్‌లో జరుగుతున్న అవినీతి అక్రమాలు, దొంగపట్టాలపై పోలీసులు సమగ్ర విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. రాజీవ్‌నగర్ కాలనీలో 2006-2007లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వంలో సిఎంగా ఉన్న దివంగతనేత వైఎస్ఆర్ భూమిపూజ చేశారని తర్వాత నుంచి ఇప్పటి వరకు రాజీవ్‌నగర్ కాలనీ దోపిడీ హబ్‌గా తయారైందనానరు. మున్సిపల్‌శాఖలో ఓ చిరుద్యోగి అల్లూరయ్య అవినీతి ఎందుకు కనిపెట్టలేకపోయారో తెలియజేయాలన్నారు. ప్రతి గృహంలో అవినీతాఇ, ఒక్కొక్క ప్లాటు ధర రూ.4 నుంచి రూ.5లక్షలకు అమ్మకాలు సాగిస్తూ అవినీతి కుంభకోణం సాగిస్తున్నారని దుయ్యబట్టారు. రాజీవ్‌నగర్ కాలనీ అక్రమ దందాలో రెవెన్యూ, మున్సిపల్, విద్యుత్‌శాఖ అధికారులు భాగస్వామ్యమే అని స్పష్టం చేశారు. గతం నుంచి ఇప్పటి వరకు రాజీవ్‌నగర్‌లో జరిగిన అక్రమాలపై విచారణ చేపట్టాలన్నారు. పార్టీలపేర్లు చెప్పి కండువాలు కప్పుకుని రాజీవ్‌నగర్, కైలాసగిరి కాలనీల్లో దోచుకుంటున్నారన్నారు. అవినీతిపరులు అధికారంలో ఏపార్టీ ఉంటే ఆపార్టీ కండువాలు కప్పుకుని దోపిడీలు సాగిస్తున్నారన్నారు. దీనిపై కేంద్ర, రాష్ట్ర బిజెపి పార్టీకి పిర్యాదు చేశామన్నారు. వైఎస్ఆర్‌సిపి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రాజీవ్‌నగర్‌లో జరిగిన అవినీతిపై కేంద్రప్రభుత్వానికి పిర్యాదుచేస్తామన్నారు. అల్లూరయ్యపై ఏప సెక్షన్లపై కేసులు పెట్టారో పోలీసులు తెలియజేయాలని అతని వద్ద ఉన్న కలెక్టర్ నుంచి పాత ఆర్డీవో, తహశీల్దార్లు, కమిషనర్లు సీళ్ళు ఉన్నాయని వీటిని ఎందుకు పోలీసులు బహిర్గతం చేయలేదన్నారు. జగనన్న కాలనీలో అల్లూరయ్య ఎవరెవరిపేర్లు చెప్పాడో బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. అధికారపార్టీ కూడా అక్రమాలపై బహిర్గతంగా విచారణ చేపట్టాలని పోలీసులు ఆదేశించారు.

దేశంలోనే జగనన్న కాలనీల్లో పెద్ద దోపిడీ..

దేశంలోనే జగనన్న కాలనీల్లో అతిపెద్ద దోపిడీ జరుగుతోందని బిజెపి రాష్ట్ర మీడియా ప్రతినిధి కోలా.ఆనంద్‌కుమార్ తెలిపారు. రూ.1.50లక్షలువిలువచేసే ప్రభుత్వ భూములను ప్రభుత్వం రూ.18లక్షలుకు కొనుగోలు చేసి ఎవరెవరికి వాట ఇచ్చిందో లబ్దిదారులకు ఎంత ఇచ్చిందో తెలియజేయాలని డిమాండ్ చేశారు. నిరుపేదలు నిర్మించుకుంటున్న గృహాలకు రూ.1.80లక్షలు సబ్సిడీ కేంద్రం ఇస్తోందని, దీన్ని రాష్ట్రం వచ్చినట్లు ప్రగల్బాలు పలుకుతోందన్నారు. రాష్ట్రంలో పోలీసుల వ్యవస్థపూర్తిగా నిర్వీర్యం అయిపోయిందని అసలు పోలీసు వ్యవస్థ రాష్ట్రంలో ఉందా అని ప్రశ్నించారు.

రాజీవ్‌నగర్‌లో అవినీతి అక్రమాలపై పోలీసులు సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేశారు. సమావేశంలో ఆయనతో పాటు బిజెపి నాయకులు గరికపాటిరమేష్‌బాబు, మేళాగారంసుబ్రమణ్యంరెడ్డి పలువురు బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ ఒక వ్యక్తి, శక్తి, వ్యవస్థ కాదు ఒక చరిత్ర

## ఎన్టీఆర్ శత జయంతి వేడుకల్ని ఘనంగా నిర్వహించాలి

### జిల్లా అధ్యక్షుడు పార్థసారధి



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షుడు పార్థసారధి

**మడకశిర టౌన్, మే 6 ప్రభాతవార్త** సంక్షేమ పథకాలకు ఆది పురుషుడైన ఎన్టీఆర్ జిల్లా స్థాయి శతజయంతి వేడుకల్ని ఘనంగా నిర్వహించాలని సత్యసాయి జిల్లా అధ్యక్షులు పార్థసారధి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. శనివారం శత జయంతి వేడుకల నిర్వహణ ఏర్పాట్లు స్థలాన్ని పరిశీలించడం కోసం జిల్లా అతిరథ నేతలందరూ విచ్చేశారు. ఈ సందర్భంగా యాదవ కళ్యాణ మండపంలో స్థలాన్ని పరిశీలించారు. అనంతరం కార్యకర్తల సమావేశం నిర్దేశించి పార్థసారధి మాట్లాడుతూ.. యువగళం పాదయాత్ర అన్ని నియోజకవర్గాల్లో జయప్రదం చేయాలని కేవలం రెండు నియోజకవర్గాల్లో యువగళం పాదయాత్ర నిర్వహించలేక పోయామని అందుకోసం మడకశిరలో శత జయంతి వేడుకలు నిర్వహించాలని నిర్ణయించామన్నారు. యువగళం పాదయాత్రతో తెలుగు దేశం పార్టీ కార్యకర్తల్లో నేతల్లో ఉత్సాహం నింపిందన్నారు. ఎన్టీఆర్ కూడు, గూడు, గుడ్డ నినాదంతో సంక్షేమ బాట పట్టించిన యుగ పురుషుడు ఎన్టీఆర్ అని ఆ మహనీయుని జయంతి వేడుకల్ని కని విని ఎరుగని రీతిలో నిర్వహించాలని ఆయన స్థానిక కార్యకర్తలకు పిలుపునిచ్చారు. బీసిలకు రాజకీయ బిక్ష పెట్టింది ఎన్టీఆర్ అని విశదీకరించారు. ప్రశ్నించే తత్వాన్ని, రాజకీయ చైతన్యాన్ని ఇచ్చింది కూడా ఎన్టీఆర్ అని ఆయన పేర్కొన్నారు. మాజీ మంత్రి పరిటాల సునీత మాట్లాడుతూ.. శత జయంతి ఉత్సవాలకు సినీ నటుడు ఎమ్మెల్యే బాలకృష్ణను ఆహ్వానిస్తామని ఆమె తెలిపారు. యువగళ: పాదయాత్ర విజయవంతం చేసిన రీతిలో ఒక పండుగల జయంతి వేడుకల్ని పసుపు మయంగా చేయాలని ఆమె పేర్కొన్నారు. ముఖ్యంగా మహిళలు పురుషులు పసుపు వస్త్రాలను ధరించి వేడుకలకు రావాలని ఆమె పిలుపునిచ్చారు. ఫ్లెక్సీల్లో ఎన్టీఆర్ ఫోటోను పెద్దగా వేయించి ఇతరులఫోటోలు చిన్నగా వేయించి ఎన్టీఆర్‌కు ఘనంగా శతజయంతి వేడుకలు నిర్వహించాలన్నారు. మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి మాట్లాడుతూ.. ఎన్టీఆర్ ఒక వ్యక్తి కాదు ఒక వ్యవస్థ కాదు ఒక చరిత్ర అని ఆయన పేర్కొన్నారు. రాజకీయ చరిత్రనే మార్చి వేసిన ఘనుడు, తెలుగువారి ఆత్మగౌరవాన్ని చాటి చెప్పడానికి రాజకీయ రంగ ప్రవేశం చేసి అన్ని వర్గాల ప్రజల్లో రాజకీయ చైతన్యాన్ని తీసుకువచ్చిన వ్యక్తి ఎ న్టీఆర్ అని ఆయన పేర్కొన్నారు. మాండలిక వ్యవస్థను, స్త్రీల ఆస్థి హక్కును మహిళల కోసం యూనివర్సిటీలను ఏర్పాటు చేసిన మహనీయుడు ఎన్టీఆర్ అన్నారు. అలాంటి మహనీయుని శత జయంతి వేడుకల్ని ప్రతి వ్యక్తి ఘనంగా జరుపుకోవడానికి సమయత్తం కావాలన్నారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు మడకశిర సమన్వయకర్త గుండుమల తిప్పేస్వామి మాట్లాడుతూ.. ఎన్టీఆర్ శత జయంతి వేడుకల్ని ఈ ప్రాంతంలో నిర్వహించడం ఈ ప్రాంత ప్రజల అదృష్టంగా భావిస్తామని ఆయన పేర్కొన్నారు. ఎంతో మందికి వెలుగు నింపిన ఆ మహనీయుని చరిత్రను పెద్ద ఎత్తున నిర్వహించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని కార్యకర్తలకు ఆయన పిలుపునిచ్చారు. వేలాదిగా తరలివచ్చి ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈ శత జయంతి వేడుకల్ని మడకశిర ప్రాంతంలో నిర్వహించడానికి సహకరించిన పరిటాల సునీత, పల్లె రఘునాథరెడ్డి, పార్థసారధిలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి రాధాకృష్ణ, ఎస్సీ సెల్ అధ్యక్షులు మంజునాథ్, మైనార్టీ సెల్ అధ్యక్షులు భక్తర్ పట్టణ కన్వీనర్ మనోహర్, మండల కన్వీనర్ లక్ష్మి నారాయణ, మాజీ జడ్పిటిసి నరసింహమూర్తి, కుమారస్వామి, బెగార్లపల్లి రవి, రవీంద్రరెడ్డి, నరసింహమూర్తి, శివ, రుద్రప్ప, తెలుగు యువత నాయకుడు తిమ్మరాజు, కౌన్సిలర్లు ఉమాశంకర్, శ్రీనివాసులు, ప్రభావతి శీనప్ప, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# హైకోర్టు జైలు శిక్షను విధిస్తూ ఇచ్చిన తీర్పును

## పునఃసమీక్షించాలన్న అధికారులు

**విజయవాడ,మే6,ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీ హైకోర్టు ఆదేశాల మేరకు జైలు శిక్షపడిన పలువురు అయిదుగురు ఉన్నతాధికారులు తీర్పును పునఃసమీక్షించాలని అదే కోర్టును అభ్యర్ధించనున్నారు. తమకు వేసిన శిక్ష విషయంలో వెసులుబాటు కల్పించాలని వారు హైకోర్టుకు విజ్ఞప్తి చేయనున్నారు. ఇందుకు సంబంధించి కీలక సమాచారం ప్రచారంలోకి వచ్చింది. ఏపీకి చెందిన పలువురు ఉన్నతాధికారులపై కోర్టు దిక్కరణ విచారణ జరుగుతుంది, ఆర్టీసీలో ఫీల్డ్‌మన్లను క్రమబద్ధీకరించాలని గతంలో హైకోర్టు ఆదేశాలు ఇచ్చింది. అయితే ఈ ఆదేశాలను అమలు చేయకపోవడంతో హైకోర్టు తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. ఐదుగురు అధికారులకు జైలు శిక్ష విధిస్తూ ఏపీ హైకోర్టు ఈ నెల 2వ తేదిన ఆదేశాలు వెలువరించింది. రాష్ట్ర రవాణా శాఖ ముఖ్య కార్యదర్శి ఎం తిరుమల కృష్ణబాబుకు నెల రోజుల జైలు శిక్షను విధించింది, ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమలరావుతో పాటు మరో ముగ్గురు ఉన్నతాధికారులకు కూడా నెల రోజుల జైలు శిక్ష విధించింది. ఈ ఐదుగురు అధికారులకు రూ.1000 చొప్పున జరిమానా కూడా విధించింది. ఈ నెల 16 లోపు రిజిస్ట్రార్ జనరల్ వద్ద లొంగిపోవాలని సదరు అధికారులను ఆదేశించింది. హైకోర్టు ఆదేశాలను ప్రభుత్వం పట్టించుకోలేదంటూ ఫీల్డ్‌మను కోర్టు ధిక్కరణ పిటిషన్ దాఖలు చేసారు. ఈ పరిణామాల నడుమ హైకోర్టు జైలు శిక్ష, జరిమానా విధించిన అధికారులు తమ తీర్పును పునఃసమీక్షించాలని తిరిగి హైకోర్టును తిరిగి ఆశ్రయించనున్నట్లు సమాచారం.

# ఎపిలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటి ఏర్పాటుకు మార్గం సుగమం

**విజయవాడ,మే6,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సార్వత్రిక (ఓపెన్ యూనివర్ ్సిటి) విశ్వవిద్యాలయం స్థాపనకు మార్గం సుగమం అయింది. ఇప్పటి వరకు ఉమ్మడి రాష్ట్రంలో ఉన్న డాక్టర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్ ్సిటి ప్రధాన కేంద్రం హైదారాబాద్‌లోనే ఉంది. దీనికి సంబంధించి దశల వారిగా చర్చలు జరుగుతూ వచ్చాయి. అయినప్పటికి పూర్తి స్థాయిలో కార ్యచరణ ప్రారంభం కాలేదు. ఇప్పుడు ప్రభుత్వం ఈ విశ్వవిద్యాలయాన్ని ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పాటు చేయటానికి ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీ విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయడానికి కావలసిన విధి, విధానాలను అధ్యయనం చేసి ప్రభుత్వానికి నివేదికను సమర్పిస్తుంది. రాష్ట్ర రిజిస్ట్రేషన్లు స్టాంపు డ్యూటీల శాఖ డైరెక్టర్ వి.రామకృష్ణ చైర్మన్‌గా. ఉన్నత విద్యామండల జాయింట్ డైరెక్టర్ టీవీ కృష్ణమూర్తి మెంబర్ కన్వీనర్‌గా. పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ఓఎస్డీ వి.నిరీక్షణ బాబు, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ యూనివర్సిటీ ఓఎస్డీ డాక్టర్ వెలగా జోషి, ఉన్నత విద్యామండలి డిప్యూటీ సెక్రటరీ సభ్యులుగా కమిటీని ప్రభుత్వం నియమించింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విడిపోయి ఎనిమిది సంవత్సరాలు పూర్తయ్యాయి. అయినా ఇంకా విభనంశాలు పూర్తిగా పరిష్కారం కాలేదు. వాటిల్లో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఓపెన్ విశ్వవిద్యాలయం అంశం ఒక్కటిగా ఉంది. రాష్ట్ర విభజన తరువాత ఆంధ్రప్రదేశ్‌లో కొపసాగుతున్న 76 అధ్యయన కేంద్రాలలో 26 మంది రెగ్యూలర్ ఉద్యోగులు, 13 మంది పెన్షనర్లు సహా 456 మంది పార్టు టైం ఉద్ ్యగులు పనిచేస్తున్నారు. 30000లకు పైబడిన డిగ్రీ, పీజీ, డిప్లొమా విద్యార్థులతో సుమారు 11 కోట్లు వార్షిక ఆదాయంతో పాటు, ప్రతి సంవత్సరం జీపిఎస్ వంటి వాటి ద్వారా మరోక 36లక్షల రూపాయలు హైదారాబాద్‌లోని విశ్వవిద్యాలయం వసూలు చేస్తున్నప్పటికి వాటిని ఆంధ్ర ప్రదేశ్‌కి బదిలి చేయకపోవడం వల్ల ఇక్కడి జీతభత్యాలను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమే చెల్లించవలసివస్తుంది.

# ఆంధ్రరత్నభవన్‌లో మోతీలాల్ జయంతి వేడుకలు

**విజయవాడ, ఏప్రియల్ 6, ప్రభాతవార్త** విజయవాడ ఆంధ్రరత్నభవన్‌లో మోతీలాల్ నెహ్రూ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఏపిసిసి హెడ్ క్వార్టర్స్‌లో జరిగిన ఈ జయంతి వేడుకలకు పలువురు సీనియర్ నాయకులు పాల్గొని ఆయనకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. జిల్లా అధ్యక్షురాలు తాంతియా కుమారి, నగర కాంగ్రెస్ అధ్యక్షులు నరహరశెట్టి నరసింహారావు, ఏఐసిసి సభ్యులు మేడా సురేష్, పివై కిరణ్, బైపూడి నాగేశ్వరరావు, పొనుగుపాటి నాంచారయ్య, మీసాలరాజేశ్వరరావు, సతీష్ వేడుకలలో పాల్గొన్నారు.



మోతీలాల్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న గిడుగు రుద్రరాజు

# 2030 నాటికి పేదరిక నిర్మూలన సాధ్యమే

## తూర్పు ప్రాంతం ప్రగతి కీలకం :ఎంపి విజయసాయిరెడ్డి

**విశాఖపట్నం, మే 6, ప్రభాతవార్త :** భారతదేశంలో పేదరికం గత 32 ఏళ్లలో గణనీయంగా తగ్గిపోయింది. 1991 వేసవిలో ప్రభుత్వం ప్రారంభించిన ఆర్థిక సంస్కరణలు దేశంలో సంపద సృష్టికి మాత్రమే గాక దారిద్ర్య నిర్మూలనకు దారితీశాయి. ఇండియాలో 2005-2006 సంవత్సరం 2019-2021 ఏడాది మధ్య దాదాపు 41 కోట్ల 50 లక్షల మంది ప్రజలు పేదరికం నుంచి బయటపడ్డారు. ఇంకా ఈ కాలంలో దారిద్ర్యం 55 శాతం నుంచికేలం 16 శాతానికి తగ్గిపోయిందని కూడా గ్లోబల్ బహువిధ దార్కి్య సూచిక 2022 (ఎంపీఐ) గత అక్టోబర్‌లో వెల్లడించింది. పేదరికాన్ని ఇలా తగిగంచగలిగినా ప్రపంచంలో అత్యధిక పేద ప్రజలు 2020లో (22 కోట్ల 89 లక్షలు) ఇండియాలోనే ఉన్నారని ఐరాస అభివృద్ధి కార్యక్రమం (యూఎన్డీపీ), ఆక్స్‌ఫర్డ్ యూనివర్శిటీ ఆక్స్‌పర్డ్ దారిద్ర్యం, మానవాభివృద్ధి ఇనిషియేటివ్ (ఓపీ) విడుదల చేసిన ఈ ఎంపీఐ నివేదిక తెలిపింది. పై గణాంక వివరాల్లో కోవిడ్ 19 మహమ్మారి ప్రభావం ఎంత ఉందో చెప్పకపోయినప్పటికీ మొత్తం మీద కోవిడ్ రాక ముందున్న 15 ఏళ్లలో ఇండియాలో పేదరికం గణనీయంగా తగ్గిపోవడం ఓ వాస్తవం. 2030 నాటికి ప్రపంచ వ్యాప్తంగా పేదల సంఖ్యను సగానికి తగ్గించాలని 2010లో సమావేశమైన యూఎన్డీపీ, ఓపీ ప్రతినిధులు నిర్ణయించారు. పదిహేనేళ్లలో దాదాపు 42 కోట్ల మంది దారిద్ర్యం నుంచి విముక్తి పొందినా ఇంకా ఇండియాలో దాదాపు 30 కోట్ల మంది పేదలు ఉంటారని అంచనా. వారలో 90 శాతం (20.5 కోట్లు) గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్నారు. రోజుకు సగటున 1.9 డాలర్ల ఆదాయతో ఆరోగ్యంగా జీవించే వ్యక్తిని దారిద్ర్యం నుంచి బయటపడిన మనిషిగా పరిగణిస్తారు.



కేవలం ఆర్థిక పరిస్థితి మాత్రమే గాక చదువు ఆరోగ్యం వంటి అంశాలను కూడా కలిపి ప్రజలు పేదలా, కాదా అని నిర్ణారించే పద్ధతి ఇప్పుడు అమలులోకి వచ్చింది. తూర్పు రాష్ట్రాల్లో పేదరికం నిర్మూలించడమే ప్రధాన లక్ష్యం కావాలట దేశంలోని తూర్పు ప్రాంతం వైరుధ్యాల పుట్ట. అత్యంత సంపన్న ప్రకృతి వనరులున్న ఈ తూర్పు రాష్ట్రాల్లో ప్రజలు పేదరికంలో మగ్గుతున్నారు. దేశ ఆర్థిక వ్యవస్థకు అత్యంత కీలకమైన లోహాలు, ఖనిజాలు అందించే గనులు ఇతర వనరులున్న ఈ ప్రాంతం ప్రగతిపథంలో నడవాలంటే కేవలం కేంద్ర ప్రభుత్వం చొరవ, ప్రోత్సాహకాలు సరిపోవు. ఈ ప్రాంతాల్లో పరిశ్రమల స్థాపనకు లేదా దారిద్ర్యం చెప్పుకోదగ్గ స్థాయిలో తగ్గించడానికి రాష్ట్ర స్థాయిలో చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ఆర్థిక వేత్తలు సూచిస్తున్నారు. ఇక్కడ తూర్పు ప్రాంతం అంటే బీహార్, ఝార్ఖండ్, ఒడిశా, చత్తీస్‌ఘడ్, పశ్చిమబెంగాల్ రాష్ట్రాలు అటవీ ప్రాంతాలు ఆదివాసీలు గనులు ఉన్న ఈ రాష్ట్రాల ప్రజలు ఇప్పటికీ ఇతర ప్రాంతాలకు ఉపాధి కోసం వలసపోతున్నారు. సహజ వనరులున్న సొంత రాష్ట్రాల్లో పనులు లేక ఇతర రాష్ట్రాలకు పోయి ప్రమాదకర ఉద్యోగాలు సైతం వారు చేస్తున్నారు. నీటి ఆయోగ్ బహువిధ పేదరిక సూచిక (ఎంపీఐ) ప్రకారం భీహార్‌లో 51.91 శాతం, ఝార్ఖండ్‌లో 42.16 శాతం ప్రజలు దారిద్ర్యంలో మగ్గుతున్నారు. ఈ ఐదు తూర్పు రాష్ట్రాల్లోని సహజ వనరుల ఆధారంగా అక్కడ పరిశ్రమల అభివృద్ధికి, వ్యవసాయంలో గణనీయ స్థాయిలో దిగుబడులు సాధించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మున్నెన్నడూ కనీవినీ ఎరగని రీతిలో చొరవ తీసుకోవాల్సి ఉంటుందని ఆర్థిక వేత్తలు చెబుతున్నారు. అత్యంత విలువైన గనులున్న ఝార్ఖండ్, అటవీ ప్రాంతాలున్న చత్తీస్‌ఘడ్, గతంలో పారిశ్రామికంగా ఓ వెలుగు వెలిగిన పశ్చిమబెంగాల్ ప్రాంతాల్లో పేదరికం పూర్తిగా నిర్మూలించి అభివృద్ధి మార్గంలో నడిపించడానికి ఇప్పటికే ప్రయత్నాలు మొదలయ్యాయి.

# ప్రొద్దుటూరు పట్టణాన్ని ప్రధాన నగరంగా తీర్చిదిద్దుతాం

## రాష్ట్ర మున్సిపల్ పట్టణాభివృద్ధి మంత్రి ఆదిమూలపు సురేష్

**ప్రొద్దుటూరు, మే 6 ప్రభాతవార్త :** ప్రొద్దుటూరు పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరిచి రాష్ట్రంలోనే ప్రధాన నగరంగా తీర్చి దిద్దుతామని రాష్ట్ర మున్సిపల్ పట్టణాభివృద్ధి శాఖా మంత్రి ఆదిమూలపు సురేష్ పేర్కొన్నారు. శనివారం ప్రొద్దుటూరు మున్సిపాల్టి పరిధిలో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు కడప ఎంపి అవినాష్ రెడ్డి, జెడ్పి ఛైర్మెన్ ఆకేపాటి అమర్నాధ్ రెడ్డి, ఎమ్మెల్యేలు రాచమల్లు శివప్రసాద్ రెడ్డి, రఘురాంరెడ్డిలతో కలసి ప్రారంభించారు. ప్రొద్దుటూరు టూ టౌన్ బైపాస్ రోడ్డులోని థర్డ్ కాలనీలో రూ. 76.10 లక్షలతో నిర్మించిన పార్క్‌ను ప్రారంభోత్సవం చేశారు. అనంతరం పట్టణంలోని శివాలయం ఎదురుగా రూ.53 కోట్లతో నిర్మిస్తున్న నూతన కూరగాయల మార్కెట్ పనులను పరిశీలించారు. శ్రీరాముల పేటలో కోటి రూపాయలతో నిర్మిస్తున్న అర్బన్ హెల్త్ సెంటర్‌ను రామేశ్వరం వద్ద రూ.120 కోట్లతో నిర్మిస్తున్న అమృత్ పథకం కింద నిర్మించిన నీటి శుద్ధి కేంద్రం పనులను పరిశీలించారు. మున్సిపల్ ఆఫీస్ వద్ద రూ.3.50 కోట్లతో చేపట్టిన గాంధీ పార్కు అభివృద్ధి పనులను మ ంత్రి పరిశీలించారు. మున్సిపల్ అధికారులు నాయకులు నిర్మాణ పనుల పురోగతిని మంత్రికి వివరించారు. అలాగే రూ.3.25 కోట్లతో చేపట్టనున్న గవిని సర్కిల్ నుండి ఎర్రగుంట్ల బైపాస్ రోడ్డు వరకు ఇరువైపులా రోడ్డు విస్తరణ, రోడ్డుకు ఇరువైపులా కాల్వల నిర్మాణం సెంట్రల్ డివైడర్, సెంట్రల్ లైటింగ్ పనులను వారు ప్రారంభించారు. అనంతరం మున్సిపల్ పార్కు వద్ద మీడియా సమావేశంలో మంత్రి మాట్లాడుతూ రాష్ట్రాన్ని అన్ని విధాల అభివృద్ధి చేయడమే ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్‌మోహన్ రెడ్డి లక్ష్యమన్నారు. ఆధునాతన వసతులతో రాయలసీమలోనే అతిపెద్ద వ్యవసాయ మార్కెట్‌గా రూపుదిద్దుకుంటున్న ప్రొద్దుటూరు సమీకృత మున్సిపల్ కూరగాయల మార్కెట్ రాయలసీమకే తలమానికం కానున్నదన్నారు. ట

# రాష్ట్రంలోని రైల్వే పాఠశాలలో 77.63 శాతం ఉత్తీర్ణత

**గుంతకల్లు రైల్వే, మే 6 ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్‌లో రైల్వే శాఖ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న ఏకైక ఉన్నత పాఠశాలలో 2022-23 విద్యా సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన పదవ తరగతి వార్షిక పరీక్షల్లో 77.63 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. రాష్ట్రంలో గుంతకల్లు రైల్వే డివిజన్ కేంద్రం లోని దక్షిణ మధ్య రైల్వే ఉన్నత పాఠశాలలో మొత్తం 76 మంది విద్యార్థులు 10వ తరగతి పరీక్షలకు హాజరు కాగా, వీరిలో మదటి శ్రేణిలో 34 మంది విద్యార్థులు, ద్వితీయ శ్రేణిలో-21 మంది, తృతీయ శ్రేణిలో నలుగురు చొప్పున మొత్తం 59(77.63శాతం) మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. కాగా కేశెట్టి రీతిక అనే విద్యార్థిని 600ల మార్కులకుగాను అత్యధికంగా 553 మార్కులు సాధించి రాష్ట్రంలోని రైల్వే పాఠశాలకే టాపర్‌గా నిలవగా, 526 మార్కులు సాధించిన కె.ఉదయ్‌కుమార్ ద్వితీయ స్థానంలోను, 516 మార్కులతో తృతీయ స్థానంలో నిలిచారు. పాఠశాలలో 500పైబడి మార్కులు సాధించిన విద్యార్థులు ఐదుగురు కాగా, 400 కంటే ఎక్కువమార్కులు సాధించిన విద్యార్థులు 17 మంది, సబ్జెక్టులు వారిగా పరిశీలిస్తే తెలుగులో 91 శాతం ఉ త్తీర్ణత నమోదుకాగా, జి.నవ్యశ్రీ అనే విద్యార్థినికి 96 మార్కులు లభించాయి. హిందీలో 94 శాతం ఉత్తీర్ణత నమోదు కాగా కె.రీతికకు 94 మార్కులు, ఆంగ్ల బాషలో 100 శాతం ఉత్తీర్ణత నమోదు కాగా కె.రీతికకు 96 శాతం, మ్యాథ్స్‌లో 88.15 శాతం ఉత్తీర్ణత నమోదు కాగా కె.రీతికకు 98 మార్కులు, అలాగే సైన్స్‌లో 88.31 శాతం ఉత్తీర్ణత నమోదుకాగా, ఎన్.సాయిప్రణవీకి 92 మార్కులు, సోషల్ స్టడీస్‌లో 94.8 శాతం ఉత్తీర్ణత నమోదుకాగా, కె.మౌణిక 95శాతం మార్కులు సాధించింది. వీరిలో అబ్బాయిలు 75.60 శాతం ఉత్తీర్ణత సాధించగా, అమ్మాయిలు 80 శాతం ఉత్తీర్ణత సాధించారు.



పాఠశాలలో అత్యధిక మార్కులతో మొదటి ర్యాంకు సాధించిన కేశెట్టి రీతిక

# జగ్గయ్యపేటను పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు కృషి

## - మున్సిపల్ ఛైర్మన్ రంగాపురం రాఘవేంద్ర



జగ్గయ్యపేట బౌద్ధస్తూపం వద్ద నిర్వహించిన బుద్ధ జయంతి వేడుకలో పాల్గొన్న మున్సిపల్ ఛైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, వైస్‌ఛైర్మన్ ప్రభాకర్‌లు

**జగ్గయ్యపేట, మే 6, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణానికి రెండు వేల సంవత్సరాల చరిత్ర కలిగివుండటం అత్యంత విశేషమని, ప్రభుత్వవిప్, స్థానిక ఎంఎల్ఏ సామినేని ఉదయభాను జగ్గయ్యపేట ప్రాంతాన్ని ఉన్నతమైన పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు కృషిచేస్తున్నారని మున్సిపల్ ఛైర్మన్ రంగాపురం రాఘవేంద్ర అన్నారు. పట్టణంలో గౌతమ బుద్ధుని 2,585వ జయంతి వేడుకను అద్వితీయంగా నిర్వహించారు. అమరావతి బౌద్ధక్షేత్రానికి సమకాలంలో రెండు వేల ఏండ్లనాటి జగ్గయ్యపేట బౌద్ధస్తూపం వద్ద బౌద్ధ ఉపాసకులు, న్యాయవాది మోత్రపు అమృత నాగభూషణం, సామాజికవేత్త-విశ్రాంత అధ్యాపకులు షేక్ అబ్బాస్‌అలీ ఆధ్వర్యంలో జరిగిన వేడుకలో మున్సిపల్ ఛైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, వైస్‌ఛైర్మన్ తుమ్మల ప్రభాకర్, కమిషనర్ సిహెచ్ నాగమల్లేశ్వరరావు, కౌన్సిలర్లు వట్టెం మనోహర్, పి రోశయ్య, సీనియర్ జర్నలిస్ట్ యలదండి శ్రీనివాసరావు తదితరులు పాల్గొని గౌతమ బుద్ధుని బోధనలు, అహింసా, ధర్మాచరణ, బుద్ధి వికాసం గురించి విశ్లేషించారు. ఛైర్మన్ రాఘవేంద్ర మాట్లాడుతూ గొప్ప జీవితానికి, ఉన్నత సమాజావిష్కరణకు మూలాలను వెదికే దారిలో పయనించిన నిత్యస్మరణీయుడు గౌతమ బుద్ధుడు అని శ్లాఘించారు. జగ్గయ్యపేటలోగల 2 వేల ఏండ్ల నాటి బౌద్ధస్తూపం కాలగమనంలో శిధిలావస్థలో వుండటం బాధకలిగిస్తుందన్నారు. ప్రభుత్వవిప్, ఎంఎల్ఏ సామినేని ఉదయభాను దృష్టికి తీసుకువెళ్ళి ఈస్తూపాన్ని సందర్శించే వారి కోసం ప్రత్యేక రోడ్డు నిర్మాణం, గ్రీనరీ, మ్యూజియం, బోరుపంపు, విద్యుదీకరణ వంటివి ఏర్పాటు చేయించేందుకు తన వంతు కృషిచేస్తానన్నారు. అలాగే మాసం-చేపల మార్కెట్ ఆవరణలో అస్తవ్యస్థంగావున్న డ్రైన్‌ను పరిశీలించి ఆధునీకరణకు అవసరమైన చర్యలు త్వరలో తీసుకుంటామని ఛైర్మన్ రాఘవేంద్ర విలేకరులకు తెలిపారు. జగ్గయ్యపేట పట్టణంలోని టిట్కో గృహాల లబ్ధిదారులకు రుణ మంజూరుపై, చిరు వ్యాపారులకు జగనన్న తోడు, పిఎం స్వనిధి ఆర్థిక సహాయాన్ని అందజేయటం గురించి బ్యాంకర్లతో సమావేశమైన మున్సిపల్ ఛైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, మున్సిపల్ కమిషనర్ మల్లేశ్వరరావు సమీక్షించారు. ఇప్పటి వరకు 1632 మంది లబ్ధిదారుల్లో 400ల మందికి మాత్రమే రుణాలు మంజూరు చేసినట్లు ఛైర్మన్ రాఘవేంద్ర అన్నారు. అదే విధంగా 3,158 మంది లబ్ధిదారులకు గాను 1,100ల మందికి రిజిస్ట్రేషన్లు పూర్తయ్యాయన్నారు. మిగిలిన లబ్ధిదారులు చెల్లించాల్సిన లబ్ధిదారుని వాటా చెల్లించటం ద్వారా రిజిస్ట్రేషన్ల ప్రక్రియ పూర్తవుతుందన్నారు.

జగనన్న హౌసింగ్‌కు సంబంధించి టిపిఎస్, ఎమినిటీస్ హౌసింగ్ ఏఇ తదితర సిబ్బందితో ఎల్పి-2 ప్రాజెక్టు పనులను పరిశీలించారు. ఆగస్టు నెలాఖరుకల్లా బేస్మెంట్ పనులు పూర్తిచేసేందుకు గడువు ఉన్నందున గృహ నిర్మాణశాఖ అధికారులు వెంటనే స్టీల్, సిమెంట్‌ను సప్లయిచెయ్యాలని సూచించారు.

కాగా ఆర్టీసి బస్‌స్టేషన్ ఎదురుగా గల మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ ఎదుట ఏర్పాటుచేసిన మెప్మా అర్బన్ మార్కెట్ ఉత్పత్తుల బజార్‌ను ఛైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, వైస్‌ఛైర్మన్ తుమ్మల ప్రభాకర్, కమిషనర్ మల్లేశ్వరరావు, మెప్మా సిఎంఎమ్ సుజాత,

పట్టణ సమాఖ్యల అధ్యక్షురాలు మున్వెరా పరిశీలించారు. 30 మంది సంఘ సభ్యులు వస్త్రాలు, పిండి పదార్థాలు, ఫ్యాన్సీ ఐటమ్స్, పచ్చళ్ళు తదితర ఉత్పత్తులను ప్రదర్శించారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి అర్బన్ మార్కెట్ ఏర్పాటుకు మెప్మా సంస్థ ప్రణాళికను సిద్ధం చేసుకున్నట్లు సిఎంఎమ్ సుజాత తెలిపారు.

# ధాన్యం సేకరణలో ఇబ్బందులు పెట్టే మిల్లర్లపై చర్యలు తప్పవు : ప్రిన్సిపల్ కార్యదర్శి

**ప్రభాతవార్త-ఏలూరు** ధాన్యం సేకరణపై రైతులను ఇబ్బందులకు గురిచేసే మిల్లర్లపై చర్యలు తీసుకుంటామని రాష్ట్ర జలవనరుల శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి మరియు ఏలూరు జిల్లా ధాన్యం కొనుగోళ్ళ పర్యవేక్షకులు శశిభూషణ్ కుమార్ హెచ్చరించారు. ఏలూరు జిల్లాలోని భీమడోలు గ్రామంలో గల ఆర్‌బికె కేంద్రాన్ని శనివారం ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబుతో కలిసి సందర్శించి అక్కడి రైతులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు రైతులు తమ సమస్యలను విన్నవించారు. ధాన్యం తేమ, నూకల శాతం కొలిచిన తరువా ధాన్యాన్ని రైసుమిల్లుకు తరలించిన తర్వాత రైసు మిల్లర్లు తమకు పలుమార్లు ఫోన్ చేసి ధాన్యం కొనుగోలు విషయంలో ఇబ్బందులకు గురిచేస్తున్నారని, రవాణాలో లారీ డ్రైవర్లు అధిక మొత్తం డిమాండ్ చేస్తున్నారని ఫిర్యాదు చేశారు. దీనిపై శశిభూషణ్ స్పందిస్తూ ధాన్యం రవాణాకు ట్రక్ షీటు రూపొందించిన తర్వాత ధాన్యాన్ని రైసుమిల్లుకు పంపి దిగుమతి చేయాల్సిన బాధ్యత కస్టోడియన్ అదధికారిదేనని ఇందులో రైతులకు ఎటువంటి ప్రమేయం వుండదన్నారు. ఆర్‌బికె అధికారఉలుకు ధాన్యం అందించిన తర్వాత నిబంధనలను అనుసరించి ధాన్యం సొమ్ము 10 రోజుల్లోగా రైతుల ఖాతాలో జమ అవుతాయన్నారు. ఇటువంటి చిన్న అంశాల పరిష్కారంలో అధికారులు సమన్వయంతో పనిచేసి ధాన్యం కొనుగోళ్ళలో రైతులు ఎటువంటి ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకోవాలన్నారు. రవాణా ఛార్జిలను జిల్లా స్థాయిలో లారీ యజమానులతో చర్చించి నిర్ణయించడం జరిగిందని, లారీ డ్రైవర్లకు కూడా అధిక మొత్తం చెల్లించాల్సిన అవసరం లేదన్నారు. ఏ లారీ డ్రైవర్ అయినా ఇబ్బందులకు గురిచేస్తే వెంటనే దగ్గరలోని అధికారులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. దళారుల ప్రమేయం లేకుండా రైతులు పండించిన ధాన్యాన్ని మద్దతు ధరకు కొనుగోలు చేసేందుకు ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేసిందని, ఇందుకోసం పారదర్శకమైన విధానాన్ని అమలు చేస్తున్నామన్నారు. గోనె సంచుల కొరత లేకుండా అవసరమైన గోనె సంచులను రైతులకు అందుబాటులో వుంచుతున్నామన్నారు. తడిసి, రంగు మారిన ధాన్యాన్ని కూడా రైతుల నుండి సేకరించామన్నారు. ధాన్యాన్ని అందించిన రైతులకు 10 రోజుల్లోగా వారి ఖాతాకు నగదు జమ చేస్తున్నామని, నిధులకు ఎటువంటి కొరత లేదన్నారు. ఎమ్మెల్యే వాసుబాబు మాట్లాడుతూ రైతు సంక్షేమమే ధ్యేయంగా సిఎం జగన్ పని చేస్తున్నారని అకాల వర్షాల కారణంగా రైతులు ఎటువంటి ఇబ్బంది పడకుండా పండించిన ధాన్యాన్ని అమ్ముకునేందుకు దళారుల ప్రమేయం లేకుండా పారదర్శకమైన విధానాన్ని అమలు చేస్తున్నారన్నారు. వర్షాల కారణంగా తడిసి రంగు మారిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేసేందుకు సిఎం అధికారులకు ఆదేశాలు జారీ చేశారన్నారు. అనంతరం రైతు భరోసా కేంద్రంలో సిబ్బంది తేమ, నూకలు శాతం కొలిచే విధానాన్ని శశిభూషణ్ కుమార్ స్వయంగా పరిశీలించారు. ప్రిన్సిపల్ కార్యదర్శి కుమార్ వెంట జెసి బి. లావణ్య రెడ్డి, వ్యవసాయ శాఖ జెడి వై. రామకృష్ణ, ఆర్‌డిఓ కె.పెంచల్ కిషోర్, డిఆర్‌డిఏ పిడి విజయరాజు, జిల్లా పౌర సరఫరాల అధికారి రాజు, తహశీల్దార్ షంషుద్దీన్, వ్యవసాయ శాఖ ఏడి ఉష రాజకుమారి, మండల వ్యవసాయాధికారి ఉషారాణి, ఇంఛార్జి ఎంపిడిఓ సత్య నారాయణ, సొసైటీ అధ్యకక్షులు రావిపాటి సత్య శ్రీనివాస్, ఆర్‌బికె ఛైర్మన్ పసుపులేటి సత్యనారాయణ, ఎంపిటిసి వై.జాన్సన్

# పంతం నెగ్గించుకున్న బాలినేని


## - ఒంగోలు డీఎస్పీగా నారాయణస్వామిరెడ్డి, దర్శి డీఎస్పీగా అశోక్‌రెడ్డి నియామకం

**ఒంగోలు క్రైమ్, మే6, ప్రభాతవార్త** పోలీసు శాఖలో సబ్ డివిజన్ పోలీసు అధికారుల బదిలీలను చేపట్టిన డీజీపీ రాష్ట్ర వ్యాప్తంగా 50మందిని బదిలీలు నియామకాలు చేపడుతూ డీఈపీ కేవీ రాజేంద్రనాథ్‌రెడ్డి తాజాగా ఆదేశాలు జారీ చేశారు. దీనిలో భాగంగా ప్రకాశం జిల్లా పరిధిలోని ఒంగోలు, దర్శి సబ్ డివిజన్ పోలీసు అధికారులతో పాటు ఒంగోలు నుండి బదిలీ అయిన డీఎస్పీ కూడా ఉన్నారు. ఒంగోలు డీఎస్పీ బదిలీ, కొత్తవారి నియామకం వివాదాస్పదమైంది. ప్రభుత్వం ఒంగోలు డీఎస్పీగా విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగంలో విధులు నిర్వహిస్తున్న టి.అశోక్ వర్ధన్‌ను నియమించింది. ఈ నియామకం విషయంలో మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి ఈ నిర్ణయంపై అసంతృప్తి వ్యక్తంచేశారు. ఇప్పటి వరకు ఒంగోలు డీఎస్పీగా యు.నాగరాజు వ్యవహరిస్తున్నారు. ఆయన స్థానంలో నెల్లూరు జిల్లాలో పనిచేస్తున్న హరినాథ్‌రెడ్డి ఒంగోలు పోస్టింగ్‌పై దృష్టి సారించారు. ఆయనకు మాజీ మంత్రి బాలినేని ఆశీస్సులు ఉన్నాయనే ప్రచారం సాగింది. ఈకోవలోనే నాగరాజు బదిలీ అవుతారని, ఆయన స్థానంలో హరినాథరెడ్డి వస్తారనే ప్రచారం పోలీసు వర్గాల్లో గత ఆరు నెలలుగా సాగుతోంది. ఎప్పటికప్పుడు డీఎస్పీల బదిలీలు వాయిదా పడుతూ వస్తున్నాయి. ఇతంలోనే అనూహ్యంగా ఒకేసారి 77మంది డీఎస్పీలకు స్థానచలనం కలిగింది. అందులో భాగంగా ఒంగోలు డీఎస్పీగా అశోక్‌వర్ధన్‌రెడ్డిని కేటాయించారు. ఈ వ్యవహారం మాజీ మంత్రి బాలినేని తీవ్ర కలవరపాటుకు గురిచేసింది. తనకు కనీస సమాచారం ఇవ్వకుండా, తాను ప్రతిపాదించిన డీఎస్పీని ప్రతిపాదనలోకి తీసుకోకుండా సజ్జల, వైవీ సూచనలతో ఆయనను నియమించారంటూ బాలినేని తీవ్ర అసంతృప్తికి గురయ్యారు. ఈ క్రమంలోనే పార్టీ సమన్వయకర్త పదవికి రాజీనామ చేశారు. బుజ్జగింపు చర్యల్లో భాగంగా సీఎం జగన్ మోహన్‌రెడ్డితో ఇటీవల సాగిన భేటిలో ఒంగోలు డీఎస్పీ నియామకాన్ని ప్రధానంగా తెరపైకి తెచ్చినట్లు సమాచారం. అప్పటికే డీఎస్పీ బదిలీ చేస్తూ ఆ స్థానంలో టి.అశోక్‌వర్ధన్‌ని ప్రభుత్వం నియమించింది. ప్రభుత్వ పెద్దల ఒత్తిడితో అశోక్‌వర్ధన్ తప్పనిపరిస్థితిల్లో ఒంగోలు డీఎస్పీగా బాధ్యతలు చేపట్టడం అప్పటి దాకా బాధ్యతలు నిర్వహించిన ఉప్పుటూరి నాగరాజు బాధ్యతలు నుంచి రలీవ్ అయ్యాడు. ఇక్కడే ఉన్న ట్విస్ట్ ఒదరిని అయోమయంలో పడేసింది. ఒంగోలు డీఎస్పీగా బాధ్యతలు చేపట్టిన క్షణాల్లోనే ఆయనకి ప్రభుత్వం పెద్దల నుంచి వచ్చిన మౌఖిక ఆదేశాలతో ఆయన విధులకు దూరంగా ఉన్నారు. ఇంతలోనే పలు రాజకీయ పరిణామాలు చోటుచేసుకున్న నేపథ్యంలో తాజాగా డీజీపీ చేసిన ఆదేశాలతో కొత్త వారికి స్థానం దక్కింది. ఒంగోలు డీఎస్పీగా బాధ్యతలు చేపట్టిన అశోక్‌వర్ధన్‌రెడ్డిని ఒంగోలు నుండి దర్శి డీఎస్పీగా బదిలీ చేస్తూ డీజీపీ ఆదేశాలు జారీ చేశారు. అదే విధంగా దర్శి డీఎస్పీగా బాధ్యతలు నిర్వహిస్తున్న వి.నారాయణస్వామిరెడ్డిని ఒంగోలు డీఎస్పీగా నియమిస్తూ డీజీపీ ఆదేశాలు జారీ చేశారు. ఒంగోలు డీఎస్పీగా పనిచేస్తూ వెయిటింగ్‌లో ఉన్న ఉప్పుటూరి నాగరాజును మచిలీపట్నం దిశ పోలీసు స్టేషన్ డీఎస్పీగా బదిలీ చేశారు.

# భారీగా డిఎస్పీల బదలీలు

**విజయవాడ,మే6,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో దాదాపు 50మంది డీఎస్పీలను బదిలీలు చేస్తూ డీజీపీ రాజేంద్రనాథ్‌రెడ్డి ఆదేశాలు జారీ చేసారు.వీరిలో వెయిటింగ్‌లో ఉన్న 24 మంది డిఎస్పీలను వేరే వ్వరు చోట్ల పోస్టింగ్ ఇస్తూ డీజీపీ ఉత్తర్వులు జారీ చేసారు.బదిలీలతో పాటు పోస్టింగ్ వచ్చిన డీఎస్పీలు తక్షణం విధుల్లో చేరాలని డీజీపీ తన ఆదేశాల్లో స్పష్టం చేసారు.రాష్ట్రంలో ఇటీవల ఐపీఎస్‌లతో కలిపి సుమారు 85మంది డీ ఎస్పీలను,ఎఎస్పీలను,ఏసీపీలను బదిలీ చేసారు.తాజా ఉత్తర్వుల్లో వారిలో కొందరికి వేరే చోటికి బదిలీ చేసారు. ఒంగోలు డీఎస్పీగా బాధ్యతలు చేపట్టిన అశోక్‌వర్ధన్‌ను మళ్ళీ బదిలీ చేసి దర్శి డీఎస్పీగా నియమించారు.ఒంగోలు డీఎస్పీగా నారాయణస్వామిరెడ్డిని నియమించారు.మాజీ మంత్రి బాలినేని శ్రీనివాస్‌రెడ్డిడ అబ్లిగేషన్‌గా పేర్కొన్న హరినాథ్‌రెడ్డిని అనంతపురం పీటీసీకి బదిలీ చేసారు.కనిగిరి డిఎస్పీగా రామరాజును నియమించారు.అమలాపురం ఎస్టీపీవోగా అంబికా ప్రసాద్,ఏసీబీ డీఎస్పీగా ఉన్న ఎస్‌ఆర్‌కె ప్రసాద్‌ను రామచంద్రాపురం ఎస్టీపీవోగా,మార్కాపురం డీఎస్పీ కిశోర్‌కుమార్‌ను రాజమహేంద్రవరం ఈస్ట్ డీఎస్పీగా బదిలీ చేసారు.రామచంద్రాపురం డిఎస్పీ అంబికా ప్రసాద్‌ను అమలాపురం,ఏసీబీ డీఎస్పీ టీఎస్‌ఆర్‌కె ప్రసాద్‌ను రామచంద్రాపుకం,పోలవరం ఎస్‌డిపీవో బి,మహేశ్వరరెడ్డిని తిరిఇ విజయవాడ పశ్చిమ ఎసీపీగా నియమించారు.వెయింటింగ్‌లో వున్న ఎన్,సత్యానందనాన్ని పత్తికొండ ఎస్‌డీపీవోగా నియమించారు.అక్కడి ఎస్‌డిపివోను పోలవరానికి బదిల చేసారు.ఏసీబీ డిఎస్పి ఎన్,నాగరాజును జమ్మలమడుగు బదిలీ చేసారు.కోస్టల్ సెక్యూరిటీ నార్త్ డీఎస్పీ ఆర్.గోవిందరావును విజయనగరం ఎస్‌డిపివోగా బదిలీ చేసారు.అక్కడి డిఎస్పీ ఎన్,కాళీదాస్‌ను కోస్టల్ సెక్యూరిటీ నార్త్‌కి బదిలీ చేసారు.పీటీసీ డిఎస్పీ టి.శ్రీనివాసులను ధర్మవరం ఎస్‌డిపివోగా నియమించారు.వెయింటింగ్‌లో ఉన్న ఈ,శ్రీనివాసులను ఏలూరు పట్టణ ఎస్‌డీపీవోగా నియమించారు.విశాఖ సిటి ట్రాఫిక్ ఏసీపీ సి.శరత్‌కుమార్‌ను తాడేపల్లిగూడెం ఎస్‌డిపివోగా నియమించారు.రాజంపేట ఎస్‌డిపివో జి,శివభాస్కర్‌రెడ్డిని కుప్పం ఎస్‌డిపివోగా నియమించారు.విజయవాడ పశ్చిమ ఎసీపీ బి.జనార్ధనరావును తెనాలి ఎస్‌డీపీగా నియమించారు. వేయింటింగ్‌లో ఉన్న పి.శ్రీధర్‌ను బొబ్బిలి ఎస్‌డిపివోగా.కెవి మహేష్‌ను నరసరావుపేట ఎస్‌డీపీవోగా నియమించారు.వెయిటింగ్‌లో ఉండి పోస్టింగ్‌లు లభించిన మరి కొంతమంది డీఎస్పీల వివరాలు తెలియవలసి ఉంది.

## ఆంధ్రప్రదేశ్ ఎస్ఎస్‌సి-2023 ఫలితాల్లో నారాయణ ఏకఛత్రాధిపత్యం!




**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మే6:** ఆంధ్రప్రదేశ్ ఎస్ఎస్‌సి-2022-23 ఫలితాల్లో నారాయణ జైత్రయాత్ర కొనసాగింది. ఎప్పటిలాగే నారాయణ విద్యార్థులు తమ ప్రతిభతో మెప్పించారు. 597,597,596,596, 595, 595,595,594(8 మంది),593(10 మంది), 591(27 మంది),590 ఆపైన 89 మంది, 580 ఆపైన 668 మంది, 570 ఆపైన 1460 మంది సాధించారని నారాయణ విద్యాసంస్థల మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ పి.సింధూర నారాయణ,పి. శరణి నారాయణ తెలిపారు. మ్యాథ్స్, సైన్స్ సబ్జెక్టుల్లో 100కి 100 మార్కులు 598 మంది విద్యార్థులు సాధించినట్లు తెలిపారు. 37 బ్రాంచీలలో 100శాతం పాస్ పర్సంటేజ్ సాధించినట్లు తెలిపారు. ఏటేటా నారాయణ తన ఫలితాలను తానే అధిగమించటం నారాయణకు ఆనవాయితీగా మారిందన్నారు. ఈ ఘన సాధించిన విద్యా సంస్థ ఆంధ్రప్రదేశ్ నారాయణ తప్ప మరొకటి లేదన్నారు. అదే విధంగా గ్రేడ్ పాయింట్ అయినా, మార్కులైనా పదవ తరగతి ఫలితాల్లో నారాయణే నెం.1 అని తెలిపారు. నారాయణ పటిష్ఠ ప్రణాళికలు, ఉపాధ్యాయుల అకుంఠిత దీక్షకు ఈ ఫలితాలు నిదర్శనంగా నిలుస్తున్నాయన్నారు. అదే సమయంలో రాష్ట్ర,జాతీయ, అంతర్జాతీయ పోటీ పరీక్షలకు సంబంధించిన సిలబస్‌ను తమ రోజు వారి సిలబస్‌లో భాగంగా బోధించటం ద్వారా నారాయణ విద్యార్థులు అంతర్జాతీయ స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరుస్తున్నారన్నారు. నారాయణ సీఓ-స్పార్క్, ఒలింపియాడ్, మెడిస్పార్క్ ప్రోగ్రామ్స్‌తో బోధన చేయటం కారణంగానే ఘన విజయాలను కైవసం చేసుకున్నట్లు తెలిపారు. ప్రతి విద్యార్థిపై వ్యక్తిగత శ్రద్ధ,రీసెర్చ్ ఓరియంటెడ్ ప్రోగ్రామ్స్ ద్వారా విద్యాబోధన,విశిష్టమైన ప్రోగ్రామ్స్,మైక్రోషెడ్యూల్, అంకితభావంతో పనిచేసే ఉపాధ్యాయులు కారణంగానే నారాయణ నిరంతరాయంగా విజయాలు కొనసాగిస్తోందన్నారు. ఇంతటి అద్భుత విజయాలకు కారణమైన విద్యార్థులకు, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు నారాయణ డైరెక్టర్లు అభినందనలు తెలిపారు.

## ఆర్-5 జోన్‌పై సుప్రీం కోర్టును ఆశ్రయించిన అమరావతి రైతులు

విజయవాడ,అమరావతి రైతులు ఆర్-5 జోన్‌పై వేసిన పిటిషన్ ఏపీ హైకోర్టు తిరస్కరించిన క్రమంలో వారు మరో సారి సుప్రీంకోర్టును ఆ శ్రయించారు. ఆర్-5 జోన్‌లో సీఆర్డీఏ పరిధిలోనే వేరే ప్రాంతం వారికి ఇళ్ళ స్థలాల కేటాయింపుపై ఏపీ ప్రభుత్వం కీలక ఉత్తర్వులు ఇచ్చింది.సీఆర్డీఏ పరిధిలోని ఈ భూముల్లో ఇళ్ళ స్థలాల కేటాయింపును అమరావతి ఉద్యమ రైతులు వ్యతిరేకించారు.దీనిపై వారు ఏపీ హైకోర్టులో పిటిషన్ వేసారు.ప్రభుత్వ ఉత్తర్వులపై మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు.ఇందుకు ఏపీ హైకోర్టు వ్యతిరేకంగా తీర్పును ఇచ్చింది.రైతుల పిటిషన్‌ను కొట్టివేసింది.సీఆర్డీఏకు అప్పగించిన భూముల్లో ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటే రైతులకు అభ్యంతరం ఏమిటని ప్రశ్నించింది. రైతులు పిటిషన్ విచారణ సందర్భంలో ఏపీ హైకోర్టు అమరావతిలో పేదలకు భూములను కేటాయించడంపై స్టే కోరింది.ఇందుకు హైకోర్టు నిరాకరించడంతో సుప్రీం కోర్టును ఆశ్రయించింది.

# తడిసిన ధాన్యం తక్షణమే కొనండి

≫పించారు. గత వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలు కారణంగా కోసిన పంట పూర్తిదగా తడిసి,ధాన్యం మొలకెత్తాయని, కోయాల్సిన పంటలు అన్ని నేలవాలాయని అన్నారు. ప్రభుత్వం తగినన్ని సంచులు ఇవ్వకుండా ఆర్‌బికె ద్వారా ధాన్యాన్ని మిల్లుకు తరలించడవని చెబుతున్నదని,అయితే అక్కడ మిల్లర్లు తేమ శాతం పేరుతో తమ వద్ద వేలాది రూపాయలు డిమాండ్ చేస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వం,అధికారులు పట్టించుకోకపోవడంతో మిల్లర్లు ఇష్టారాజ్యంగా మారిందని వారు ఆరోపించారు. పంట పూర్తిగా మొలకెత్తడంతో తమ బ్రతుకులు ప్రశ్నార్థకంగా మారాయని ఆవేదన చెందారు.రైతుల భాధలు విన్న చంద్రబాబు మాట్లాడుతూ ఏప్రిల్ 1వ తేదీ నుండి ధాన్యాం కొనుగోలు ప్రారంభించాల్సి ఉన్నదని, ప్రభుత్వం అర్థరేని విధానాలతో కాలయాపన చేయడంతో రైతులు వర్షాలు భారిన పడ్డారని ఆయన అన్నారు.ఒక పక్క ధాన్యం నిలవవేసే గోదాములు లేవని,కావాల్సినన్ని గోనె సంచులు లేవని, తడిసి దాన్యాన్ని ఎక్కడ ఉంచాలో తెలియక మిల్లులకు తరలిస్తే,మిల్లర్లు వేలాది రూపాయలు డిమాండ్ చేస్తున్నరని అన్నారు.ఇది పూరి _గా ప్రభుత్వ వైఫల్యమని,ఇది రైతు దగా ప్రభుత్వం అని,ఈ ప్రభుత్వం రైతుల పట్ల శాపంగా మారిందని ఆరోపించారు.మా పంట మునిగింది పరిహారం ఇవ్వండని రైతులు అడుగుతుంటే తిరిగి రైతులు వద్ద తిరిగి తేమ పేరుతో డబ్బులు కట్టించుకోవడం ఏంటని ప్రశ్నించారు. తడిసిన ధాన్యాన్ని తేమ శాతంతో సంబంధం లేకుండా ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు ప్రభుత్వ కొనుగోలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.రైతుల దీన స్థితిని ఆదారంగా చేసుకుని తక్కువ ధరకు కొనుగోలు చేస్తున్నా,రైతులు నుండి ఎదురు డబ్బులు వసూలు చేస్తున్న మిల్లర్లపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.ప్రభుత్వం రైతాంగానికి న్యాయం చేయకపోతే రైతాంగం పోరుబాటకు సిద్ధం కావాలని డిమాండ్ చేశారు.

## ఆర్టీసీ బస్సుల్లో ఫస్ట్‌ఎయిడ్ కిట్‌లను అందజేసిన 'డేగల'

**గుంటూరు సిటీ, మే 6, ప్రభాతవార్త:**

ప్రమాద సమయాల్లో ప్రాణాలు నిలపాలంటే ప్రథమ చికిత్స ఎంతో అవసరమని 7హిల్స్ ఫార్మసీ సంస్థల అధినేత, తెదేపా సిటీ అధ్యక్షుడు డేగల ప్రభాకర్ అన్నారు.. జిల్లా పరిధిలోని ఆర్టీసీ సంస్థలోఉన్న అన్ని బస్సులకు ప్రథమ చికిత్స కిట్‌లను శనివారం ఆయన పంపిణీ చేశారు. గుంటూరు డిపోలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో డిపో2 మేనేజర్ షేక్ అబ్దుల్ సలాంతో కలిసి 500 కిట్‌లను ప్రభాకర్ అందజేశారు.. ఈసందర్భంగా డేగల మాట్లాడారు.. ప్రమాదాలు జరిగిన తరుణంలో ప్రథమ చికిత్స




అందని కారణంగా ఒక్కోసారియ్యం ప్రాణాపాయం సంభవిస్తుందన్నారు. అలాంటి సమయంలో ప్రాణాలను కాపాడుకునేందుకు ప్రథమ చికిత్స అనివార్యమన్నారు. ప్రమాదాలు జరిగిన వెంటనే వైద్యశాలకు తరలించే లోపు ప్రాథమిక చికిత్స అందించడం వల్ల ప్రాణాపాయం జరగకుండా చూడొచ్చునన్నారు. ఏపీ రోడ్డు రవాణా సంస్థ సిబ్బంది, ప్రయాణికుల ఆరోగ్య దృష్ట్యా ప్రతి బస్సుకి ఫస్ట్‌ఎయిడ్ కిట్ పంపిణీ చేయటం జరిగిందన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలుచేయటంతో తాను, తమ సంస్థ ముందుంటుందని తెలిపారు. అనంతరం డిపో2 మేనేజర్ మాట్లాడుతూ, ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించటం అభినందనీయమని డేగలను కొనియాడు.. తెదేపా నేతలు తడికూ సుబ్బారావు, ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.

# చోరీ కేసుల్లో నిందితుడి అరెస్టు

### రూ.5లక్షల సొత్తు స్వాధీనం-సిఐ 'బత్తుల', సిబ్బందికి ఎస్పీ అభినందన

**గుంటూరు క్రైమ్, మే 6, ప్రభాతవార్త:** చోరీ కేసులతోప్పించుకుని తిరుగుతున్న నిందితుడిని నల్లపాడు పోలీసులు శనివారం అరెస్టు చేశారు. నల్లపాడు పోలీసు స్టేషన్‌లో మీడియా సమావేశంలో సిఐ బత్తుల శ్రీనివాసరావు, సౌత్ డిఎస్పీ ఎండి మహబూబ్ బాషా నిందితుడిని హాజరుపరిచి వివరాలు వెల్లడించారు.. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం చెడు వ్యాసనాలకు బానిసైన వ్యక్తి చోరీలకు అలవాటుపడి అనతికాలంలోనే డబ్బు సంపాదించటానికి ప్రయత్నించటం మొదలుపెట్టిన నెల్లూరు జిల్లా ఆత్మకూరు మండలం ఎర్రబల్లికు చెందిన రాగి మారుతీరావు కొంతకాలంగా గుంటూరు రూరల్ మండలం పరిధిలోని గోరంట్ల , హనుమాన్ నగర్ 2వ లైనులో నివాసం ఉంటున్నాడు.. గతనెల 3వ బృందావన్‌గార్డెన్స్ సమీపంలో చౌదరి మెడికల్ షాపు ముందు



ఉన్న సుజుకి యాక్సెస్ ద్విచక్రవాహనాన్ని , 8వ తిరుల నగర్‌లోహోండా యాక్టివాను, అదే ప్రాంతంలోని ఒకటో లైనులో ఓ ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఇంటితాళాలు పగులగొట్టి నగదు, బంగారం వెండి ఆభరణాలు ,వస్తువులు చోరీచేసినట్లు దక్షిణ మండల సబ్ డివిజన్ పోలీసు అధికారి ఎండి మహబూబ్‌బాషా తెలిపారు. నిందితుడిని అమరావతి రోడ్డులోని హోసన్నామందిరం సమీపంలో ద్విచక్రవాహనంపై వస్తుండగా, పలువన్న నల్లపాడు సిఐ బత్తుల శ్రీనివాసరావు, ఎస్ఐ డి అశోక్, హెడ్‌కానిస్టేబుల్ కాకుమాను సుబ్బారావు , కానిస్టేబుల్స్ ఎస్కె సైదా, పోతురాజు, కె.వెంకట నారాయణ చాకచక్యంగా వ్యవహరించి నిందితుడు రాగి మారుతీరావును అదుపులోకి తీసుకున్నారు. అతని వద్ద నుంచి 75 గ్రాముల బంగారపు వస్తువులు, సుమారు 250 గ్రాముల వెండి వస్తువులను రూ.లక్ష, రెండు వేల నగదు, రెండు ద్విచక్రవాహనాలను స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ సుమారు రూ.6లక్షలు ఉంటుందని, నిందితుడిని రిమాండ్ పంపినట్లు డిఎస్పీ తెలిపారు.

## సత్తాచాటిన జడ్పీస్కూల్ విద్యార్థులు

**గుంటూరు, మే 6, ప్రభాతవార్త:**

పదో తరగతి పరీక్షా ఫలితాల్లో వట్టిచెరుకూరు మండలంకు చెందిన జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులు తమ సత్తా చాటుకున్నారని ఎంఇఒ రమాదేవి తెలిపారు.



మండలంలో8జిల్లా పరిషత్ పాఠశాలలు, ఒక ఎయిడెడ్ ఉన్నత పాఠశాల ఉన్నాయని తెలిపారు. ముట్లూరు ఎన్టీఆర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని పి.దేవి ప్రశాంతి 585 మార్కులతోమండలం ప్రథమంగా నిలిచిందన్నారు. వట్టిచెరుకూరు శ్రీమన్నె వజ్రమ్మ, చిన్నగయ్య జడ్పీ పాఠశాలకు చెందిన విద్యార్థి కొండూరు సొమ్ము 578 మార్కులతోరెండోస్థానంలో నిలిచిందన్నారు. ముట్లూరు ఎన్టీఆర్ జడ్పీ పాఠశాలకు చెందిన టి.యశస్విని 573 మార్కులు, వట్టిచెరుకూరు జడ్పీ పాఠశాల విద్యార్థి కొండముది అభిలాష్ 573 మార్కులతోను, మండలం మూడవస్థానంలోనిలిచారన్నారు. ఎస్‌ఎపి సుగాలి కాలనీ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి వేజెండ్ల స్టాలిన్‌బాబు 496 మార్కులు సాధించిన పాఠశాల మొదటిస్థానంలో నిలిచాడని అన్నారు. మండలంలో 77.56శాతం ఉత్తీర్ణతసాధించినట్లు తెలిపారు.

## వార్డు కమిటీలను స్థానికులతో ఏర్పాటు చేయాలి

### ప్రభుత్వానికి ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ లేఖ

**హైదరాబాద్, మే 6, ప్రభాతవార్త:** అధికారులతో నడిచే ప్రస్తుత వార్డు కార్యాలయాల స్థాపనను నిలిపివేసి వాటి స్థానంలో వార్డు కమిటీలను ఏర్పాటు చేయాలని మున్సిపల్ శాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామారావుకు ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ కార్యదర్శి ఎం పద్మనాభరెడ్డి తాజాగా మంత్రికి లేఖ రాశారు. ప్రతి వార్డులో స్థానికులతో వార్డు కమిటీలను వేయాలని రాజ్యాంగం నిర్దేశిస్తోందన్నారు. ఇక జీహెచ్ఎంసీలోని ప్రతి వార్డులో స్థానికులు, మహిళలు, నిష్ణాతులు రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులతో వార్డు కమిటీ నియమించాలని చెప్పారు. వార్డు కమిటీలు జీహెచ్ఎంసీకి ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తాయని, మున్సిపల్ పాలనలో పారదర్శకత, పనుల్లో అవినీతి అరికట్టడం వంటి వాటిని వార్డు కమిటీలు నిర్వహిస్తాయన్నారు. అయితే జీహెచ్ఎంసీ ఎన్నికలు జరిగి మూడేళ్లయినా వార్డు కమిటీల నియామకంపై ఇంతవరకూ ఎటువంటి చర్యలూ తీసుకోలేదని అభ్యంతరం వ్యక్తం చేశారు.



**హైదరాబాద్, మే 6, ప్రభాతవార్త:** ప్రస్తుత 2023-24 ఆర్థిక సంవత్సరంలో పన్నుల ఆదాయాన్ని పెంచాలని ఆర్థిక శాఖ మంత్రి టి హరీష్‌రావు సూచించారు. ఇందుకుగాను నిర్దేశించిన లక్ష్యాలను సాధించాల్సి ఉందన్నారు. గత 2022-23లో 72,564 కోట్ల రూపాయల మేర పన్నుల వసూలు చేసి లక్ష్యాన్ని సాధించడంలో చరిత్ర సృష్టించారని చెప్పారు. వాణిజ్య పన్నుల శాఖ ఆదాయాన్ని పెంపొందించే విషయమై

# పన్నుల ఆదాయాన్ని పెంచాలి

- సంక్షేమ పథకాలకు ఇదే ఆధారం
- వాణిజ్య పన్నుల మేధోమథనంలో ఆర్థిక మంత్రి హరీశ్‌రావు

హైదరాబాద్‌లో శనివారం నిర్వహించిన మేధోమథన సదస్సులో మాట్లాడుతూ ఈ ఆర్థిక సంవత్సరంలో వాణిజ్య పన్నుల శాఖ ద్వారా 85,413 కోట్ల రూపాయల మేర ఆదాయాన్ని తెచ్చుకునేందుకు నిర్ధారించిన లక్ష్యాలను అధిగమించాలన్నారు.

దేశంలోని ఎక్కడా లేని విధంగా తెలంగాణలో అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలకు పెద్ద ఎత్తున నిధులు వ్యయం చేయాల్సి వస్తోందని చెప్పారు. ఈ నిధుల సమీకరణలో వాణిజ్య పన్నులదే సింహభాగమని పేర్కొన్నారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న అనేక సంక్షేమ కార్యక్రమాల లక్ష్యాలను చేరుకోవడం అనేది పన్నుల ఆదాయంపైనే ఆధారపడి ఉందన్నారు. మిషన్ భగీరథ, రైతు బంధు, పశువుల అంబులెన్స్, మెడికల్ కాలేజీలు ఇలా ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు దేశానికి మోడల్‌గా నిలుస్తున్నాయని చెప్పారు. ప్రతీ రూపాయి అట్టడుగు వర్గాల కోసం వినియోగించబడుతోందని స్పష్టం చేశారు. రాష్ట్ర స్వంత ఆదాయ వృద్ధి రేటులో దేశంలోనే తెలంగాణ నెంబర్ వన్‌గా ఉందని వివరించారు. కేంద్రం నుండి సెస్ తీసుకోని ఏకైక రాష్ట్రం మనదేనని తెల్పిచెప్పారు. తలసరి ఆదాయం 1,12,162 రూపాయల నుండి 2,65,942 రూపాయలకు చేరుకుందని, ఇది రాష్ట్ర అభివృద్ధికి కొలమానమన్నారు. ఈ సదస్సులో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతకుమారి తదితరులు పాల్గొన్నారు.

# చిత్రపురి కాలనీలో ఇళ్ల స్థలాలు కేటాయించాలి

- సినీకార్మికుల సమస్యలు పరిష్కరించండి
- మంత్రి తలసానితో టిఎస్ సినిమా సంఘాల భేటీ

**హైదరాబాద్, మే 6, ప్రభాతవార్త:**

తెలుగు చలన చిత్ర పరిశ్రమలో పని చేస్తున్న కార్మికుల సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ సినిమా ఇండస్ట్రీ ఎంప్లాయీస్ ఫెడరేషన్, తెలంగాణ సినిమా అండ్ టీవీ స్టిల్ ఫోటోగ్రాఫర్స్ యూనియన్ రాష్ట్ర ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశాయి. ఈ మేరకు హైదరా బాద్‌లో సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌తో శనివారం ఫెడరేషన్



అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కరుణా కర్‌రెడ్డి, మూర్తి, స్టిల్ ఫోటో గ్రాఫర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కర్రేకాట వెంకటేశ్‌తో కూడిన ప్రతినిధి బృందం భేటీ అయి తాము ఎదుర్కొం టున్న సమస్యలను పరిష్కరించాలని వినతిపత్రం సమర్పించింది. తెలుగు చలన చిత్ర పరిశ్రమలో తెలంగాణ కార్మికులకు న్యాయం జరగడం లేదన్నారు. తమ ఫెడరేషన్ తెలంగాణ స్టేట్ ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్‌తో అనుబంధంగా ఉందన్నారు. అంతేకాకుండా తమకు 22 క్రాఫ్ట్ యూనియన్‌లు సైతం అనుబంధంగా ఉండి దాదాపు 7 వేల మంది సభ్యులను కలిగి ఉన్నట్లు చెప్పారు. అయితే ఉమ్మడి రాష్ట్రంలో ఉన్న సమయంలో కార్మికులకు ఇళ్ల స్థలాలు కేటాయించారని, అయితే అదే సమయంలో తెలంగాణకు చెందిన తమకు మాత్రం మొండిచెయ్యి చూపి అన్యాయం చేశారని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. తమకు చిత్రపురి కాలనీలో ఇళ్ల స్థలాలు కేటాయించాలని కోరారు. అలాగే తెలంగాణకు చెందిన అన్ని సినిమా యూనియన్ల వారికి పని కల్పించే దిశగా చర్యలు తీసుకోవా లన్నారు. తెలంగాణ సినిమా కార్మికు లకు పని కల్పించాలని 2018 సంవత్స రంలో జీవో విడుదలైనా, వివక్షతతో తెలంగాణ సినిమా కార్మికులకు పని చెప్పకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని తెలిపారు. మంత్రి కలిసిన ఈ ప్రతినిధి బృందంలో చిత్ర పరిశ్రమకు చెందిన తెలంగాణ సినీ కార్మిక సంఘాల నేతలు పలువురు ఉన్నారు.

## దివ్యాంగులకు ల్యాప్‌టాప్‌లు

### రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం

**హైదరాబాద్, మే 6, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని దివ్యాంగులకు ట్యాబ్ ట్యాబ్‌లు ఇవ్వాలని తెలంగాణ సర్కార్ నిర్ణయించింది. అర్హులైన వారికి పీటిని అందచేయనుంది. ఇందుకు అర్హులైన దివ్యాంగుల జాబితాలను రూపొం దించేందుకు సంబంధిత అధికారులు సిద్ధమవుతున్నారు. మరోవైపు సదరన్ క్యాంపులు నిర్వహించి దివ్యాంగులకు సర్టిఫికెట్లను అందజేసే కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని అధికారులను ప్రభుత్వం ఆదేశించింది. అంతేకాకుండా చక్రాల కుర్చీలను పంపిణీ చేయాలని తెలిపింది. ఇందుకుగాను వారికి అనుకూలంగా ఉండేవిధంగా కొత్తరకం బ్యాటరీ సైకిళ్లను తయారు చేయించాలని పేర్కొంది.

## మినీమహానాడుకు పార్టీ శ్రేణులు

# అధిక సంఖ్యలో తరలిరావాలి

- ములుగులో 9న మినీమహానాడు
- టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ రాక
- పార్టీ రాష్ట్ర పరిశీలకుడు అజ్మీర రాజునాయక్



**ములుగు, మే 6, ప్రభాతవార్త:** తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశానుసారం, తెలంగాణ రాష్ట్ర టిడిపి అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ నాయకత్వంలో ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాల సందర్భంగా ఈ నెల 9 ములుగు జిల్లా కేంద్రంలోని లీలా గార్డెన్‌లో నిర్వ హించే మినీమహానాడుకు అధిక సంఖ్యలో కార్యకర్తలు, పార్టీ అభిమా నులు హాజరై విజయవంతం చేయాలని టిడిపి రాష్ట్ర పరిశీలకులు అజ్మీర రాజు నాయక్ అన్నారు. ములుగు జిల్లా కేంద్రంలోని లీలా గార్డెన్‌లో శనివారం టిడిపి అసెంబ్లీ నియోజక వర్గాల ఇంచార్జీలతో కొండపల్లి రాంచందర్ రావు అధ్యక్షతన సన్నాహక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన రాజు నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో టిడిపి రాష్ట్ర అధ్యక్షునిగా కాసాని జ్ఞానేశ్వర్ బాధ్యతలు చేపట్టినప్పటి నుండి పార్టీ బలోపేతం అవుతుందని తెలిపారు. రాష్ట్రంలో ఇంటింటికి తెలుగు దేశం పార్టీ కార్యక్రమంతో టిడిపి అధికారంలో ఉన్నప్పుడు చేసిన అభివృద్ధిని, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని వివరించారు. రాష్ట్రంలో ఉన్న టిడిపి క్యాడర్‌ను ఆయన ఏకం చేసి రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో టిడిపి అధికారం చేపట్టే దిశగా అడుగులు వేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. రాబోయే ఎన్నికల్లో టిడిపి క్రియాశీలక పాత్ర పోషిస్తుందని ఆయన తెలిపారు. మినీ మహానాడు కార్యక్రమం విజయవంతానికి ఆయా నియోజకవర్గ ఇంచార్జీలు పూర్తి బాధ్యత వహించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ములుగు ఇంచార్జి ఏర్ర వెంకన్న, మహబూబాబాద్ ఇంచార్జి భూక్య సునీత మంగిలాల్, నర్సంపేట ఇంచార్జి ఆడప నర్సింగ రావు, డోర్నకల్ ఇంచార్జి దారావత్ వెంకటేశ్ నాయక్, ఇల్లందు ఇంచార్జి ముద్రగడ వంశీ, పినపాక ఇంచార్జి మాధవిలత, భద్రాచలం ఇంచార్జి పూనెం శిశిధర్, టిఎన్ఎస్ఎఫ్ నాయకులు రమేష్, ములుగు జిల్లా టిడిపి మైనార్టీ నాయకుడు సలీం, ఆలీ తదితరులు పాల్గొన్నారు.

# చేపాక్‌లో ముంబయిని చిత్తుచేసిన చెన్నై



## ఆరువికెట్ల తేడాతో ముంబయి జట్టు ఓటమి

**చెన్నై:** ఐపిఎల్ 2023 సీజన్‌లోభాగంగా 29వ మ్యాచ్‌లో చెన్నైజట్టు సులువుగా విజయం సాధించింది. ఆల్‌రౌండ్‌షోతో ముంబయి ఇండియన్స్‌ను చిత్తుచేసింది. 140 పరుగుల సాధారణ టార్గెట్‌తో బరిలోకి దిగిన చెన్నై సూపర్‌కింగ్స్ సులువుగా లక్ష్యంఛేదించింది. 140 పరుగుల టార్గెట్‌ను 17.4 ఓవర్లలోనే ఊదేసింది. ఆరువికెట్ల తేడాతో విక్టరీ నమోదుచేసింది. పాయింట్ల టేబుల్‌లో ఈ విజయంతో రెండోస్థానానికి చెన్నైజట్టుచేరింది. జట్టులోని బ్యాటర్లలో డేవాన్ కాన్వే 42 బంతుల్లో 44 పరుగులు చేసాడు. రుతురాజ్‌గైక్వాడ్ 16 బంతుల్లో 30 పరుగులుచేసాడు. నాలుగుఫోర్లు, రెండుసిక్సర్లతో రాణించాడు. శివమ్‌దూబే 18 బంతుల్లో 26 పరుగులు మూడుసిక్సర్లతో సాధించాడు. నాటౌట్‌గా నిలిచి చెన్నైకి విక్టరీని అందించాడు.

ముంబయి బౌలర్లలో పియూష్‌చావ్లా రెండు వికెట్లతో సత్తా చాటాడు. ట్రిస్టన్ స్టబ్స్, ఆకాశ్‌మధ్వాల్‌కు చెరోవికెట్ లభించింది. 140 పరుగుల సాధారణ టార్గెట్‌తో బరిలోకి దిగిన సిఎస్కే ఓపెనర్లు రుతురాజ్ గైక్వాడ్, డేవాన్ కాన్వేలు అదిరిపోయే బోణీచేసారు. నాలుగు ఓవర్లలోనే 46 పరుగులుచేసారు. రుతురాజ్ దూకుడుతో ఆడగా డేవాన్‌కాన్వే యాంకర్‌గా వ్యవహ రించాడు. ఈజోడీని ముంబయి జట్టు పియూష్‌చావ్లా బ్రేకులువేసాడు. 30 పరుగులు తర్వాత రుతురాజ్‌గైక్వాడ్‌ని ఔట్‌చేసాడు. తర్వాత వచ్చిన రహానే కూడా దూకుడుగా ఆడాడు. దీనితో లక్ష్యఛేదనలో దూకుడు చూపించిన చెన్నై అదేతీరులో కొనసాగింది. 21పరుగులుచేసిన తర్వాత రహానె చావ్లా బౌలింగ్‌లో క్రీజును వీడాడు. 81 పరుగులవద్ద రెండో వికెట్‌ను చెన్నై కోల్పోయింది. తర్వాత వచ్చిన రాయుడు సిక్సర్‌కొట్టి దూకుడు చూపించాడు. వెంటనే ట్రిస్టన్ స్టబ్స్ బౌలింగ్‌లో ఔట్ అయ్యాడు. రాయుడు 12 పరుగులు మాత్రమేచేసాడు. తర్వాత వచ్చిన శివమ్ దూబే వరుస సిక్సర్లతో లక్ష్యం మరింత చేరువచేసాడు. డేవాన్‌కాన్వే 44 పరుగులుచేసి ఆకాష్ మధ్వాల్ బౌలింగ్‌లోఔట్ అయ్యాడు. చివరిలో శివమ్‌దూబే తన దూకుడుతో చెన్నైకి సువులైన విజయం అందించాడు. ఈ విక్టరీతో చెన్నైజట్టు పాయింట్ల పట్టికలో రెండోస్థానంలోకి మారింది. అంతకుముందు ముంబయి ఇండియన్స్ బ్యాటింగ్‌లో ఎనిమిది వికెట్లనష్టానికి 139 పరుగులుచేసింది.

ముంబయి బ్యాటర్లలో నేహాల్ వధేరా 51 బంతుల్లో 64 పరుగులుచేసారు. ఎనిమిదిఫోర్లు ఒక సిక్సర్‌సాధించాడు. సూర్యకుమార్‌యాదవ్‌ఖ 22 బంతుల్లో 26 పరుగులు మూడు ఫోర్లు సాధించాడు. మిగిలిన బ్యాటర్లు విఫలం అయ్యారు. చెన్నై బౌలర్లలో మతీషా పతిరణా మూడు వికెట్లతో దుమ్మురేపాడు. దీపక్‌చాహర్ తుషార్‌దేశ్‌పాండే చెరో ండు వికెట్లతో సత్తా చాటారు. రవీంద్రజడేజా ఒక వికెట్‌తీసాడు.




## రన్‌మెషిన్ కింగ్ కోహ్లీ
# చరిత్రాత్మక రికార్డు
### ఏడువేల పరుగులు సాధించిన తొలి బ్యాటర్

**న్యూఢిల్లీ:** ఐపిఎల్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు స్టార్ బ్యాటర్ విరాట్‌కోహ్లీ చరిత్రాత్మక రికార్డుసాధించాడు. ఢిల్లీ కేపిటల్స్‌తో అరుణ్‌జైట్లీ వేదికగా జరిగిన మ్యాచ్‌లో 18 బంతుల్లో 19 పరుగులుచేసిన కోహ్లీ ఐపిఎల్‌లో ఏడువేల పరుగులుచేసిన తొలితి బ్యాటర్‌గా నిలిచాడు. మ్యాచ్‌కి ముందు 6988 పరుగులు రికార్డుతో ఉన్న కోహ్లీ పవర్‌ప్లే ముగిసేలోపే మూడు బౌండరీల సాయంతో ఈరికార్డుసాధించాడు. ఐపిఎల్ 2023 సీజన్‌లో నిలకడగా రాణిస్తున్న విరాట్‌కోహ్లీ ఇప్పటికే ఆడిన తొమ్మిది మ్యాచ్‌ల్లో 376 పరుగులుచేసాడు. ఇందులో ఐదు అర్ధసెంచరీలు ఉండటం గమనార్మం. ఓవరాల్‌గా 233 మ్యాచ్‌లు ఆడి 129.53 స్ట్రైక్‌రేట్‌తో ఏడువేల పరుగులు కోహ్లీసాధించాడు. వీటిలో ఐదు సెంచరీలు ఉంటే 614 ఫోర్లు, 229 సిక్సర్లున్నాయి. ఓవరాల్‌గా ఐపిఎల్‌లో అత్యధిక పరుగులుచేసిన బ్యాటర్ల జాబితాలోకోహ్లీ తర్వాత శిఖర్‌ధావన్ 6536, డేవిడ్ వర్నార్ 6189, రోహిత్‌శర్మ 6063, సురేశ్‌రైనా 5528, ఎబిడివిలతియర్స్ 5162, మహేంద్రసింగ్‌దోనీ 5054, టాప్‌ఏడుర్యాంకుల్లో ఉన్నారు. 2008నుంచి ఐపిఎల్ జరుగుతుంటే మొదటిసీజన్‌నుంచి కూడా బెంగళూరు టీమ్‌కే విరాట్‌కోహ్లీ ఆడుతున్నాడు. 16 ఏళ్లఐపిఎల్‌చరిత్రలో ఇలా ఒకే టీమ్‌కి అన్ని సీజన్లు ఆడిన ఏకైక ప్లేయర్ కోహ్లీయేకావడం గమనార్హం.



## ఘర్షణలో నాదేమీ తప్పులేదు: కోహ్లీ

**న్యూఢిల్లీ:** లక్నోసూపర్‌జెయింట్స్‌తో జరిగిన మ్యాచ్ అనంతరం గ్రౌండ్‌లోజరిగిన ఘర్షణలో జట్టు మెంటార్ గౌతమ్ గంభీర్, ఆర్సీబీ కెప్టెన్ విరాట్ కోహ్లీల మధ్యజరిగిన ఘర్షణకు సంబంధించి ఇరువురినీ బిసిసిఐమందలించింది. ఐపిఎల్ నిబందనలమేరకు నూరుశాతం మ్యాచ్‌ఫీజు కోత విధించారు. అయితే వివరణ కోరిన బిసిసిఐకి విరాట్‌కోహ్లీ తనతప్పేమీలేదని వివరణ ఇచ్చాడు. బిసిసిఐలో పలువురికి కోహ్లీ లేఖలు రాసాడని తెలుస్తోంది. ఈ ఘర్షణకు సంబంధించి తనది ఎంతమాత్రం తప్పులేదని వివరించినట్లు సమాచారం. అయితే గ్రౌండ్‌లో కోహ్లీ చాలా ఉద్రేకంగా కనిపించినట్లు లక్నో జట్టు సభ్యులు పలువురు ఆరోపించిన సంగతి తెలిసిందే. తన వివరణలో తాను ఎవరినీ కించపరిచే వ్యాఖ్యలు చేయలేదని, తనపై ఇంత భారీ మొత్తం జరిమానా విధించడం ఎంతమాత్రం సమంజసం కాదని కోహ్లీ అన్నాడు. ఈ ఘర్షణలో కోహ్లీగంభీర్ ఇద్దరిమధ్య వాగ్వాదాన్ని లెవెల్2 నిబంధనలు ఉల్లంఘించినట్లు బిసిసిఐ భావించింది. ఈ ఫైన్‌ను కట్టనక్కర్లేదని తామే దీన్ని చెల్లిస్తామని ఆర్సీబీ యాజమాన్యం స్పష్టంచేసినట్లు చెపుతున్నారు.

## ఐపిఎల్‌లో రోహిత్‌కు కలిసిరాని లక్



**చెన్నై:** ఐపిఎల్ 2023లో ముంబయి ఇండియన్స్ కెప్టెన్ చెత్తరికార్డు సాధించాడు. చెన్నై సూపర్ కింగ్స్‌తో చేపాక్ వేదికగా శనివారం జరిగిన మ్యాచ్‌లో మూడోస్థానంలో బ్యాటింగ్‌కి వెళ్లిన రోహిత్‌వర్మ డకౌట్‌గా వెనుదిరిగాడు. మ్యాచ్‌లో టాస్‌గెలిచిన మహేంద్రసింగ్ ధోనీ ఫీల్డింగ్ ఎంచుకోగా ముంబయి ఇండియన్స్ ఇన్నింగ్స్‌ని ఓపెనర్లుగా కామెరూన్‌గ్రీన్ ఆరు, ఇషాన్‌కిషన్ ఏడు పరుగులతో ఆరంభించారు. ఇన్నింగ్స్ రెండో ఓవర్‌లోనే గ్రీన్ ఔట్‌కాగా తర్వాతరోహిత్‌శర్మ క్రీజులోకి ఎంట్రీ ఇచ్చాడు. సాధారణంగా ఓపెనర్‌గా వచ్చే రోహిత్‌శర్మ ఐపిఎల్ 2023సీజన్‌లో ఘోరంగా విఫలం అయ్యాడు. దాంతో ఈరోజుమ్యాచ్‌లో బ్యాటింగ్‌స్థానాన్ని మూడుకు మార్చుకున్నాడు. కానీ మ్యాచ్‌లోమూడు బంతులే ఆడిన రోహిత్‌శర్మ టీమ్ స్కోరు 14వద్దనే దీపక్‌ఛాహర్ బౌలింగ్‌లో రవీంద్ర జడేజాకి సింపుల్ క్యాచ్‌ఇచ్చి ఔట్ అయ్యాడు. ఐపిఎల్‌లో 16వ సారి డకౌట్‌గా రోహిత్ వెనుదిరిగాడు. 16 ఏళ్ల టోర్నీ చరిత్రలో అత్యధికసార్లుడకౌట్ అయిన ప్లేయర్‌గానిలిచాడు. రోహిత్‌శర్మ తర్వాత ఈ డకౌట్ రికార్డులో సునీల్‌నరేన్,మన్‌దీప్‌సింగ్, దినేశ్‌కార్తీక్‌లున్నారు. ఈ మూగ్గురూ 15 సార్లు ఇప్పటికే డకౌట్‌గా వెనుదిరిగారు. దీపక్‌చాహర్ బౌలింగ్‌లో రోహిత్ ఔట్ కావడం వరుసగా ఇది మూడోసారి చాహర్ బౌలింగ్‌లో 49 బంతులు ఎదుర్కొన్న రోహిత్ 1122.44 స్ట్రైక్‌రేట్‌తో 60 పరుగులేచేసాడు. ఇందులో 20బంతులు డాట్‌కాగా తొమ్మిది బౌండరీలున్నాయి. రోహిత్ బ్యాటింగ్ ఆర్డర్‌మారినా లక్‌మాత్రం కలిసిరాలేదు.

## ఢిల్లీజట్టును వీడిన అన్రిచ్‌నోర్జే



**న్యూఢిల్లీ:** ఐపిఎల్ 2023లో ఢిల్లీకేపిటల్స్‌కు బిగ్‌షాకన తగిలింది. ఆజట్టుప్రధాన బౌలర్ అన్రిచ్‌నోర్జే జట్టును వీడాడు. తన స్వదేశం దక్షిణాఫ్రికాకు బయలుదేరి వెళుతున్నాడు. ఆర్సీబీతో జరిగే మ్యాచ్‌కుకూడా అతడు అందుబాటులో ఉండటంలేదు. అత్యవసర వ్యక్తిగత కారణాలతో నోర్జే స్వదేశానికి వెళుతున్నట్లు ఢిల్లీకేపిటల్స్ మేనేజ్‌మెంట్ వెల్లడించింది. ఈసీజన్‌లో ఇప్పటివరకూ ఎనిమిద ఇమ్యాచ్‌లు ఆడిన ఎన్రిచ్‌నోర్జే ఏడు వికెట్లను తీసాడు. 2/20 ఆతని బెస్ట్ బౌలింగ్ ఫిగర్. చ8.24 ఎకానమీరికార్డుచేసాడు. మొత్తంగా ఐపిఎల్‌లో 50 వికెట్లు తీసాడు. 38 మ్యాచ్‌ల్లో ఆతడు ఈ ఘనట సాధించాడు. 33 పరుగులు ఇచ్చిమూడు వికెట్లుతీసాడు. ఐపిఎల్‌సీజన్‌మొత్తానికి ఇదే ఆతని బెస్ట్ బౌలింగ్ గణాంకాలని చెప్పవచ్చు. నోర్జేస్థానంలో ఎవరిని రీప్లేస్‌చేయాలనేది ఇంకా నిర్ణయం తీసుకోలేదనిఢిల్లీకేపిటల్స్ వెల్లడించింది. ప్రస్తుతానికి ఆర్సీబీతో జరిగే మ్యాచ్‌కోసం అందుబాటులో ఉన్న వనరులనే వినియోగిస్తామని తెలిపింది. తర్వాత నోర్జేస్థానాన్ని భర్తీచేస్తామని తెలిపింది. కుటుంబపరమైన అత్యవసర కారణాలతో ఆతను జట్టుకు అందుబాటులో ఉంవడటం లేదని, ఎలాంటి అవసరం వచ్చినా అండగా ఉంటామని తెలిపింది.

# వాణిజ్యం

## క్రూడాయిల్ ధరలు పైపైకి



**ముంబై, మే 6:** అంతర్జాతీయ మార్కెట్లో క్రూడాయిల్ ధర ప్రస్తుతానికి భారీగా తగ్గింది. బ్రెంట్ ఫ్యూచర్స్ ట్రేడింగ్‌లో బ్యారెల్ ఒక్కింటికి 75.37 డాలర్లు పలికింది. వెస్ట్ టెక్సాస్ ఇంటర్మీడియట్‌లో ఈ ధర ఇంకా తక్కువగా నమోదైంది. 71.32 డాలర్ల వద్ద ట్రేడింగ్ రికార్డయింది. ఈ రెండు చోట్ల మూడుశాతం మేర పెరుగుదల కనిపించింది. ఇదే వేగం ముమ్ముందు కూడా ఉండొచ్చనే అంచనాలు వ్యక్తమవుతున్నాయి. ఈ పరిస్థితుల్లో ఆయిల్ కంపెనీలు పెట్రోల్, డీజిల్ ధరలను నమోదు చేశాయి. ఢిల్లీలో లీటరు పెట్రోల్ ధర రూ.96.72, డీజిల్ ధర రూ.89.62గా ఉండగా, ముంబైలో లీటరు పెట్రోల్ ధర రూ.111.35 నుంచి రూ.106.35 వద్ద నమోదైంది. డీజిల్ ధర ఊ.94.28గా ఉంది. కోల్‌కతాలో పెట్రోల్ ధర రూ.106.03గా ఉండగా, డీజిల్ ధర రూ.92.76గా ఉంది. చెన్నైలో పెట్రోల్ ధర రూ.102.63గా ఉండగా, డీజిల్ ధర రూ.94.24గా ఉంది. బెంగళూరులో పెట్రోల్ ధర రూ.101.94గా ఉండగా, డీజిల్ ధర రూ.87.89గా ఉంది. లక్నోలో పెట్రోల్ ధర రూ.96.57గా ఉండగా, డీజిల్ ధర రూ.89.76గా ఉంది. విశాఖపట్నంలో పెట్రోల్ ధర రూ.110,48గా ఉండగా, డీజిల్ ధర రూ.98.38గా ఉంది. అహ్మదాబాద్‌లో లీటరు పెట్రోల్ ధర రూ.96.63గా ఉండగా, డీజిల్ ధర రూ.92.38గా ఉంది. హైదరాబాద్‌లో లీటరు పెట్రోల్‌ధర రూ.109.66గా ఉండగా, డీజిల్ ధర రూ.97.82గా ఉంది. పాట్నాలో పెట్రోల్ ధర రూ.107.24గా ఉండగా, డీజిల్ ధర రూ.94.04గా ఉంది. తిరువనంతపురంలో పెట్రోల్ ధర రూ.107.87గా ఉండగా, డీజిల్ ధర రూ.96.67గా ఉంది. నోయిడాలో పెట్రోల్ ధర రూ.96.79గా ఉండగా, డీజిల్ ధర రూ.89.96గా ఉంది. గురు గావ్‌లో పెట్రోల్ ధర రూ.97.18గా ఉండగా, డీజిల్ ధర రూ.90.05గా ఉంది.చండీగఢ్‌లో పెట్రోల్‌ధర రూ.96.20గా ఉండగా, డీజిల్ ధర రూ.84.26గా ఉంది.

## హెచ్‌డిఎఫ్‌సికి 675 కొత్త బ్రాంచ్‌లు



**ముంబై, మే 6:** ప్రైవేట్ రంగానికి చెందిన ప్రముఖ బ్యాంకు హెచ్‌డిఎఫ్‌సిబ్యాంకు తాజాగా గుడ్‌న్యూస్ అందించింది. బ్యాంకు బ్రాంచులను మరింత విస్తరిస్తున్నట్లు హెచ్‌డిఎఫ్‌సి వెల్లడించింది. పాక్షిక పట్టణ ప్రాంతాలు, గ్రామీణ ప్రాంతాల్లోబ్యాంకు బ్రాంచులను ప్రారంభించనున్నట్లు తెలిపింది. దీని వల్ల హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు మరింత మంది కస్టమర్లకు చేరువ అవుతుందని పేర్కొంది. దేశంలోనే అతిపెద్ద ప్రైవేట్ రంగ బ్యాంకుగా కొనసాగుతూ వస్తున్న హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు దేశవ్యాప్తంగా మరో 675 బ్యాంకు బ్రాంచులను ప్రారంభించనున్నట్లు వెల్లడించింది. వచ్చే 12 నుంచి 14 నెలల కాలంలో ఈ బ్యాంకు బ్రాంచులు అన్నీ అందుబాటులోకి వాస్తాయని తెలిపింది. దీంతో బ్యాంకు బ్రాంచుల సంఖ్య పాక్షిక పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో 5వేలకు చేరువ అవుతుందని పేర్కొంది. మార్చి 31 నాటికి చూస్తే, బ్యాంకు మొత్తం బ్రాంచుల్లో పాక్షిక పట్టణాలు, గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న బ్రాంచుల వాటా 52 శాతంగా ఉంది. బ్యాంకు బిజినెస్‌ను మరింత పెంచుకోవాలనే లక్ష్యంతో బ్యాంకు ఈ విధంగా కొత్త బ్రాంచులను ప్రారంభిస్తోంది. డిపాజిట్లు, అడ్వాన్స్‌లను మరింత పెంచుకోవాలని బ్యాంకు భావిస్తోంది. అందుకే గ్రామీణ ప్రాంతాలు, పాక్షిక పట్టణాలు లక్ష్యంగా ముందుకువెళ్తోంది. రైతులు, మైక్రో ఎంటర్‌ప్రైజెస్ సహా అన్ని వర్గాల వారికి మెరుగైన ప్రీమియం బ్యాంకింగ్ సేవలు అందించనుంది. వచ్చే యేడాది కాలంలో ఏకంగా లక్ష మంది కొత్త కస్టమర్లను ఈ ప్రాంతం నుంచి పొందాలని బ్యాంకు లక్ష్యంగా నిర్దేశించుకుంది. మెట్రో నగరాలు, టైర్ 1 పట్టణాలు కాకుండా చాలా మంది జీవిస్తున్నారని, వీరందరూ కూడా మెరుగైన బ్యాంకింగ్ సేవలు కోరుకుంటున్నారని బ్యాంకు పేర్కొంటోంది. అందుకే బ్యాంకు సేవలను మరిన్ని ప్రాంతాలకు విస్తరించుకుంటూ వెళ్తున్నామని తెలిపింది. కస్టమర్లకు రుణాల నుంచి పలు రకాల సేవలు అందిస్తామని పేర్కొంది. రైతులకు అగ్రిటెక్ సేవలు కూడా అందుబాటులో ఉంటాయని తెలిపింది. గోల్డ్ లోన్స్‌పై ప్రాసెసింగ్ ఫీజు మాఫీ సహా ఇతర రకాల బెనిఫిట్స్ పొందవచ్చని వివరించింది.

## పేటిఎంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్

**ముంబై, మే 6:** ప్రముఖ ఆన్ లైన్ చెల్లింపుల ప్లాట్ ఫారమ్ పేటిఎం తన కొత్త టెక్ ప్లాట్ ఫారమ్‌లో కృత్రిమ మేధస్సును (ఏఐ) ఉపయోగించనుంది. మోసాలను గుర్తించడం, కస్టమర్ కేర్ సర్వీస్‌లను మెరుగుపరచడం వంటి వాటి కోసం జనరేటివ్ ఏఐను వాడనున్నట్లు కంపెనీ వ్యవస్థాపకుడు, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ విజయ్ శేఖర్ శర్మ తెలిపారు. గత యేడాది కాలంగా దీని కోసం ప్రయత్నాలు చేస్తున్నామని, మా వ్యాపారాన్ని మరిన్ని కొత్తపుంతలు తొక్కించడానికి, అలాగే టెక్స్ట్, ఆడియో, విడియో, కోడ్ మొదలైన వాటిని విశ్లేషించడం వంటి నిర్దిష్ట విధులను నిర్వహించడానికి, వివిధసమస్యల పరిష్కారానికి ఇది సహాయపడుతుందని అన్నారు. కొత్త టెక్ ప్లాట్‌ఫారమ్ పూర్తిగా దేశీయంగా అభివృద్ధి చేయబడిందని, ప్రస్తుత లావాదేవీల సంఖ్య కంటే 10 రెట్లు నిర్వహించగల సామర్థ్యాన్ని కలిగి ఉంటుందని కంపెనీ ఎగ్జి క్యూటివ్‌లు పేర్కొన్నారు. పేటిఎం ఆదాయం మార్చి త్రైమాసికంలో 52 శాతం పెరిగి రూ.2,335 కోట్లకు చేరుకోగా, నష్టం రూ.763 కోట్ల నుంచి రూ.168 కోట్లకు తగ్గింది. చెల్లింపుల సేవల ఆదాయం 41శాతం పెరిగి రూ.1,467 కోట్లకు చేరుకుంది. స్థూల వ్యాపార విలువ 2023 ఆర్థిక సంవత్సరం నాలుగవ త్రైమాసికంలో 40శాతం పెరిగి రూ.3.62 లక్షల కోట్లకు చేరుకుంది.

## గోఫస్ట్ రికవరీకి 'వాడియా' ప్లాన్?



**ముంబై, మే 6:** దేశీయ విమానయాన రంగంలో లోకాస్ట్ బడ్జెట్ క్యారియర్ గో ఫస్ట్ అకస్మాత్తుగా దివాలా ప్రక్రియకు వెళుతున్నట్లు ప్రకటించింది. అయితే ఈ క్రమంలో యజమాని వాడియా గ్రూప్ బ్యాంకులతో వన్-టైమ్ సెటిల్‌మెంట్‌కు ముందుకు వచ్చే అవకాశం ఉందని తెలుస్తోంది. ఇప్పటి వరకు ఏ రుణంపై కూడా విమాన సంస్థ డిఫాల్ట్ కాలేదు కాబట్టి తాజా సెటిల్‌మెంట్ ప్రణాళిక ద్వారా భారీగా తగ్గింపును పొందవచ్చని అంచనా వేస్తున్నారు. ఈ క్రమంలో మాట్లాడిన గో ఫస్ట్ సిఇఒ కౌశిక్ ఖోనా దివాలా పిటిషన్ పరిష్కారం కోసం మాత్రమేనని, ప్రమోటర్ వాడియా గ్రూప్ ఎయిర్‌లైన్ నుంచి నిష్క్రమించడం లేదని చెప్పారు. 17 యేళ్లకుపైగా విమానాలను నడుపుతున్న గో ఫస్ట్, సెక్షన్ 7, సెక్షన్ 9కి బదులుగా సెక్షన్ 10 కింద ఇన్‌సాల్వెన్సీ అండ్ బ్యాంక్‌రప్టీ (ఐబిసి) పిటిషన్ దాఖలు చేసింది. పరిస్థితులను చక్కదిద్దేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తున్నట్లు కంపెనీ ప్రకటించినప్పటికీ, కేంద్ర ప్రభుత్వం మాత్రం ఈ వ్యవహారంలో తమ ప్రమేయం ఉండదని స్పష్టం చేసింది. ఎన్‌సిఎల్‌టి దీనిని పరిష్కరిస్తుందని తెలిపింది. సంచలన నిర్ణయంతో మార్చి 2న తన విమానాలను తాత్కాలికంగా రెండు రోజుల పాటు నిలిపివేస్తున్నట్లు కంపెనీ ప్రకటించింది. అయితే ఈ గడువును కంపెనీ క్రమంగా పెంచుకుంటూ పోతోంది. ఈ క్రమంలో ఈ నెల 12 వరకు విమానాలను నిలిపివేస్తున్నట్లు తెలిపింది. టిక్కెట్లు కొన్న ప్రయాణికులకు డబ్బు పూర్తిగా రిఫండ్ చేస్తామని వెల్లడించింది. ప్రతి రోజూ 180-185 ఫ్లైట్లను నడుపుతూ 30వేల మందిని గమ్యస్థానాలకు చేర్చేది. ఇంజిన్ల సప్లై కారణాలతో 28 విమానాలను ఇప్పటికే గ్రౌండ్ చేసింది. ఈయేడాది ఆగస్టు లేదా సెప్టెంబరు నాటికి విమానయాన సంస్థ కార్యకలాపాలు తిరిగి ప్రారంభించవచ్చని అంచనా వేస్తోంది. అయితే భారత విమానయాన చరిత్రను ఒకసారి గమనిస్తే, గ్రౌండింగ్ తర్వాత ఏ విమానయాన సంస్థ కూడా కార్యకలాపాలను తిరిగి ప్రారంభించిన దాఖలాలు లేవు. దీనికి ముందు జెట్ ఎయిర్‌వేస్ కంపెనీని తిరిగి పునరుద్ధరించాలని సుదీర్ఘంగా ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ, అవి కార్యరూపం దాల్చడం లేదు.

## పాక్‌కు ఐఎంఎఫ్ షాక్



**ఇస్లామాబాద్, మే 6:** దాయాది పాకిస్థాన్ ఐఎంఎఫ్ సహాయం కోసం పడరాని పాట్లు పడుతోంది. దీంతో అక్కడి ప్రజలు ఎన్నడూ లేని విధంగా ధరల భారాన్ని మోస్తున్నారు. కరెంటు, ఇంధనం నుంచి ఆహారపదార్థాల వరకు అన్నింటి ద్రవ్యోల్బణం భారీగా పెరుగుతూ పోతోంది. ఈ పరిస్థితుల్లో అప్పు పొందేందుకు ఐఎంఎఫ్ పెట్టిన షరతులకు పాక్ తలొగ్గింది. ఈ క్రమంలో ఇప్పటికే అంగీకరించిన రుణ సదుపాయం కింద నిధులను విడుదల చేయడానికి ప్రపంచ ఆర్థిక సంస్థతో ఒప్పందం కుదుర్చుకోవడానికి అన్ని షరతులను నెరవేర్చినట్లు నగదు కొరత ఉన్న పాకిస్థాన్ ప్రభుత్వ వాదనను ఐఎంఎఫ్ తిరస్కరించింది. షరతులను నెరవేర్చితే 6 బిలియన్ డాలర్లను అందించడానికి ఒప్పందంపై 2019లో సంతకం చేసిన విషయం విదితమే. రుణం పొందాలంటే పాక్ అన్ని ఫార్మాలిటీలను పూర్తి చేయాలని ఐఎంఎఫ్ పట్టుబట్టింది. అయితే పాక్ ప్రధాని, ఆర్థిక మంత్రి మాత్రం తాము ఒప్పందానికి అసవరమైన అన్ని షరతులను నెరవేర్చామని, రుణాన్ని వాయిదా వేయడానికి ఎలాంటి కారణాలు లేవంటూ పదేపదే చెబుతున్నారు. అయితే పాక్ ప్రభుత్వం చేసిన ప్రకటనను ఐఎంఎఫ్ మాత్రం నిరాకరిస్తూ తాజాగా ప్రకటన వెలువరించింది. ఈ యేడాది జూన్ నాటికి ఫైనాన్సింగ్ అంతరాన్ని పూడ్చేందుకు పాకిస్థాన్‌కు 6 బిలియన్ డాలరుల అవసరమని పాక్ ఆర్థిక మంత్రి చెప్పారు. ఇందులో భాగంగా సౌదీ అరేబియా, యునైటెడ్, అరబ్ ఎమిరేట్స్ 3 బిలియన్ డాలర్లు అందచేస్తామని ఇప్పటికే దాయాదికి హామీ ఇచ్చాయి. అయితే మిగిలిన రుణాన్ని పొందడానికి ఎలాంటి హామీ లేదని తెలుస్తోంది. ఈ క్రమంలో రుణాలు, రుణ వడ్డీలకు మాత్రమే పాక్ ఏకంగా 4 బిలియణ్ డాలర్లను చెల్లించాల్సి ఉందని తెలుస్తోంది. మరోపక్క విదేశీ మారక నిల్వలు వేగంగా కరిగిపోవడం పాకిస్థాన్‌ను పతనం అంచుకు నెడుతోంది.

## కళతప్పిన బులియన్ మార్కెట్



**ముంబై, మే 6:** గత మూడు, నాలుగు రోజులుగా భారీగా పెరిగిన బంగారం ధరలు శనివారం క్షీణించాయి. 10 గ్రాముల 22 క్యారెట్లకు రూ.700, 24 క్యారెట్లు 10 గ్రాములకు రూ.760మేర తగ్గింది. హైదరాబాద్‌లో 10 గ్రాములు 22 క్యారెట్లకు రూ.56,500లుగా ఉండగా, 24 క్యారెట్లు రూ.61,640గా ఉంది. ఢిల్లీలో 10గ్రాములు 22 క్యారెట్లకు రూ.56,650గా ఉండగా, 24క్యారెట్లు రూ.61,790గా ఉంది. ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడ, విశాఖపట్నం, గుంటూరు, చిత్తూరు, కర్నూలు, నెల్లూరు, అనంతపురం, రాజమండ్రి, కాకినాడలో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.56,500లుగా ఉండగా, 24క్యారెట్లు రూ.61,640గా ఉంది. దేశ ఆర్థిక రాజధాని ముంబైలో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.56,500లుగా, 10 గ్రాముల 24 క్యారెట్లు రూ.61,640గా ఉంది. దేశంలోనే బంగారం ధరలు ఎక్కువగా ఉండే తమిళనాడు రాష్ట్రంలోని చెన్నై, మధురై కోయం బత్తూర్, సేలం, ఈ రోడ్, తిరుపూర్, తిరుచ్చి, తిరునవ్వేలలో 10 గ్రాముల 22క్యారెట్ల బంగారం ధర రూ.56,920గా ట్రేడవుతోంది. అంతర్జాతీయంగా ప్రతికూల ప్రభావాల నేపథ్యంలో ఇటీవల కాలంలో బంగారం ధరలకురెక్కలు వచ్చాయి. ఇక ఈ ధరలు భవిష్యత్తులో మరింత పెరిగే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14